Dwaraka
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
పేజీలు: 20 + 16
సంపుటి: 14
సంచిక: 182
శుక్రవారం | 12-1-2018
వెల: రూ. 5.00
శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, బహుళపక్షం; తిథి: ఏకాదశి రా. 9.23 తదుపరి ద్వాదశి; నక్షత్రం: విశాఖ ఉ. 7.27 తదుపరి అనూరాధ; వర్జ్యం: ఉ.11.55-1.42; దుర్ముహూర్తం: ఉ.9.05-9.49, మ.12.46-1.30; అమృతఘడియలు: రా.10.38-12.25; రాహుకాలం: ఉ.10.30-12.00; సూర్యోదయం: 6.53; సూర్యాస్తమయం: 5.55
నిజామాబాద్ సిటీ*
Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai



ఉమ్మడి హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా రాధాకృష్ణన్

ఛత్తీస్‌గఢ్ సీజే హైదరాబాద్‌కు బదిలీ

సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు

మరో 4 హైకోర్టులకూ చీఫ్ జస్టిస్‌లు

జస్టిస్ జోసెఫ్ సుప్రీంకోర్టుకు బదిలీ

సుప్రీం జడ్జిగా లాయర్ ఇందూ మల్హోత్రా

నేరుగా ఎంపికైన తొలి మహిళ ఆమే



న్యూఢిల్లీ, జనవరి 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ టి.బి.రాధాకృష్ణన్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ రాధాకృష్ణన్‌ను హైదరాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేశారు. ఈ మేరకు సుప్రీం కోర్టు కొలీజియం గురువారం సిఫారసు చేసింది. ఉమ్మడి హైకోర్టు

మిగతా 14వ పేజీలో...



హైదరాబాద్‌లో నగదు కొరత నేపథ్యంలో శ్రీనగర్ కాలనీ ఏటీఎంలో బారులు తీరిన ఖాతాదారులు

నగదు లేదు

బ్యాంకుల్లో, ఏటీఎంల్లో 'నో క్యాష్' బోర్డులు

ఇవ్వలేమని చేతులెత్తేస్తున్న బ్యాంకులు

ఖాతాలో డబ్బున్నా అవసరానికి అందవు

ఏడాదిగా విత్‌డ్రాయల్సే.. డిపాజిట్లు లేవు

3 నెలలుగా నగదు ఇవ్వని రిజర్వు బ్యాంకు

పండుగకు డబ్బుల్లేక సామాన్యులు విలవిల

సాగు సీజన్లో వ్యాపారులు, రైతుల పాట్లు



హైదరాబాద్‌లోని ఆంధ్రా బ్యాంకు శాఖ ముందు నగదు లేదంటూ వేలాడదీసిన బోర్డు

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

సంక్రాంతి పండుగ వచ్చేసింది! పిండి వంటలు చేసుకోవడానికీ డబ్బుల్లేవు! దుస్తులు కొనుక్కోవడానికీ సొమ్ముల్లేవు! వ్యవసాయ సీజన్ నడుస్తోంది! మిర్చి తోటలకు ఎరువులు, పురుగు మందులు కొనాలన్నా డబ్బుల్లేవు! వరికుప్ప కొట్టిన కూలీలకు డబ్బులు ఇద్దామంటే ఇబ్బంది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందాలకు రంగం సిద్ధమైంది! నగదు కటకట పందెంరాయుళ్ల చేతులు కట్టేస్తోంది! వెరసి, పెద్ద నోట్ల రద్దు అనంతర

మిగతా 8వ పేజీలో...

క్యాంపస్‌లో కల్లోలం

భారీగా పడిపోయిన సెలక్షన్లు

గతంలో వందల్లో.. ఈసారి పదుల్లో


ముఖం చాటేస్తున్న టాప్ ఎంఎన్‌సీలు.. ప్రముఖ కాలేజీల్లోనూ దయనీయ స్థితి

హైదరాబాద్, రంగారెడ్డిల్లోనూ అంతంతే.. ఇంజనీరింగ్ విద్యలో సంక్షోభం

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): అది హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ కళాశాల. నగరంలోనే కాదు.. రాష్ట్రంలోనే అత్యధికంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్లకు ప్రసిద్ధి. అక్కడ సెప్టెంబరు, అక్టోబరు నుంచే 'ఆన్ క్యాంపస్' హడావిడి మొదలవుతుంది. ప్రముఖ కంపెనీలు టాప్ టాలెంట్‌ను జల్లెడ పట్టి భారీ ప్యాకేజీలతో ఎగరేసుకుపోతాయి. ఈ ఒక్క కారణంతోనే ఆ కళాశాలలో ప్రవేశాలకు రాష్ట్రంలోనే ఎనలేని డిమాండ్ ఉంది. లక్షల్లో డొనేషన్లు ఇచ్చి మరీ ప్రవేశాలు పొందేవారు. ఇది గతం.. ప్రస్తుతం పరిస్థితి తలకిందులైంది. తమ కళాశాలను సందర్శించాలని అభ్యర్థిస్తున్నా ప్రముఖ ఎంఎన్‌సీలు పట్టించుకోవడం లేదు. కొన్ని కంపెనీలు వస్తున్నా.. నియామకాలు రెండంకెలకూ (పదిలోపే)



మిగతా 2వ పేజీలో...



2

నాడు కేసీఆర్‌ను తిట్టిన

ముం..కొడుకులే నేడు కేబినెట్లో

చెన్నారెడ్డి మగాడు: నాయిని



9

రెరా నియంత్రణాధికారిగా

రాజేశ్వర్ తివారీ

టీఆర్టీ దరఖాస్తుల సవరణకు గడువు పెంపు 14

ఫిబ్రవరి 23న రఘుకు మరణశిక్ష!



చిన్నారి శాన్వి, ఆమె అమ్మమ్మను కిరాతకంగా చంపిన రఘునందన్

అమెరికాలో మరణశిక్షకు గురయ్యే తొలి భారత సంతతి వ్యక్తి ఇతనే

పెన్సిల్వేనియాలో మరణ శిక్షపై నిషేధం

గవర్నర్ సడలిస్తేనే శిక్ష అమలు

వాషింగ్టన్, జనవరి 11: అభం శుభం తెలియని పది నెలల చిన్నారి శాన్వి.. ఆమె అమ్మమ్మ సత్యవతిని కిరాతకంగా హత్య చేసిన కేసులో యండమూరి రఘునందన్‌కు మరణ శిక్ష తేదీ ఖరారైంది. అమెరికాలో 2012లో జరిగిన ఈ జంట హత్యల కేసులో రఘునందన్‌కు 2014లో అమెరికా కోర్టు మరణ శిక్ష విధించింది. ప్రస్తుతం అమెరికాలో జైలు శిక్ష

మిగతా 12వ పేజీలో...



ప్రతిభకే వీసా

ట్రంప్ ప్రభుత్వం కొత్త బిల్లు

గ్రీన్‌కార్డుల జారీ 45% పెంపు

లక్షల మంది భారతీయులకు లబ్ధి

అమ్మానాన్నలను అమెరికా తీసుకువెళ్లడం ఇక గగనం 12

కో ఆప్షన్ ఎలా?

ముగ్గురైతే.. ఒకరు ఎస్‌హెచ్‌జీ, మరొకరు ఎన్‌ఆర్‌ఐ

ఇంకొకరు పాలకమండలి నిర్ణయం మేరకు ఎంపిక

పంచాయతీ సంస్థల్లో 60% దాటనున్న రిజర్వేషన్లు

సర్పంచులపై క్రమశిక్షణ చర్యలకు ట్రైబ్యునల్

చట్టానికి లోబడని ప్రజలపై జరిమానా విధింపు

పనిచేయని గ్రామ కార్యదర్శుల సరెండర్

నాలుగో రోజు మంత్రివర్గ ఉపసంఘం భేటీలో చర్చ



హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల్లోనూ కో ఆప్షన్ సభ్యులను నియమించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో ప్రవాస భారతీయుల (ఎన్ఆర్ఐ)కూ చోటు కల్పించాలని భావిస్తోంది. నూతన పంచాయతీరాజ్ చట్టం రూపకల్పనలో భాగంగా ఈసారి గ్రామ పంచాయతీల్లోనూ కో ఆప్షన్ సభ్యులను నియమించేలా పూర్తి స్థాయి నిబంధనలు పొందుపర్చాలని భావిస్తోంది. అయితే ఇప్పటికే ఉన్న తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం సెక్షన్-7 ప్రకారం ముగ్గురిని కో ఆప్షన్ సభ్యులుగా నియమించుకోవాలని ఉన్నా.. దాన్ని అమలు చేయలేదని చెబుతున్నారు. ప్రతి పంచాయతీలోనూ ముగ్గురిని కో ఆప్షన్ సభ్యులుగా నియమించుకోవాల్సి వస్తే.. అందులో ఒకరిని స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ) గ్రామ సమాఖ్య అధ్యక్షురాలిని, మరొకరిని ఎన్ఆర్ఐను నియమించాలని ఇప్పటికే నిర్ణయించారు. ఇక మూడో స్థానాన్ని గ్రామ పంచాయతీకి ఎన్నికైన పాలక మండలి సభ్యుల ఇష్టం మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థపై అనుభవం ఉన్న లేదా గ్రామ పెద్దగా గుర్తింపు పొందిన వ్యక్తిని నియమించుకోవాలని భావిస్తున్నారు. అయితే రాజ్యాంగంలోని నిబంధనల మేరకు మునిసిపాలిటీల్లో కో ఆప్షన్ సభ్యుల నియామకానికి అవకాశం ఉందని, పంచాయతీరాజ్ సంస్థలకు లేదని నిపుణులు చెబుతున్నారు. రాజ్యాంగంలో లేకపోయినప్పటికీ ప్రస్తుత చట్టంలో ఉన్న ముగ్గురు కో ఆప్షన్ సభ్యులను నియమించుకోవచ్చనే నిబంధనను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ ప్రభుత్వం నూతన పంచాయతీరాజ్ చట్టం ముసాయిదా తయారీ కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం నాలుగో రోజు గురువారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సమావేశమైంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇందులో కో ఆప్షన్ సభ్యుల నియామకంపై మరోసారి చర్చ జరగడంతో పాటు రిజర్వేషన్లు, సర్పంచులపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే విధానం, నిర్మాణాల ఉల్లంఘనలపై జరిమానాలు విధించే అధికారాన్ని పంచాయతీలకు

మిగతా 2వ పేజీలో...

తట్ట, చెమ్మాస్‌కు చెల్లు

యాంత్రీకరణకు సింగరేణి యాజమాన్యం మొగ్గు

'శ్రీరాంపూర్'లో త్వరలో ఎల్‌హెచ్‌డీ, ఎస్‌డీఎల్‌లు

2019 నాటికి పూర్తిస్థాయిలో అమలుకు శ్రీకారం 11

'చీరకు' జీఎస్టీ బకాయి

పన్ను చెల్లిస్తేనే సొమ్ము.. 3.50 కోట్లు నిలిపివేత

సిరిసిల్ల వస్త్రోత్పత్తి దారుల ఆందోళన

అప్పులు పేరుకుపోతున్నాయని ఆవేదన



రాముడి దేవుడు ఈశ్వరుడా? రాముడే ఈశ్వరుడి దేవుడా?



రాముడు లంక నుండి తిరిగి వచ్చే సమయంలో సముద్ర తీరంలో ఈశ్వరుణ్ణి ప్రార్థించాడని ఒక కథ ఉంది. ఆ స్థలాన్నే ఇపుడు మనం రామేశ్వరం అంటున్నాం. 'రామచంద్రేణ సమర్చితం తం రామేశ్వరాఖ్యం సతతం నమామి' అని రామేశ్వరుడి ప్రస్తావన ద్వాదశ జ్యోతిర్లింగస్తోత్రంలో ఉంది. రామేశ్వరుడు అనే పదంపై ఒక ఆసక్తికరమైన వివాదం ఉంది. వ్యాకరణం ప్రకారం ఈ పదానికి రెండు అర్థాలు చెప్పవచ్చు. రామునికి ఈశ్వరుడైన (దేవుడైన) వాడు అని ఒక అర్థం, రాముడు ఎవరికి ఈశ్వరుడో (దేవుడో) అతడు అని మరొక అర్థం. రాముడు పూజించాడు కాబట్టి మా ఈశ్వరుడే గొప్ప అని ఒక వర్గం. అలా కాదు, రాముడు ఎవరికి దేవుడో అతడు అని అర్థం కాబట్టి రాముడే గొప్ప అని మరొక వర్గం వాదించుకున్నారట. దీనిపై రామభక్తులు వెళ్లి ఆ కౌసల్యాతనయుడినే అడిగారట. అప్పుడు రాముడు వారితో.. తత్పురుష సమాసం ప్రకారం రాముడికి దేవుడైనవాడు అనే అర్థాన్ని చెప్పాడట. శివుని భక్తులు వెళ్లి ఆ హరుణ్ని అడగ్గా.. 'బహువ్రీహి సమాసం ప్రకారం రాముడు ఎవరికి దేవుడో అతడు' అని చెప్పాడట. ఇద్దరూ వినయశీలురే. తమను తాము గొప్పగా చెప్పుకోలేదు. ఇద్దరిలో భేదం లేదని వారికి తెలుసు.

భక్తులకు ఏమి తోచక ఋషుల్ని అడిగారట. ఋషులు రాముడే ఈశ్వరుడు, ఈశ్వరుడే రాముడు అంటూ కర్మధారయ సమాసంలో అర్థం చెప్పారట. ఈ వివాదాన్నంతటినీ ఒక చిన్న శ్లోకంలో ఇలా చెప్పారు.

'రామః తత్పురుషం బ్రూతే బహువ్రీహిం మహేశ్వరః
రామేశ్వర పద ప్రాప్తే ఋషయః కర్మధారయమ్'

శివుడు వేరు, విష్ణువు వేరు, లలితాదేవి వేరు, దుర్గాదేవి వేరు అనే భావాలు లోకంలో సహజం. కానీ, ఇవన్నీ ఒకే తత్త్వంలోని వివిధ అంశాలు, వివిధ రూపాలని ఉపనిషత్తుల సందేశం అని ఋషులు వివరించారు.

-కె.అరవిందరావు

Paramjyothi
పరంజ్యోతి

క్యాంపస్‌లో కల్లోలం



(మొదటి పేజీ తరువాయి)

చేరుకోవడం లేదు. చిన్న చితకా కంపెనీలే ఆ కళాశాలకు ఇప్పుడు పెద్ద దిక్కుగా తోస్తున్నాయి. హైదరాబాద్‌లోని 30 కాలేజీల్లో గత ఏడాది దాదాపు 20 శాతం క్యాంపస్ ద్వారా ఉద్యోగాలు పొందితే.. ఈసారి పది శాతం కూడా దాటలేదు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 155 ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. గత ఏడాది కొన్ని ప్రముఖ కాలేజీల్లో ఒకేసారి వంద మందికి పైగా నియామకాలు జరగగా, ఈసారి 5-10ని మించలేదు! గత విద్యా సంవత్సరంలో 8 వేల మందికిపైగా ఉద్యోగాలు పొందగా.. ఈసారి 4 వేలకు మించలేదు. హైదరాబాద్, రంగారెడ్డిల్లో పరిస్థితి ఇలా ఉంటే.. మిగిలిన పట్టణాల్లో పరిస్థితి మరింత దయనీయం!

చదువు పూర్తికాకముందే కొలువు కొట్టాలన్న విద్యార్థుల లక్ష్యం నీరుగారుతోంది. వారిపై గంపెడాశలు పెట్టుకున్న తల్లిదండ్రులను తాజా పరిణామాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఆటోమేషన్ ప్రభావం.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. అమెరికాలో ట్రంప్ ప్రకటనల ప్రకంపనలు.. పారిశ్రామిక అవసరాలను గుర్తించడంలో విద్యార్థుల వైఫల్యం.. ఇలా అనేక కారణాలు క్యాంపస్‌లో కొలువులు దక్కకుండా అడ్డుపడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 212 ఇంజనీరింగ్ కళాశాలల్లో 2.74 లక్షల విద్యార్థులున్నారు. వీరిలో ఫైనలియర్ విద్యార్థులు దాదాపు 80 వేల వరకు ఉంటారు. మొత్తం కాలేజీల్లో 14 ప్రభుత్వ, 198 ప్రైవేటు కళాశాలలు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనే కొలువుతీరాయి. రెండేళ్ల కిందటి వరకు ఇక్కడి ప్రముఖ కళాశాలల్లో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉండేవి. చిన్న, పెద్దా కంపెనీలను కలుపుకొంటే ఈ రెండు జిల్లాల్లో దాదాపు 20-25 శాతం విద్యార్థులు క్యాంపస్ వీడేలోపే ప్లేస్‌మెంట్ లెటర్ అందుకునేవారు.

అదే జిల్లాల్లో అయితే, దాదాపు 10 శాతం ఉద్యోగాలొచ్చేవి. రాష్ట్రవ్యాప్తంగా ఉండే 80 వేల మంది ఫైనలియర్ విద్యార్థుల్లో రెండేళ్ల కిందట దాదాపు 20 వేల మంది క్యాంపస్ సెలక్షన్లకు ఎంపికైతే, ఏడాది కిందట 15 వేల మందికి కొలువులు దక్కాయి. ఈ ఏడాది ఆ సంఖ్య 7000 దాటలేదు.

ఐటీ వెలవెల

- 23% పడిపోయిన నియామకాలు.. టైర్2, టైర్3 పట్టణాల్లో 38% మాత్రమే
- విజ్డమ్‌జాబ్స్.కాం అధ్యయనంలో వెల్లడి

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్లు పడిపోయాయి. టైర్1 నగరాల్లో 75% మాత్రమే ప్లేస్‌మెంట్లు జరుగుతుంటే.. టైర్2, టైర్3 నగరాల్లో ఇవి 38% మాత్రమే. ఐటీ సర్వీసుల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్లు 23% పడిపోతే.. కోర్ ఇంజనీరింగ్‌లో ఇది 26% ఉంది. ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ పోర్టల్ 'విజ్డమ్ జాబ్స్.కాం' నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, పుణెల్లోని 120 కంపెనీలు, 50 విద్యా సంస్థల్లో ఇది సర్వే చేసింది. ప్రఖ్యాత విద్యా సంస్థల్లో ప్లేస్‌మెంట్లు కొద్దిగా పెరిగినా, పట్టణాల్లోని కాలేజీల్లో మాత్రం సగానికి సగం పడిపోయాయి. గత రెండేళ్లుగా టైర్2, టైర్3 విద్యా సంస్థల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్లు 21% తగ్గితే, క్యాంపస్‌లకు కంపెనీల రాక 30% పడిపోయింది. అదే సమయంలో, కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్, డాటా సైన్స్, రోబోటిక్స్, ఆగ్‌మెంటెడ్, వర్చ్యువల్ రియాలిటీ తదితరాలకు పెద్దపీట వేస్తున్నాయి. అవి చదివిన విద్యార్థుకు 35-40% అధికంగా చెల్లించడానికి చాలా కంపెనీలు ముందుకొస్తున్నాయి. ద్వితీయ శ్రేణి పట్టణాల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, అనలిటికల్ స్కిల్స్ లేకపోవడం విద్యార్థులకు సమస్యగా మారింది. టైర్1 నగరాల్లో కేవలం 19% ఇంజనీరింగ్ పట్టభద్రులు మాత్రమే కొలువులు సాధిస్తుంటే, మిగిలిన పట్టణాల్లో అది 14% మాత్రమే. క్యాంపస్ సెలక్షన్లలో 2014-15లో 78%, 2015-16లో 79% మందికి ఉద్యోగాలు వస్తే 2016-17లో అది కాస్తా 66%కి పడిపోయింది.

జిల్లాల్లో నామమాత్రమే!

రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల తర్వాత ఎక్కువ ప్రాంగణ నియామకాలు జరిగేది వరంగల్‌లోనే. జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించిన ఎన్‌ఐటీ, కాకతీయ వర్సిటీ కారణంగా అనేక ఎంఎన్‌సీలు క్యాంపస్‌కు వచ్చేవి. గత మూడేళ్లుగా జిల్లాలోని మూడు ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లోని విద్యార్థులను గూగుల్, టీసీఎస్, పోలారిస్, క్యాప్ జెమినీ, హ్యుండాయ్, శాంసంగ్ వంటి దిగ్గజ కంపెనీలు భారీ ప్యాకేజీలతో ఎంపిక చేసుకున్నాయి. కానీ, ఈ ఏడాది ఎంపికలు నామమాత్రంగానే ఉన్నాయి. ప్రముఖ కంపెనీల స్థానంలో చిన్నపాటి కంపెనీలు వస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని ఓ ప్రముఖ కాలేజీలో గత ఏడాది కంపెనీలు నిర్దేశించిన ఎలిజిబిలిటీ క్రైటీరియాలో (కనీసం 85 శాతం మార్కులు వంటి అర్హతలు) అర్హత సాధించిన వారిలో 80% ఉపాధి పొందగా, ఈసారి 40% కూడా దాటలేదు. ఎంపికైన వారికి కనీస వార్షిక వేతనం కూడా గత మూడేళ్లుగా కనీసం రూ.3 లక్షలు ఉంటే.. ఈసారి రూ. 1.50 నుంచి 1.80 లక్షల వరకు మాత్రమే!

- ఖమ్మం జిల్లాలో గతేడాది అమెజాన్, కోటక్ మహీంద్ర, వేదాంత, సువిధ కంపెనీలు దాదాపు 120 మందిని ఎంపిక చేసుకున్నాయి. ఈ ఏడాది ఎలాంటి నియామకాలు జరగలేదు.
- ఉమ్మడి మెదక్ జిల్లాలో 7 కాలేజీలుంటే, గత విద్యా సంవత్సరంలో టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్ వంటి సంస్థలు నియామకాలు భారీగానే చేపట్టాయి. దాదాపు 400 మంది ఎంపికయ్యారు. ఈసారి ఒక్క కళాశాలలో ఎంపిక ప్రక్రియ ఇప్పుడే ప్రారంభమైంది.
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 30 కాలేజీలుండగా దాదాపు 8500 మంది ఫైనలియర్ చదువుతున్నారు. గత ఏడాది 150 మందిని క్యాంపస్‌లో ఎంపిక చేసుకోగా ఈసారి నియామకాల్లేవు. కొన్ని కాలేజీల్లో మొదటి దశ ఎంపికలు పూర్తవగా.. తుది దశ ఇంటర్వ్యూల కోసం విద్యార్థులు నిరీక్షిస్తున్నారు.
- నిజామాబాద్ జిల్లాలోని 3 కాలేజీల్లో 210 మంది ఫైనలియర్ విద్యార్థులున్నారు. గత ఏడాది కాగ్నిజెంట్, క్యాప్ జెమినీ పలువురిని ఎంపిక చేసుకోగా, ఈ ఏడాది సున్నా. మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో రెండు, మూడు కళాశాలల్లోనే ప్రక్రియ ప్రారంభమైంది.

భారీ ఆశలపై నీళ్లు

ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరేముందు విద్యార్థులు, తల్లిదండ్రులు ఎక్కువగా విచారించేది అక్కడి క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ గురించే. అవి సంతృప్తికరంగా ఉంటే లక్షల్లో డొనేషన్లకూ వెనకాడేవారు కాదు. ఎలాగోలా క్యాంపస్‌లోనే ఉద్యోగం కొట్టాలన్న లక్ష్యంతో విద్యార్థులుండేవారు. కళాశాలలు సైతం తమ బ్రాండ్‌ను పెంచుకునేందుకు ఎక్కువ కంపెనీలను ఆహ్వానించేవి. ఇప్పుడు అసలు క్యాంపస్ సెలక్షన్లు లేకపోవడంతో భారీ ఆశలు పెట్టుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. క్యాంపస్‌లో అవకాశం చేజారితే బయటికి వచ్చాక ఒక్కో ఉద్యోగం కోసం వేలాది మందితో పోటీ పడాల్సి రావడం వారి ఆందోళనకు ప్రధాన కారణం.

మెషీన్ లెర్నింగ్ తప్పనిసరి



పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ కంపెనీల అవసరాలు మారుతున్నాయి. ఉద్యోగాలూ తగ్గుతున్నాయి. కంపెనీల అవసరాలకు అనుగుణంగా మారిన వారికే ఉద్యోగాలు లభిస్తున్నాయి. గతంలో ఇంగ్లీషు భాషపై పట్టును ప్రధానంగా పరిశీలించేవారు. ఇప్పుడు మెషీన్ లెర్నింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లో పరిజ్ఞానాన్ని చూస్తున్నారు. కోడింగ్ కాంటెస్టుల్లో ప్రతిభ చూపుతున్న వారికి, ప్రోగ్రామింగ్, అనలిటిక్స్‌లో పట్టున్న వారికి ఉద్యోగాలకు కొదవలేదు. ఈ నైపుణ్యం లేకనే విద్యార్థులు ఉపాధికి దూరమవుతున్నారు. విద్యార్థులు ప్రథమ సంవత్సరం నుంచే ఈ అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తే ఉపాధి అవకాశాలకు కొదువ ఉండదు.

-విక్టర్ శామ్యూల్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్, హైదరాబాద్

కో ఆప్షన్ ఎలా?

(మొదటి పేజీ తరువాయి)

కట్టబెట్టడం వంటి అంశాలపై చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.

60 శాతం దాటనున్న రిజర్వేషన్లు..

పంచాయతీరాజ్ సంస్థల్లో రిజర్వేషన్లు ఎంత వరకు ఉంటాయన్న దానిపైనా చర్చించారు. ఎన్నికల రిజర్వేషన్లకు 2011 జనాభా లెక్కలను ప్రామాణికం చేసుకోవాల్సి ఉంటుంది. అప్పటికి రాష్ట్రం విడిపోలేదు. అనంతరం రాష్ట్ర విభజన జరిగినందున 2011 లెక్కల ప్రకారం.. తెలంగాణలో ఉన్న ఆయా వర్గాల జనాభాను పరిగణించి రిజర్వేషన్లు అమలు చేయాలి. సమైక్య రాష్ట్రంలో ఎస్టీలు 6% కాగా, ఎస్సీలు 16శాతంగా ఉన్నారు. రాజ్యాంగపరంగా వారికి దామాషా రిజర్వేషన్లు అమలు చేశారు. విభజన నేపథ్యంలో తెలంగాణ పరిధిలో ఎస్టీల జనాభా 10% వరకు ఉంది. ఎస్సీలు కూడా దాదాపు 16% ఉన్నారు. గతంలో బీసీలకు 34 శాతంగా రిజర్వేషన్లు అమలు చేశారు. దీని ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు 60% దాటనున్నాయి.

సర్పంచ్‌పై క్రమశిక్షణ చర్యలకు ట్రైబ్యునల్

సర్పంచులపై కలెక్టర్ తీసుకునే క్రమశిక్షణ చర్యలపై అప్పిలేట్ అథారిటీగా ట్రైబ్యునళ్లను ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందన్న దానిపైనా మంత్రుల కమిటీ చర్చించింది. ఇప్పటివరకు సర్పంచులపై తీసుకునే క్రమశిక్షణా చర్యలపై అప్పిలేట్ అథారిటీగా ప్రభుత్వం తరపున పంచాయతీరాజ్ శాఖ మంత్రే వ్యవహరిస్తున్నారు. ట్రైబ్యునల్ లాంటి వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా మరింత పారదర్శకంగా వ్యవహరించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని మంత్రి జూపల్లి అధికారులకు సూచించారు. చట్టానికి లోబడి వ్యవహరించని ప్రజలకు జరిమానా విధించే హక్కును కూడా సర్పంచ్ నేతృత్వంలోని పాలకవర్గానికి కల్పించడంపై చర్చించారు. రోడ్లపై చెత్త వేయడం, ఇంట్లోని నీటిని వీధుల్లోకి వదలడం, రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం సహా 22 అంశాల్లో నిబంధనలు ఉల్లంఘించే వారికి పంచాయతీ పాలకవర్గమే జరిమానా విధించే అంశంపైనా చర్చించారు. పంచాయతీల్లో జరుగుతున్న నిధుల వ్యయం, పన్నుల వసూళ్ల లాంటివన్నీ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలనే నిబంధనను చట్టంలో పొందుపర్చే అంశంపైనా చర్చించారు. ఇందుకోసం ప్రతి పంచాయతీలోనూ ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సరిగా పనిచేయని కార్యదర్శులను సరెండర్ చేసే అధికారాన్ని పాలకవర్గానికి కట్టబెట్టే దిశగానూ సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డితో పాటు సీఎం కార్యాలయ ముఖ్య కార్యదర్శి నర్సింగ్‌రావు, అదనపు కార్యదర్శి స్మితా సబర్వాల్, అదనపు అడ్వకేట్ జనరల్ రాంచందర్‌రావు, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్, కమిషనర్ నీతూప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేయాలి

ముగ్గురు పిల్లలుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా పేర్కొంటూ 1995లో విధించిన నిబంధనను కొత్త చట్టంలో ఎత్తివేయాలని ఉపసంఘం ఛైర్మన్ జూపల్లికి తెలంగాణ గిరిజనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ గాంధీనాయక్ వినతిపత్రం అందజేశారు.

నాడు కేసీఆర్‌ను తిట్టిన ముం.. కొడుకులే నేడు కేబినెట్‌లో..

ఉద్యమకారులందరికీ గుర్తింపు కార్డులివ్వలేం: నాయిని

బర్కత్‌పుర/హైదరాబాద్, జనవరి 11: 'నాడు సీఎం కేసీఆర్‌ను బండ బూతులు తిట్టిన ముం... కొడుకులే నేడు ఎమ్మెల్యేలు, ఎంపీలుగా, రాష్ట్ర కేబినెట్‌లో మంత్రులుగా కొనసాగుతున్నార'ని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తిట్టినోళ్లు, తిట్టనోళ్లు ప్రస్తుతం ముఖ్యమైన పదవుల్లో కొనసాగుతున్నారని, తెలంగాణను వ్యతిరేకించిన టీడీపీని నామరూపాల్లేకుండా చేయడానికే ఆ పార్టీకి చెందిన వారిని టీఆర్ఎస్‌లో చేర్చుకున్నామని ఆయన స్పష్టం చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం ముద్రించిన 2018 క్యాలెండర్‌ను నాయిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి మర్రిచెన్నారెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చలేదని, రాష్ట్రంలో మగాడు అంటే చెన్నారెడ్డేనని కితాబిచ్చారు. 1969 ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ ఆవిర్భవించిందన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని, ఎన్నో శక్తులు అడ్డుకున్నా తెలంగాణ రాష్ట్రం సాధించి తీరామని ఆయన చెప్పారు. ఇక, రైతులకు 24 గంటల కరెంటు అందజేస్తూ సీఎం కేసీఆర్ కొత్త చరిత్ర సృష్టించారని కొనియాడారు. 1969 తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు. 1969తో పాటు మలిదశ ఉద్యమంలో ఎంతో మంది పాల్గొన్నారని, వారందరికీ పింఛన్లు, గుర్తింపు కార్డులు, బస్‌పాస్‌లు ఇవ్వడం సాధ్యంకాదని హోంమంత్రి స్పష్టం చేశారు. అయితే, ఉద్యమంలో అమరులైన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, రూ.10లక్షల ఆర్థిక సహాయం, ఇంటిలో ఒకరికి ఉద్యోగం ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రహరి రామరాజు, ప్రధాన కార్యదర్శి సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



1969 తెలంగాణ ఉద్యమకారుల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

పాటతో పరాచికాలొద్దు

- ఉద్యమ ధూంధాం ఇప్పుడో దుకాణం
- సారు దగ్గరకు పోయిన కళాకారులంతా తాలే
- అసలు విత్తనాలు బయటే ఉన్నాయి.. తిరగబడతాయి : అందెశ్రీ

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): "తెలంగాణ ధూంధాం ఇప్పుడు ఓ దుకాణంగా మారింది. తాగి వాగే వాళ్లంతా సారు దగ్గర తాకట్టు పడ్డారు. అయితే, వాళ్లంతా తాలు మాత్రమే. తెలంగాణ ప్రజలను మరోసారి ఉద్యమం వైపు నడిపించే అసలైన విత్తనాలు బయటే ఉన్నాయి. అవే ఉద్యమ పాట కాబోతున్నాయి. పాటతో పరాచకాలొద్దు" అని టీఆర్ఎస్ సర్కారును ప్రముఖ కవి అందెశ్రీ హెచ్చరించారు. పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ పేరుతో అంగడిగా మార్చొద్దన్నారు. కావాల్సింది బంగారు తెలంగాణ కాదని.. ఎన్నికైన 119 మంది ప్రజాప్రతినిధులకు మాట్లాడే అవకాశం ఉన్న తెలంగాణ కావాలన్నారు. 21న ఏర్పాటు కానున్న తెలంగాణ ఇంటిపార్టీ సాంస్కృతిక సైన్యం ఆవిర్భావ సభ నేపథ్యంలో ఆ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ అధ్యక్షతన గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అందెశ్రీ.. సీఎం కేసీఆర్ పేరును ప్రస్తావించకుండానే ఆయనపై విమర్శలు గుప్పించారు. "లేక దరిద్రం ఉండొచ్చు కాని లేకి దరిద్రం ఉండరాదు" అని సీఎం కేసీఆర్‌పై మండిపడ్డారు. తెలంగాణ ఇంటిపార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నవ్వే విషపు నవ్వు అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈనెల 21న బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఇంటిపార్టీ సాంస్కృతిక సైన్యం ఏర్పాటు కాబోతుందన్నారు.

కుంభమేళా తరహాలో మేడారం జాతరకు ఏర్పాట్లు

- ప్రత్యేక అధికారిగా కరుణ నియామకం.. అధికారులతో సీఎస్ సమీక్ష



హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మేడారం జాతరకు కుంభమేళా తరహాలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్ ఆదేశించారు. మేడారం జాతర ఏర్పాట్లపై ఆయా విభాగాల అధికారులతో సచివాలయంలో సీఎస్ గురువారం సమీక్ష నిర్వహించారు. గతంలో వరంగల్ కలెక్టర్‌గా పనిచేసిన కరుణకు సమ్మక్క సారలమ్మ జాతర ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగించనున్నట్లు సీఎస్ తెలిపారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగే ఈ జాతరకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించాలని, అందుకు సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. భక్తుల సౌకర్యార్థం హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి తేవాలన్నారు. విదేశీ యాత్రికుల కోసం అత్యున్నత సదుపాయాలతో ప్రత్యేక వసతి సదుపాయం కల్పించాలన్నారు. సాంస్కృతిక శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి జాతర కార్యక్రమాల్ని పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. జాతరకు దేశంలోని అన్ని రాష్ట్రాల గిరిజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రులు, సెక్రటరీలు, గిరిజన పార్లమెంటు సభ్యుల్ని ప్రత్యేకంగా ఆహ్వానించాలని సీఎస్ ఆదేశించారు. సాంస్కృతిక, దేవాదాయశాఖ అధికారులు జాతర ఏర్పాట్లపై శాఖలవారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఎస్పీ సింగ్ ఆదేశించారు. కాగా, ఢిల్లీలో గురువారం కేంద్ర మంత్రి ఆల్ఫోన్స్‌ను కలిసిన ఎంపీ దత్తాత్రేయ.. మేడారం జాతరకు రావాలని ఆహ్వానించారు.

రూ.50 కోట్ల విలువైన కొకైన్ స్వాధీనం

- సంగారెడ్డి జిల్లాలో డీఆర్ఐ అధికారుల దాడులు
- ముగ్గురి అరెస్టు.. 50 ప్యాకెట్లు పట్టివేత

ఆంధ్రజ్యోతి , జనవరి (సంగారెడ్డి) : సంగారెడ్డి పట్టణ శివారులో రూ.50 కోట్ల విలువైన కొకైన్‌ను డీఆర్ ఐ అధికారులు పట్టుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం నుంచి కొకైన్‌ను హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు డీఆర్ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్)కు సమాచారం అందింది. దీంతో వారు గురువారం రాత్రి సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోలు గేటు వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కర్ణాటక నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న బ్రీజా కారును తనిఖీ చేస్తుండగా.. సుమారు రూ. 50 కోట్లు విలువైన 50 కొకైన్ ప్యాకెట్లు పట్టుబడ్డాయి. ఒక్కొక్క ప్యాకెట్‌లో 50 గ్రాములు ఉన్నట్లు సమచారం. వీటిని స్వాధీనం చేసుకుని కారులోని ముగ్గురు వ్యక్తులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అయితే.. వీరు ఎవరన్నది తెలియడం లేదు. కాగా.. డీఆర్ఐ అధికారుల తనిఖీ గురించి స్థానిక పోలీసులకు సమాచారం లేదు. విషయం తెలిసి తర్వాత వచ్చినా డీఆర్ఐ అధికారులు వారిని దగ్గరకు రానివ్వలేదు.



డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటున్న డీఆర్ఐ అధికారులు

లోకం తీరు



మట్టి, నీళ్లకు బదులు ఈసారి బొబ్బట్లు, అరిసెలు ఇచ్చి పంపుదాం సార్!!

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	8.0	31.2
రామగుండం	13.4	31.4
హైదరాబాద్	15.3	32.2
వరంగల్	15.5	30.5
ఖమ్మం	18.0	33.0

ఆదిలాబాద్‌లో 8 డిగ్రీలు

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్‌లో గురువారం నాటి రాత్రి ఉష్ణోగ్రత 8 డిగ్రీల మేర నమోదైంది. రాష్ట్రంలో పలు చోట్ల సాధారణం కంటే తక్కువగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భద్రాచలం, ఖమ్మంలలో 4 డిగ్రీలు, రామగుండంలో 3 డిగ్రీలు, మెదక్, హన్మకొండ, మహబూబ్‌నగర్‌లో 2 డిగ్రీలు, హైదరాబాద్, నిజామాబాద్‌లో ఒక డిగ్రీ మేరకు సాధారణం కంటే తక్కువగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది

అంగుళం కూడా ఇచ్చేది లేదు



ఉగ్రవాదులు చొరబడే సరిహద్దుల్లో నేవీ అవసరం ఉంది. నేవీకి చెందిన ప్రతిఒక్కరూ దక్షిణ ముంబైలోనే ఎందుకు ఉండాలనుకుంటున్నారు? నావికాదళ అధికారులు వచ్చి స్థలం కావాలని నన్ను అడిగారు. దక్షిణ ముంబైలో నేవీకి అంగుళం స్థలం కూడా ఇచ్చేది లేదు. ఈ విషయంలో మీరెవరూ నా దగ్గరకు రావొద్దు.

- కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ

గుర్రం పారిపోయాక తాళం వేసినట్లు..



ఆధార్ నంబరు ద్వారా ప్రజలకు నష్టం జరిగిన తర్వాత భద్రతా చర్యలు చేపట్టినా లాభమేంటి? కోట్లాది మంది ఇప్పటికే పలు సర్వీసు ప్రొవైడర్లకు ఆధార్ నంబరు ఇచ్చేశారు. గుర్రం పారిపోయిన తర్వాత గుర్రపుశాలకు తాళం వేసినట్లు ఉంది.

-మాజీ కేంద్ర మంత్రి చిదంబరం

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.74.82	పాత ధర 66.28
కొత్త ధర రూ.74.82	కొత్త ధర 66.28
మార్పులేదు	మార్పులేదు

చలికాలంలో బరువు పెరుగుతున్నారా..



టొరంటో, జనవరి 11: చలికాలంలో సాధారణంగానే బరువు పెరుగుతుంటాం. దానికి కారణం.. చలికాలంలో సూర్యరశ్మి సరిపడా శరీరానికి అందకపోవడమే అంటున్నారు శాస్త్రవేత్తలు. సూర్యరశ్మితో విటమిన్ డీ ఒక్కటే కాదు.. బరువు కూడా తగ్గొచ్చని కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ అల్బెర్టా పరిశోధకులు తెలిపారు. చర్మం కింద ఉండే కొవ్వు కణాలు ఎండకు స్పందిస్తున్నట్లు గుర్తించామని, ఎండ తగిలి ఆ కణాలు సంకోచించి దానిలో కొవ్వును కలిగి ఉండే లిపిడ్లు బయటికి వస్తాయని వివరించారు. అయితే, ఎండలో ఉంటేనే బరువు తగ్గుతారని తాము సూచించడం లేదని పేర్కొన్నారు.

ఒత్తిడి ఆరోగ్యాన్ని ఎలా పాడుచేస్తుందంటే..



వాషింగ్టన్, జనవరి 11: ఒత్తిడికి గురైనపుడు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంటుందని మనకు తెలుసు. అయితే, ఆరోగ్యం ఎలా పాడవుతుందో తెలీదు. తాజాగా, అమెరికాలోని మిచిగాన్ స్టేట్ వర్సిటీ శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలో ఒత్తిడికి సంబంధించిన కణాలు ఆరోగ్య వ్యవస్థపై ఎలా ప్రభావం చూపుతాయో వెల్లడైంది. కోర్టికోట్రొపిన్ రిలీజింగ్ ఫ్యాక్టర్(సీఆర్ఎఫ్-1) అనే ఒత్తిడి గ్రాహకం.. 'మాస్ట్' అనే రోగనిరోధక కణాలకు సంకేతాలు పంపి వాటిని లొంగదీసుకుంటుందని పరిశోధకులు తెలిపారు.

ప్రజల హక్కులను హరిస్తే ఎలా?

- తెలంగాణలో అడుగడుగునా ఆంక్షలే
- సీఎం కేసీఆర్‌కు మానవహక్కుల వేదిక బహిరంగ లేఖ

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలో అడుగడుగున ఆంక్షలు విధిస్తున్నారని, సెక్షన్ 30, 144ను విచక్షణారహితంగా అమలు చేస్తున్నారని మానవ హక్కుల వేదిక ఆరోపించింది. ప్రజల హక్కులను హరిస్తే ఎలా? అని ప్రశ్నించింది. ఈ మేరకు పలు ప్రశ్నలు సంధిస్తూ సీఎం కేసీఆర్‌కు 12 పేజీల బహిరంగ లేఖ రాసింది. సమస్యలపై రైతులు నిరసన తెలిపినా అక్రమ కేసులు బనాయిస్తున్నారని మానవ హక్కుల వేదిక అధ్యక్షుడు జి.మాధవరావు, ప్రధాన కార్యదర్శి జి.మోహన్ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల సమావేశాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదని ఆరోపించారు. సీఎంను ప్రజలు కలిసే అవకాశం లేదని, సీఎం ఏ జిల్లాకు వెళ్లినా వందలాది మందిని ముందస్తుగా అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. కోదండరాం, మంద కృష్ణ మాదిగపై అసహనం ప్రదర్శిస్తూ ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తెలంగాణలో పోలీసు పాలన సాగుతోందని ఆరోపణలు గుప్పించారు. ప్రజల హక్కులను ప్రభుత్వం గౌరవించాలని, జవాబుదారీతనంతో వ్యవహరించాలని కోరారు.

భూ రికార్డులకు అత్యాధునిక టెక్నాలజీ

- వ్యవసాయ భూములకు ప్రత్యేక విభాగం
- బ్లాక్ చెయిన్ టెక్నాలజీ మేరకు నిర్వహణ
- అప్పటికప్పుడే లావాదేవీలు రికార్డుల్లోకి

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): భూ రికార్డులను కోర్ బ్యాంకింగ్ తరహాలో నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు బ్లాక్ చెయిన్ (block chain) టెక్నాలజీని వాడుకోవాలని సంకల్పించింది. బిట్‌కాయిన్ సహా యూరప్, అమెరికా దేశాల్లో నగదు చలామణికి దీనిని వాడుతున్నారు. ఈ టెక్నాలజీ ఆధారంగా వెబ్‌సైట్ రూపకల్పనకు టెండర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇక, అన్ని భూముల రికార్డుల నిర్వహణకు 'సమీకృత భూమి రికార్డుల మేనేజ్‌మెంట్ విధానం (ఐఎల్‌ఆర్ఎంఎస్)' అమలు చేస్తారు. ప్రత్యేకంగా వ్యవసాయ భూముల కోసం 'తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రికార్డు మేనేజ్‌మెంట్ సిస్టం' అభివృద్ధి చేస్తారు. దీనిని కోర్ బ్యాంకింగ్ తరహాలో నిర్వహిస్తారు. ఉదాహరణకు, నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం నడింపల్లిలో ఒక రైతు తన పదెకరాల భూమిని విక్రయించిన మరుక్షణమే భూములు ఆయన ఖాతా నుంచి కొనుగోలు చేసిన కొత్త రైతు పేరుమీదికి మారిపోతాయి. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ తహసీల్దారే చేయనుండడంతో అప్పటికప్పుడే లావాదేవీలు రెవెన్యూ రికార్డుల్లో కూడా చేరతాయి. అలాగే, 'ఎలక్ట్రానిక్ టైటిల్ డీడ్ కమ్ పట్టాదార్ పాస్ పుస్తకాల' కోసం టెండర్లు పిలిచారు. శుక్రవారం దీనిపై ప్రిలిమినరీ బిడ్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు.



రిజిస్ట్రేషన్ జరిగేది ఇలా..!

భూములు కొనాలన్నా, విక్రయించాలన్నా తహసీల్దార్ కార్యాలయానికి పత్రాలతో రావాలి. విక్రయదారు ఆధార్‌తోపాటు పట్టాదార్ పాస్ పుస్తకం, సేల్ డీడ్ తీసుకు రావాలి. కొనుగోలుదారు ఆధార్ కార్డు తీసుకొస్తే సరిపోతుంది. రిజిస్ట్రేషన్‌కు రావడానికి ముందే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులను ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. ఆ రశీదులను తీసుకొని తహసీల్దార్ వద్దకు రావాలి. ఆ వివరాలన్నీ సరిచూసుకొని తహసీల్దార్ భూముల రిజిస్ట్రేషన్ చేస్తారు. వెనువెంటనే, రికార్డుల్లో మ్యుటేషన్ కూడా చేస్తారు. దీనికి తహసీల్దార్ బయో మెట్రిక్ (వేలి ముద్ర) తప్పనిసరి. ఆ తర్వాత, పట్టాదార్ పాస్ పుస్తకం నేరుగా యజమాని ఇంటికే కొరియర్‌లో చేరనుంది. రిజిస్ట్రేషన్ కాగానే విక్రయదారుడి వివరాలు పోయి, కొనుగోలుదారు పేర్లు చేరతాయి కాబట్టి అభ్యంతరాలకు అవకాశం ఉండదు. నవీకరించిన రికార్డులు ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటాయి. సమగ్ర వివరాలు మాత్రం వ్యవసాయ శాఖతోపాటు బ్యాంకులు, స్థానిక సంస్థలు లాగిన్ ద్వారా చూసుకోవచ్చు.

ఒక్కరోజే 7 వేల మందికి నోటీసులు!

- పన్ను ఎగవేతదారులపై కొరడా
- వ్యాట్ బకాయిలు రూ.780 కోట్లు
- వారంలో చెల్లించకుంటే జరిమానా, శిక్షలు
- రాష్ట్ర పన్నుల శాఖ హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): 'పన్ను కట్టండి.. లేదంటే జరిమానాలు, శిక్షలు తప్పవు'.. ఇదీ రాష్ట్ర పన్నుల శాఖ హెచ్చరిక. పన్ను ఎగవేతదారులపై ఆ శాఖ కొరడా ఝుళిపిస్తోంది. గురువారం ఒక్క రోజే 7000 మంది పన్ను ఎగవేతదారుల(డిఫాల్టర్లు)కు నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న నాటి నుంచి ఏడు రోజుల్లోగా ఎగవేసిన సొమ్మును చెల్లించాలని స్పష్టం చేసింది. పన్నుల శాఖ, హైదరాబాద్ ఐఐటీ సంయుక్తంగా రూపొందించిన 'రిటర్న్స్ బ్యాలెన్స్ మాడ్యూల్' వ్యవస్థ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ నోటీసులు జారీ చేసింది. జూలై 1 నుంచి జీఎస్టీ అమల్లోకి రాగా.. అంతకుముందు రాష్ట్రంలో వ్యాట్ వసూలు చేసేవారు. వ్యాట్ కింద 2.10 లక్షల మంది వ్యాపారులు నమోదై ఉన్నారు. వీరిలో కొందరు ఏళ్ల తరబడి పన్ను చెల్లించడం లేదు. జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత కూడా వీరి నుంచి ఎలాంటి స్పందన లేదు. ఇలా పన్ను ఎగ్గొట్టినవారి వివరాలను అధికారులు సేకరించారు. ఎగవేతదారులు ఏడు రకాలుగా ఉన్నట్లు తేల్చారు. కొంత మంది కోర్టు కేసులను సాకుగా చూపి ఎగ్గొడుతుండగా.. మరికొందరు డబ్బులు లేవనో, నష్టాల బారిన పడ్డామనో, వ్యాపారాలను మూసేశామనో.. కారణాలు చెబుతూ పన్ను చెల్లించడం లేదు. ఇలాంటి వారి నుంచి 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు రూ.780 కోట్ల పన్ను రావాల్సి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇదంతా రాష్ట్ర ఖజానాకే చెందుతుంది. దీంతో రాష్ట్ర పన్నుల శాఖ ఆన్‌లైన్ నోటీసులు జారీ చేస్తోంది.

జీఎస్టీ ఎగవేత రూ.185 కోట్లు..

వ్యాట్ ఎగవేత రూ.780 కోట్లు కాగా.. జూలై నుంచి అమలులోకి వచ్చిన జీఎస్టీలోనూ ఎగవేతలు నమోదవుతున్నాయి. ఆర్నెల్లలోనే రూ.185 కోట్ల జీఎస్టీని ఎగ్గొట్టారు. ఇదివరకు వ్యాట్ చెల్లించి, జీఎస్టీ నెట్‌వర్క్ కింద నమోదై, నెలనెలా రిటర్న్‌లు దాఖలు చేస్తున్నవారే పన్ను ఎగ్గొడుతుండడం గమనార్హం. ప్రతిసారి హెచ్చరిస్తున్నా.. పన్ను చెల్లించడం లేదని అధికారులు చెబుతున్నారు. వీరికే నోటీసులు జారీ చేశారు.

పథకాల అమలుకు పన్నులే వనరులు

ప్రభుత్వం ప్రజల కోసం వివిధ పథకాలను అమలు చేస్తోంది. వాటికి నిధులు వెచ్చించాలంటే పన్ను రాబడిని లక్ష్యం మేరకు సాధించాల్సి ఉంది. కానీ, రాష్ట్రంలో కొందరు పన్నును ఎలా ఎగ్గొడదామా అని ఆలోచిస్తున్నారు. రాష్ట్ర ఖజానాకు చేరాల్సిన నయాపైసాతో సహా వసూలు చేయాలన్న ఉద్దేశంతో కొత్తగా ఎగవేతదారుల గుర్తింపు వ్యవస్థను మెరుగుపర్చాం. నోటీసులు జారీ చేస్తున్నాం. స్పందించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

- సోమేశ్‌కుమార్, రాష్ట్ర పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శి

రైతులకు 2 లక్షల రుణ మాఫీ



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు: ఉత్తమ్

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. పంటలకు గిట్టుబాటు ధరలు, బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించేలా మ్యానిఫెస్టో రూపొందిస్తామని వెల్లడించారు. గాంధీభవన్‌లో కిసాన్ ఖేత్ మజ్దూర్ కాంగ్రెస్ చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నాలుగేళ్లుగా రైతులు నష్టపోతుంటే పట్టించుకోని కేసీఆర్.. ఎన్నికల వేళ 4వేల పెట్టుబడి ఇస్తామంటున్నారని విమర్శించారు. ఆర్మూరులో ఇటీవల నిర్వహించిన రైతు సదస్సులో రూపొందించిన డిక్లరేషన్‌కు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి మంచి స్పందన వచ్చిందని, దీనిని మరింత ప్రచారం చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ నెల 17న కొత్త జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయాలన్నారు. 31 జిల్లాలకు 570 మండలాలకు కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రూ. లక్ష రుణ మాఫీలో భాగంగా రైతులపై పడిన వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరించాలని పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి డిమాండ్ చేశారు. కాగా, 10% రిజర్వేషన్ హామీని మరిపించేందుకు టీఆర్ఎస్సే ఎస్టీల మధ్య వర్గపోరు సృష్టించిందని కాంగ్రెస్ నేత రవీంద్రనాయక్ ఆరోపించారు.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులంటే ఇటలీ నిధుల ప్రవాహమేనని గతంలో విమర్శించిన నరేంద్రమోదీ, మరో ఇరవైరోజుల్లో బడ్జెట్ ఉండగా, దేశంలోకి విదేశీ నిధుల ప్రవాహానికి వీలుకల్పిస్తూ భారీ నిర్ణయాలు చేశారు. దావోస్‌లో జరగబోయే ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశంలో సంస్కరణల పట్ల తన ప్రభుత్వానికి ఉన్న మక్కువను చెప్పుకోవడానికి ఈ చర్యలు ఉపకరిస్తాయి. ఎయిర్ ఇండియా విషయంలో ప్రభుత్వ వైఖరి తెలిసిందే కనుక, దాని విషయంలో చేసిన నిర్ణయం కంటే, సింగిల్ బ్రాండ్ రిటైల్‌లో వందశాతానికి సరేననడమే ప్రధానంగా అందరినీ ఆశ్చర్యపరిచింది. ఎఫ్‌డీఐల విషయంలో ప్రభుత్వం చూపిన ఈ చొరవను కొందరు మెచ్చుకొని ఉండవచ్చును కానీ, ఆర్థికాభివృద్ధి పేరిట రిటైల్ రంగంలో తీసుకున్న నిర్ణయం మాత్రం దేశీయ ఉపాధిని దెబ్బ తీస్తుంది.

బీజేపీ తన ఎన్నికల వాగ్దానాన్ని విస్మరించిందని భారత వర్తకుల సమాఖ్య వాపోతున్నది. నూరుశాతం ఎఫ్‌డీఐ అనుమతి కారణంగా, రిటైల్ మార్కెట్‌లోకి బహుళజాతి సంస్థలు నేరుగా ప్రవేశిస్తాయి. సింగిల్ బ్రాండ్ రిటైల్‌లో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి ఇప్పటికే ఆమోదం ఉన్నప్పటికీ అది ప్రభుత్వానుమతితోనే జరగాలి. ఇప్పుడు ఆటోమేటిక్ మార్గంలో అది జరగడం వల్ల ఎదురుచూపులు చూస్తున్న ఐకియా, నైక్, యాపిల్ వంటివి తక్షణంగా లాభపడబోతున్నాయి. గ్లోబల్‌స్థాయిలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వేగంగా క్షీణించిపోతున్న సమయంలో మోదీ ద్వారాలు తెరిచి ప్రయోజనం లేదని కొందరి వాదన. దానిని అటుంచితే, నరేంద్రమోదీ వ్యక్తిగతంగా దేశీయ వర్తకుల, వ్యాపారుల పక్షపాతి అనీ, ఆయనకు విదేశీ పెట్టుబడులంటే ఏవగింపన్న భావన ఈ వర్గాల్లో ఉండేది. మల్టీ బ్రాండ్ రిటైల్‌లోకి ఎఫ్‌డీఐని అనుమతిస్తూ 2012లో యూపీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పుడు ప్రతిపక్ష బీజేపీ మన్మోహన్ సింగ్‌ను తీవ్రంగా విమర్శించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం ద్వారా ఎంతమంది ఇటాలియన్ వ్యాపారవేత్తలకు ప్రభుత్వం మేలు చేకూర్చబోతున్నదో చెప్పమంటూ మన్మోహన్‌సింగ్‌ను నరేంద్రమోదీ నిలదీశారు. విదేశీ వ్యాపారులను ఆహ్వానిస్తున్నప్పుడు, ఇక్కడ చిల్లరవర్తకం చేయడానికి వచ్చేవారిలో ఇటలీవారెంతమందో తెలియాల్సిందేనని అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి ఓ ర్యాలీలో గర్జించారు. ఆయన గతంలో వేసిన ఈ ప్రశ్నకు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారో తెలియదు కానీ, ద్వారాలు తెరిచే విషయంలో గతంతో పోలిస్తే మోదీ ప్రభుత్వం మరింత ముందడుగువేసింది. ద్వారాలను

ఘన స్వాగతం

'ఆటోమేటిక్'గా మార్చేయడమే కాదు, ముప్పయిశాతం సరుకును స్థానికంగా సేకరించాలన్న నిబంధనను కూడా ఎత్తివేసి మోదీ ప్రభుత్వం బహుళజాతి కంపెనీలకు స్వాగతం పలికింది.

యాభైవేలకోట్ల నష్టాల్లో ఉన్న ఎయిర్ ఇండియాను అమ్మేయాలన్న ఆలోచన ఎప్పటినుంచో ఉన్నదే. పాతికేళ్ళుగా ఈ సంస్థ అమ్మకాన్ని అడ్డుకుంటూ వస్తున్న కార్మిక సంఘాలకు, మోదీ మంత్రివర్గం గతంలో తీసుకున్న నిర్ణయం కానీ, ఇప్పటి విదేశీ నిధుల నిర్ణయం కానీ ఆశ్చర్యపరచదు. ఈ సంస్థను కాపాడటం కష్టమనీ, 30వేల కోట్లు ఖర్చుచేసి దానిని రక్షించడం కంటే, ఆ సొమ్మును విద్యావైద్యరంగాలకు కేటాయించడం ఎంతో ఉత్తమమని నీతి ఆయోగ్ నీతులు చెప్పింది. నాకే కనుక అధికారం ఇస్తే వెంటనే అమ్మేస్తానని ఆర్థికమంత్రి అన్నారు. ఎయిర్ ఇండియాను వదుల్చుకోవడమే తప్ప నిలబెట్టుకొనే ఆలోచన లేదని అనుకుంటున్న తరుణంలో, నికర యాజమాన్య హక్కులు తన వద్దనే ఉంచుకోవాలని ప్రభుత్వం అనుకోవడమే పెద్ద విశేషం. విదేశీ సంస్థలకు వాటాలు అమ్మేస్తే అప్రదిష్టతో పాటు భద్రతాపరమైన సమస్యలు కూడా తలెత్తుతాయన్న వాదన బలంగా ఉన్నది. వాటాలు అమ్మేయాలన్న ఆలోచన తాత్కాలికంగా పక్కనపెట్టి, ప్రత్యామ్నాయ ఆలోచనలు చేయమని పార్లమెంటరీ పానెల్ సూచించిన మర్నాడే ప్రభుత్వం 49శాతం ఎఫ్‌డీఐని అనుమతించడం విశేషం. వాటాల్లో కొంత అమ్మేసే ఆలోచనతో ప్రభుత్వం ఇప్పటికే అనధికారిక చర్చలు చేసినా స్పందన పెద్దగా లేకపోవడంతో ఈ నిర్ణయానికి వచ్చివుండవచ్చు. అనధికారిక చర్చల దశలో టాటా సన్స్ ఉత్సాహం చూపినట్టుగా వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, 'ఎయిర్ ఇండియా మహారాజ్' మనసెరిగిన టాటాలే దానిని కొనడం సముచితం అంటూ, టాటాలనుంచి గతంలో అది ఎలా ప్రభుత్వం చేతిలోకి ఎలా వచ్చిందో మీడియా కథనాలు కూడా రాసింది. అయితే, వాటాల విషయంలోనూ, ఆస్తులూ అప్పుల విషయంలోనూ, ముఖ్యంగా 20వేల మంది ఉద్యోగుల విషయంలోనూ ఉన్న అనుమానాలు భయాలే అందరినీ వెంటాడుతూ, ఎవరూ ముందుకు రాకపోవడానికి కారణమయ్యాయి. ఇప్పుడు 49శాతం ఈక్విటీ పెట్టుబడులకు విదేశీ సంస్థలను అనుమతించాలన్న నిర్ణయం ఎయిర్ ఇండియావైపు అనేకులు మొగ్గడానికి వీలు కల్పించవచ్చు. పోటీపడుతున్న సంస్థల సంఖ్య పెరిగినప్పుడు మంచి ధర దక్కుతుందన్న ఆశ అటుంచితే, అమ్ముకోవాలన్న ఆశయం ప్రధానంగా నెరవేరుతుంది. 'రెడ్ టేప్' తొలగించి, రెడ్ కార్పెట్‌తో విదేశీ పెట్టుబడిదారులకు స్వాగతం పలకాలన్న నరేంద్రమోదీ విధానానికి వివిధ రంగాల్లో జరిగిన కొత్త ఎఫ్‌డీఐ నిర్ణయాలు అద్దం పడుతున్నాయి. ఎఫ్‌డీఐలతో పాటు విదేశీ విలువలు, వినియోగదారీతనం కూడా ఈ దేశంలోకి ప్రవహించి దేశం భ్రష్టుపట్టిపోతుందని వాదిస్తూ, ముఖ్యంగా రిటైల్ రంగంలో ఎఫ్‌డీఐని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చిన ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంఘాలు ఈ సంస్కరణలపై ఎలా పోరాడతాయో చూడాలి.

వేదాంత విప్లవకారుడు

పారిశ్రామిక విప్లవం ఒక పెనుమార్పును తీసుకు వచ్చింది. పాశ్చాత్యదేశాలలో జాతీయ భావాలు బలపడి జాతీయ రాజ్యాలు ఏర్పడుతున్న సమయమది. భారత దేశంలో కూడా బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జాతీయ చైతన్యం బలం పుంజుకుంటున్న సమయమది. ఎక్కడ చూసినా జాతీయభావాలు వెల్లువెత్తుతున్న ఆ సమయంలో ఇద్దరు గొప్ప వ్యక్తులు జన్మించారు: 1818లో పాశ్చాత్యదేశాల్లో కారల్‌మార్క్స్, 1863లో ప్రాచ్య దేశమైన భారత్‌లో వివేకానందుడు. ఒకరు మానవ చరిత్రను గతి తార్కిక భౌతికవాద పద్ధతిలో వ్యాఖ్యానించి భావి నాగరికతను విప్లవాత్మకం చేసేందుకు ప్రయత్నించగా; మరొకరు భౌతికవాద నాగరికత ఉత్థానపతనాలను పరిశీలించి మన మతవ్యవస్థలను హేతుబద్ధమైన, చైతన్యశీలమైన వేదాంతపు తర్కంతో విప్లవీకరించారు. మనిషి దోపిడీకి గురికావటానికి, దాస్యంలో నెట్టబడటానికి ఆర్థిక వ్యవహారాలే కీలకమని మార్క్స్; ఏ విప్లవానికైన మానవుని నైతిక, ధార్మిక ప్రవర్తనే కీలకమని వివేకానందుడు చెప్పారు. విలువల దార్శనికతతో సమాజాన్ని ఉన్నతస్థితికి తీసుకొనిపోలేకపోతే భౌతిక సంపద తెచ్చిపెట్టే ప్రగతి పతనం వైపు దారితీస్తుంది. అందుకే భౌతికవాదానికి కొనసాగింపుగా ఆధ్యాత్మికత అవసరమని వివేకానంద భావించారు.

భారతదేశంలో వేల సంవత్సరాలనుండే ఒక మనిషి జీవితానికి లక్ష్యం చతుర్విధ పురుషార్థాలుగా (ధర్మం, అర్థం, కామం, మోక్షం) చెప్పారు. భౌతికసుఖాలు, సంపదలు వద్దనలేదు. అక్కడే మునకలు వేయకుండా సత్యాన్వేషణలో మోక్ష సాధనకు కృషిచేయాలని చెప్పారు. కానీ, కారల్ మార్క్స్ ఆర్థిక వ్యవస్థ, రాజ్యవ్యవస్థ చేసే దోపిడీకి ఎదురుతిరిగి పోరాడాలని, కార్మిక నియంతృత్వం గురించి చెప్పారు. మనిషి జీవిత సమగ్రత గురించి చెప్పలేకపోయారు. తాను చెప్పిన విషయాలు తనకాలంలోనే వక్రీకరణకు గురికావటం చూసి బాధపడ్డారు. 1870లో అనేకసార్లు 'నేను మార్క్సిస్టుని కాదు' అని చెప్పారు. వివేకానందుడు తన జీవితం చివరిరోజున 'వివేకానందుడు ఈ ప్రపంచానికి ఏమిచ్చాడు? ఏం పనిచేసాడు? అన్నది అర్థం చేసుకోవటానికి మరో వివేకానందుడు ఉండవలసి ఉంటే..' అని అంటూనే 'రాబోవు రోజులలో మరెందరో వివేకానందులు జన్మిస్తారు' అని స్వగతంగా పెద్దగానే అనేశారు. మార్క్స్ పాశ్చాత్య దేశాలలో వస్తున్న విపరిణామాలపై విశ్లేషణ చేస్తే, ఆ విపరిణామాల వల్ల, దానిపై జరిగే పోరాటాల వల్ల వచ్చే పతనం నుంచి ఈ ప్రపంచాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి వివేకానందుడు ప్రపంచాన్ని చైతన్యవంతం చేయటానికి ప్రయత్నించారు. వివేకానందుడు సామ్యవాదేకాని మార్క్సులాగా భౌతికవాది కాదు.



వివేకానందుడు హిందూ సమాజ పునరుజ్జీవనానికి, సాంస్కృతిక జాతీయవాదాన్ని శక్తిమంతం చేయటానికి కృషి చేశారు. వివేకానందుడు ఒక ఆధ్యాత్మిక వేత్త, దార్శనికుడు, సామాజిక పరివర్తకుడు. ఆయన భావజాలంతో సాగుతున్న జాతిపునర్నిర్మాణ కార్యంలో పాల్గొని ఆయన కలలుగన్న భారతాన్ని నిర్మిద్దాం.

ఈ దేశంలో సామ్యవాద భావజాల వికాసంలో వివేకానందుని ప్రాముఖ్యతను మొట్టమొదటగా గుర్తించిన వారు కె. దామోదరన్ అనే భారతీయ కమ్యూనిస్టు మేధావి. 'ఇండియన్ థాట్' అనే పుస్తకంలో 'రష్యాలో సామ్యవాద విప్లవం రావటానికి రెండు దశాబ్దాల ముందే వివేకానందుడు సామ్యవాద నినాదాన్ని లేవనెత్తాడు. నవతరానికి ఆయన గొప్ప స్ఫూర్తిదాయకుడు' అని వివరించారు. వివేకానందుని వ్యక్తిత్వాన్ని, సందేశాన్ని సామ్యవాద దేశాలు కూడా ప్రస్తుతించాయి. రష్యా, చైనాలలో వివేకానందుని 120వ జయంతిని అధికారికంగా నిర్వహించారు.

సామాజిక పరివర్తన అనే ఇంజనుకు తగిన ఇంధనం వేదాంతమేనని వివేకానందుని స్పష్టమైన అభిప్రాయం. ఆయన సామాజిక చింతనలో మరో స్పష్టత– 'జాతీయ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థానంలో ఉన్న వారిని పడగొట్టటం కాదు, దిగువన ఉన్న వారిని ఉన్నతస్థితికి తీసుకొనివెళ్ళటం' అన్నది. మార్క్స్ మాత్రం, భారమంతటినీ కేంద్రీకృత సమాజం పైన, సామూహిక జీవనం పైనా ఉంచారు. మార్క్స్‌కు భౌతికవాదమే మూలాధారం. వివేకానందునికి సత్యసిద్ధాంతమైన వేదాంతం ముఖ్యం. 'ఈ దేశం బాగుపడాలంటే జనసామాన్యాన్ని జాగృతపరచాలి. మన జాతి చేసిన అతిపెద్ద పాపం జన సామాన్యాన్ని నిర్లక్ష్యం చేయడం. వారిని ఎదగనిస్తే సమాజం బాగుపడుతుంది. వారికి సకారాత్మకమైన విద్యనందిస్తూ జాగృతం చేయటం మనందరి కర్తవ్యమని' వివేకానందుడు చెప్పేవారు. అందుకే 'దరిద్రదేవోభవ' అన్నది ఆయన మంత్రమయ్యింది.

19వ శతాబ్దం ప్రపంచమంతటా జాతీయభావాలు ఉప్పొంగిన కాలం. ఆ కాలంలో మార్క్స్ మాత్రమే జాతీయభావంపై అంతగా దృష్టి పెట్టలేదు. భావోద్వేగపు దృక్పథం జోలికి పోకుండా ఆర్థిక దృక్కోణానికే పరిమితమైనాడు. వివేకానందుడు సాంస్కృతిక జాతీయవాదానికి పెద్దపీట వేసాడు. జాతీయతకు సంస్కృతే ఆధారం. భౌతికవాద భావజాలంతో దేశ ప్రజల బుర్రలను నింపివేసి వారికి దేవునిపైన, ఆత్మపైన, ఉత్తర గతులపైన నమ్మకాలను ధ్వంసం చేయటానికి వర్గపోరాటం పేరుతో, కార్మికవర్గ నియంతృత్వం పేరుతో హింసాత్మక చర్యలను దేశ విద్రోహకర కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నారు. ఇటువంటి శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి జాతీయ ఐక్యతను కాపాడుకోవాలని వివేకానందుడు చెప్పేవారు.

హిందుత్వంపై వివేకానంద "గర్వసే కహో హమ్ హిందూ హై" అని చెప్పారు. అలా చెబితే వేల సంవత్సరాల మన మహాపురుషుల పరంపర, చరిత్ర, సంస్కృతులు మనకు గుర్తువస్తాయి. వివేకానం దుడు హిందూ సమాజ పునరుజ్జీవనానికి, సాంస్కృతిక జాతీయవాదాన్ని శక్తిమంతం చేయటానికి కృషి చేశారు. ఆయన ఒక ఆధ్యాత్మిక వేత్త, దార్శనికుడు, సామాజిక పరివర్తకుడు. ఆయన భావజాలంతో సాగుతున్న జాతిపునర్నిర్మాణ కార్యంలో పాల్గొని ఆయన కలలుగన్న భారతాన్ని నిర్మిద్దాం.

■ రాంపల్లి మల్లికార్జునరావు


పంచాంగాలను మార్చుకోవాలి!

సంక్రాంతి పండుగ తేదీల గురించి పంచాంగ కర్తలలో భిన్నాభిప్రాయాలున్నట్లు ఇటీవల పత్రికలలో వచ్చింది. ఈ సందర్భంగా మన పంచాంగాలకు వున్న పరిమితులు, అశాస్త్రీయతలలో కొన్నింటిని ప్రజల దృష్టికి తీసుకొస్తున్నాం. 1) మన సౌర కుటుంబానికి సూర్యుడు కేంద్రం కాగా పంచాంగాలు భూమిని కేంద్రంగా ఇప్పటికీ భావిస్తున్నాయి. గెలీలియో, కోపర్నికస్‌లు 500 సంవత్సరాలకు పూర్వమే భూకేంద్ర సిద్ధాంతం తప్పని రుజువుపరిచారు. ఈ తలకిందుల అవగాహనను నిటారుగా నిలుపుకోవాలి. 2) మన గుడులూ గోపురాలలో వుండే నవ గ్రహాలలో భూమి ఉండదు. గ్రహంకాని సూర్యుడు (నక్షత్రం) ఉంటాడు. భూమికి ఉపగ్రహమయిన చంద్రుడు ఉంటాడు. కేవలం గ్రహణ సమయాలలో ఏర్పడే నీడలను రాహు, కేతు గ్రహాలుగా దుష్ట తత్వాన్ని ఆపాదించి ప్రజలను భయపెట్టటాన్ని ఆపు చేయించాలి. భూమిని సూర్యుని చుట్టూ చలిస్తున్న గ్రహంగా మార్పు చేసుకోవాలి. 3) సంక్రాంతి పండుగకు ప్రాతిపదికగా దక్షిణాయనం పోయి ఉత్తరాయణానికి భూ చలనంలో మార్పు సంభవించటం అన్నది మన సంస్కృతిలో ఇమిడివుంది. అది డిశంబర్ 22న జరుగుతూ ఉందని ఆధునిక విజ్ఞాన శాస్త్రాలు చెపుతున్నాయి. ఉత్తరాయణం జనవరి 14న కాదు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే నాటికి 23రోజుల ముందుగా ఉత్తరాయణం ప్రారంభమవుతుంది. అంటే జనవరి14నాటికి 'పుణ్యకాలం' 23 రోజులకు ముందే గడిచి పోయిదన్నమాట! 5) క్రీ.శ. నూరవ సంవత్సరం నుండి 2250వ సంవత్సరం దాకా ఉత్తరాయణం ధనుస్సు రాశిలో సంభవిస్తూ వుంది. ఇంకా 233 సంవత్సరాలు అలాగే ఉంటుంది. అదే మకర రాశిలో గతంలో సంభవించిన మాట నిజమే. (క్రీ.పూ.2050 నుండి క్రీ.శ.100 దాకా) అందుకు కారణం ప్రతి 25,800 సంవత్సరాలకొకసారి భూమి తన మూడవ అక్షం (యాక్సిస్) మీద 360 డిగ్రీలు– అంటే ఒక పూర్తి ఆత్మ ప్రదక్షణం (విషువచ్చలనం)– చేస్తూ ఉండటం. కనుక ప్రస్తుత సంక్రాంతిని ధనుస్సంక్రమణంగా పరిగణించాలన్నమాట. మకర సంక్రమణంగా కాదు. 6) ప్రభుత్వాలు భూ కేంద్ర సిద్ధాంతం మీద ఆధారపడిన పంచాగకర్తలపైన కాక, ఆధునిక ఖగోళ శాస్త్ర విజ్ఞానాలపై ఆధారపడాలి. పిల్లలకు పాఠాలుగా చెప్పే సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని తానూ నమ్మకపోతుంటే అది బహిరంగంగా ప్రకటించాలి. అలా చేయకుంటే సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని ప్రచారం చేయటానికి ప్రాణాలనే బలిచ్చిన లియార్డినో బ్రూనే లాంటి వారి త్యాగాలను అపహాస్యం చేసినట్లవుతుంది. మన పూర్వీకుల నాటి ఖగోళ శాస్త్రజ్ఞులయిన ఆర్యభట్టు, వరాహమిహిరుడు, బ్రహ్మగుప్తుడు, భాస్కరాచార్యుడు లాంటివారు పరిమిత పరికరాలతో, భూ కేంద్రంగానే అయినా గ్రహచలనాలను సాపేక్షంగా నిర్ధారించి స్థూల కాల గణనను చేయగలిగారు. అవి తదనంతర కాలపు శాస్త్రజ్ఞులకు ఆలంబనగా తోడ్పడ్డాయి. అభివృద్ధి చెందుతున్న విజ్ఞాల శాస్త్రాలపై ఆధారపడిన కాల గణన మాత్రమే మరిన్ని నూతన ఆవిష్కరణలతో తన గత కాలపు కొరతలు సవరించుకుంటూ ముందుకు సాగుతుంది. మార్పును నిరాకరించేవి, కొరతలు పూరించుకోలేనివి శాస్త్రాలుగా కాక మూఢ విశ్వాసాలుగా మిగిలిపోతాయి. అందుకే పంచాంగాలను నేటి ఖగోళ శాస్త్ర ఆవిష్కరణల ప్రాతిపదికగా సరిదిద్దుకునేందుకు సిద్ధం కావాలి.

■ **దివికుమార్,** జనసాహితి

వెంటాడుతున్న వలస పాలన

రెండు వందల సంవత్సరాల క్రితం జరిగిన యుద్ధమది. అయినా ఇప్పుడు సామాజిక, రాజకీయ ప్రకంపనలకు కారణమయింది! భీమా–కోరేగాం యుద్ధం ద్విశత వార్షికోత్సవం సందర్భంగా ఈ ఏడాది తొలి రోజున వందలాది దళిత సంఘాల సంయుక్త ప్రదర్శన విషమ పర్యవసానాలకు దారి తీసింది. మహారాష్ట్ర అంతటా అనేక ప్రాంతాల్లో హింసాకాండ భగ్గుమన్నది. సామాజిక ఉద్రిక్తతలు నెలకొన్నాయి. రోజుల తరబడి పత్రికల పతాక శీర్షికల్లో ఉండిన ఈ సంఘటనల మూలాలు బ్రిటిష్ వలసపాలకుల కుట్రపూరిత పాలనలో ఉన్నాయి. తమ సామ్రాజ్యవాద లక్ష్యాల కోసం భారతీయ సమాజంలోని సామాజిక చీలికలు, మత వైషమ్యాలను ఆ పరాయివాళ్ళు చాలా మోసపూరితంగా ఉపయోగించుకున్నారు. ఏడు దశాబ్దాల స్వాతంత్ర్యం తరువాత కూడా భారతీయులలో ఒక వర్గం వారు ఆ వేర్పాటువాద మనస్తత్వంతోనే ఉండిపోవడం ఆశ్చర్యమే కాదు, ఆవేదనా కలిగిస్తోంది.



భిన్న మతాల మధ్య లేదా ఒకే మతంలోని వివిధ శాఖల మధ్య హింసాత్మక ఘర్షణలు మధ్యయుగాల ఐరోపాలో ఒక సర్వసాధారణమైన విషయం. ఇస్లామిక్ దేశాల్లో ఇప్పటికీ షియా–సున్నీ ముస్లింల మధ్య సంభవిస్తున్న ఘర్షణలు వేలాది ప్రజల ప్రాణాలను బలిగొన్నాయి. పాశ్చాత్య దేశాలలో 15–18 శతాబ్దాల మధ్య ప్రొటెస్టెంట్లు, కేథలిక్‌ల మధ్య తరచు జరిగిన యుద్ధాలలో వేలాది అమాయకులు హతమయ్యారు.

భారత్ విషయానికి వస్తే రెండు వాస్తవాలు ప్రముఖంగా కన్పిస్తాయి. ఒకటి– హిందూ అగ్ర వర్ణాలవారు శతాబ్దాలుగా తమ సహ మతస్థులలో ఒక వర్గం వారిని అమానుషంగా అణచివేయడం; రెండు– గురు నానక్‌తో మొదలుకొని ఎంతో మంది వివేకశీలురైన హిందూ ఆధ్యాత్మిక వేత్తలు, రాజకీయ నాయకులు అణచివేతకు గురవుతున్న సామాజిక వర్గాలకు సంపూర్ణ న్యాయం చేయడానికి నిరంతరం పట్టువిడువకుండా కృషి చేస్తూ రావడం. ఈ హిందూ సాంఘిక సంస్కర్తల కృషి ఫలితంగానే ఇప్పుడు ఎవరూ, కనీసం మేధో స్థాయిలోనైనా, అస్పృశ్యతను సమర్థించడం లేదు. ఈ నేపథ్యంలోనే దళితులకు రిజర్వేషన్ల సదుపాయం రాజ్యాంగబద్ధంగా సమకూర్చడం సుసాధ్యమయింది.

మన రాజ్యాంగ సభలో అగ్రవర్ణాల హిందువులే అత్యధికంగా ఉండేవారు. దళితులకు చారిత్రకంగా జరుగుతూ వస్తోన్న అన్యాయాన్ని సంపూర్ణంగా రూపుమాపాలని వారందరూ సంకల్పించారు. ఆ మేరకు దళితులకు రిజర్వేషన్ల సదుపాయం కల్పించారు. పది సంవత్సరాలపాటు మాత్రమే అమలుపరచేందుకు రిజర్వేషన్ల కాలపరిధిని మరో పదేళ్ళపాటు పొడిగించాలని కూడా నిర్ణయించారు. అలా ఎస్సీ రిజర్వేషన్లు ప్రతి పది సంవత్సరాలకూ మరో పదేళ్ళపాటు పొడిగింపబడుతూ వస్తోన్నాయి. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ పార్లమెంటులో, ఈ రిజర్వేషన్ల కాలపరిధి పొడిగింపునకు ప్రతిసారీ ఏకగ్రీవంగా మద్దతు లభిస్తోంది.

మహారాష్ట్రలో ఇటీవల ప్రజ్వరిల్లిన అల్లర్లు 'భారత్‌ను ముక్కలు చేయడానికి కంకణం కట్టుకున్న ముఠా' (బ్రేక్ ఇండియా గ్యాంగ్) పుణ్యకార్యమేనని సరిగానే అభివర్ణించడం జరిగింది. ఈ సువిశాల పుణ్యభూమిని చిన్నచిన్న దేశాలుగా చీల్చివేయడమే ఆ విద్రోహ శక్తుల లక్ష్యం. ఇందుకు తమ కుట్రలలో దళితులను వాడుకొంటున్నాయి. వాస్తవాలను వికృతీకరించి, చరిత్రను వక్రీకరించి దళితులు వెర్సెస్ అగ్రవర్ణ హిందువుల అనే విభజన భావాన్ని ఆ బాధిత వర్గాల మనస్సులలో నెలకొల్పుతున్నాయి. అదే సమయంలో ముస్లింలు, దళితులను ఒక సమ్మేళ్యకూటమిగా సమీకరించడానికి ప్రయత్నిస్తున్నారు. గతంలో ఇటువంటి ప్రయత్నాలు జరిగినా ఫలించలేదు.


సరే, రెండు వందల సంవత్సరాల క్రితం ఈస్టిండియా కంపెనీకి, మరాఠా సైన్యాలకు మధ్య జరిగిన కోరేగాం యుద్ధ చరిత్ర ఏమిటి? 1918 జనవరి 1న కోరేగాం వద్ద కంపెనీ సేనలు మరాఠాలతో తలపడ్డాయి. బ్రిటిష్ సైన్యంలో మహర్‌లే గాక అన్ని మతాల, కులాల వారూ ఉన్నారు. అలాగే పీష్వా పదాతిదళాలలో అట్టడుగు కులాలవారితో సహా అన్ని కులాల, మతాలవారూ ఉన్నారు. మరి కోరేగాం యుద్ధం బ్రిటిష్‌వారికీ, భారతీయులకూ మధ్య జరిగిన యుద్ధంగా గాక, పీష్వాలపై మహర్‌ల యుద్ధంగా ఎందుకు ప్రచారం పొందింది? ఇందులోని కుతర్కాన్ని ఇరవయోశతాబ్దిలో చోటుచేసుకున్న ఒక అమానుష ఘటనకు వర్తింపచేయండి. 1919లో సంభవించిన జలియన్‌వాలాబాగ్ ఊచకోతలకు ఎవరు బాధ్యులు? అమృత్‌సర్‌లో శాంతియుతంగా సమావేశమవుతున్న ప్రజలపై కాల్పులకు ఆదేశించినది జనరల్ డయ్యర్ కాదా? లేక అతని ఆధ్వర్యంలో ఉన్న యాభైమంది గూర్ఖా సైనికులు తమకుతాముగా కాల్పులు జరిపారా?

కుల దురహంకార పాలకులుగా నిందపడ్డ పీష్వాల కంటే బ్రిటిష్ వలస రాజ్యాధిపతులే ఎక్కువగా అగ్రకుల పక్షపాతంతో వ్యవహరించారు. అశాస్త్రీయ 'సమరోచిత జాతుల' సిద్ధాంతం ప్రేరణతో 1892లో మహర్‌ల సైనిక సేవలను తృణీకరించారు. ప్రథమ ప్రపంచ సంగ్రామంలో తమ సైనిక అవసరాలకు మహర్‌ల సేవలను ఉపయోగించుకొని యుద్ధం ముగిసిన తక్షణమే వారిని సైన్యం నుంచి తొలగించారు. మహారాష్ట్రలో ఇటీవలి హింసాకాండ ఆ వలస పాలకుల సమసిపోని వారసత్వమే!

బ్రిటిష్ వారు రాక పూర్వం మహర్‌ల స్థాయి ఏమిటి? కష్టించి పనిచేసేవారుగానే గాకుండా సైనిక నైపుణ్యాలకు పేరు పొందిన మహర్‌లను శివాజీ, ఆయన కుమారుడు శంభాజీ తమ వేగులుగా, దుర్గ రక్షకులుగా ఉపయోగించుకున్నారు. ఔరంగజేబు ఆదేశాలపై శంభాజీని ముక్కలు ముక్కలుగా నరికి భీమానదిలో పడవేయడం జరిగింది. గణేష్ మహర్ అనే సాహసిక సైనికుడు శంభాజీ మృత దేహభాగాలను నది నుంచి బయటకు తీసి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించాడు.

నిజానికి కుల దురహంకార పాలకులుగా నిందపడ్డ పీష్వాల కంటే బ్రిటిష్ వలసపాలకులే ఎక్కువగా అగ్రకులపక్షపాతంతో వ్యవహరించారు. 1892లో అప్రతిష్ఠాకరమైన అశాస్త్రీయ 'సమరోచిత జాతుల' సిద్ధాంతం ప్రేరణతో వలస పాలకులు తమ సైన్యంలో వివిధ 'సామాజిక వర్గాల సైనిక పటాలాల' (క్లాస్ రెజిమెంట్స్) ను ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. అయితే భారత్ లో బ్రిటిష్ సామ్రాజ్య పునాదులను సుస్థిరం చేసిన 1818 కోరేగాం యుద్ధంలో తమకు నిర్ణయాత్మక విజయాన్ని సాధించిన మహర్‌లను సైన్యంలో చేర్చుకోవడానికి యోగ్యులు కాని వారుగా పరిగణించారు. 1914లో ప్రథమ ప్రపంచయుద్ధం ప్రారంభమయినప్పుడు సైనికుల కొరత మూలంగా మహర్‌లను సైన్యంలో చేర్చుకున్నారు. యుద్ధం ముగిసిన తక్షణమే వారిని సైన్యం నుంచి తొలగించారు.

■ బల్బీర్ పుంజ్



రైట్ పాయింట్

మహర్‌లను వలసపాలకులు మళ్ళీ సైన్యంలో చేర్చుకొనేలా చేసేందుకు 1927లో బాబాసాహెబ్ అంబేడ్కర్ పలు ప్రయత్నాలు చేశారు. అంబేడ్కర్ ప్రయత్నాలకు వీర్ సావర్కార్ మద్దతునిచ్చారు. రత్నగిరిలో మహర్‌ల సమావేశానికి సావర్కార్‌ను ఆహ్వానించారు. ఆ సమావేశానికి ఆయనే అధ్యక్షత వహించారు. అశాస్త్రీయ 'సమరోచిత జాతుల' సిద్ధాంతానికి వ్యతిరేకంగా హిందూ మహాసభ నాయకుడు డాక్టర్ మూంజే కూడా తీవ్రంగా పోరాడారు. ఈయన కూడా అంబేడ్కర్‌కు సన్నిహితుడే. 1931లో, సైనిక దళాల భారతీయాకరణపై షెట్వోడ్ కమిటీ ముందు డాక్టర్ మూంజే మాట్లాడుతూ 'సమరోచిత జాతులు, సమరోచితంకాని జాతులు' అనే వర్గీకరణ పూర్తిగా కట్టుకథలపై ఆధారపడినదని విమర్శించారు.


1949 నవంబర్ 25న రాజ్యాంగసభలో డాక్టర్ అంబేడ్కర్ తన చివరి ప్రసంగంలో ఇలా అన్నారు: "భారతదేశం గతంలో తన స్వాతంత్ర్యాన్ని కోల్పోయిందన్న యథార్థం గాక, తన సొంత ప్రజలలోనే కొంత మంది నమ్మక ద్రోహులు, విశ్వాసఘాతకుల వల్లే స్వాతంత్ర్యాన్ని కోల్పోయిందన్న వాస్తవం నన్ను చాలా వ్యాకులపరుస్తుంది. సింధ్‌పై మొహమ్మద్ బిన్ కాశీం దండయాత్రకు వచ్చినప్పుడు సింధ్ రాజ్య సైనికాధికారులు కొందరు కాశీం ఇచ్చిన ముడుపులకు ప్రలోభ పడి తమ రాజు తరపున యుద్ధం చేయడానికి నిరాకరించారు. హిందువుల విముక్తికై శివాజీ మొక్కవోని దీక్షతో పోరాడుతున్నప్పుడు మరాఠా పెద్దలు, రాజపుత్ర రాజులు మొగల్ చక్రవర్తుల తరపున పోరాడారు. సిక్కు రాజ్యాన్ని కూల్చివేసేందుకు బ్రిటిష్ వారు ప్రయత్నిస్తున్నప్పుడు ఆ రాజ్య ప్రధాన సైనికాధికారి గులాబ్ సింగ్ మౌన ప్రేక్షకుడుగా ఉండిపోయి, సిక్కు రాజ్య రక్షణకు ఏమాత్రం తోడ్పడలేదు. 1857లో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్రజలు తిరగబడుతున్నప్పుడు సిక్కులు మౌన ప్రేక్షకులుగా ఉండిపోయారు. చరిత్ర పునరావృతమవుతుందా? ఈ ఆలోచన నాకు ఆందోళన కల్గిస్తూ ఉన్నది. కులాలు, తెగల రూపంలో ఉన్న మన పాత శత్రువులతో పాటు వివిధమైన పరస్పర విరుద్ధ రాజకీయతత్వాలతో కూడిన అనేక రాజకీయ పార్టీలను చూస్తున్నాము. స్వతంత్ర భారతీయులు తమ తత్వాలకు అతీతంగా దేశానికి ప్రాధాన్యమిస్తారా? లేక దేశానికి అతీతంగా తమ మత విశ్వాసాలు, సంప్రదాయాలకు ప్రాధాన్యమిస్తారా? నాకు తెలియదు. అయితే ఒక్కటి మాత్రం నిశ్చితంగా చెప్పగలను. రాజకీయ పార్టీలు దేశానికి కంటే తమ విశ్వాసాలకు ప్రాధాన్యమిస్తే మన స్వాతంత్ర్యం రెండోసారి ప్రమాదంలో పడుతుంది. బహుశా శాశ్వతంగా స్వాతంత్ర్యాన్ని కోల్పోయే ముప్పు ఉన్నది. ఇటువంటి పరిస్థితి దాపురించకుండా దేశాన్ని మనం కాపాడుకోవాలి. దృఢసంకల్పంతో, మన చివరి రక్తపు బొట్టువరకు స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి కంకణం కట్టుకోవాలి."

అంబేడ్కర్ పేరిట సామాజిక సామరస్యానికి వాటిల్లేలా ఉపద్రవాలను సృష్టిస్తున్నవారు బాబా సాహెబ్ హితోక్తులకు ఎలా స్పందిస్తారు?

(వ్యాసకర్త బీజేపీ సీనియర్ నాయకులు)

రహస్య ధనానికి 'రాజ'మార్గం

■ తెలకపల్లి రవి



గమనం

చెప్పింది చేయకపోవచ్చు. అది వాగ్దానభంగం. కాని చెప్పిందానికి పూర్తి విరుద్ధంగా చేయడం విశ్వాస భంగం. వంచన. విదేశాల్లోని నల్లధనం తెప్పించడం, దేశంలోని అక్రమార్జనలను కక్కించడం, రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన– మోడీ ఎన్నికల సమయంలో చెప్పిన కొన్ని మాటలు. విదేశాల్లోని రహస్య నిధులు తెప్పిస్తే ఒక్కో భారతీయుడి ఖాతాలో ఎంత పడుతుందో కూడా చెప్పారు. ప్రధానిగా గద్దెనెక్కిన ఈ నాలుగేళ్లలోనూ తెరపిలేకుండా విదేశాలు చుట్టి రావడం తప్ప అక్కడున్న రహస్య ఖాతాల వివరాలు తీసుకొచ్చింది లేదు. ఇక దేశంలో నల్లధనాన్ని బయటపెట్టే పేరుతో అమలు చేసిన నోట్లరద్దు సామాన్యుల పాలిట శరాఘాతమై ఆర్థిక వ్యవస్థను అల్లకల్లోలం చేసిందే గాని అర్థశాతం అక్రమ ఖాతాలైనా వెల్లడి కాలేదు. పైగా చెమటోడ్చి గడించిన రూపాయిని తాము పొందడానికి మామూలు మనుషులు ముప్పుతిప్పలు పడాల్సి వచ్చింది. వంద మంది ప్రాణాలే పణం పెట్టాల్సి వచ్చింది. బ్యాంకులకు బకాయి పడ్డ రెండు లక్షల కోట్లను కార్పొరేట్ల నుంచి పిండి రాబట్టకపోగా కొసమెరుపుగా ఎఫ్‌డిఆర్‌ఐ బిల్లు తెచ్చి సాధారణ మదుపరుల జీవితకాలపు పొదుపుకు ఎసరు పెట్టేశారు.

వీటన్నిటినీ తలదన్నే దారుణం రాజకీయ బాండ్ల తతంగం. ప్రజల చేత ప్రజల కొరకు ప్రజల యొక్క అని చెప్పే మన వ్యవస్థను ధనము చేత ధనము కొరకు ధనము యొక్క అని తేటతెల్లం చేసే తెగింపునకు నిదర్శనం ఈ బాండ్ల వ్యవహారం. 2017–18 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఎన్నికల నిధులను పారదర్శకం చేసే పరమార్థంతో బాండ్లు ప్రవేశపెట్టామన్నారు. ఈ రాజకీయ బాండ్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దిష్ట బ్రాంచీలు జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు నెలల్లో పదిహేను రోజుల పాటు విక్రయిస్తాయట. వెయ్యి నుంచి లక్ష వరకూ విలువతో వుండే ఈ బాండ్లను తమ వివరాలు చెప్పకుండా ఎవరైనా ఎన్నయినా కొనొచ్చు. వాటిని పదిహేను రోజులలోపే ఒక పార్టీకి ఇవ్వాల్సి వుంటుంది. లోగుట్టుగా తీసుకున్న ఆ పార్టీ కూడా ఎవరు ఇచ్చారనే వివరాలు చెప్పకుండా ఆ బాండ్లు నగదు చేసుకోవచ్చు. దాతలూ గ్రహీతలూ కూడా గుప్తంగా వుండిపోయే ఈ పద్ధతి రహస్య ధన రాజ్యానికి రాజమార్గం. ఎస్‌బిఐ ప్రభుత్వ అధీనంలోని బ్యాంకు. కనుక ఎవరు బాండ్లు కొన్నారో పాలకులకు తెలుస్తుంది. కొన్న వారికి సంబంధించిన పనులు ఏమున్నాయో కూడా తెలుస్తుంది గనక బాండ్లు చేతులు మారడం వారి పనులు పూర్తి కావడం ఒక క్విడ్ ప్రో కో అన్న మాట. బాండ్లను ఎవరికైనా ఇవ్వొచ్చని అంటున్నా అధికారంలో వున్నవారికి తప్ప అన్యులకు ఇచ్చేంత అమాయకులా మన కార్పొరేట్లు? ఒక విధంగా వారు ఈ బాండ్లను బిస్కట్లుగా వేసి కేంద్ర రాష్ట్ర పాలక పక్షాలను చేతిలో పనిముట్లుగా మార్చుకోగలరు. వారు మాత్రం ఎన్నటికీ బయిటకు రారు. ఇదీ మోడీ మార్కు పారదర్శకత!

మన జనస్వామ్యం ఆచరణలో ధనస్వామ్యంగా మారి పోయిందని దీన్ని క్షాళన చేయాలని చాలా ఉద్యమాలు నడిచినా ఉద్బోధలుచేసినా దాదాపుగా ధనబలమే శాసిస్తున్నది. విజేతల ఆస్తుల వివరాలు విస్తుగొల్పుతుంటాయి. నిజానికి అభ్యర్థుల నిర్ణయం, ప్రచార సంరంభం, ఫలితాల తర్వాత రంగు మార్పిళ్లు, ఆ పైన అధికారంలోకి వచ్చిన వారి నిర్ణయాలు అన్నీ ఈ ధనాఢ్యశక్తుల ప్రభావంలోనే నడుస్తున్నాయి. డబ్బులేని వాడు దుబ్బుకు కొరగాడన్నట్టే పైసలు లేని వారెవరూ ఎన్నికలు కలగనలేని విపరీత వ్యవస్థలో జీవిస్తున్నాం. అభ్యర్థుల ఖర్చుపై తప్ప పార్టీల ప్రచార ఖర్చుపై ఎలాటి పరిమితీ లేదు. చాలామంది చాలా చిట్కాలు చెబుతుంటారు గాని అంతిమంగా ఎన్నికల్లో ధనప్రభావాన్ని నిరోధించడం, దామాషా పద్ధతి ద్వారా ప్రతివారి అభిప్రాయం ప్రతిబింబించేలా విజేతలు ఎంపిక కావడం, మాట తప్పిన వారిని మెడపట్టి కిందకు లాగే రీకాల్ హక్కు, పార్టీలు మార్చే వారికి అనర్హత– ఇలాటి నిబంధనలు అమలైతే కొంతలో కొంత ప్రజాస్వామ్య స్ఫూర్తివుంటుందని దినేష్ గోస్వామి నివేదిక, ఇంద్రజిత్ గుప్తా నివేదిక వంటివి సిఫార్సు చేశాయి. ఎన్నికల ఖర్చును ప్రభుత్వమే ప్రచార సామగ్రి రూపంలో భరించాలన్న సూచన కూడా వుంది. గొప్ప ప్రజాస్వామ్య నమూనాలుగా చెప్పే పాశ్చాత్య దేశాలలో ఎన్నికలకు ఇన్ని బిలియన్ల నిధి సమకూర్చిన వారే అభ్యర్థులుగా పోటీ చేయాలని చెబుతుంటారు. అన్ని అవలక్షణాలతో ట్రంప్ వంటి సహస్ర కోటీశ్వరుడు అధ్యక్షుడు కాగలుగుతారు. అయినా అలాటి చోట్ల కూడా కొన్ని ఏర్పాట్లున్నాయి. ఉదాహరణకు జర్మనీలోనైతే ఒక సమీకృత ఎన్నికల నిధి పెట్టి గుర్తింపు పొందిన పార్టీలకు వాటి ఓటింగును బట్టి కేటాయించడం జరుగుతుంటుంది. మన దేశంలోనూ పెట్టుబడిదారుల ప్రభావం వుండరాదని 1968లో రాజకీయ పార్టీలకు కార్పొరేట్లు విరాళాలు ఇవ్వడాన్ని నిషేధించారు. కాని భారీ మార్కెటింగ్‌తో అధికారంలోకి వచ్చిన రాజీవ్‌గాంధీ తమ లాభంలో 7.5 శాతం వరకూ జాతీయ పార్టీలకు విరాళం ఇవ్వొచ్చని సవరణ తీసుకొచ్చారు. వందల కోట్ల ప్రచార వ్యయంతో వచ్చిన త్రీడీ మోడీ గత బడ్జెట్‌లో ఆ పరిమితిని ఎత్తివేయించారు. పైగా ఇప్పుడు అడ్డూఆపులేని అక్రమ ధన ప్రవాహాలను ఆహ్వానిస్తూ రాజకీయ బాండ్లను తీసుకొచ్చారు. దీనిపై విమర్శలు వచ్చినప్పుడు పారదర్శకత లోపం వున్నమాట నిజమేనని ఏవైనా సలహాలిస్తే తీసుకుని దాన్ని సరిచేస్తామని ఆర్థిక మంత్రి వాక్రుచ్చారు. దాత గ్రహీతల పేర్లు రహస్యంగా వుండాలనే నిబంధన పెట్టడంలోనే వారి అసలు ఉద్దేశం తెలిసిపోదా?



ఈ రహస్య రాజకీయ బాండ్ల విధానం అనుమతించరానిది. 20 వేలకు పైబడిన ప్రతివిరాళమూ ఇచ్చిన పుచ్చుకున్నవారి పేరుతో సహా నమోదు కావలసిందే. ఎన్నికల ఖర్చును, అవినీతి పద్ధతులను, హంగామాను అడ్డుకునేందుకు ఇంకాఏమైనా ప్రజాస్వామిక పద్ధతులను ఆలోచించాలి తప్ప, కొండ నాలుకకు మందేస్తే వున్న నాలుక వూడిపోయిందన్నట్టు చేసే బాండ్లు శుద్ధ తప్పు. పెద్ద ముప్పు.

మరో ప్రమాదకరమైన, మరీ ప్రమాదకరమైన కోణం ఏమంటే ఈ బాండ్ల ద్వారా విదేశీ శక్తులు కూడా మన రాజకీయ పార్టీలను లోబర్చుకోవచ్చు. విదేశీ కంపెనీలకు అనుబంధంగా వున్న భారతీయ సంస్థలు చేసే చెల్లింపులను దేశీయ వనరులుగానే పరిగణించాలని 2016 బడ్జెట్ నిర్దేశించింది. విదేశీ చెల్లింపుల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్‌ఎ–ఫారిన్ కంట్రిబ్యూషన్స్ రెగ్యులేషన్ యాక్ట్)ను సవరించింది. అంటే ఇప్పుడు బోఫోర్సు, అగస్టా, లలిత్ మోడీ ఇంకా అనేకానేక కుంభకోణాలలో వినిపించిన ముడుపులన్న మాటకు అవకాశమూ అవసరమూ వుండవు. ఆ విదేశీ కంపెనీ తన నామమాత్రపు భారత భాగస్వామి ద్వారా రాజకీయ బాండ్లు కొని పాలకపక్షాలకు ఇస్తే చాలు జరగాల్సింది జరిగిపోతుంది. ప్రజాప్రాతినిధ్యచట్టం, ఆర్‌బిఐ చట్టం, ఆదాయపన్ను చట్టం వంటి అతి కీలకమైన నిబంధనలకు ద్రవ్య బిల్లులని పేరుపెట్టిన తనకు ఆధిక్యత వున్న లోక్‌సభలోనే ఆమోదింపచేసుకోవడం ప్రస్తుత ప్రభుత్వానికి పెద్ద పాచికగా మారింది. తద్వారా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే రాజ్యసభ మాటకు విలువే లేకుండాపోతున్నది.

ఈ సమయంలోనే ఒక రకం చిల్లర వ్యాపారంలో వంద శాతం విదేశీ పెట్టుబడులకు ద్వారాలు తెరవడం, ఎయిర్ ఇండియా విమానాలను విదేశీ కంపెనీల వైపు నడిపించేందుకు వీలుగా 49 శాతం పెట్టుబడులను ఆహ్వానించడం, టెలికాం కంపెనీల స్పెక్ట్రం వాడకంపై ఆంక్షలు తగ్గించి జియోకు మార్గం సుగమం చేయడం వంటి ఎన్నెన్నో తీవ్ర నిర్ణయాలు ప్రకటించడం యాదృచ్ఛికం కాదు. కనుక కార్పొరేట్లు కావాలంటే తమ సామాజిక బాధ్యత పథకంలో లాగానే ప్రభుత్వం ఏర్పాటు చేసే సంస్థకు ఒక పరిమితిలో విరాళాలు ఇవ్వొచ్చు. వాటిని ఆయా పార్టీల గత ఓటింగును బట్టి పోటీ చేసేవారికి కేటాయించవచ్చు. అంతేగానీ ఈ రహస్య రాజకీయ బాండ్ల విధానం అనుమతించరానిది. 20 వేలకు పైబడిన ప్రతివిరాళమూ ఇచ్చిన పుచ్చుకున్న వారిపేరుతో సహా నమోదు కావలసిందే. ఎన్నికల ఖర్చును, అవినీతి పద్ధతులను, హంగామాను అడ్డుకునేందుకు ఇంకా ఏమైనా ప్రజాస్వామిక పద్ధతులను ఆలోచించాలి తప్ప కొండ నాలుకకు మందేస్తే వున్న నాలుక వూడిపోయిందన్నట్టు చేసే బాండ్లు శుద్ధతప్పు. పెద్ద ముప్పు. పారాహుషార్.



యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

వికారాబాద్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా, డంపింగ్ యథేచ్ఛగా కొనసాగుతోంది. కాగ్నా, కక్రవేణి నదుల పరీవాహక ప్రాంతాలు, కొడంగల్, పరిగి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో కొందరు అడ్డగోలుగా తవ్వకాలు కొనసాగిస్తూ ఇసుకను తరలిస్తున్నారు. వాగులు లేని ప్రాంతాల్లో కృత్రిమ ఇసుక తయారు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కోయిల్‌కొండ, మద్దూరు మండలాల శివారులోని ఉన్న వాగులో నుంచి కూడా జిల్లాకు ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోంది.

- వికారాబాద్ (ఆంధ్రజ్యోతి)



సొంతూరు బాట పట్టె..

సంక్రాంతి పండుగ కోసమని నగరవాసులు స్వస్థలాలకు పయనమవుతున్నరు. దీంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. ఏపీ వైపు వెళ్లే రైళ్లలో నిలబడేందుకు స్థలం లేని పరిస్థితి నెలకొంది. కొందరు టాయిలెట్లలో నిలబడి వెళ్తున్నారు. సికింద్రాబాద్ నుంచి కాకినాడ, గుంటూరుకు ప్రత్యేక రైలు వేసినా సీటు మాత్రం దొరకడం లేదు. అదనపు రైళ్లను పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

- అడ్డగుట్ట/హైదరాబాద్

టీడీపీని నడిపించేది కార్యకర్తలే: సండ్ర

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): టీడీపీని నడిపించేది కార్యకర్తలేనని, నేతలు వెళ్లిపోయినంత మాత్రాన అధైర్యపడాల్సిన పని లేదని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో శిక్షణ తరగతులకు హాజరైన ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల నుంచే శక్తివంతమైన నేతలు పుట్టుకొస్తారని అన్నారు. ఖమ్మం జిల్లాలో జరుగుతోన్న ఎంపీటీసీ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే మంత్రి తుమ్మల టీడీపీ అభ్యర్థిని కిడ్నాప్ చేయించారని ఆరోపించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల మాట్లాడుతూ రాష్ట్రంలో నిలకడలేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు.

చాటుమాటుగా ఖననం

- శ్మశానవాటిక లేక ఇక్కట్లు
- అటవీ భూమిలో దొంగచాటుగా అంత్యక్రియలు
- మేడ్చల్ జిల్లా బాసిరేగడి గ్రామ దళితుల దుస్థితి



బాసిరేగడి గ్రామంలో దళితవాడ

మేడ్చల్ రూరల్, జనవరి 11: చావంటే ఎవరికి భయం ఉండదు? ఆ ఊరి దళితులకు అంతకన్నా ఎక్కువే భయం! ఆ ఊళ్లో వారికి శ్మశాన వాటిక లేదు. పోనీ.. సొంత జాగాల్లోనైనా అంత్యక్రియలు నిర్వహిద్దామన్నా ఎవరికీ స్థలాలు కూడా లేవు. అందుకే.. ఎవరైనా చనిపోతే ఎక్కడ అంత్యక్రియలు నిర్వహించాలనే ఆందోళన వారిది!! దీంతో వారు రాత్రివేళల్లో ప్రభుత్వ భూమిలో చాటుమాటుగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. మేడ్చల్ జిల్లా గౌడవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బాసిరేగడి గ్రామంలోని దళితుల దుస్థితి ఇది. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న రిజర్వు అటవీ భూమిని దళితులు అంత్యక్రియలకు వినియోగించేవారు. మొదట్లో రిజర్వు అటవీశాఖ అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరించినా.. ప్రస్తుతం వారు కూడా అంత్యక్రియలకు అభ్యంతరాలు తెలుపుతున్నారు. దీంతో దళితులు ఇబ్బందులకు గురౌతున్నారు. తమ కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే గుట్టుగా రాత్రిపూట అంత్యక్రియలను పూర్తిచేస్తున్నారు. ఎవరైనా అధికారులు వచ్చి అడ్డుకుంటారేమోనని పూర్తయ్యే దాకా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొన్నిసార్లు అధికారులు అడ్డుపడుతుండడంతో శవయాత్రను మధ్యలోనే నిలిపివేసిన సందర్భాలున్నాయని, అలాగే రెండు రోజుల పాటు ఇంట్లోనే మృతదేహాన్ని పెట్టుకున్న సందర్భాలూ ఉన్నాయని గ్రామంలోని దళితులు వాపోయారు. ఎన్నికల సమయంలో శ్మశానవాటికకు స్థలం కేటాయిస్తామని హామీలు ఇస్తున్న నాయకులు తర్వాత పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో గౌడవెల్లి సమీపంలో ప్రభుత్వ స్థలం కేటాయిస్తామని అధికారులు చెబుతున్నా అంతదూరం వెళ్లడానికి దళితులు ఇష్టపడటం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాసిరేగడి గ్రామంలోని దళితవాడకు శ్మశానవాటికను కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

50 ఏళ్లుగా ఇబ్బందులు



"శ్మశానవాటిక కోసం స్థలం లేకపోవడంతో దాదాపుగా కొన్ని ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నాం. మా వాడలో ఎవరైనా మృతిచెందితే అంత్యక్రియలు పూర్తయ్యేవరకు టెన్షన్ వాతావరణం నెలకొంటోంది. అంత్యక్రియలు సజావుగా పూర్తవుతాయా? అన్న భయాందోళనల నడుమ హడావుడిగా గుట్టు చప్పుడు కాకుండా అంత్యక్రియలు నిర్వహిస్తున్నాం"

- విజయ్, గ్రామస్థుడు

పట్టించుకున్న వారే లేరు



"ఎన్నికల సమయంలో శ్మశానానికి స్థలం కేటాయిస్తామని హామీలు ఇస్తున్నారు. ఆ తర్వాత పట్టించుకోవడం లేదు. పలుమార్లు అంత్యక్రియలు జరిపే సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. దొంగచాటుగా రాత్రి వేళల్లో అంత్యక్రియలు నిర్వహిస్తున్నాం. నా చిన్నప్పటి నుంచి గ్రామంలో ఇదే పరిస్థితి"

- పులి.అశోక్, గ్రామస్థుడు

ఆడపిల్లలకు యుక్తవయస్సు ఎంతో ముఖ్యం

- ఫిబ్రవరిలో అవగాహన వారోత్సవాలు
- మహిళా కార్పొరేషన్ చైర్మన్ గుండు సుధారాణి

హైదరాబాద్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): యుక్త వయస్సు ఆడపిల్లలకు ఎంతో ముఖ్యమైనదని, ఈ సమయంలో ఆహారపు అలవాట్లు వారి ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయని మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ గుండు సుధారాణి అన్నారు. రాష్ట్రంలోని 10 - 17 వయస్సు గల ఆడపిల్లలకు ఆరోగ్యం, మహిళల పథకాలపై అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి మొదటి వారం నుంచి అన్ని జిల్లాల్లో ప్రారంభిస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణపై జిల్లా అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యుక్త వయస్సు అమ్మాయిలకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించడంతో పాటుగా క్రమం తప్పకుండా హిమోగ్లోబిన్ పరీక్షలు కూడా చేయిస్తామన్నారు. మానసిక ఉల్లాసానికి యోగా, క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

స్టడీ అబ్రాడ్



అమెరికా... విద్య, ఉద్యోగావకాశాలకు పెట్టింది పేరు. ఏటా లక్షల సంఖ్యలో విదేశీ విద్యార్థులు డాలర్ డ్రీమ్స్‌తో అమెరికాలో అడుగుపెడుతుంటారు. విదేశీ విద్యార్థుల ద్వారా ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు 35 బిలియన్ డాలర్లు సమకూరుతున్నాయి. అయితే పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీల మేరకు విద్య, ఉద్యోగ వీసాల విషయంలో నిబంధనలను కఠినతరం చేస్తోంది. ప్రస్తుతం హెచ్ 1బీ వీసా నియమాలను సవరించాలని భావిస్తోంది. దీనిపై అమెరికా ప్రభుత్వం స్పష్టత ఇచ్చినప్పటికీ ఇంకా కొంత గందరగోళం నెలకొనే ఉంది....

నిపుణులకు రాచబాటే

గత ఏడాది జనవరిలో డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విదేశీయుల రాక, వీసాల మంజూరు, స్వదేశీయులకు ఉద్యోగ కల్పనపై ఎన్నో అంశాలు నిత్యం వార్తల్లో ఉంటున్నాయి. ముఖ్యంగా అమెరికాలో పని చేస్తున్న విదేశీయులను నియంత్రించడం, అందుకు సంబంధించిన నిబంధనలను కఠినతరం చేయడం వంటి ప్రతిపాదనలపై చర్చ జోరుగా సాగింది. అదే సమయంలో 'కంప్యూటర్ ప్రోగ్రామర్'ను ప్రత్యేక వృత్తి నిపుణుడిగా పరిగణించకపోవడం, హెచ్1బీ వీసాకు అర్హతలలో ఒకటైన ఐటీ ఉద్యోగులకు సగటు వార్షిక వేతనాన్ని పెంచడం వంటి చర్యలను తీసుకున్నారు.

హెచ్1బీకి డిమాండ్ ఎక్కువ

అమెరికాలో బహుళ వీసా విధానంలో అమల్లో ఉంది. ఒక్కో టాస్క్‌ను బట్టి ఒక్కో వీసాను కేటాయిస్తారు. అటువంటి వాటిలో ప్రధానమైంది హెచ్1బీ వీసా. అత్యధిక డిమాండ్ ఈ వీసాకే ఉంటుంది. ఎక్కువ నైపుణ్యం ఉన్న విదేశీయులను హెచ్1బీ వీసా ద్వారా తాత్కాలిక ప్రాతిపదికన అమెరికా రప్పించడానికి 2000 సంవత్సరంలో అక్కడి కాంగ్రెస్ (ఉభయసభలు - సెనెట్, ప్రతినిధుల సభ) 'అమెరికా కాంపిటీటివ్‌నెస్ ఇన్ ట్వెంటీఫస్ట్ సెంచరీ' చట్టం చేసింది. ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్, సైన్స్, మెడిసిన్, ఐటీ రంగాలకు చెందిన విదేశీ నిపుణులు అమెరికాలోని సంస్థల్లో పనిచేయడానికి ఆ దేశ ప్రభుత్వం జారీ చేసే తాత్కాలిక వర్క్ వీసా హెచ్1బీ. ఈ వీసాకి సంబంధించి దరఖాస్తు మొదలు పూర్తి బాధ్యతలను నియమించుకునే సంస్థలే తీసుకుంటాయి.

ఎన్నిసార్లయినా పొడిగింపు

అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) ఏటా 65 వేల మందికి మాత్రమే కంప్యూటర్ లాటరీ పద్ధతిలో హెచ్1బీ వీసాలు మంజూరు చేస్తుంది. అమెరికా విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య పూర్తిచేసిన వారికి అదనంగా మరో 20 వేల హెచ్1బీ వీసాలు జారీ చేయొచ్చు. ప్రాథమికంగా మూడేళ్లకు వీసా మంజూరు చేస్తారు. తర్వాత మూడేళ్లు పొడిగించుకోవచ్చు.

- హెచ్1బీ వీసా ఉన్నవారు అమెరికాలో శాశ్వత నివాసానికి వీలు కల్పించే గ్రీన్ కార్డుకు దరఖాస్తు చేసుకుంటే.. ఆ దరఖాస్తు పరిశీలనలో ఉండగానే హెచ్1బీ వీసా గడువు ముగిసిపోయిన పక్షంలో గ్రీన్ కార్డుపై నిర్ణయం వెలువడే వరకు వీసా గడువును పొడిగిస్తారు. గ్రీన్ కార్డ్ కోసం చేసిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా హెచ్1బీ వీసాలను పొడిగించే అవకాశం ప్రస్తుత చట్టం కల్పించింది.

ఈ ప్రతిపాదన ఎందుకు?

ఈ విధానాన్ని కొనసాగించకూడదనీ, హెచ్1బీ వీసా కలిగిన వారు గ్రీన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ... గ్రీన్ కార్డు మంజూరవడానికి ముందే వీసా గడువు పూర్తయితే అలాంటి వారిని స్వదేశాలకు పంపించేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రతిపాదించారు. ఆ దేశ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం కూడా ఈ విషయంలో సవరణలు సూచించిందనే వార్తలు కూడా వెలువడ్డాయి. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే గ్రీన్ కార్డు దరఖాస్తు పెండింగ్‌లో ఉండగానే వీసా గడువు ముగిసిన విదేశీ ఉద్యోగులు అమెరికా విడిచి స్వదేశాలకు వెళ్లిపోవాల్సి ఉంటుంది. అలాంటి వారి సంఖ్య లక్షల్లోనే ఉంటుంది. ఆ కొలువులు అమెరికా జాతీయులకే దక్కుతాయనేది అమెరికా ప్రభుత్వ ఆలోచన. హెచ్1బీ వీసాతోపాటు ఎల్1 వీసా కార్యక్రమంపై సమీక్షిస్తానని, అవి దుర్వినియోగం కాకుండా నియంత్రిస్తానని ట్రంప్ ఎన్నికల ప్రచారంలో చెప్పారు.

సమీక్ష మాత్రమే

- హెచ్1బీ వీసా గడువు పొడిగింపు ఉండదంటూ వచ్చిన వార్తలపై అమెరికా ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అమెరికా ఉత్పత్తులనే కొనాలి - అమెరికన్లనే నియమించుకోవాలని అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన కార్యనిర్వాహక ఉత్తర్వును అమలు చేయడానికి విధానపరమైన నిబంధనల్లో పలు మార్పులను అమెరికా పౌరసత్వ, వలసల సేవల విభాగం (యూఎస్‌సీఐఎస్) పరిశీలిస్తోంది. ఉద్యోగ వీసాలను సమగ్రంగా సమీక్షించడం కూడా అందులోనే భాగమని యూఎస్‌సీఐఎస్ తెలిపింది.
- హెచ్1బీ వీసాల గడువును పొడిగించడానికి అవకాశం కల్పించే 'అమెరికా కాంపిటీటివ్‌నెస్ ఇన్ ట్వెంటీఫస్ట్ సెంచరీ చట్టం (ఏసీ21)' లోని సెక్షన్ 104సికి భాష్యం మార్చాలనుకోవడం లేదని యూఎస్‌సీఐఎస్ పేర్కొంది. సంబంధిత సెక్షన్ ప్రకారం.. హెచ్1బి వీసాలకు ఆరేళ్ల పరిమితికి మించి గడువును పెంచుకోవడానికి వీలవుతుంది. ఒక వేళ మార్పును తీసుకొచ్చినా హెచ్1బీ వీసాదారులు అమెరికాను వీడి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడదు. ఏసీ21 చట్టంలోని 106 (ఎ) - (బి) కింద ఏడాదిపాటు గడువు పెంచాలని విజ్ఞప్తి చేసే అవకాశం ఉంటుంది.

15 లక్షల మంది భారతీయులపై ప్రభావం

హెచ్1బీ వీసా ద్వారా భారత ఐటీ కంపెనీలు అత్యధికంగా లబ్ధి పొందుతున్నాయి. ఏటా వేలాది సంఖ్యలో హెచ్1బీ వీసాలను సంపాదించి తమ కార్యకలాపాల నిర్వహణ కోసం ఉద్యోగులను అమెరికా పంపిస్తుంటాయి. ఒక అంచనా మేరకు జీవిత భాగస్వాములు, పిల్లలతో కలిపి మొత్తం 15 లక్షల మంది భారతీయులపై హెచ్1బీ వీసా ప్రభావం పడుతుంది. భవిష్యత్‌లో హెచ్1బీ వీసాకు సంబంధించి నియమాలను కఠినతరం చేస్తే వీరంతా స్వదేశానికి తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.


అమెరికాకే నష్టం: నాస్కామ్

హెచ్1బీ ప్రతిపాదనలపై ప్రస్తుతానికి యూఎస్‌సీఐఎస్ స్పష్టత ఇచ్చింది. ఒక వేళ ఇవి కార్యరూపం దాల్చితే అమెరికాకే ఎక్కువ నష్టమని భారతీయ ఐటీ కంపెనీల సమాఖ్య (నాస్కామ్) అభిప్రాయపడింది. కేవలం దేశీయ ఐటీ నిపుణులపై మాత్రమే కాకుండా అమెరికా పోటీతత్వంపై భారీగా ప్రభావం చూపనుందని తెలిపింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (ఎస్‌టీఈఎం)లలో స్కిల్స్ ఉన్నవారు అమెరికాలో తక్కువగా ఉన్నారని, ఈ కారణంతోనే బహుళ జాతీయ కంపెనీలు వేలమంది ప్రతిభావంతులైన ఉద్యోగులను హెచ్-1బీ వీసాలపై అమెరికాకు తీసుకెళ్తున్నాయని నాస్కామ్ పేర్కొంది. టెక్ దిగ్గజాలు గూగుల్, ఐబీఎంలు కూడా తీవ్రంగా ప్రభావితం అవుతాయి. ఈ కంపెనీల్లో విధులు నిర్వహించే చాలా మంది హెచ్1బీ వీసా ఉద్యోగులు. ఈ ప్రతిపాదనలను పలువురు అమెరికన్ కాంగ్రెస్ సభ్యులే కాకుండా యూఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ (యూఎస్‌సీసీ) సైతం వ్యతిరేకించింది.



సైంటిఫిక్ ఆఫీసర్లు

అణువిద్యుత్‌కు సంబంధించిన ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలనే ఆకాంక్ష, సృజనాత్మక పరిశోధనల మీద ఆసక్తితోపాటు సైంటిస్టులుగా స్థిరపడాలనుకునే వారికోసం డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డిఎఇ) సువర్ణావకాశాన్ని కల్పిస్తోంది. ఇంజనీరింగ్, సైన్స్ & ఫిజిక్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్‌కు ఉద్దేశించిన OCES/ DGFS స్కీమ్‌లకు ప్రకటన విడుదల చేసింది. బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) ట్రైనింగ్ స్కూళ్లలో శిక్షణ ఇచ్చి గ్రూప్ A గెజిటెడ్ ఆఫీసర్ కేడర్‌తో సమాన హోదాగల సైంటిఫిక్ ఆఫీసర్లుగా రిక్రూట్ చేసుకుంటుంది. పరిశోధనా రంగంలో సమున్నత కెరీర్‌కి ఊతమిచ్చే ఈ స్కీమ్‌ల వివరాలు...



బార్క్ ప్రోగ్రామ్‌లు

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ ట్రైనింగ్ స్కూల్స్ రెండు రకాల స్కీమ్స్ నిర్వహిస్తున్నాయి.

- ఓరియంటేషన్ కోర్స్ ఫర్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ అండ్ సైన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ (OCES)
- డిఎఇ గ్రాడ్యుయేట్ ఫెలోషిప్ స్కీం ఫర్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ అండ్ ఫిజిక్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ (DGFS)

OCES (Scheme 1)

ఏడాది వ్యవధి గల ఈ స్కీమ్‌కు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్, సైన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన ట్రైనీ సైంటిఫిక్ ఆఫీసర్లకు ముంబై, కల్పక్కం, ఇండోర్, హైదరాబాద్ క్యాంపస్‌ల్లో ట్రైనింగ్ ఉంటుంది.

OCES క్యాంపస్‌లు

- బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్, ముంబై
- ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ ఆటమిక్ రీసెర్చ్, కల్పక్కం
- రాజా రామన్న సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, ఇండోర్
- న్యూక్లియర్ ఫ్యూయెల్ కాంప్లెక్స్, హైదరాబాద్
- ఆటమిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ రీసెర్చ్, హైదరాబాద్

ఈ కోర్సు పూర్తిచేసిన ట్రైనీలను డిఎఇ యూనిట్లలో సైంటిఫిక్ ఆఫీసర్లుగా నియమిస్తారు. అంతకంటే తక్కువ మార్కులు తెచ్చుకున్న వారికి హోమి బాబా నేషనల్ ఇనిస్టిట్యూట్ (హెచ్‌బిఎన్ఐ)లో ఎంటెక్ / ఎంఫిల్ చేసే అవకాశం ఇస్తారు.

DGFS (Scheme 2)

ఇది రెండేళ్ల గ్రాడ్యుయేట్ ఫెలోషిప్ ప్రోగ్రామ్. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్, ఫిజిక్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ ఈ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులకు ఐఐటి క్యాంపస్‌ల్లో ఎంటెక్ / ఎం. కెమికల్ ఇంజనీరింగ్ కోర్సులు చేసే అవకాశం కల్పిస్తారు.

DGFS క్యాంపస్‌లు

- ఐఐటి- బాంబే/ ఢిల్లీ/గువహటి/కాన్పూర్/ఖరగ్‌పూర్/ మద్రాస్/ రూర్కీ
- బిహెచ్‌యు - వారణాసి ◆ నిట్ - రూర్కెలా
- ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ - ముంబై

ఈ కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులను బార్క్ - ముంబై, ఐజిసిఎఆర్ - కల్పక్కం యూనిట్లలో సైంటిఫిక్ ఆఫీసర్లుగా నియమిస్తారు.

- ట్రైనింగ్ సమయంలో నెలకు రూ.35,000 స్టయిపెండ్‌తో పాటు బుక్ అలవెన్స్ కింద రూ.10,000 ఇస్తారు. DGFS ఫెలోస్‌కు కోర్సు ట్యూషన్ ఫీజు, కంటిజెన్సీ గ్రాంట్ కింద రూ.25,000, ప్రాజెక్ట్ వర్క్ ఖర్చులు కూడా ఇస్తారు. ఉచిత హాస్టల్ సౌకర్యం ఉంది.
- **వేతనం:** డిఏ, హెచ్‌ఆర్ఏ, టిఏ అన్నీ కలిపి నెలకు రూ.84,000 వరకు వేతనం లభిస్తుంది.

అర్హత వివరాలు

- **ఇంజనీరింగ్ విభాగం:** మెకానికల్, కెమికల్, మెటలర్జికల్, మెటీరియల్స్, సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, కంప్యూటర్ సైన్స్ బ్రాంచుల్లో బిఇ/ బిటెక్/ బిఎస్సీ - ఇంజనీరింగ్/ అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ చేసి ఉండాలి. న్యూక్లియర్ ఇంజనీరింగ్, న్యూక్లియర్ టెక్నాలజీ, న్యూక్లియర్ సైన్స్ & టెక్నాలజీ అభ్యర్థులు కూడా అర్హులే.
- **సైన్స్ విభాగం:** బిఎస్సీ (ఎంపిసి) తోపాటు ఎమ్మెస్సీ (ఫిజిక్స్/ అప్లయిడ్ ఫిజిక్స్), అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ, బిఇ/ బిటెక్ (ఇంజనీరింగ్ ఫిజిక్స్) ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. కెమిస్ట్రీ, బయోసైన్సెస్, రేడియోలాజికల్ సేఫ్టీ ఇంజనీరింగ్, జియాలజీ, జియో ఫిజిక్స్ అభ్యర్థులను కూడా అనుమతిస్తారు. ఏ డిగ్రీలోనైనా అభ్యర్థులకు తప్పనిసరిగా 60 శాతం మార్కులు ఉండాలి. సంబంధిత ఇంజనీరింగ్ బ్రాంచ్‌లో కానీ, ఫిజిక్స్ / ఇంజనీరింగ్ సైన్స్‌లోకానీ గేట్ 2017 / 2018 స్కోరు ఉండాలి.
- **డిజిఎఫ్ఎస్:** పైన తెలిపిన బ్రాంచుల్లో ఇంజనీరింగ్ డిగ్రీ/ బిఎస్సీ (ఫిజిక్స్) ఉత్తీర్ణతతోపాటు పీజీ (ఫిజిక్స్) / తత్సమాన అర్హత ఉన్నవారు ఈ ఫెలోషిప్‌నకు దరఖాస్తు చేసుకోవచ్చు. OCES స్కీమ్‌కు ఎంపికైన అభ్యర్థులు కూడా అర్హులే.
- **వయసు:** ఆగస్టు 1 నాటికి జనరల్ అభ్యర్థులకు 26 ఏళ్లు, ఒబిసిలకు 29 ఏళ్లు, ఎస్సీ/ ఎస్టీలకు 31 ఏళ్లు మించకూడదు.

ఎంపిక

ఆన్‌లైన్ టెస్ట్ లేదా గేట్ 2017/2018 స్కోరు ఆధారంగా ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. న్యూక్లియర్ ఇంజనీరింగ్ సంబంధిత అంశాల్లో బిఇ / బిటెక్ చేసిన అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్ టెస్ట్ రాయాలి. యూనివర్సిటీ ఆఫ్ ముంబై - డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఇన్ బేసిక్ సైన్సెస్ (UM - DAE CBS), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (NISER - Bhubaneswar) నుంచి 7.5 జిపిఏతో పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు ఆన్‌లైన్ టెస్ట్ రాయనవసరం లేదు. వీరిని నేరుగా ఇంటర్వ్యూకి అనుమతిస్తారు.

ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు

పరీక్ష సమయం 2 గంటలు. ఈ ఆన్‌లైన్ ఎగ్జామ్‌లో 100 మల్టిపుల్ ఛాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలు ఇస్తారు. ప్రతి ప్రశ్నకు 3 మార్కులు కేటాయించారు. ప్రతి తప్పు సమాధానానికి 1 మార్కు కోత విధిస్తారు. ఇంజనీరింగ్/ సైన్స్ విభాగాల్లో ప్రాథమిక పరిజ్ఞానాన్ని, అభ్యర్థి జ్ఞాపకశక్తిని పరీక్షించే విధంగా ప్రశ్నలు ఉంటాయి.

- ఈ ప్రోగ్రామ్స్‌కు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులను ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) నియామకాలకు నేరుగా పరిగణనలోకి తీసుకుంటారు.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 4
- ఆన్‌లైన్ ఎగ్జామ్: మార్చి 28 నుంచి ఏప్రిల్ 3 వరకు
- వెబ్‌సైట్: www.barconlineexam.in

జాబ్ కార్నర్

బిహెచ్ఇఎల్‌లో ట్రేడ్ అప్రెంటీస్‌లు

భోపాల్‌లోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బిహెచ్ఇఎల్)- ఐటిఐ ట్రేడ్ అప్రెంటీస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: **750**
- విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రీషియన్ 155, ఫిట్టర్ 217, మెషినిస్ట్ కంపోజిట్ 102, వెల్డర్ (గ్యాస్, ఎలక్ట్రిక్) 108, టర్నర్ 53, కోపా/ పాసా 36, డ్రాఫ్ట్స్‌మన్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 13, మెకానిక్ మోటార్ వెహికిల్ 17, మెషినిస్ట్ గ్రైండర్ 10, మసాన్ 5, పెయింటర్ 7, కార్పెంటర్ 4, ప్లంబర్ 8
- అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 3
- వెబ్‌సైట్: www.bhelbpl.co.in

రీజనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్

ఎన్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలోని రీజియనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఆర్ఐఇ)- కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

- ఖాళీలు: **22**
- పోస్టులు: డైరెక్టర్ 1, ప్రొఫెసర్ 2, అసోసియేట్ ప్రొఫెసర్ 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ 4, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ 1, అకౌంట్స్ ఆఫీసర్ 1, డిప్యూటీ లైబ్రేరియన్ 1
- ఆన్‌లైన్/ పోస్టు ద్వారా దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 29
- ఇంటర్వ్యూ ద్వారా భర్తీ చేసే పోస్టులు: పర్సనల్ సెక్రటరీ 1, సిస్టం అనలిస్ట్ 1, ఎల్‌డిసి/ టైపిస్ట్ 4, టెక్నీషియన్ 3
- ఇంటర్వ్యూ: ఫిబ్రవరి 7, 8
- వెబ్‌సైట్: www.riemysore.ac.in

గవర్నమెంట్ మెడికల్ కాలేజ్

మహబూబ్‌నగర్‌లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- మొత్తం ఖాళీలు: **78**
- పోస్టులు: స్పెషలిస్ట్ డాక్టర్స్ 5, ట్యూటర్స్ 7, సీనియర్ రెసిడెంట్స్ 26, జూనియర్ రెసిడెంట్స్ 40
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఎంబిబిఎస్/ ఎండి/ ఎంస్ / డిఎన్‌బి/ డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
- ఇంటర్వ్యూ: జనవరి 19న
- వేదిక: Office of Director, Govt Medical College, Mahabubnagar
- వెబ్‌సైట్: www.gmcmbnr-ts.org

శివాజీ, తానీషా... గోల్కొండ ఒప్పందం

పోటీ పరీక్షల ప్రత్యేకం
హిస్టరీ



మరాఠా రాజ్య స్థాపన

శివాజీ

మహారాష్ట్రలో మరాఠా రాజ్యాన్ని స్థాపించింది శివాజీ. ఇతడు క్రీ.శ. 1627లో శివనేర్ దుర్గంలో షాజీ బోంస్లే, జిజియాబాయిలకు జన్మించాడు. చిన్నతనం నుంచి పుణెలో పెరిగాడు. తల్లి బోధనలతో స్ఫూర్తి పొందాడు. నిరక్షరాస్యురాలైన తల్లి దగ్గర రామాయణం, మహాభారతం గాథలను నేర్చుకొన్నాడు. శివాజి తన సంరక్షకుడైన దాదాజీ కొండదేవ్ వద్ద యుద్ధ విద్యలు నేర్చుకొన్నాడు. ఇతనికి ఆధ్యాత్మిక గురువు సమర్థ రామదాస్. రామదాస్ 'దశబోధ' అనే గ్రంథాన్ని రచించాడు. మహారాష్ట్రలో భక్తి ఉద్యమకారుడైన తుకారాంతో శివాజీకి సన్నిహిత సంబంధం ఉండేది.

శివాజి ఆక్రమణలు

క్రీ.శ. 1647లో శివాజీ మొదటి ఆక్రమణ తోరణదుర్గం. ఆ తరవాత కొండానా, పురంధర్ ప్రాంతాలను ఆక్రమించాడు. 1656లో శివాజీ, జావళి కోట ఆక్రమణను గొప్పదిగా చెబుతారు 1659లో శివాజీ ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడానికి బీజాపూర్ సుల్తానులు అఫ్జల్‌ఖాన్‌ను పంపారు. కానీ ఇతనిని శివాజీ మాయోపాయంతో విషపు పులిగోళ్లను ధరించి చంపేశాడు. క్రీ.శ. 1660-63లో శివాజీని బంధించుటకు ఔరంగజేబు తన మేనమామ షయిస్త ఖాన్‌ను పంపగా అతడు కూడా పరాజితుడయ్యాడు.

శివాజి పరాజయం

క్రీ.శ.1665లో మరోసారి శివాజీని అణచివేసేందుకు ఔరంగజేబు, రాజా జైసింగ్ ఆధ్వర్యంలో పెద్ద సైన్యాన్ని పంపాడు. జై సింగ్, శివాజీని చిన్న చిన్న యుద్ధాల్లో ఓడించాడు. పరాజితుడైన శివాజీ 1665లో రాజా జైసింగ్‌తో పురంధర్ సంధి చేసుకొన్నాడు. ఈ సంధి ప్రకారం శివాజీ తన అధీనంలో ఉన్న 23 కోటలను మొగలులకు ఇచ్చాడు. కుమారుడు శంభాజీతో కలసి ఔరంగజేబు ఆస్థానాన్ని దర్శించడానికి ఒప్పుకొన్నాడు. సంధి ప్రకారం ఔరంగజేబు ఆస్థానానికి వెళ్లిన శివాజీని మొగలులు బంధించి ఆగ్రా కోటలో ఉంచారు. ఈ కోట నుంచి శివాజీ తప్పించుకొన్నాడు.

శివాజి విజయ పరంపర

మొగలుల చెర నుంచి తప్పించుకొన్న శివాజీ స్వైర విహారం చేసి తాను పోగొట్టుకున్న కోటలన్నింటినీ ఆక్రమించుకొన్నాడు. 1672లో సూరత్‌ను కొల్లగొట్టాడు. 1674లో మహారాష్ట్రలోని రాయగడ్‌ను రాజధానిగా చేసుకొని గాగభట్టు అనే పండితుని ఆధ్వర్యంలో అక్కడే పట్టాభిషిక్తుడై ఛత్రపతి బిరుదు పొందాడు. శివాజి పట్టాభిషేకాన్ని చూడడానికి ఆక్సిన్‌దన్ అనే ఆంగ్లేయుడు వచ్చాడు. క్రీ.శ 1676లో శివాజీ, గోల్కొండ నవాబు తానీషా మధ్య గోల్కొండ ఒప్పందం జరిగింది. మహారాష్ట్ర సామ్రాజ్య నిర్మాతగా పేరొందిన శివాజీ 1680లో మరణించాడు.

శివాజీ పరిపాలనా విధానం

శివాజీ రాజ్యానికి స్వరాజ్యమని పేరు. అష్ట ప్రధానులు అనే ఎనిమిది మంది మంత్రులుండేవారు. చౌత్ (1/4 వంతు), సర్దేశ్‌ముఖ్ (1/10 వంతు) అనే పన్నులు విధించాడు. శివాజీ రాజ్యాన్ని నాలుగు రాష్ట్రాలుగా విభజించాడు. వీటినే సుభాలు అంటారు. సుభాకు అధిపతి సుబేదార్. సుభాలను పరిగణాలుగా, పరిగణాలను తరఫ్‌లుగా విభజించాడు. 2/5 వంతు వరకు భూమి శిస్తు వసూలు చేశాడు. పటేల్, కులకర్ణి అనే గ్రామాధికారులు ఉండేవారు. కొలాబా అనే ప్రాంతం వద్ద నౌకా నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేశాడు.

శివాజీ ఆస్థానంలో అష్ట ప్రధానులు

పీష్వా	ప్రధాని
అమాత్య (మజుందార్)	ఆర్థిక మంత్రి
సుమంత్ (దాబీర్)	విదేశాంగ మంత్రి
మంత్రి (వకియానావిస్)	నిఘా, స్వదేశీ వ్యవహారాలు (హోం శాఖ మంత్రి)
సచివ్ (సుర్నవిష్)	లేఖల సూపరింటెండెంట్ (ఉత్తర ప్రత్యుత్తరాలు)
సేనాపతి (సారినోబత్)	సైన్యాధిపతి
పండిత్‌రావ్ (సదర్)	మతాధిపతి
న్యాయాధీష్	న్యాయమూర్తి

శంభాజి (1680 - 89)

శివాజీ కుమారుడు శంభాజి. ఔరంగజేబు దక్కన్ విధానంలో భాగంగా ఇతనిని మొగల్ సేనాని ముకారిబ్ ఖాన్ చంపి అతని కుమారుడైన షాహూను, ఔరంగజేబు ఆస్థానంలో బంధించాడు. షాహుకు ఔరంగజేబు కుమార్తె జెబురున్నీసా విద్యను బోధించేది.

రాజారాం (1689 - 1700)

శంభాజీ తరవాత మహారాష్ట్రులకు నాయకత్వం వహించాడు. షాహు చెప్పులను సింహాసనంపై ఉంచి పరిపాలన కొనసాగించాడు. 1700లో ఆకస్మికంగా మరణించాడు. దీనితో అతని భార్య తారాబాయి తన కుమారుడైన మూడో శివాజీకి సంరక్షకురాలిగా ఉంటూ మహారాష్ట్రులకు నాయకత్వం వహించింది.

తారాబాయి (1700 - 1708)

తారాబాయి తన కుమారుడైన మూడో శివాజీ పేరు మీదుగా రాజ్య పాలన చేసింది. ఔరంగజేబు మరణం తరవాత మొగల్ చక్రవర్తి అయిన బహదూర్ షా - I, కోటలో బందీగా ఉన్న షాహూను విడుదల చేశాడు. దీనితో మరాఠా రాజ్యంలో వారసత్వ యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో షాహు విజయం సాధించి మరాఠాలకు నాయకత్వం వహించాడు.

షాహు (1708 - 1749)

షాహు సతారాలో పట్టాభిషేకం చేసుకొన్నాడు. ఇతనికి వారసత్వ యుద్ధంలో సహాయం చేసిన బాలాజి విశ్వనాథ్‌ను పీష్వాగా నియమించుకొన్నాడు. ఇతని కాలం నుంచే మరాఠా రాజుల ప్రాధాన్యం తగ్గి పీష్వాల ఆధిపత్యం ప్రారంభమైంది. క్రమంగా పీష్వాలు పరిపాలనను తమ అధీనంలోకి తెచ్చుకొన్నారు.

బి.వి. నారాయణరెడ్డి



Dwaraka

ఆంధ్రజ్యోతి

కృషి అగ్రి బిజినెస్

నిజామాబాద్ • శుక్రవారం 12 జనవరి 2018



సలహా

యాసంగిలో వరిసాగులో అధిక దిగుబడులు సాధించాలంటే జనవరి 20 లోపు వరినాట్లు పూర్తి చేయాలి. జనవరి నెలాఖరు దాటాక ఎట్టి పరిస్థితుల్లోనూ వరి నాట్లు వేయవద్దంటున్నారు వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడి ప్రొఫెసర్ రఘురామిరెడ్డి

నెలాఖరులోగా వరినాట్లు ముగించాలి

వరి నాట్లు ఆలస్యం అయితే వరి పూతకు వచ్చే దశలో అధిక ఉష్ణోగ్రత వల్ల అనేక సమస్యలు ఎదురవుతాయి. అందుకే జనవరి 20 లోపు వరినాట్లు పూర్తి చేయాలి. జనవరి నెలాఖరు తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ నాట్లు వేయవద్దు. వరి ప్రస్తుతం నాటేందుకు సిద్ధమవుతున్న వరి నారుమడిలో చలి వల్ల జింకు లోపం ఏర్పడే ప్రమాదం వుంది. ఈ సమస్యను అధిగమించేందుకు జింక్ సల్ఫేట్‌ను లీటర్ నీటికి 2 గ్రాముల చొప్పున వారం వ్యవధిలో రెండు పర్యాయాలు నారుపై పిచికారీ చేయాలి. నారు తీయడానికి ముందు ఎకరానికి సరిపోయే నారుమడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలు చల్లాలి.

మొగిపురుగుతో జాగ్రత్త

వరి పైరుకు మొగిపురుగు ఆశించడం ప్రధాన సమస్య. ఈ పురుగు ఆశిస్తే పిలకలు చనిపోతాయి. వెన్నులు తెల్ల కంకిగా మారుతాయి. దీని నివారణకు నాటు వేశాక ఎకరా పొలంలో 10 కిలోల ఫ్యురడాన్ గుళికలు చల్లాలి. రైతులు విచక్షణారహితంగా అధిక మోతాదులో నత్రజని ఎరువును వేసినప్పుడు వరి పైరును అగ్గి తెగులు ఆశిస్తుంది. ఈ తెగులు ఆశిస్తే వరి ఆకులపై నూలుకండె ఆకారంలో మచ్చలేర్పడతాయి. పైరులో ఈ లక్షణాలు కన్పించినప్పుడు ఐసోప్రోతయోలిన్ అనే మందును లీటరు నీటిలో ఒకటిన్నర గ్రాములు కలిపి పిచికారీ చేసి తెగులును అరికట్టవచ్చు.

జింక్ ధాతువు లోపం..

రబీలో స్వల్పకాలిక వరి రకాలను సాగుచేస్తారు కాబట్టి నాటు దగ్గర దగ్గరగా ఉంటే చదరపు మీటరుకు సుమారు 44 పాదులు ఉండే విధంగా నాటు వేసుకుంటే అధిక దిగుబడి వస్తుంది. రబీ వరి పంట కాలంలో అధిక ఉష్ణోగ్రత కారణంగా పొలంలో చవుడు సమస్య ఏర్పడుతుంది. దీంతో జింక్ ధాతువు మొక్కలకు అందదు. దీని నివారణకు ఎకరానికి 20 కిలోల జింక్ సల్ఫేట్‌ను చివరి దుక్కిలో వేసుకోవాలి. అంతేగాక చివరి దమ్ములో ఎకరానికి 150 కిలోల సూపర్ ఫాస్ఫేట్ లేదా 50 కిలోల డీఏపీ, సుమారు 20 కిలోల యూరియా, మరో 15 కిలోల పొటాష్ ఎరువును వేయాలి. నాటు వేశాక 3 నుంచి 5 రోజుల మధ్య ఆక్సాడయాజిల్ 35 గ్రాములు నీటిలో తడిపి ఇసుకతో కలిపి ఎకరా పొలంలో చల్లితే కలుపు నివారణ జరుగుతుంది. యాసంగిలో వరి నాటేటప్పుడు పొలంలో నీరు పలుచగా ఉండాలి. పచ్చబడిన తర్వాత నుంచి పిలక దశ వరకు ఒక అంగుళం నీరు మాత్రమే ఉంచాలి. ఆ తర్వాత పైరు చిరుపొట్టదశ నుంచి గింజ గట్టిపడే వరకు రెండు అంగుళాల నీరు పెట్టాలి.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్ అర్బన్ అగ్రికల్చర్



విజయ గాథ

ఆస్ట్రేలియా రకం ద్రాక్ష సాగుపై పరిశోధనలు చేసి విజయం సాధించారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగు మండలం అన్నంపల్లికి చెందిన పోరిక హరికాంత్ నాయక్. వ్యవసాయంపై కోయంబత్తూర్ విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ చేస్తున్న ఆ యువకుడు తమిళనాడు, కర్ణాటకల్లో ద్రాక్షపై పరిశోధనలు చేసి ప్రశంసలు అందుకున్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే వ్యవసాయంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలుపుతానంటున్న ఆ గిరిజన బిడ్డ విజయగాథ ఇది.

మన నేలపై ఆస్ట్రేలియా ద్రాక్ష

ములుగు గిరిజన బిడ్డ విజయప్రస్థానం.. తెలంగాణను అగ్రగామిగా నిలుపుతానంటున్న నాయక్

ప్రత్యేక వాతావరణ పరిస్థితిలో మాత్రమే పండే ద్రాక్ష పంటపై పరిశోధనలు చేసి విజయం సాధించాడో తెలంగాణ గిరిజన బిడ్డ. ఆస్ట్రేలియా రకం ద్రాక్షను మన దేశ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మలిచి, అధిక దిగుబడులు సాధించి అందరిచేత శభాష్ అనిపించుకుంటున్నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగు మండలం అన్నంపల్లికి చెందిన పోరిక హరికాంత్. హైదరాబాద్ ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బిఎస్సీ చేసిన హరి కోయంబత్తూరు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ చేస్తూ సీనియర్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యాడు. ప్రస్తుతం బెంగుళూరులోని ఐసీఏఆర్‌లో పీహెచ్‌డీ చేస్తున్నాడు.

ద్రాక్షపై దీక్ష..

రెడ్‌గ్లోబ్ రకం ద్రాక్ష ఆస్ట్రేలియాలో విరివిగా పండుతుంది. లావుగా, మంచి రంగులో, తీయగా వుంటే ఈ ద్రాక్షను భారత్‌లో సాగు చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ భావించింది. దీని సాగుకు కోయంబత్తూరు వాతావరణం అనుకూలంగా ఉన్నట్లు గుర్తించారు. ఈ రకం పంటను అభివృద్ధి చేసే పనిని అక్కడి వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అప్పగించారు. అక్కడే ఎమ్మెస్సీ చేస్తున్న హరికాంత్ నాయక్ ఆ బాధ్యతలు స్వీకరించాడు. విశ్వవిద్యాలయంలో కొంత భూమిని తీసుకుని ఆ విత్తనాలు నాటి సాగు ప్రారంభించాడు. ఎర్రమట్టి నేల, నీరు, తేమతో కూడిన అనుకూల వాతావరణ పరిస్థితులను కల్పిస్తూ ప్రత్యేకమైన యాజమాన్య పద్ధతిలో ఆస్ట్రేలియా రకం ద్రాక్షను విజయవంతంగా సాగు చేశాడు నాయక్.



స్వామినాథన్ నుంచి అవార్డు అందుకుంటూ...


మన ద్రాక్షతో పోల్చితే రెడ్‌గ్లోబ్ ఆకారంలో పెద్దది. నీరు శాతం తక్కువగా ఉంటుంది. బరువు కూడా ఎక్కువ తూగుతుంది. ఎక్కువ కాలం పాడు కాకుండా వుంటుంది. ఈ రకం ఆస్ట్రేలియాలో ఏడాదికి ఒక్కసారి మాత్రమే పండిస్తుంటే మనదేశంలో మాత్రం రెండు సార్లు కోతకు వస్తుంది. ఇన్ని సుగుణాలున్న ఆస్ట్రేలియా రకం ద్రాక్షకు విదేశాల్లో మంచి డిమాండ్ వుంది. ఈ ద్రాక్షకు కిలో రూ.350 వరకు ధర పలుకుతోంది. రైతులకు క్షేత్ర స్థాయిలో కిలోకు 150 వరకు ఆదాయం వస్తుంది. డిమాండ్‌ను బట్టి ఎకరం సాగు చేస్తే రూ.15 లక్షల వరకు ఆర్జించవచ్చని హరికాంత్ నాయక్ తెలిపాడు.

రెడ్‌గ్లోబ్ రకం ద్రాక్షను భారత వాతావరణ పరిస్థితిలో పండించి అధిక దిగుబడి సాధించిన నాయక్‌ను ఇజ్రాయిల్ ప్రభుత్వం తమ దేశానికి ఆహ్వానించింది. ఎడారి ప్రాంతమైన ఇజ్రాయిల్‌లో గ్రీన్‌హౌస్, బిందు సేద్యం, పూర్తి యాంత్రీకరణ పద్ధతుల్లో అధిక

రైతే రాజు

ఇజ్రాయిల్ తరహా సాగు పద్ధతులు అనుసరిస్తే తెలంగాణ రైతులు రాజులు అవుతారు. ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే అరుదైన ద్రాక్ష, యాపిల్‌తో పాటు అంతర్జాతీయంగా డిమాండ్ వున్న కూరగాయలను తెలంగాణలో సాగు చేస్తాను. సేద్యంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రయత్నం చేస్తాను.

- హరికాంత్ నాయక్



దిగుబడులు సాధిస్తున్న తీరును ఆయన అధ్యయనం చేశారు. వ్యవసాయరంగంలో నాయక్ చేసిన కృషిని గుర్తించిన తమిళనాడు ప్రభుత్వం హరికాంత్‌ను బెస్ట్ రీసెర్చ్ అవార్డుతో సత్కరించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యంగ్ సైంటిస్ట్ అవార్డుకు ఎంపికచేయగా, ఫాదర్ ఆఫ్ గ్రీన్ రెవల్యూషన్ ఎంఎస్. స్వామినాథన్ చేతులమీదుగా నాయక్ ఆ పురస్కారాన్ని అందుకున్నారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శితోపాటు పలువురు సీనియర్ శాస్త్రవేత్తలు హరికాంత్ సాగుచేసిన ద్రాక్ష తోటను సందర్శించి, విరగగాసిన ద్రాక్ష గుత్తులను చూసి అబ్బురపడ్డారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ములుగు



ప్రయోగం

ఆవుపేడ, గోమూత్రంలో ఉండే బ్యాక్టీరియాను తీసి, నానో టెక్నాలజీ ద్వారా వృద్ధి చేసిన వేస్ట్ డీకంపోజర్ అద్భుతాలు చేస్తున్నది. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి సమీపంలో ఏకలవ్య ఫౌండేషన్ సేంద్రియ పద్ధతుల్లో ప్రయోగాత్మకంగా పంటలు పండిస్తున్నది.

సేంద్రియ మునగ

సత్ఫలితాలు ఇస్తున్న వేస్ట్ డీకంపోజర్

వేస్ట్ డీకంపోజర్‌తో మునగ సాగు విధానాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి సమీపంలోని ఐదు ఎకరాల విస్తీర్ణంలో 2015లో 3023 మొక్కలను నాటారు. వాటిలో అంతర్ పంటగా, ఆకుకూరలను సాగుచేస్తున్నారు. ఎలాంటి రసాయనాలు ఉపయోగించకుండా వేస్టు డీకంపోజర్, లొట్టపీస్ ఆకు కషాయం, పుల్లని మజ్జిగను మునగ తోటకు స్ప్రే చేస్తూ అధిక దిగుబడులు పొందుతున్నారు.

ఆవుపేడ, గోమూత్రంలో ఉండే బాక్టీరియాలను నానో టెక్నాలజీ ద్వారా వృద్ధి చేసిన 250 మిల్లీలీటర్ల వేస్ట్ డీకంపోజర్‌ను రూ. 20కు కొనుగోలు చేస్తారు. దీనిని 200 లీటర్ల నీటిలో రెండు కేజీల బెల్లంతో పాటుగా కలపాలి. ఆరు రోజుల తరువాత దాన్ని తీయాలి. ఆ మిశ్రమాన్ని మరో ఆరు రోజుల పాటు పంటలపై పిచికారీ చేస్తే మునగ, ఇతర పంటలపై పురుగులు నాశనం అవుతాయి. మొక్కకు పోషకాలైన నైట్రోజన్, పాస్ఫరస్, పొటాషియం అంది ఏపుగా పెరుగుతాయి. కేజీ లొట్టపీస్ ఆకులు బాగా నూర్పిడి చేసిన తరువాత 10 లీటర్ల నీటిలో వేడిచేయాలి. ఆ తర్వాత చల్లార్చి వడపోయాలి. దానికి మరో 250 గ్రాముల సర్ఫ్‌ను కలిపి ఒక ఎకరానికి స్ప్రే చేయడానికి అవకాశం ఉంది. దీంతో పంటపై లద్దె పురుగు, పచ్చపురుగు, ఆకుచుట్ట పురుగు చనిపోతుంది. కేజీ పుల్లని పెరుగును, ఆరు లీటర్ల నీటిలో ఆరు రోజుల పాటు మురగబెట్టాలి. ఆ తరువాత వడబోసి స్ప్రేచేస్తే పూత రాలడం ఆగిపోతుంది. గతంలో బొప్పాయి సాగులో ఇలాంటి ప్రయోగాలు చేసి సత్ఫలితాలు సాధించారు. ఇప్పుడు మునగ సాగులో కూడా ఉపయోగించి అధిక దిగుబడులు పొందుతున్నామని ఏకలవ్య ఫౌండేషన్ నిర్వాహకులు చెప్పారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కల్వకుర్తి అర్బన్



వేస్ట్ డీకంపోజర్ సిద్ధం చేస్తున్న దృశ్యం



బడ్నస్ ఫెర్న్



డ్రసీనియా సికిందర్



బడ్నస్ వెరిగేటా



బడ్నస్ గుడ్‌డే

ఇంట్లో పచ్చని అందాలు

వంట ఇంట్లో, డైనింగ్ టేబుల్ మీద, టీవీ పక్కన, మెట్ల పక్కన అందమైన చిన్న కుండీలలో పెంచుకునే మొక్కలకు ఇప్పుడు మంచి ఆదరణ లభిస్తోంది. పెద్దగా శ్రమ లేకుండా పెంచుకునే అవకాశం ఉండడంతో అపార్ట్‌మెంట్ వాసులు సైతం వీటినాదరిస్తున్నారు.

నాలుగ్గోడల మధ్య పెంచుకునే మొక్కలకు క్రేజ్ పెరుగుతోంది. ఇండ్లలోను, పోర్టికోలలోను, బెడ్ రూమ్‌లలోను, హాళ్ళలోను, ప్రభుత్వ కార్యాలయాల్లోను చక్కగా కొలువుదీరి అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. చిన్న సైజులో చూడముచ్చటగా ఉండడంతో పాటు పచ్చదనాల ఆహ్లాదాన్ని పంచే ఈ మలేషియా మొక్కలను ఇటీవల కడియం నర్సరీ రైతులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నారు. గతంలో కూడా ఇండోర్ ప్లాంట్స్ ఉన్నప్పటికీ పెద్దసైజులో ఎక్కువ ఎత్తులో పెరిగేవి. వాటిని పడక గదుల్లోను, కప్‌బోర్డుల్లోను ఉంచుకోవడం కష్టమయ్యేది. తాజాగా వచ్చిన ఈ మొక్కలతో అన్నిచోట్లా అమర్చుకోవడానికి అవకాశం ఉండటంతో వన ప్రియులు ఈ మొక్కల పట్ల ఆసక్తి చూపుతున్నారు.

గృహ శోభ



ప్రైపోమియా పింక్



మనీప్లాంట్ గోల్డ్

బడ్నస్ ఫెర్న్ : తక్కువ పరిమాణంలో ఏడాదికి సుమారు అరడుగు వరకు పెరుగుతుంది. 15 రోజుల కొకసారి నీరు పోయాలి. ఈ మొక్కకు కొబ్బరిపొట్టు, పీచు వేసుకుంటే మంచిది. వాటిపై అలంకరణగా రంగురంగుల రాళ్ళు పెట్టుకుంటే ఎంతో అందంగా ఉంటాయి.

డ్రసీనియా సికిందర్ : తక్కువ ఎత్తులో ఏడాదికి అరడుగు పెరుగుతుంది. సుమారు 15 రోజులకు ఒకసారి నీరు పోస్తే సరిపోతుంది. మధ్యలో మొక్కకు తేమ అందేలా పెభాగం నుండి కొద్దిగా నీరు చిలకరించాలి.

బడ్నస్ వెరిగేటా : ఇది తక్కువ ఎత్తు పెరుగుతుంది. స్ప్రేతో నీరు అందివ్వాలి. ఆకు చిగురుభాగం నుండి నీరు ఇవ్వాలి.

బడ్నస్ గుడ్‌డే : ఇది ఏడాదికి అరడుగు ఎత్తు వరకు పెరుగుతుంది. 15 రోజుల కొకసారి అంటే మొక్కలో నీరు పూర్తిగా ఇంకిపోయిన తరువాత ఇవ్వాలి.

మనీప్లాంట్ గోల్డ్ : గతంలో మనీప్లాంట్ మొక్క పచ్చదనంతో ఉండేది. ఈ కొత్త మొక్క ఆకులు బంగారు రంగులో ఉండటం చేత మనీప్లాంట్‌గోల్డ్‌గా దీనిని పిలుస్తారు. ఈ మొక్కకు కూడా పై మొక్కల మాదిరిగానే 15 రోజులకొకసారి నీరు ఇవ్వాలి. మిగిలిన రోజుల్లో నీరు కొద్దిగా మొక్క పైభాగంలో చిలకరించాలి.

ప్రైపోమియా పింక్ : ఇది కూడా తక్కువ ఎత్తులో ఏడాదికి అరడుగు వరకు పెరుగుతుంది. ఆకులు పింక్ రంగులో చూడముచ్చటగా ఉంటాయి.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కడియం

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతం ఆలుగడ్డల సాగుకు పెట్టింది పేరు. ఆలుగడ్డలే కాదు అల్లం, వెల్లుల్లి, అరటి, వాము తదితర వెరైటీ పంటలకు కూడా ఈ ప్రాంతం కేరాఫ్ అడ్రస్‌గా మారింది. వాణిజ్య పంటలను నీటి తడుల కింద సాగు చేయడం ఈ ప్రాంత రైతుల ప్రత్యేకత.



వైవిధ్యం

ఆలూ సాగు భళా!

70 రోజుల్లో రూ.50 వేలు లాభం

అతి తక్కువ సమయంలో చేతికి వచ్చే ఆలుగడ్డలను జహీరాబాద్ ప్రాంత రైతులు తమ పొలంలోని కొంత భాగంలో తప్పనిసరిగా సాగు చేస్తారు. దశాబ్దాలుగా జిల్లాలోని కోహీర్, జహీరాబాద్ మండలాల్లో బంగాళదుంప సాగు కొనసాగుతున్నది. ఇటీవల కాలంలో జహీరాబాద్ డివిజన్‌లోని ఝరాసంగం, న్యాల్‌కల్, రాయికోడ్ మండలాల్లో ఆలుగడ్డ విస్తరించింది. చలికాలంలో వేసే ఆలుగడ్డల పంట 70 రోజుల్లో చేతికి అందుతుంది. నీటి అవసరం కూడా తక్కువ కావడంతో రైతులు ఆలుగడ్డల సాగుపై మక్కువ చూపుతున్నారు. ఈ పంటకు పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు 25 డిగ్రీల సెంటీగ్రేడ్ల నుండి 32 డిగ్రీల సెంటీగ్రేడ్ల మధ్యలో వుండాలి. అందుకోసం ఈ పంటను శీతాకాలంలో సాగు చేస్తారు. వాతావరణం సహకరించి, మార్కెట్లో గిట్టుబాటు ధర లభిస్తే ఆలుగడ్డల సాగు లాభాలు తెచ్చిపెడుతుందంటున్నారు రైతులు. ఈ ప్రాంతంలో గిడ్డంగి సదుపాయం లేకపోవడంతో పంట నిల్వ చేసుకోవడానికి వీలులేకుండా పోతున్నది. దీంతో పంటను ఏదో ఒక ధరకు తెగనమ్ముకోవాల్సి వస్తున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జహీరాబాద్ ప్రాంతంలో రైతులు ఆలు పంటను సాగుచేయడానికి అవసరమయ్యే విత్తనాన్ని ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రా ప్రాంతం నుండి ఎక్కువగా తీసుకువస్తారు. గతేడాది జహీరాబాద్ డివిజన్‌లో ఐదు వేల ఎకరాల్లో సాగు చేయగా ఈ ఏడాది రెండు వేల పైచిలుకు ఎకరాల్లో మాత్రమే సాగుచేశారు. అందులో భాగంగా జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో 1100 ఎకరాల్లో, కోహీర్ మండలంలో 500 ఎకరాలు, న్యాల్‌కల్‌లో 280 ఎకరాలు, ఝరాసంగం మండలంలో 280 ఎకరాల చొప్పున ఆలుగడ్డలు సాగు చేశారు. గతేడాది గిట్టుబాటు ధర సరిగా లేకపోవడం సాగు విస్తీర్ణం తగ్గడానికి కారణంగా భావిస్తున్నారు. ఆలుగడ్డల సాగుకు ఎకరాకు సుమారు రూ. 50 వేల రూపాయల ఖర్చవుతుంది. ఎకరాకు 100 క్వింటాళ్ల మేర దిగుబడి వస్తుంది. ప్రస్తుతం 600-800 మధ్యలో ధర వుంది. మార్కెట్‌లో మంచి ధర పలికితే ఎకరాకు లక్ష ఆదాయం వస్తుంది. ఖర్చులు పోను నికరంగా 50 వేల ఆదాయం లభిస్తుందంటున్నారు ఆలుగడ్డల రైతులు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, జహీరాబాద్

శీతల గిడ్డంగులతో మేలు

పదిహేనేళ్లుగా ఆలుగడ్డలు సాగు చేస్తున్నాను. ఈ ఏడాది 22 ఎకరాల్లో పంట వేశాను. ఒక ఏడాది నష్టం వచ్చినా మరోసారి లాభం వస్తుందనే ఆశతో బంగాళ దుంప సాగు చేస్తున్నాం. అధికారుల సలహాలు, సూచనలు పాటించి పంట చీడపీడలు, తెగుళ్లబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. శీతల గిడ్డంగుల సౌకర్యం వుంటే మరింత మంది ఈ పంట సాగు చేస్తారు.

- రవూఫ్, ఆలుగడ్డ రైతు, కవేలి

విజ్ఞానం







ఛలో ట్రాక్టర్ నగర్

దుక్కి దున్నడం మొదలు పంట కోత, నూర్పిడికి రైతులు యంత్రాల మీదే ఆధారపడుతున్నారు. ఈ యంత్రాలను ఎలా ఉపయోగించాలో తెలియక రైతులు పాత పద్ధతులనే అవలంబిస్తున్నారు. ఆధునిక యంత్ర పరికరాలను ఉపయోగించడంలో రైతులకు శిక్షణ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అనంతపురం జిల్లా గార్లదిన్నె మండల కేంద్రం సమీపంలో దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రాల శిక్షణ, పరీక్షణ సంస్థ (ట్రాక్టర్ నగర్)ను ఏర్పాటు చేసింది. వివిధ కోర్సుల్లో యువకులకు ఉపకార వేతనం, వసతి ఇచ్చి మరీ శిక్షణ ఇచ్చే ఆ సంస్థ విశేషాలు.

ఆధునిక యంత్రాల వాడకంలో యువరైతులకు శిక్షణ

దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పాండిచ్చేరి, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన యువరైతులకు శిక్షణనిచ్చేందుకు 1983 సంవత్సరంలో 500 ఎకరాల విస్తీర్ణంలో ట్రాక్టర్ నగర్‌ను ఏర్పాటుచేశారు. ఏదైనా నూతన వ్యవసాయ పరికరం తయారైన అనంతరం దాన్ని పరీక్షించి బహిరంగ మార్కెట్‌లోకి తరలించేందుకు ఈ సంస్థ ధ్రువీకరణ తప్పనిసరి. ఏటా ట్రాక్టర్ నగర్‌లో సీజన్‌కు అనుగుణంగా ఆయా యంత్రాలను ఉపయోగించడంలో శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటివరకు 34 వేల మందికి పైగా ఇక్కడ ఆధునిక యంత్రాల వాడకంపై శిక్షణ పొందడం విశేషం.

ట్రాక్టర్ నగర్‌లో పలు రకాల కోర్సులను నిర్వహిస్తున్నారు. యూజర్ లెవల్ కోర్సుల్లో ఒక వారం నుంచి ఆరు వారాలు వరకు వివిధ రకాలపై శిక్షణనిస్తున్నారు. వ్యవసాయంలో శక్తి వినియోగంపై నాలుగు వారాలు, వివిధ యంత్రీకరణ యంత్రాల ఎంపికలో ఆరు వారాలు, పవర్ టిల్లర్‌ను నడపడం, యాజమాన్య పద్ధతులు రెండు వారాలు, మహిళా రైతులకు వివిధ వ్యవసాయ పనిముట్ల వాడకంపై మూడు రోజులు, బిందు-తుంపర సేద్యం చేసే విధానంపై ఒక వారం, సస్యరక్షణ పరికరాల ఎంపిక, వినియోగంపై ఒక వారం.. ఇలా పలు కోర్సులను రూపకల్పన చేసి నిపుణుల చేత శిక్షణ ఇప్పిస్తున్నారు. యూజర్ లెవల్ కోర్సులకు కనీసం విద్యార్హత 8వ తరగతి. వయస్సు 18 ఏళ్ళు పూర్తి అయి ఉండాలి. పొలం, వ్యవసాయ యంత్రాలు కలిగిన వారికి ప్రాధాన్యతనిస్తారు. కోర్సులపై ఉచితంగా శిక్షణనిస్తారు. శిక్షణ పొందే విద్యార్థులకు రోజుకు రూ.175 చొప్పున ఉపకార వేతనం కూడా ఇస్తారు. శిక్షణా కేంద్రానికి వచ్చి వెళ్లేందుకు అయ్యే రవాణా ఖర్చులు అందిస్తారు. ట్రాక్టర్లు, డీజిల్ ఇంజన్లు, పవర్ టిల్లర్లు, వ్యవసాయ యంత్రాలు, హైడ్రాలిక్ సిస్టమ్స్, ఆటో ఎలక్ట్రికల్ పరికరాలు, బ్యాటరీ మరమ్మతులు, భూమి చదును చేసే యంత్రాల నిర్వహణ, బుల్‌డోజర్ నిర్వహణలపై ఒకటి నుంచి నాలుగు వారాల వ్యవధిలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. టెక్నీషియన్ లెవల్ కోర్సులకు ఐటీఐ (డీజల్/ మోటర్ మెకానిక్ కోర్సులు) పూర్తి చేసి ఉండాలి. ఈ కోర్సులకు వారానికి రూ. 50లు చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ట్రాక్టర్ నగర్‌లో శిక్షణ పొందే యువత, రైతులకు అధునాతన వసతి గృహంలో వసతి, భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నారు. సంస్థ ఆవరణలోనే విజ్ఞాన సమాచార కేంద్రం విద్యార్థులకు అందుబాటులో ఉంది.

శిక్షణతో ఎంతో ప్రయోజనం



అన్ని రకాల పంటలకు సంబంధించిన ఆధునిక యంత్ర పరికరాలను ట్రాక్టర్ నగర్‌లో ప్రదర్శనకు ఉంచాం. వీటిని ఎలా ఉపయోగించాలి? ఎలా మరమ్మతులు చేయాలనే అంశాలపై కోర్సులు రూపొందించి, యువతకు శిక్షణ ఇస్తున్నాం. వ్యవసాయ శాఖ ద్వారా ప్రతి యంత్రానికి ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోంది. రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

- డాక్టర్ పీపీరావు, డైరెక్టర్, ట్రాక్టర్‌నగర్

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, గార్లదిన్నె



కొత్తగా 25 విభాగాలు!

» వివిధ శాఖల పునర్వ్యవస్థీకరణ.. సర్కారు నిర్ణయం

హైదరాబాద్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సర్కారు వివిధ శాఖలను పునర్వ్యవస్థీకరించాలని భావిస్తోంది. సచివాలయంలో కొత్తగా 25 సెక్షన్లను ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. పరిపాలనా సంస్కరణల్లో భాగంగా అధికారులు, సిబ్బందిపై పని భారం ఎక్కువగా ఉండే శాఖలను విభజించనున్నారు. అయితే వాటిలోనూ ఇప్పటికే ఒకే గొడుగు కింద పని చేస్తున్న సెక్షన్లను విభజించి, ప్రత్యేక శాఖలుగా ఏర్పాటు చేయాలని నిర్ణయం జరిగింది. ఇప్పటివరకు ఆర్థిక, కొన్ని ఇతర శాఖలు మినహా దాదాపు 25కుపైగా విభాగాలను కలిపి సింగిల్ యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఇందులోనే కొత్తగా 25పైగా విభాగాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో కొత్తగా 25 సెక్షన్ ఆఫీసర్లు(ఎస్‌వోలు), మరో 50 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు(ఏఎస్‌వోలు) అవసరమవుతారు. వీటిలో అధిక పోస్టులను పదోన్నతుల ద్వారా, మిగతా వాటిని టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

మరో 11 ఎత్తిపోతల పథకాలు

» 21 వేల ఎకరాలకు నీరు..ఐడీసీ పాలకమండలి నిర్ణయం

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొత్తగా 11 ఎత్తిపోతల ప్రాజెక్టులను నిర్మించాలని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ (ఐడీసీ) పాలక మండలి నిర్ణయించింది. సుమారు రూ. 308 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ స్కీంల వల్ల 21 వేల ఎకరాలకు సాగునీటిని అందించడానికి అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. వచ్చే 6 మాసాల్లోపూ ఈ స్కీంల నిర్మాణాలను పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఐడీసీ చైర్మన్ ఈద శంకరరెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన పాలకమండలి సమావేశంలో పలు నిర్ణయాలను తీసుకున్నారు. వచ్చే ఖరీఫ్‌లో కొత్తగా 30 వేల ఎకరాలకు సాగునీటిని అందించాలని నిర్ణయించారు. అలాగే తాంసీ ఎత్తిపోతల పథకం పరిధిలోని ఆయకట్టుకు ఇతర ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందే అవకాశం ఉన్నందున దీనిని కుదించాలని నిర్ణయించారు. గత ఏడాది కొత్తగా చేపట్టిన పలు లిఫ్టు స్కీంల నిర్మాణాలు పూర్తి కానున్నందున, వీటి పరిధిలోకి వచ్చే ఖరీఫ్ సీజన్‌లో అదనంగా 30 వేల ఎకరాలకు సాగునీటిని అదించాలని నిర్ణయించారు. అలాగే కొత్తగా నిజామాబాద్ జిల్లాలో కోడిచర్ల, పతేపూర్, చికిలి, బబ్బర్ల, మిర్దపల్లి, కరీంనగర్‌లోని స్థంపల్ల, వెలుగుటేరు, దమ్మన్నపేట, మర్పల్లిగూడెం, మెదక్‌లోని తాలెలమ్మ ప్రాంతాల్లో ఈ కొత్త లిఫ్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

13 నుంచి చెన్నారెడ్డి శతజయంత్యుత్సవాలు

» ఏడాది పాటు నిర్వహణ : మాజీ గవర్నర్ రోశయ్య


ఫతేమైదాన్ క్లబ్‌లో మాట్లాడుతున్న రోశయ్య, పక్కన మర్రి శశిధర్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : దివంగత మర్రి చెన్నారెడ్డి శతజయంత్యుత్సవాలను ఈ నెల 13 నుంచి ఏడాది పాటు నిర్వహించనున్నట్లు మాజీ గవర్నర్ రోశయ్య తెలిపారు. చెన్నారెడ్డి జయంత్యుత్సవాల నిర్వహణ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఆయన గురువారం ఇక్కడ ఫతేమైదాన్ క్లబ్‌లో మర్రి శశిధర్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లోని ఇతర పట్టణాల్లోనూ కార్యక్రమాలు జరుగుతాయని, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌తోపాటు పలువురు ప్రముఖులు హాజరవుతారని వెల్లడించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పని చేసిన దేశం గుర్తించిన ప్రజా నాయకుడని, ఆయన శత జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిస్తే కలిసి పనిచేసేందుకు సిద్ధమని ప్రకటించారు.

ఎలక్ట్రో మెకానికల్ పనులు జాప్యమైతే చర్యలు

» మిషన్ భగీరథ వర్క్ ఏజెన్సీలకు ఈఎన్‌సీ హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 11(ఆంధ్రజ్యోతి) : మిషన్ భగీరథలో ఎలక్ట్రో మెకానికల్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ బి.సురేందర్‌రెడ్డి ఆదేశించారు. ఈ పనులు జాప్యం చేస్తే చర్యలు తప్పవని సంబంధిత వర్క్ ఏజెన్సీలను హెచ్చరించారు. భగీరథలో సివిల్, ఎలక్ట్రో మెకానికల్ పనులు చేస్తున్న వర్క్ ఏజెన్సీలతో ఈఎన్‌సీ గురువారం సమావేశమయ్యారు. అనంతరం జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎలక్ట్రో మెకానికల్ పనుల వేగం పెంచేందుకు సివిల్ పనులు చేస్తున్న వర్క్‌ఏజెన్సీల సహకారం తీసుకోవాలని సూచించారు.

టీడీడబ్ల్యూఎస్‌సీఎల్‌తోనే పట్టణాల్లో అంతర్గత పనులు

మిషన్ భగీరథలో భాగంగా పట్టణ ప్రాంతాల్లోని అంతర్గత పైప్‌లైన్ పనులను తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లయ్ కార్పొరేషన్ లిమిటెడ్(టీడీడబ్ల్యూఎస్‌సీఎల్) ద్వారా చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్‌ఆర్) ఆవల ఉన్న గ్రామాల్లో కార్పొరేషన్ ద్వారా, పట్టణాల్లో సంబంధిత మునిసిపాలిటీలు పైప్‌లైన్ నిర్మాణాన్ని చేపట్టేవి. అయితే ఓఆర్‌ఆర్ ఆవల ఉన్న పట్టణాల్లోనూ భగీరథ కార్పొరేషన్ ద్వారా అంతర్గత వ్యవస్థల నిర్మాణాలను సంబంధిత మునిసిపాలిటీల అనుమతి, సూచనలకు అనుగుణంగా చేపట్టేందుకు వీలుగా ఉత్తర్వులు ఇచ్చారు.

28 పార్టీలతో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ : తమ్మినేని

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా సీపీఎం నేతృత్వంలో 28 పార్టీలతో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఏర్పాటు చేసినట్లు ఫ్రంట్ కన్వీనర్ తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఫ్రంట్ అధ్యక్షుడిగా నల్లా సూర్యప్రకాష్ వ్యవహరిస్తారని, పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఈ నెల 25న నిర్వహించే ఆవిర్భావ సభలో ప్రకటిస్తామని వెల్లడించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫ్రంట్ ఆవిర్భావ సన్నాహక సమావేశం గురువారం జరిగింది. అనంతరం తమ్మినేని విలేకరులతో మాట్లాడుతూ పేదలకు సామాజిక న్యాయం చేకూర్చే లక్ష్యంతో ఫ్రంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో 119 స్థానాల్లో ఫ్రంట్ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఫ్రంట్‌లో చేరాలని సీపీఐ, న్యూడెమోక్రసీ పార్టీలకు విజ్ఞప్తి చేశామని, ఆ పార్టీ అధినాయకత్వంతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. ఎల్బీనగర్‌లోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరగనున్న ఫ్రంట్ ఆవిర్భావ సభకు సీపీఎం జాతీయ నేతలు ప్రకాష్ కారత్, సీతారాం ఏచూరి, బీవీ.రాఘవులు, ప్రకాష్ అంబేద్కర్ హాజరవుతారని చెప్పారు.

లౌకిక, ప్రజాతంత్ర, వామపక్షాలతో వేదిక : చాడ

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు సీపీఐ నేతృత్వంలో ప్రత్యేకంగా రాజకీయ వేదిక ఏర్పాటు చేయనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి తెలిపారు. తమతో కలిసొచ్చే లౌకిక, ప్రజాతంత్ర, వామపక్ష పార్టీలు ఇందులో భాగస్వామ్యమవుతాయని వెల్లడించారు. ఈ మేరకు విజయవాడలో జరిగిన పార్టీ జాతీయ స్థాయి సమావేశాల్లో తీర్మానించామని గురువారం ఆయన ఓ ప్రకటనలో వివరించారు. మహారాష్ట్రలో దళితులు, దేశవ్యాప్తంగా మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయని జాతీయ కమిటీ భావిస్తోందని తెలిపారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని రాజ్యాంగ పరిరక్షణ దినంగా పాటించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఉగాది తర్వాతే నా నిర్ణయం: నాగం

» వచ్చే ఎన్నికలే తనకు చివరివని వెల్లడి



నాగర్‌కర్నూలు/హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : తన రాజకీయ జీవితంలో 2019లో జరిగే ఎన్నికలే చివరివని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్‌రెడ్డి ప్రకటించారు. గురువారం నాగర్‌కర్నూలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'ప్రస్తుతం నేను బీజేపీలో కొనసాగుతున్నా. ఉగాది తర్వాత అభిమానులు, కార్యకర్తలతో చర్చించి నిర్ణయం తీసుకుంటా' అని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్, ఆయన కుటుంబం ప్రజలకు బొంగులు, పుట్నాలు ఇస్తూ సరిపెడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ అవినీతికి వ్యతిరేకంగా తన పోరాటం కొనసాగుతుందన్నారు. కాగా, బీజేపీ తరఫున మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీచేసి ఓడిపోయిన నాగం.. బీజేపీలో కొనసాగుతున్నా, కొద్ది రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. నాగం కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్న ప్రచారం నేపథ్యంలో ఆయన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.


గొల్లబుద్దారంలో దేవాదుల ఫేజ్-3 పనుల వివరాలు తెలుసుకుంటున్న హరీశ్


రేగొండలో డీబీఎం-38 కాలువ పనులకు శంకుస్థాపన చేస్తున్న కడియం, హరీశ్, స్పీకర్ మధుసూదనాచారి

ప్రజాక్షేత్రంలోకి రండి

అప్పుడు అభివృద్ధి కనబడుతుంది... గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్లకే పరిమితమైతే లాభం లేదు

» కాంగ్రెస్ నేతలకు హరీశ్ హితవు
» వ్యవసాయాన్ని పండుగ చేసేందుకు కేసీఆర్ ప్రయత్నం
» కాళేశ్వరంతో రాష్ట్రం సస్యశ్యామలం
» 17న దేవాదుల వద్ద పంపింగ్ ప్రారంభం
» ఎకరాకు ఏటా రూ.8 వేల పెట్టుబడి: హరీశ్
» స్పీకర్, కడియంతో కలిసి సుడిగాలి పర్యటన

భూపాలపల్లి/ములుగు, జనవరి 11(ఆంధ్రజ్యోతి): "కాంగ్రెస్ నేతలూ.. ప్రజా క్షేత్రంలోకి రండి.. అభివృద్ధి కనబడుతుంది" అని భారీ నీటిపారుదల శాఖ మంత్రి టీ హరీశ్‌రావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా కాంగ్రెస్ నేతలు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కూర్చొని విమర్శలు గుప్పిస్తున్నారని ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గురువారం సుడిగాలి పర్యటన చేసిన మంత్రి రేగొండలో ఎస్సారెస్పీ కాలువల పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో హరీశ్ మాట్లాడుతూ.. 27 ఏళ్ల క్రితం కాంగ్రెస్ సర్కారు చేపట్టిన ఎస్సారెస్పీ కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఎందుకు ఇవ్వలేకపోయిందని ప్రశ్నించారు. చివరి ఆయకట్టుకు నీరందించాలనే లక్ష్యంతో రూ.58 కోట్లతో కాకతీయ కాలువ పునర్నిర్మాణం చేపట్టామన్నారు. ఎస్సారెస్పీపై ఆధారపడకుండానే కాళేశ్వరం నీళ్లను మిడ్‌మానేరు ద్వారా కాకతీయ కాలువకు మళ్లించి ఉమ్మడి వరంగల్ జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాత్రింబవళ్లు చేపడుతున్నామని, రోజుకు 2 లక్షల సిమెంట్ బస్తాల పనులు జరుగుతున్నాయని, 5-10 ఏళ్లలో పూర్తి చేయాల్సిన ఈ ప్రాజెక్టును 20 నెలల్లోనే పూర్తి చేయడం పట్ల సీడబ్ల్యూసీ అధికారులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతులకు వ్యవసాయాన్ని పండుగ చేసేందుకు ముఖ్యమంత్రి దృష్టి సారించారన్నారు. రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఎకరాకు రెండు పంటల కోసం రూ.8 వేల పెట్టుబడి ఇస్తున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు. మరోవైపు దేవాదుల ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మిస్తున్న తుపాకులగూడెం బ్యారేజీ కూడా పూర్తి చేస్తున్నామన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వచ్చే 20 ఏళ్లు కూడా టీఆర్ఎస్ ప్రభుత్వమే ఉంటుందన్నారు. ములుగు మండలం బండారుపల్లి శివారులో దేవాదుల మూడో దశ సొరంగం పనులను పరిశీలించిన హరీశ్ ఇంజనీర్లతోనూ మాట్లాడారు. తర్వాత విలేకరులతో మాట్లాడుతూ.. దేవాదుల ఇన్‌టెక్ వద్ద ఈనెల 17న మోటార్లను ఆన్ చేసి పంపింగ్‌ను ప్రారంభిస్తామన్నారు. భీంఘన్‌పూర్ నుంచి రామప్ప వరకు 3 వరుసల పైప్‌లైన్ ద్వారా నీటిని తరలిస్తామన్నారు. సొరంగం పనులు 50 కిలోమీటర్ల దూరం పూర్తయ్యాయని, మరో 10 కిలోమీటర్ల పనులు మిగిలి ఉన్నాయన్నారు. జూలై లేదా ఆగస్టు నాటికి భీంఘన్‌పూర్ నుంచి రామప్పకు నీటిని తీసుకొస్తామన్నారు. తుపాకులగూడెం బ్యారేజ్ నిర్మాణం దేవాదులకు వరం లాంటిదన్నారు. దీని కోసం కాపర్ డ్యాం నిర్మాణం పూర్తయిందన్నారు. దేవాదుల మూడో దశలో రామప్ప, లక్నవరం, పాకాల, గణపసముద్రం చెరువులకు గోదావరి జలాలను మళ్లించడంతోపాటు అన్ని చెరువులకు నీళ్లు చేరే విధంగా ప్రణాళిక రూపొందించామన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, స్పీకర్ మధుసూదనాచారి, ఎంపీలు అజ్మీరా సీతారాంనాయక్, దయాకర్, ఎమ్మెల్సీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పరిశీలిస్తూ.. ఆదేశిస్తూ.. హరీశ్ సుడిగాలి పర్యటన

పరిశీలిస్తూ.. సూచనలు చేస్తూ.. ఆదేశిస్తూ.. ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. మంత్రి హరీశ్‌రావు పర్యటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉత్కంఠత రేకెత్తించింది. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు పనుల పరిశీలనతో అధికారుల్లో టెన్షన్ పెంచారు. ఉదయం 10 గంటలకు రేగొండలోని దేవాదుల పైపులైన్ సమీపంలో హెలికాప్టర్ ద్వారా చేరుకున్న హరీశ్ స్పీకర్ మధుసూదనాచారి, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరితో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. డీబీఎం-38 కాలువ పనులకు శంకుస్థాపన, చెంచుకాలనీలో గోదాంల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. రేగొండ సభలో ప్రసంగించిన తర్వాత గణప సముద్రం మత్తడి కింద హైలెవల్ వంతెనను, గోదాంను ప్రారంభించారు. మధ్యాహ్నం సీఎం క్యాంపు కార్యాలయంలో భోజనం చేసి అధికారులతో కొంతసేపు మాట్లాడారు. తర్వాత గొల్లబుద్దారం వద్ద దేవాదుల ఫేజ్-3లోని రెండో దశ పనులను పరిశీలించారు. గొల్లబుద్దారంలోని భీంగణపురం రిజర్వాయర్ నుంచి రామప్ప వరకు పైపులైన్ పనులపై ఆరా తీసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుగు ప్రయాణంలో రాంపూర్ వద్ద ఉన్న మెగా కంపెనీకి చెందిన పైపుల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం వెంకటాపురం మండలం బూర్గుపేట శివారు రామకిష్టాపూర్ గ్రామ సమీపంలో దేవాదుల మూడో విడత పైపులైన్ పనులను పరిశీలించారు. సైట్ వద్దకు ఇంజనీర్లు రోజూ రావాలని ఆదేశించారు. అక్కడి నుంచి నేరుగా ములుగు మండలం బండారుపల్లి వద్ద దేవాదుల మూడో విడత టన్నెల్ పనులను పరిశీలించారు. వెంకటాపురం, ములుగు మండలంలో దేవాదుల ఫేజ్-3 పనుల పరిశీలన షెడ్యూల్‌లో లేకపోవడంతో అధికారులు హైరానా పడ్డారు.

పెట్టుబడి సాయంలో నల్లగొండ టాప్

» 12 జిల్లాల్లో 200 కోట్లకు పైగా తొలిదశ సాయం
» 31.25 కోట్లతో చివరి స్థానంలో మేడ్చల్

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ పెట్టుబడి మద్దతు పథకంలో అత్యధికంగా లబ్ధి పొందబోయేది నల్లగొండ రైతులే. రెవెన్యూ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ జిల్లాలో 11,11,821 ఎకరాల మేర వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్నట్లు భూ ప్రక్షాళనలో తేలింది. దాని ప్రకారం తొలి దఫాగా ఎకరానికి రూ.4 వేల చొప్పున మే 15 నాటికి రైతులకు సర్కారు రూ.444.72 కోట్ల మేర పెట్టుబడి సాయాన్ని అందించాల్సి ఉంటుంది. జిల్లాల వారీ వ్యవసాయ యోగ్యమైన భూమి, పెట్టుబడి సాయం అంచనాల ప్రకారం 12 జిల్లాల్లో రూ.200 కోట్లకు పైగానే సర్కారు పంచాల్సి ఉంటుంది. మరో 13 జిల్లాల్లో రూ.100కోట్ల పైన పంచాల్సి ఉండగా, మిగిలిన ఐదు జిల్లాల్లో రూ.వంద కోట్లలోపు అందించాల్సి ఉంటుంది. అతి తక్కువగా మేడ్చల్ జిల్లాలో 78,627 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. దీనికిగాను కేవలం రూ.31.25 కోట్ల మేరకు పెట్టుబడి సాయం అందనుంది. భూ ప్రక్షాళనలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో కలిపి 2.13 కోట్ల ఎకరాల భూమిని పరిశీలించిన రెవెన్యూ అధికారులు కేటగిరీ-ఏ కింద మొత్తం 1.97 కోట్ల ఎకరాల భూమిని క్లియర్ చేశారు. ఇందులో రైతుల వద్ద ఉన్న వ్యవసాయ భూమి 1.53 లక్షల ఎకరాలు కాగా, అందులో వ్యవసాయ యోగ్యమైన భూమి 1.42 కోట్ల ఎకరాలుగా తేలింది. వ్యవసాయేతర భూమి 13.57 లక్షల ఎకరాలు తేలగా, ప్రభుత్వ భూమి 29.61 లక్షల ఎకరాలుగా తేలింది. రానున్న ఖరీఫ్‌లో మొత్తం 1.42కోట్ల ఎకరాల భూమికి పెట్టుబడి సాగు కింద రూ.5,685.13 కోట్ల మేరకు పంపిణీ చేయాల్సి వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది.

84 మంది ఏపీ పోలీసుల రిలీవ్

హైదరాబాద్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): పరస్పర అవగాహనతో తెలంగాణ పోలీసు శాఖలో పనిచేస్తున్న 84మంది ఆంధ్రప్రదేశ్ సిబ్బందిని రిలీవ్ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం గురువారం ఆమోదం తెలిపింది. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి చెందిన కొంత మంది సిబ్బంది తెలంగాణలో, ఇక్కడివారు కొంత మంది ఏపీ పోలీసుశాఖలో పనిచేస్తున్నారు. పరస్పర అవగాహనపై స్వరాష్ట్రాలకు పంపించాల్సిందిగా సిబ్బంది, ఉన్నతాధికారులు ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించారు. ఈ నేపథ్యంలో కానిస్టేబుల్ నుంచి ఆపై స్థాయిలో తెలంగాణ పోలీసుశాఖలో పనిచేస్తున్న 84మంది ఏపీ సిబ్బందిని రిలీవ్ చేసింది. అలాగే ఏపీలో పనిచేస్తున్న 90మంది తెలంగాణ పోలీసు సిబ్బంది ఇక్కడకు త్వరలో బదిలీ కానున్నారు.

విద్యుత్తు ప్రాజెక్టుల్లో అవినీతి

» సీఎం కేసీఆర్‌కు ప్రత్యక్ష ప్రమేయం
» నిరూపించలేకుంటే రాజీనామా చేస్తా
» పవర్ మినిస్టర్‌కు పవర్ లేదు: కోమటిరెడ్డి
» తోక ముడిచిన పాలకపక్షం: రేవంత్



హైదరాబాద్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన ప్రతి విద్యుత్తు ప్రాజెక్టులో సీఎం కేసీఆర్ ప్రత్యక్ష ప్రమేయంతో అవినీతి చోటు చేసుకుందని కాంగ్రెస్ సీనియర్‌నేత, ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ మీడియా హాల్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్తు ప్రాజెక్టుల్లో వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్న సీఎం కేసీఆర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టిస్తానని సవాల్ విసిరారు. దమ్ముంటే ఈ అవినీతిపై సీఎం చర్చకు రావాలని, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, ఇతర అధికారులను పంపినా చర్చకు సిద్ధమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని నిరూపించకుంటే అదే రోజు సాయంత్రం స్పీకర్‌కు రాజీనామా సమర్పించి రాజకీయాల నుంచే తప్పుకుంటానన్నారు. అయితే.. చర్చకు పవర్ మినిస్టర్ జగదీశ్‌రెడ్డిని పంపొద్దని, ఆయనకు పవర్ లేదని ఎద్దేవా చేశారు. యూనిట్‌కు రూ.5 చొప్పున 500 మెగావాట్ల సోలార్ విద్యుత్తుకు టెండర్లు పిలుద్దామన్నా వినకుండా యూనిట్‌కు రూ.6 చొప్పున 25 ఏళ్ల ప్రాతిపదికన 2 వేల మెగావాట్లకు టెండర్లు పిలిచారని ఆరోపించారు. 24 గంటల కరెంటు పేరుతో రూ.105 కోట్లు వెచ్చించి ప్రకటనలు ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఆ డబ్బును మందులకు నిధులు కావాలని 6 నెలల క్రితం ఇండెంట్ పెట్టిన గాంధీ ఆస్పత్రికి కేటాయిస్తే బాగుండేదన్నారు. లాలూ మాదిరిగా సీఎం కేసీఆర్ జైలుకు వెళ్లక తప్పదన్నారు. విద్యుత్తు రంగంలో అవినీతిపై బహిరంగ చర్చకు తాము సై అనేసరికి పాలకపక్షం తోకముడిచి పారిపోయిందని కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి అన్నారు. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'తో ఆయన మాట్లాడుతూ.. 24 గంటల విద్యుత్తు వెలుగులో ప్రభుత్వం చీకటి కుంభకోణానికి పాల్పడుతోందన్నారు.

ఉత్తమ్, జానారెడ్డి వస్తారా?

» వాళ్లొస్తే మేం చర్చకు సిద్ధం
» విశ్వసనీయత లేని రేవంత్‌తో చర్చలా?
» కోమటిరెడ్డివి అసత్య ఆరోపణలు
» టీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల ధ్వజం



హైదరాబాద్, సూర్యాపేట, జనవరి 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాకు సంబంధించి నిరాధారమైన ఆరోపణలు మానుకొని వాస్తవాలపై చర్చించేందుకు రావాలని టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నేతలకు సవాలు విసిరారు. ఈ చర్చకు టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత జానారెడ్డి రావాలని కోరారు. బుధవారం తాము చేసిన సవాల్‌పై కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి సినిమా డైలాగుల తరహాలో వ్యాఖ్యలు చేశారని ఎద్దేవా చేశారు. తనతో పాటు చర్చకు వస్తారని రేవంత్‌రెడ్డి చెప్పిన ఇద్దరిలో అలంపూర్ ఎమ్మెల్యే సంపత్ ఎప్పుడు పార్టీ మారతారో తెలియదని, దాసోజు శ్రవణ్ టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన నేత అని తెలిపారు. విశ్వసనీయత లేని రేవంత్‌తో చర్చకు ఎలా వెళ్తామని పేర్కొన్నారు. మండలిలో ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్సీ భానుప్రసాద్ గురువారం టీఆర్ఎస్ఎల్పీలో విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. సోలార్ విద్యుత్తుపై కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలన్నారు. 2వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం భావించిందని, దానిలో 1700 మెగావాట్లు ప్రస్తుతం ఉత్పత్తి అవుతోందని చెప్పారు. గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల కంటే తక్కువ ధరకే టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్తును కొనుగోలు చేస్తోందన్నారు. ఎంపీ బాల్క సుమన్ మాట్లాడుతూ.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా టీఆర్ఎస్‌తో చర్చకు వస్తానంటున్నారని, అసలు కాంగ్రెస్ నుంచి ఎంత మంది చర్చకు వస్తారో తేల్చుకోవాలన్నారు.

విపక్షాలను పిచ్చి కుక్కలు కరిచాయి: జగదీష్‌రెడ్డి

ఉచిత విద్యుత్తుపై అసెంబ్లీలో చర్చకు తాము సిద్ధమని, విపక్షాలకు ఆ దమ్ము ఉందా అని విద్యుత్తు శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి సవాల్ విసిరారు. సూర్యాపేట జిల్లా వర్ధమానుకోటలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విపక్షాలను పిచ్చి కుక్కలు కరిచాయన్నారు. వడ్లు కింద పండుతాయో.. పైన పండుతాయో తెల్వని సన్నాసులు విద్యుత్తు గురించి మాట్లాడుతున్నారన్నారు. 24 గంటల విద్యుత్తుతో కాంగ్రెస్ నేతల కాళ్ల కింద భూమి కదిలిపోతుందని ఎద్దేవా చేశారు.

నగదు లేదు



ఖైరతాబాద్‌లో ఓ ఏటీఎం సెంటర్లో నో క్యాష్ బోర్డు పెట్టిన దృశ్యం

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితులు మరోసారి రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్నాయి. నగదు కొరత మళ్లీ మొదలైంది. బ్యాంకుల్లో నగదు కష్టాలు మరింత పెరిగాయి. గంటల తరబడి బ్యాంకుల్లో నిరీక్షించినా చేతికి సొమ్ములు రావట్లేదు. రూ.50 వేలు అవసరం ఉండి బ్యాంకుకు వెళితే కేవలం రూ.10 వేలు మాత్రమే ఇస్తున్నారు. ఏటీఎంలు చాలా వరకూ మూసి ఉంటున్నాయి. మరికొన్నిట్లో 'నో క్యాష్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఒకవేళ, ఏటీఎంలో డబ్బులు ఉన్నా.. ఒక్కసారి రూ.3 వేలు మాత్రమే వస్తున్నాయి. అవి కూడా డబ్బులు పెట్టిన గంటలోపే ఖాళీ అవుతున్నాయి.

విత్ డ్రాయల్సే.. డిపాజిట్లు లేవు

బ్యాంకుల్లోనూ నగదు నిల్వల కొరత ఏర్పడింది. పెద్ద నోట్ల రద్దుకు ముందు పరిస్థితితో పోలిస్తే, ఇప్పుడు 20, 30 శాతం మించి నగదు లభ్యత లేదు. దీనికితోడు, మూడు నెలలుగా రిజర్వ్ బ్యాంకు నుంచి నగదు రావట్లేదు. ఇటీవల ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లు కలకలం రేగిన విషయం తెలిసిందే. బ్యాంకుల్లోని డిపాజిట్లను వివిధ వర్గాలు పెద్ద ఎత్తున ఉపసంహరిస్తున్నారు. ప్రతి బ్రాంచి నుంచి డిపాజిట్లు తీసేస్తున్న వినియోగదారులు ఆ నగదును మళ్లీ చెలామణిలోకి తేవట్లేదు. ఇక, వ్యవసాయ సీజన్ కావడంతో రైతులకు చెల్లింపులు చేయడానికి వ్యాపారులు ముందుగానే పెద్దఎత్తున డబ్బులు డ్రా చేసుకుని పెట్టుకున్నారు. ఇప్పుడు మాత్రమే కాకుండా ఏడాదిగా విత్‌డ్రాయల్స్ తప్ప బ్యాంకుల్లో డిపాజిట్ చేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. వీటన్నిటికీతోడు, నెలవారీ పించన్ల చెల్లింపుల సమయం కావడంతో బ్యాంకుల్లో నగదు నిల్వలు తగ్గిపోయాయి. వివిధ జిల్లాల్లో ఉండాల్సిన దానికంటే 30 శాతం తగ్గిపోయింది. జడ్చర్ల, మహబూబ్‌నగర్, నారాయణపేట మార్కెట్లలో కమీషన్ మర్చంట్లకు రోజువారీ చెల్లింపులు కనాకష్టమైపోయాయి. కందుల మార్కెట్ జోరుగా నడుస్తోందని, ప్రతిరోజూ భారీగా చెల్లింపులు చేయాల్సి ఉంటుందని, చెక్కులు బ్యాంకులో వేస్తే, వెంటనే నగదు ఇవ్వడం లేదని, సోమవారం రూ.90 వేల చెక్‌ను వేస్తే మూడు రోజులు గడిచినా నగదు ఇవ్వలేదని కమీషన్ వ్యాపారి రాజేశ్ తెలిపారు. వరి, కందులు, వేరుశనగ తదితర దిగుబడులు మార్కెట్‌కు వస్తున్నాయి. రోజుకు రూ.4 లక్షలు ఇస్తేగానీ వ్యాపారికి నడవదు. రైతుకు డబ్బులు చెల్లించాలంటూ బ్యాంకుకు వచ్చే వ్యాపారులకు లక్షకు మించి ఇవ్వడం లేదు. ఒకవేళ, లక్ష ఇచ్చినా అవి కూడా 10, 20 నోట్లు ఇస్తున్నారు. దాంతో, వాటిని లెక్కించడమే ఓ పనిగా మారిందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు ఒక్కో ఖాతాదారునికి రూ.40 వేలు మించి ఇవ్వడం లేదు. వరంగల్ జిల్లాలో రూ.50 వేలు అడిగితే రూ.10 వేలే ఇస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గత 20 రోజులుగా నగదు నిల్వలు లేక, ఖాతాదారుల డిమాండ్ మేరకు చెల్లింపులు చేయలేక బ్యాంకు అధికారులు చేతులెత్తేస్తున్నారు.

నగదు లేదంటూ బోర్డులు

రాజధాని నగరం కావచ్చు.. జిల్లా, మండల కేంద్రం కావచ్చు! అన్నిచోట్లా ఒకే పరిస్థితి. ఖాతాదారుల నుంచి ఒత్తిడిని తట్టుకోలేక, అడిగినంత నగదు ఇవ్వలేమని చెప్పలేక కొన్ని బ్యాంకుల్లో ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేశారు. 'నగదు లేదు. ఖాతాదారులు సహకరించగలరు' అంటూ బోర్డును ఏర్పాటు చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సంజీవరెడ్డి నగర్‌కు చెందిన విష్ణుప్రసాద్ అత్యవసరమై మూడు లక్షలు డ్రా చేసుకునేందుకు బ్యాంకుకు వెళ్లాడు. చెక్కు ఇవ్వగానే క్యాష్ అంత ఇవ్వలేమని చెప్పారు. ఎంత బతిమిలాడినా ఇవ్వకపోవడంతో మేనేజర్‌ను సైతం కలిసి తన అవసరాన్ని వివరించారు. అయినా, తామేమీ చేయలేమని, ఓ రెండు లక్షల వరకు సర్దుబాటు చేయగలమని తేల్చి చెప్పారు. సరిపడా నగదును ఆర్బీఐ ఆయా బ్యాంకు శాఖలకు ఇవ్వడం లేదని, డిపాజిట్లతో వచ్చే నగదుతోనే లావాదేవీలు కొనసాగించాలని పైనుంచి బ్యాంకు ఉన్నతాధికారులు స్పష్టంగా ఆదేశిస్తున్నారు. ఇక మరికొన్ని ఏటీఎం కేంద్రాల్లో అయితే 'ఔటాఫ్ సర్వీసు' బోర్డులు తగిలిస్తున్నారు. చిన్న చిన్న నగదు చెల్లింపులకూ రేపు, ఎల్లుండి అంటూ తిప్పుతున్నారు. కొన్నిచోట్ల బ్యాంకు అధికారులతో ఖాతాదారులు వాగ్వాదానికి దిగుతున్నారు. 'మా డబ్బు కోసం మేం ఇబ్బందులు పడాల్సి వస్తోంద'ని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బ్యాంకులకు కరెన్సీ సర్క్యులేషన్ తగ్గింది

బ్యాంకుల నుంచి నగదును విత్‌డ్రా చేయడం తప్ప.. డిపాజిట్లు చేయడం చాలా తగ్గిపోయింది. రిజర్వు బ్యాంకు నుంచి మూడు మాసాలుగా కరెన్సీ సరఫరా నిలిచిపోయింది. అందుకే, నగదు చెల్లింపుల్లో బ్యాంకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. 20 రోజులుగా మా బ్యాంకుతోపాటు జిల్లాలోని బ్యాంకులన్నీ నగదు సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి.

జి.సత్యంనాయుడు, చీఫ్ మేనేజర్, ఎస్‌బీఐ, భువనగిరి

పండుగ ఖర్చులు లేవు

రెండు రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా డబ్బులు ఇవ్వడం లేదు. పైనుంచి డబ్బులు రాలేదని చెబుతున్నారు. డబ్బుల కోసం ఏటీఎంకు వెళ్లినా అదీ పని చేయడంలేదు. సంక్రాంతి పండుగ ఎట్ల గడువాలో అర్థం కావడంలేదు.

వడాల ఆదిరెడ్డి, శాయంపేట

వడ్లు అమ్మినా డబ్బుల్లేవు



వడ్లు అమ్మితే రూ.30 వేలు వచ్చాయి. ఆ డబ్బును వ్యాపారి ఆన్‌లైన్ ద్వారా అకౌంట్‌లో వేశాడు. ఇప్పుడు ఆ డబ్బులు తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నాం. బ్యాంకుకు వెళితే రోజుకు రూ.5 వేలు ఇస్తున్నారు. ప్రస్తుతం మిర్చి తోటలకు పెట్టుబడి సీజన్. ఎరువులు, పురుగుమందుల కొనాలన్నా డబ్బు లేదు. రూ.5 వేలు ఇస్తే పెట్టుబడికి కష్టంగా ఉంది. బ్యాంకుల నుంచి డబ్బుల ఇబ్బంది లేకుండా చూడాలి.

చంగాల నర్సింహారావు, రైతు, జూలూరుపాడు, ఖమ్మం జిల్లా


ఇబ్బందులు పడుతున్నాం



మా ఖాతాలోని డబ్బులు తీసుకునేందుకు సైతం ఆంక్షలు విధించడంతో ఇబ్బందులు వస్తున్నాయి. మెటీరియల్ కాంట్రాక్టర్లు ప్రతి రోజు కూలీలకు నగదు చెల్లించాల్సి వస్తుంది. వారికి నగదు ఇచ్చేందుకు బ్యాంకర్లు ససేమిరా అంటున్నారు. ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలని, పేటీఎం సేవలను వినియోగించుకోవాలని చెబుతున్నారు. కూలీలు మాత్రం నగదు కావాలని డిమాండ్ చేస్తున్నారు. పటాన్‌చెరు పారిశ్రామికవాడలో ఎక్కువగా నగదు లావాదేవీలే అవసరం. నగదు కొరతతో మధ్యతరగతి, చిరు వ్యాపారులు ఇబ్బందులకు గురవుతున్నారు.

రాజు, మెటీరియల్ కాంట్రాక్టర్, పటాన్‌చెరు

రెరా నియంత్రణాధికారిగా రాజేశ్వర్ తివారి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి) : తెలంగా రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) నియంత్రణాధికారిగా రాజేశ్వర్ తివారి నియమితులయ్యారు. రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్ గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. తివారి ప్రస్తుతం రెవెన్యూ శాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు.

హోండా సిటీ, అమేజ్, డబ్ల్యుఆర్-వి మోడళ్లలో స్పెషల్ ఎడిషన్లు

న్యూఢిల్లీ : హోండా కార్స్ ఇండియా (హెచ్‌సిఐఎల్) తన సిటీ, అమేజ్, డబ్ల్యుఆర్-వి మోడళ్లలో స్పెషల్ ఎడిషన్లను విడుదల చేసింది. సిటీ 20వ వార్షికోత్సవ ఎడిషన్ పెట్రోల్ ఆటోమేటిక్ ధర 13,74,532 రూపాయలుండగా.. డీజిల్ మాన్యువల్ వేరియంట్ ధర 13,82,382 రూపాయలుగా ఉంది. అమేజ్ ప్రైడ్ ఎడిషన్ (పెట్రోల్ ఇంజన్) ధర 6,29,900 రూపాయలు, డీజిల్ వేరియంట్ ధర 7,83,486 రూపాయలుగా ఉంది. డబ్ల్యుఆర్-వి ఎడ్జ్ ఎడిషన్ పెట్రోల్ వేరియంట్ (మాన్యువల్ ట్రాన్స్‌మిషన్) 8,01,017 రూపాయలు, డీజిల్ వేరియంట్ ధర 9,04,683 రూపాయలు (ఢిల్లీ ఎక్స్‌షోరూమ్)గా ఉన్నట్టు హోండా తెలిపింది. ఈ మూడింటికీ కస్టమర్ల నుంచి మంచి ఆదరణ లభిస్తుందన్న విశ్వాసంతో ఉన్నట్టు హెచ్‌సిఐఎల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్, సేల్స్) జ్ఞానేశ్వర్ సేన్ తెలిపారు.



స్మార్ట్రాన్ నుంచి టిఫోన్ పి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : స్మార్ట్రాన్ మార్కెట్లోకి 5000 ఎంఎహెచ్ బ్యాటరీతో టిఫోన్ పి స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. ఆన్‌లైన్ పోర్టల్ ఫ్లిప్‌కార్ట్ ద్వారా ఈ నెల 17 నుంచి ఈ ఫోన్‌ను విక్రయించనున్నట్లు తెలిపింది. 3జి రామ్, 5.2 అంగుళాల స్ర్కీన్, క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్435 ఆక్టాకోర్ ప్రాసెసర్‌తో కూడిన ఈ స్మార్ట్‌ఫోన్ ధర రూ.7,999. ఆండ్రాయిడ్ ఎన్, స్మార్ట్రాన్ ట్రోన్‌ఎక్స్ ఇంటిగ్రేషన్‌తో అదనంగా 1000 జిబి వరకు టిసి క్లౌడ్ ను ఈ ఫోన్ ద్వారా ఆఫర్ చేస్తున్నట్లు తెలిపింది. 13 ఎంపి వెనుక కెమెరా, 5 ఎంపి ముందు కెమెరా, ఫ్రింగర్ ప్రింట్ సెన్సార్ అదనపు ఆకర్షణలని స్మార్ట్రాన్ తెలిపింది.

ధర రూ.7,999



మార్కెట్లోకి పెక్స్‌పో వాటర్ బాటిల్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ప్లాసిరో ఇంటర్నేషనల్ మార్కెట్లోకి పెక్స్‌పో పేరుతో స్టెయిన్‌స్టీల్ వాటర్ బాటిల్స్‌ను తీసుకువచ్చింది. ఢిల్లీ సమీపంలోని సోనేపట్‌లో ప్రతి నెల 3 లక్షల బాటిళ్లను ఉత్పత్తి చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఫ్రిజ్, థర్మో, స్పోర్ట్స్ విభాగాల కోసం ప్రత్యేకంగా 500 ఎంఎల్, 750 ఎంఎల్, 1 లీటర్ బాటిల్స్‌ను ఉత్పత్తి చేస్తున్నట్లు పేర్కొంది. బిస్ట్రో, క్రోమో సిల్క్, డ్యూరో, ఫ్లెమింగో, ఎలక్ట్రో, ఆరిస్ట్రో పేర్లతో తీసుకువచ్చిన ఈ స్టెయిన్‌స్టీల్ బాటిల్స్ ధర రూ.309 నుంచి రూ.1,044 మధ్య ఉన్నాయని ప్లాసిరో తెలిపింది.

ఇండియన్‌మనీ రూ.19 కోట్ల సమీకరణ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): వెంచర్ క్యాపిటల్ సంస్థ శ్రీ క్యాపిటల్ నుంచి 19 కోట్ల రూపాయలు (30 లక్షల డాలర్లు) సమీకరించినట్లు ఇండియన్‌మనీ డాట్‌కామ్ వెల్లడించింది. శ్రీక్యాపిటల్‌తో పాటు హైదరాబాద్ ఏంజెల్స్ కూడా నిధులను సమకూర్చిన వాటిలో ఉన్నాయి.

ఆన్‌లైన్ ధరలకే సంగీతాలో మొబైల్స్

బెంగళూరు (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ సంస్థలు అందిస్తున్న రాయితీ ధరలకే స్మార్ట్‌ఫోన్లు, వివిధ విడి భాగాలను విక్రయిస్తున్నట్లు సంగీతా ప్రకటించింది. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తే ఎక్కువ రాయితీలు పొందవచ్చని వినియోగదారులు భావిస్తున్నారని, దీంతో తాము కూడా అదే ధరలకు స్మార్ట్‌ఫోన్లు, ఇతర విడిభాగాలను విక్రయిస్తున్నట్లు సంగీతా మేనేజింగ్ డైరెక్టర్ సుభాష్ చంద్ర తెలిపారు. సంగీతాలో మొబైల్ కొనుగోలు చేస్తే ప్రైజ్ చాలెంజ్, ప్రైజ్ డ్రాప్, అష్యూర్డ్ బై బ్యాక్, డ్యామేజ్ లాస్‌తో పాటు ఎయిర్ అంబులెన్స్ సౌలభ్యాలు వర్తిస్తున్నాయి. ఇప్పటికే ప్రైజ్ డ్రాప్ ద్వారా రూ10 కోట్లు చెల్లించగా డ్యామేజ్‌లకు గాను రూ.4.86 కోట్లు చెల్లించారు. ప్రస్తుతం బహుళ జాతి సంస్థలు ఆన్‌లైన్‌లో అందించే రాయితీలను సంగీతాలో అందిస్తున్నట్లు సుభాష్ చంద్ర వెల్లడించారు. ఆన్‌లైన్ రాయితీ తరహాలో మొబైల్ కొనుగోలు చేస్తే ప్రైజ్ చాలెంజ్‌తో పాటు ఎయిర్‌అంబులెన్స్ లాంటి ఇతర సౌలభ్యాలు అందుబాటులో ఉండవని చెప్పారు.

నాటి అసత్యానికి నేడు పిడబ్ల్యుసి మూల్యం

ఆడిటర్లు, సిఎ వర్గాల్లో సంచలనం సృష్టిస్తున్న సెబి చర్య

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అంతర్జాతీయ ఆడిటింగ్ సంస్థ ప్రైస్‌వాటర్‌హౌజ్ కూపర్స్ (పిడబ్ల్యుసి)పై క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నిషేధం విధించడం ఆడిటర్లు, చార్టెర్డ్ అకౌంటెంట్ (సిఎ) వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. సత్యం కంప్యూటర్స్ కేసులో ఈ సంస్థ పీకల్లోతు కూరుకుపోయిన విషయం అందరికీ తెలిసిందే అయినా, సెబి ఆదేశాలను ఈ సమయంలో ఎవరూ ఊహించలేదు. దేశీయంగా స్టాక్ మార్కెట్లో లిస్టయిన కంపెనీల పద్దులను ఆడిట్ చేసి సర్టిఫికెట్ ఇవ్వకుండా రెండేళ్లపాటు పిడబ్ల్యుసి నెట్‌వర్క్‌లోని మొత్తం 11 ఆడిటింగ్ ఫర్మ్‌లపై సెబి నిషేధం విధించిన విషయం తెలిసిందే. సత్యం కంప్యూటర్స్ కుంభకోణానికి సంబంధించిన కేసులో సెబి ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ, గ్లోబల్ ఆడిటింగ్ సంస్థలు ఇండియాలో అనుసరిస్తున్న వ్యాపార వ్యూహాలపై చాలా రోజులుగా దేశీయంగా ఆడిటర్ల వర్గాల్లో అసంతృప్తి ఉంది. నిజానికి సత్యం కంప్యూటర్స్ కేసుకంటే ముందు గ్లోబల్‌ట్రస్ట్ బ్యాంకు కేసులోనూ పిడబ్ల్యుసిపై ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో గ్లోబల్‌ట్రస్ట్ బ్యాంకుకు పిడబ్ల్యుసినే ఆడిటర్‌గా వ్యవహరించింది. ఈ కేసులో కొత్త క్లయింట్లను పిడబ్ల్యుసి ఎంగేజ్ చేయకుండా ఆర్‌బిఐ నిషేధం విధించింది కూడా. కోర్టు స్టే ఇవ్వడం, ఆ తర్వాత ఆర్‌బిఐ తన ఆదేశాలను ఉపసంహరించుకోవడంతో పిడబ్ల్యుసి ఊపిరి పీల్చుకుంది.

నిరంతరం అభియోగాల దుమారం

పిడబ్ల్యుసిపై చేస్తున్న ఆరోపణలు.. సంస్థ అంటే గిట్టని వర్గాల పని అని సంస్థ చెబుతున్నా, ఆరోపణలు మాత్రం ఎప్పటికప్పుడు తీవ్రస్థాయిలోనే ఉంటున్నాయి. ప్రైస్‌వాటర్‌హౌజ్ కూపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (పిడబ్ల్యుసిపిఎల్) సిఎఫ్‌ఒగా 2008-2011 మధ్య పనిచేసిన సర్వేష్ మాథూర్ అనే వ్యక్తి గతేడాది జూలైలో సంస్థకు వ్యతిరేకంగా పరువు నష్టం దావా వేశారు. పిడబ్ల్యుసిపిఎల్‌పై పద్దుల్లో గోల్‌మాల్, పన్నుల ఎగవేత, ఉద్దేశపూర్వకంగా చట్టాల ఉల్లంఘన.. వంటి పలు ఆరోపణలు ఆయన చేశారు. సంస్థ చేస్తున్న వైట్ కాలర్ నేరాలను కప్పిపుచ్చేందుకు సహకరించడంలేదన్న కారణంగా తననే వేధిస్తున్నారనీ, మోసగిస్తున్నారని తన పరువును మంటగలుపుతున్నారనీ ఆరోపిస్తూ ఆయన కేసుపెట్టారు. తన ఆరోపణలకు సంబంధించిన సాక్ష్యాలను కూడా వెల్లడించారు. పిడబ్ల్యుసీ ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించినప్పటికీ గతేడాది ఢిల్లీ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎపి షా కీ సంస్థకు వ్యతిరేకంగా ప్రధానికి నేరుగా రాసిన ఒక ఉత్తరం కూడా సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసింది.



నిబంధనలను తుంగలో తొక్కి అడ్డగోలుగా వ్యవహరించే పిడబ్ల్యుసి వంటి నిబద్ధత, సామర్థ్యం లేని సంస్థలు ప్రభుత్వ సంస్థలతో సహా క్లయింట్లకు అడ్వైజరీ సర్వీసులు, ఆడిటింగ్ సర్వీసులు ఎలా అందజేస్తాయని తన ఉత్తరంలో జస్టిస్ షా ప్రశ్నించారు. సిటిజన్స్ విజిల్ బ్లోయర్స్ ఫోరమ్ తరపున షా ఆ లేఖను ఎక్కుపెట్టారు. బిజెపి ఎంపి, యాక్టివిస్ట్ కిరిట్ సోమయ్య కూడా గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్, సత్యం, కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ వంటి కుంభకోణాల్లో పిడబ్ల్యుసి నెట్‌వర్క్‌లోని ఆడిటింగ్ సంస్థల పాత్రపై దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి కీలకమైన పత్రాలను డబ్బు ఎరచూపి కొనుగోలుచేస్తున్న కొందరు వ్యక్తులను అమ్మిన కొందరు ఉద్యోగులను రెండేళ్ల క్రితం సిబిఐ అరెస్ట్ చేసింది.

ఈ కేసులో కూడా పత్రాలను కొనుగోలుచేస్తున్న వ్యక్తుల్లో ఒకరు పిడబ్ల్యుసి అధికారిగా బయటపడింది. చాలా సందర్భాల్లో జాతీయ ప్రయోజనాలకు భిన్నంగా వ్యవహరించిన ఆరోపణలు కూడా పిడబ్ల్యుసి ఆడిటింగ్ సంస్థలపైనా వాటి పార్ట్‌నర్స్‌పైనా వచ్చాయి.

ఇండస్‌ఇండ్ లాభంలో 25 శాతం వృద్ధి

ముంబై : డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఇండస్‌ఇండ్ బ్యాంక్ 936.25 కోట్ల రూపాయల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాదితో పోల్చితే నికర లాభంలో 25 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు బ్యాంక్ తెలిపింది. సమీక్షా కాలంలో నికర వడ్డీ రాబడులు 25 శాతం పెరిగి 1,894.81 కోట్ల రూపాయలకు చేరుకున్నట్లు బ్యాంకు పేర్కొంది. త్రైమాసిక కాలంలో కార్పొరేట్ రంగం నుంచి టర్మ్ రుణాలకు డిమాండ్ పెరగటం కలిసి వచ్చిందని ఇండస్‌ఇండ్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ రమేష్ సోబ్తి తెలిపారు. ఈ విభాగం నుంచి డిమాండ్ పెరగటంతో రానున్న రోజుల్లో మరింత వృద్ధిని నమోదు చేయవచ్చని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కాలంలో మొండి బకాయిలు స్వల్పంగా పెరిగి 1.16 శాతానికి చేరుకున్నాయని బ్యాంకు తెలిపింది. కాగా సూక్ష్మ రుణ సంస్థ భారత్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ విలీనానికి సంబంధించి కాంపిటీషన్ కమిషన్ నుంచి అనుమతులు లభించగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి, ఎన్‌సిఎల్‌టి నుంచి అనుమతుల కోసం ఎదురు చూస్తున్నట్లు ఇండస్‌ఇండ్ తెలిపింది.

శ్రీసిమెంట్ లాభం రూ.333 కోట్లు

న్యూఢిల్లీ : శ్రీసిమెంట్ డిసెంబరుతో ముగిసిన తృతీయ త్రైమాసికంలో అద్భుతమైన ఫలితాలను ప్రకటించింది. త్రైమాసిక కాలంలో రాబడులు గణనీయంగా పెరగటంతో స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదిక నికర లాభం 41.58 శాతం వృద్ధి చెంది 333 కోట్ల రూపాయలుగా నమోదైందని కంపెనీ తెలిపింది. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ నికర లాభం 235.43 కోట్ల రూపాయలుగా ఉంది. సమీక్షా కాలంలో మొత్తం రాబడులు 2,226.79 కోట్ల రూపాయల నుంచి 2,383.53 కోట్ల రూపాయలకు పెరిగాయని తెలిపింది. సిమెంట్ విభాగం రాబడులు 2,085.25 కోట్ల రూపాయల నుంచి 2,193.64 కోట్ల రూపాయలకు పెరగగా, విద్యుత్ రాబడులు 246.47 కోట్ల రూపాయల నుంచి 349.58 కోట్ల రూపాయలకు పెరిగినట్లు శ్రీసిమెంట్ తెలిపింది.

హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ సదస్సు

ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు డబ్ల్యుసిఐటి... హాజరుకానున్న 30 దేశాల ప్రతినిధులు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్ మరో అంతర్జాతీయ సదస్సుకు వేదికకానుంది. వచ్చే నెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (డబ్ల్యుసిఐటి) సదస్సు ఇక్కడి హెచ్‌ఐసిసిలో జరగనుంది. దీంతోపాటే నాస్కామ్ ఇండియా లీడర్‌షిప్ ఫోరమ్ (ఎన్‌ఐఎల్‌ఎఫ్) సదస్సు కూడా జరుగుతుంది. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ (నాస్కామ్), వరల్డ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ సర్వీసెస్ అలియన్స్ (డబ్ల్యుఐటిఎస్ఎ), తెలంగాణ ప్రభుత్వం ఈ సదస్సులను నిర్వహించేందుకు సన్నాహాలు ముమ్మరం చేస్తున్నట్టు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కె తారక రామారావు గురువారంనాడిక్కడ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇప్పటిదాకా డబ్ల్యుసిఐటి విదేశాల్లోనే జరిగిందని, తొలిసారిగా మన దేశంలో అందులోనూ హైదరాబాద్‌లో జరుగుతుండటం ఎంతో గొప్ప విషయమని ఆయన చెప్పారు. ఎన్‌ఐఎల్‌ఎఫ్ పాతికేళ్ల నుంచి ముంబైలోనే జరుగుతోందని, మొదటిసారిగా ఇది కూడా హైదరాబాద్‌లో జరగనుందని ఆయన తెలిపారు. ఈ రెండింటినీ కలిపి (డబ్ల్యుసిఐటి-ఎన్‌ఐఎల్‌ఎఫ్) ఏకకాలంలో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గత నవంబరులో గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించడం వల్ల అంతర్జాతీయంగా హైదరాబాద్‌కు మంచి గుర్తింపు లభించిందని, ఈ ఏడాదిలో డబ్ల్యుసిఐటి ద్వారా హైదరాబాద్‌కు మరో గుర్తింపు లభించనుందని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సు కోసం ఏడాదిన్నరకాలంగా నాస్కామ్‌తో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. ఐటి రంగానికి హైదరాబాద్ పేరుగాంచిందని, ఇక్కడ ప్రపంచంలోని టాప్ 5 ఐటి కంపెనీలు (యాపిల్, గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్) తమ కేంద్రాలను నిర్వహిస్తున్నాయని కెటిఆర్ గుర్తు చేశారు.

2,500 మంది ప్రతినిధుల రాక

డబ్ల్యుసిఐటి-ఎన్‌ఐఎల్‌ఎఫ్‌లో పాల్గొనేందుకు దేశ విదేశాల నుంచి 2,500కి పైగా ప్రతినిధులు హాజరుకానున్నారని, వీరిలో 30 దేశాలకు చెందిన 500 మంది ప్రతినిధులు కూడా ఉన్నారని నాస్కామ్ ప్రెసిడెంట్ ఆర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చెయిన్, ఎక్స్‌పీరియెన్స్ ఏజ్, ఇన్నోవేషన్, న్యూ గ్లోబలైజేషన్, ఫ్యూచర్ ఆఫ్ వర్క్, స్పోర్ట్స్ వంటి వాటిపై 22 సెషన్లను నిర్వహించనున్నామని ఆయన చెప్పారు. పలు కంపెనీల సారథులు ఈ సదస్సులో భాగంగా ప్రసంగిస్తారని తెలిపారు. 60 కంపెనీలు తమ ఇన్నోవేషన్లను ఇక్కడ ప్రదర్శిస్తాయని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న కెటిఆర్. చిత్రంలో నాస్కామ్ ప్రెసిడెంట్ ఆర్ చంద్రశేఖర్

ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్స్‌లో పెట్టుబడులు పెట్టండి

- **సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు సహకరించండి**
- **రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో మంత్రి కెటిఆర్**

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి): సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న ఆలోచనలతో ముందుకెళుతోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కె తారక రామారావు పేర్కొన్నారు. గురువారం హైదరాబాదు కోటిలోని ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో పాల్గొన్నారు. బ్యాంకర్లు, పరిశ్రమల శాఖ అధికారులు, చిన్న, సూక్ష్మతరహా పరిశ్రమల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ.. చిన్నతరహా పరిశ్రమలకు ఆర్థిక సహకారం అందించి వారి అభివృద్ధికి చేయూతనందించాలన్న లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్స్ కంపెనీను ప్రారంభించిందన్నారు. ఈ క్లీనిక్స్‌కు ఆర్‌బిఐ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్సింగ్ కంపెనీగా గుర్తించిందన్నారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల కోసం ఓ కంపెనీని ఏర్పాటు చేసిన తొలి రాష్ట్రం మనదేనన్నారు. ఇందులో పెట్టుబడులు పెట్టాలని మంత్రి బ్యాంకర్లను కోరారు. చిన్నతరహా పరిశ్రమలకు సకాలంలో రుణాలివ్వాలన్నారు. వాయిదాలను చెల్లించలేని పక్షంలో మొండి బకాయిల ఖాతాలుగా మార్చకుండా, వాటిని తిరిగి ఆదుకునే విషయంలో నిర్వహించే టెక్నో ఎకనామిక్ వయాబిలిటి (టిఇవి) అధ్యయనంలో కొంత సానుకూలంగా ఉండాలన్నారు. సాధ్యమైనంత తక్కువ సమయంలో దీన్ని పూర్తిచేయాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, లెదర్, వివిధ వృత్తుల ఆధారిత పారిశ్రామిక క్లస్టర్లలోని యూనిట్లకు రుణాలు అందించేందుకు బ్యాంకులు ముందుకురావాలని, మహిళా పారిశ్రామికవేత్తలకు మరింత ప్రాధాన్యమివ్వాలన్నారు. పరిశ్రమల పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలు, సూక్ష్మ పరిశ్రమలకు ముద్ర రుణాల పంపిణీ, ఖాయిలా పడిన పరిశ్రమలకు అందించాల్సిన సహకారంపై ఈ సమావేశంలో కెటిఆర్ బ్యాంకర్లతో చర్చించారు. ఈ సమావేశంలో వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు, పరిశ్రమల శాఖాధికారులు, చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్త టెక్నాలజీల్లో నైపుణ్యాలు సవాలే..

- **8 టెక్నాలజీల్లో స్కిల్స్ అవసరం**
- **సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లతో ప్రయోజనం**
- **తెలంగాణలో ఒకటి ఏర్పాటుకు చర్చలు**
- **ఐటిలో అనిశ్చితులు సద్దుమణిగాయ్**
- **నాస్కామ్ ప్రెసిడెంట్ ఆర్ చంద్రశేఖర్**

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): కొంగొత్త టెక్నాలజీలు వేగవంతంగా విస్తరిస్తున్న నేపథ్యంలో వీటిలో ఐటి సిబ్బంది నైపుణ్యాలు సంపాదించడం సవాలుతో కూడుకున్న వ్యవహారమేనని నాస్కామ్ ప్రెసిడెంట్ ఆర్ చంద్రశేఖర్ అన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలీజెన్స్ (ఎఐ) వంటి టెక్నాలజీలు భారీ స్థాయిలో విస్తరించినట్టు ఆయన చెప్పారు. ప్రస్తుత కాలంలో ఎక్కువగా ప్రభావితం చేస్తున్న ఎనిమిది టెక్నాలజీలను తాము గుర్తించామని, వీటిలో ఎఐతోపాటు బిగ్ డేటా, మెషిన్ లెర్నింగ్, 3డి ప్రింటింగ్ కూడా ఉన్నట్టు ఆయన తెలిపారు. వీటిలో నైపుణ్యాలు సాధించడం ఎంతైనా అవసరమని గుర్తించి, దేశ విదేశాల్లోని నిపుణులు, పీర్ టు పీర్ లెర్నింగ్ ద్వారా సామర్థ్యాలను పెంపొందిస్తున్నామని ఆయన చెప్పారు. డబ్ల్యుసిఐటి-ఎన్‌ఐఎల్‌ఎఫ్ సదస్సులను



పురస్కరించుకుని గురువారంనాడిక్కడ నిర్వహించిన సమావేశం సందర్భంగా చంద్రశేఖర్ విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.. ఆయన ఇంకా ఏం చెప్పారంటే..

ప్రస్తుతానికి నాస్కామ్ ఎఐపై ఎక్కువగా దృష్టిసారించిందన్నారు. ఇప్పటికే తాము ఎఐ, డేటా సైన్స్‌కు సంబంధించి బెంగళూరులో ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఇఒ)ను ఏర్పాటు చేశామని, తెలంగాణ ప్రభుత్వం కూడా ఇలాంటి సిఇఒను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతోందన్నారు. దీని విషయమై తాము ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌తో చర్చించినట్టు చెప్పారు. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయ, మాన్యుఫ్యాక్చరింగ్ తదితర రంగాల్లో ఎఐ వినియోగం పెరిగే అవకాశం ఉన్నట్టు ఆయన తెలిపారు. సిఇఒ ద్వారా స్టార్టప్‌లకు అవసరమైన మద్దతు అందిస్తామని, అంతే కాకుండా మెంటార్లు, విద్యా సంస్థలు, వెంచర్ క్యాపిటల్ సంస్థలతో అనుసంధానం చేయనున్నట్టు ఆయన చెప్పారు.

గత ఏడాది దేశీయ ఐటి పరిశ్రమలో అల్లకల్లోలం నెలకొందని, దీని ఫలితంగానే మొదటిసారిగా ఐటి పరిశ్రమ వృద్ధి అంచనాలను మూడు నెలల పాటు వాయిదా వేయాల్సిన పరిస్థితి వచ్చిందని చంద్రశేఖర్ అన్నారు. అయితే ఇప్పుడు మాత్రం పరిస్థితులు సద్దుమణిగాయని చెప్పారు. వచ్చే నెలలో జరిగే డబ్ల్యుసిఐటి-ఎన్‌ఐఎల్‌ఎఫ్ 2018లో భాగంగా ఐటి పరిశ్రమ వృద్ధి అంచనాలను ప్రకటిస్తామని తెలిపారు.

ఐటి పరిశ్రమ తరపున బడ్జెట్ అంచనాలను కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి ఇటీవలే సమర్పించామని ఆయన తెలిపారు. అయితే తాము రాయితీలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరలేదని, వ్యాపార నిర్వహణను మరింత సులభతరంచేయాలని విన్నవించామన్నారు. జిఎస్‌టి కారణంగా ఎదురవుతున్న సవాళ్లు, పన్ను సంబంధిత అంశాలు, స్టార్టప్ ఏకోసిస్టమ్‌కు సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు.

ట్రంప్ బ్రాండ్‌కు బంపర్ స్పందన

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుటుంబానికి చెందిన రియల్ ఎస్టేట్ బ్రాండ్ 'ట్రంప్‌టవర్స్'కు ఢిల్లీలో బంపర్ స్పందన లభించింది. గుర్‌గావ్‌లో చేపడుతున్న ట్రంప్ ప్రాజెక్ట్‌లో 150 కోట్ల రూపాయల విలువజేసే 20 లగ్జరీ ఫ్లాట్స్‌ను ప్రాజెక్ట్ ఆవిష్కరణ జరిగిన కొన్ని గంటల్లోనే విక్రయించినట్టు రియల్టీ సంస్థ ఎం3ఎం ఇండియా వెల్లడించింది. ట్రంప్‌టవర్స్ ఢిల్లీ ఎన్‌సిఆర్ పేరుతో డెవలప్ చేస్తున్న ప్రాజెక్టును బుధవారం నాడే లాంఛనంగా ఆవిష్కరించారు. డోనాల్డ్ ట్రంప్ కుటుంబానికి చెందిన ట్రంప్ ఆర్గనైజేషన్ వివిధ దేశాల్లో రియల్‌ఎస్టేట్ కంపెనీలకు తన బ్రాండ్‌ను ఉపయోగించుకునేందుకు ఒప్పందాల ద్వారా అనుమతులు ఇస్తుంది. ఈ రకంగా కూడా ఈ సంస్థకు భారీ ఎత్తున రాబడులుంటాయి. ట్రంప్ బ్రాండ్ ప్రస్తుతం ఎం3ఎం, ట్రిబెకా డెవలపర్స్ ద్వారా ఉత్తరభారతదేశంలోకి అడుగు పెట్టింది. ఢిల్లీలోని ట్రంప్ టవర్స్‌ను 1200 కోట్ల రూపాయలతో డెవలప్ చేస్తున్నట్టు ఎం3ఎం చెబుతోంది. ఈ ప్రాజెక్ట్‌పై 2500 కోట్ల రూపాయలను ఎం3ఎం ఇండియా, ట్రిబెకా డెవలపర్స్ అంచనావేస్తున్నాయి. ట్రంప్ ఢిల్లీ ఎన్‌సిఆర్ టవర్స్‌లో 250 ఫ్లాట్స్ ఉంటాయి. ఈ ప్రాజెక్టు పనులు వచ్చే మార్చిలో ప్రారంభమై ఐదేళ్లలో పూర్తవుతాయి. మొత్తం 50 అంతస్తుల్లో ఈ టవర్స్‌ను నిర్మిస్తున్నారు. ఎం3ఎం ఇండియాకు గుర్‌గావ్ చుట్టుపక్కలే దాదాపు 2200 ఎకరాల భూములున్నాయి. ఈ ప్రాంతంలో అతిపెద్ద రియల్ సంస్థగా ఉన్న ఎం3ఎం ఇప్పటికే 8 ప్రాజెక్టులు పూర్తిచేసింది. మరో 12 ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి.



బినామీలపై ఐటి కొరడా

- **దేశవ్యాప్తంగా 900 కేసులు**
- **రూ. 3500 కోట్ల ఆస్తుల జప్తు**

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా బినామీ ఆస్తుల లావాదేవీలకు సంబంధించి 900 కేసులు నమోదు చేసినట్లు ఆదాయపు పన్ను శాఖ ప్రకటించింది. ఈ కేసుల్లో రూ.3,500 కోట్లకు పైగా విలువ చేసే స్థిర, చరాస్తులను జప్తు చేసినట్లు వెల్లడించింది. 2017 నవంబరు ఒకటి నుంచి బినామీ ఆస్తుల లావాదేవీల నిషేధ చట్టం అమల్లోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ.. అప్పటి నుంచి ఈ తరహా లావాదేవీలపై నిఘా ముమ్మరం చేసేందుకు దేశవ్యాప్తంగా 24 యూనిట్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు జప్తు చేసిన స్థిరాస్తుల విలువ రూ.2,900 కోట్లు కాగా, మిగతా రూ.600 కోట్లు చరాస్తులని తెలిపింది. మొత్తం కేసుల్లో.. అయిదింటిలో రూ.150 కోట్లకు పైగా బినామీ లావాదేవీలను గుర్తించినట్లు తెలిపింది. ఒక కేసులో ఓ ప్రఖ్యాత రియల్ ఎస్టేట్ సంస్థ బినామీల పేరుతో రూ.110 కోట్లు విలువ చేసే 50 ఎకరాలను కొనుగోలు చేసినట్లు తేలిందని పేర్కొంది.

ఇద్దరు వ్యక్తులు రూ.39 కోట్లు విలువ చేసే రద్దయిన రూ.500, రూ.1000 నోట్లను బినామీల పేరుతో బ్యాంకుల్లో జమ చేసిందని వివరించింది. మరోవైపు ఢిల్లీలో అనుమానాస్పద ప్రైవేటు లాకర్లను తనిఖీ చేస్తున్న ఐటి బృందాలు గురువారం రూ. 20 కోట్లు విలువచేసే ఆభరణాలు, నగదు, బులియన్ పత్రాలను సీజ్ చేశాయి.

డిసిఐకి రూ.88.51 కోట్ల కాంట్రాక్టు

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ) తాజాగా 88.51 కోట్ల రూపాయల విలువైన కాంట్రాక్టును దక్కించుకుంది. అంతర్జాతీయ పోటీని తట్టుకుని కోచి ఓడ రేవు (పోర్టు) నుంచి కంపెనీ ఈ కాంట్రాక్టు ఆర్డర్ సంపాదించింది. కోచి పోర్టు డ్రెడ్జింగ్ పనులను 2011 నుంచి డిసిఐ చేపడుతోంది. ఇటీవల పోటీ పెరగడంతో ఓపెన్ టెండర్లలో పాల్గొని ఈ వర్క్ ఆర్డర్‌ను సాధించింది. రెండు డ్రెడ్జర్లతో ఏడాది పాటు ఈ పనులు చేస్తామని డిసిఐ తెలిపింది.

పర్యాటక ధోరణుల శోధనకు కాయక్ గైడ్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : ప్రాంతీయ, అంతర్జాతీయ పర్యాటక ధోరణులను నిరంతరం ట్రాక్ చేసి తక్కువ ధరలకే ఏయే గమ్యాలకు విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి, ఏయే నగరాల్లో హోటళ్లు తక్కువ ధరకు లభిస్తున్నాయి వంటి సమాచారం అందించే ట్రావెల్ హాకర్ గైడ్‌ను కాయక్ సంస్థ విడుదలచేసింది. ఎవరైనా కాయక్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి తమ తాము ఏ ప్రదేశం నుంచి ఏ ప్రదేశానికి ప్రయాణించాలనుకుంటున్నది టైప్ చేస్తే ఆ రూట్‌లో తక్కువ ధరలకు విమాన సర్వీసులు ఏవి ఉన్నది వివరాలు లభిస్తాయని, అలాగే తమకు నచ్చిన హోటల్‌ను కూడా తక్కువ ధరలకే ఎంపిక చేసుకునే వెసులుబాటు ఉన్నదని కాయక్ ఇండియా, పశ్చిమాసియా ప్రాంతీయ మేనేజర్ అభిజిత్ మిశ్రా తెలిపారు.

ఏయే గమ్యాలకు ఎంత కాలవ్యవధిలో బుక్ చేసుకుంటే టికెట్లు, హోటల్ రూమ్‌లు తక్కువ ధరలకు అందుబాటులో ఉంటాయో కూడా తులనాత్మకమైన విశ్లేషణ ఉంటుందని, దీని వల్ల పర్యాటకులకు ఎంతో విలువైన ధనం ఆదా అవుతుందని ఆయన అన్నారు. తమ విశ్లేషణ ప్రకారం ఈ ఏడాది శ్రీనగర్, పోర్ట్ బ్లెయిర్ అతి తక్కువ ధరలకు అందుబాటులో ఉన్న గమ్యాలని ఆయన చెప్పారు.

	సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
	34503.49	10651.20	29745	38595	63.66	69.28
మార్పు	70.42	19.00	65	290		

ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)

టిసిఎస్ లాభం రూ. 6,531 కోట్లు



» రూ.7 డివిడెండ్ ప్రకటన

ముంబై : ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో మార్కెట్ అంచనాలకు దీటుగా ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 30,904 కోట్ల రూపాయలుగాను, నికరలాభం 6,531 కోట్ల రూపాయలుగాను నమోదయింది. గత ఏడాది ఇదే కాలంలో 29,735 కోట్ల రూపాయల ఆదాయంపై 6,778 కోట్ల రూపాయల లాభాన్ని కంపెనీ ఆర్జించింది. 2016-17 ఆర్థిక సంవత్సరం క్యూ3తో పోల్చితే లాభం 3.6 శాతం క్షీణించినా ఈ ఏడాది క్యూ2తో పోల్చితే పెరిగింది. ఐటి కంపెనీలకు సాధారణంగా బలహీనంగా ఉండే మూడో త్రైమాసికంలోనూ తాము మెరుగైన పనితీరు ప్రదర్శించగలిగినట్టు కంపెనీ సిఇఒ రాజేష్ గోపీనాథన్ ప్రకటించారు. వాటాదారులకు రూపాయి ముఖ విలువ గల ఒక్కో షేరుపై 7 రూపాయల డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించింది. ఈ నెల 31న ఆ సొమ్మును చెల్లిస్తామని తెలిపారు. ఈ ఏడాది ప్రకటించిన మూడో మధ్యంతర డివిడెండ్ ఇది. శక్తివంతమైన పనితీరుతో తాము 2017 సంవత్సరాన్ని ముగించామని, వృద్ధిలో సరళత కొంత తగ్గి బలమైన పురోగమన దశలోకి అడుగు పెట్టామని ఆయన తెలిపారు. ఈ త్రైమాసికంలో డిజిటల్ విభాగంలో 5 కోట్ల డాలర్ల విలువైన డీల్స్ సంతకాలు చేసినట్టు ఆయన చెప్పారు. తమ డిజిటల్ కార్యకలాపాలకు ఈ డీల్ ఉత్తేజం కల్పిస్తుందని ఆయన అన్నారు. రిటైల్, కన్స్యూమర్ బిజినెస్ విభాగాలతోపాటు తయారీ, సిఎంటి విభాగాల్లో ఆదాయం పెరిగాయని, కాగా బ్యాంకింగ్, ఆర్థిక సర్వీసులు, బీమా విభాగాల్లో ప్రతికూలతలు ఆదాయాల్లోను, లాభాల్లోను వృద్ధిని దెబ్బ తీశాయని ఆయన తెలిపారు. అక్టోబరు త్రైమాసికంలో మూడేళ్లలోనే మెరుగైన పనితీరు ఇదని ఆయన చెప్పారు. గత ఏడాదితో పోల్చితే డిజిటల్ విభాగం నుంచి ఆదాయాలు 40 శాతం పెరిగినట్టు కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గణపతి సుబ్రమణియం తెలిపారు. కంపెనీ నుంచి ఉద్యోగుల వలస 0.2 శాతం తగ్గిందని అన్నారు. పన్ను చెల్లింపుల తగ్గడం, ఉద్యోగులపై వ్యయాలు కూడా అదుపులో ఉండడం ఈ త్రైమాసికంలో తమకు కలిసివచ్చిందని ఆయన అన్నారు. కాగా గురువారం టిసిఎస్ షేరు 0.67 శాతం క్షీణించి 2,788 వద్ద ముగిసింది. మూడో త్రైమాసికంలో షేరు 11 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇదే కాలంలో నిఫ్టీ 7.6 శాతం పెరుగుదల సాధించగా.. నిఫ్టీ ఐటి ఇండెక్స్ 11.4 శాతం పెరిగింది.

లంబార్ఘినీ నుంచి ఉరుస్

ధర రూ.3 కోట్లు



ముంబై : ఇటలీకి చెందిన సూపర్ స్పోర్ట్స్ కార్ల కంపెనీ లంబార్ఘినీ దేశీయ మార్కెట్లోకి తొలి సూపర్ స్పోర్ట్స్ యుటిలిటీ వెహికిల్ 'ఉరుస్'ను విడుదల చేసింది. దీని ధర 3 కోట్ల రూపాయలు. ఈ కొత్త మోడల్ ద్వారా దేశీయ మార్కెట్లో అమ్మకాలు 2.5-3 రెట్లు పెరిగే అవకాశం ఉందని కంపెనీ చెబుతోంది. తమ కంపెనీ అంతర్జాతీయ అమ్మకాల్లో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని, ఈ మార్కెట్లో ఉరుస్ లంబార్ఘినీకి గేమ్ ఛేంజర్‌గా ఉపయోగపడుతుందని కంపెనీ జనరల్ మేనేజర్ (ఆసియా పసిఫిక్) ఆండ్రియా బల్డీ తెలిపారు. లంబార్ఘినీ భావి వృద్ధికి భారత్ వ్యూహాత్మక మార్కెట్‌గా దోహదపడనుందని ఆయన చెప్పారు. భారత్‌లో ఎక్కువ మంది ఎస్‌యువి కార్లకు ప్రాధాన్యం ఇస్తున్నారని, ఇలాంటి వారిని ఉరుస్ ఎక్కువగా ఆకర్షించే అవకాశం ఉందని లంబార్ఘినీ ఇండియా హెడ్ శరద్ అగర్వాల్ తెలిపారు.

ఇవీ ఉరుస్ ఫీచర్లు

4.0 లీటర్ ట్విన్ టర్బో వి8 ఇంజన్ కలిగిన ఈ కారు 3.6 సెకన్ల వ్యవధిలోనే 0-100 కిలో మీటర్ల వేగాన్ని అందుకుంటుంది. గంటకు 305 కిలో మీటర్ల వేగంతో దూసుకుపోతుంది. ఇంత వేగంతో దూసుకుపోయే ఎస్‌యువి ఇప్పటి వరకు మార్కెట్లోకి రాలేదని కంపెనీ చెబుతోంది.

అఫర్డబుల్ ఇంటి రుణాల కోసం ఎస్‌బిఐ రూ.20 వేల కోట్లు సమీకరణ

న్యూఢిల్లీ : ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అఫర్డబుల్ విభాగంలో గృహ రుణాల కోసం దీర్ఘకాలిక బాండ్ల జారీ ద్వారా 20 వేల కోట్ల రూపాయలు సమీకరించనున్నట్టు ప్రకటించింది. వాస్తవానికి ఈ రుణాల కోసం 5,000 కోట్ల రూపాయలు సమీకరించాలని బ్యాంకు గతంలోనే నిర్ణయించింది. కానీ దానికి బదులుగా 20 వేల కోట్ల సమీకరణకు అనుమతించాలని సెంట్రల్ బోర్డుకు చెందిన కార్యనిర్వాహక కమిటీకి ప్రతిపాదన పంపినట్టు స్టాక్ ఎక్స్ఛేంజీలకు బ్యాంకు తెలిపింది. అయితే ఈ నిధులు డాలర్ బాండ్లలోనా లేక రూపాయి మారకంలోనే సేకరిస్తారా అన్నది బ్యాంకు వెల్లడించలేదు. ఈ ప్రతిపాదనపై పరిశీలనకు కార్యనిర్వాహక కమిటీ ఈ నెల 17న సమావేశంకానున్నదని బ్యాంకు తెలిపింది. విదేశీ మార్కెట్లలో డాలర్ మారకపు బాండ్ల జారీ ద్వారా 200 కోట్ల డాలర్లు (రూ.12600 కోట్లు) సమీకరించనున్నట్టు బ్యాంకు ఇప్పటికే ప్రకటించింది. పర్పెట్యువల్ డాలర్ మారకంలో సీనియర్ అన్‌సెక్యూర్డ్ నోట్ల జారీ ద్వారా రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఈ నిధులు సమీకరించనుంది. 2019 మార్చి నుంచి అమల్లోకి వచ్చే బాసెల్ 3 మూలధన నిబంధనలకు అనుగుణంగా మూలధనం రూపంలో 8,000 కోట్ల రూపాయల సమీకరణకు కూడా బ్యాంకు బోర్డు ఇటీవల ఆమోదం తెలిపింది. ఈ నిధుల సమీకరణకు తమకు ఈ ఏడాది మార్చి వరకు సమయం ఉన్నట్టు బ్యాంకు తెలిపింది.

బులియన్



బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	30,690	---	30,670	30,420	29,750
క్రితం ముగింపు	30,500	30,510	30,720	---	29,670
22 క్యారెట్లు	28,420	---	28,210	28,240	28,330
క్రితం ముగింపు	28,240	28,300	28,260	---	28,260
వెండి (కిలో)	39,800	---	39,800	39,900	41,800
క్రితం ముగింపు	39,600	40,000	40,000	---	41,800

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.60 — నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	402.00	చిత్తూరు	398.00
వరంగల్	404.00	చెన్నై	405.00
విజయవాడ	404.00	నమక్కల్	395.00
గోదావరి	404.00	బెంగళూరు	405.00
విశాఖపట్నం	404.00	ముంబై	447.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	88.00	విజయవాడ	90.00
కరీంనగర్	90.00	గుంటూరు	90.00
వరంగల్	88.00	ఒంగోలు	92.00
మహబూబ్‌నగర్	88.00	చిత్తూరు	80.00
కర్నూలు	88.00	నెల్లూరు	88.00
విశాఖపట్నం	82.00	అనంతపురం	86.00
గోదావరి	90.00		


ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)



కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	57.96	67.21
పౌండ్	78.29	90.79
యూరో	69.33	80.40
ఆస్ట్రేలియా డాలర్	45.59	52.75
బ్రహెయిన్ దినార్	156.96	179.88
కువైట్ దినార్	174.63	217.39
ఒమని రియాల్	153.71	175.86
సౌదీ రియాల్	15.41	18.27
సింగపూర్ డాలర్	43.48	51.52
యుఎఇ దిరమ్	15.77	18.44

కొనసాగిన జోరు

» మరో ఆల్‌టైమ్ హైలో ముగిసిన ఇండెక్స్‌లు



ముంబై : రియల్టీ, ఐటి కంపెనీల షేర్ల మద్దతుతో స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం మరో ఆల్‌టైమ్ హై వద్ద ముగిశాయి. సెన్సెక్స్ 70.42 పాయింట్ల లాభంతో 34503 దగ్గర, నిఫ్టీ 19 పాయింట్ల లాభంతో 10651 దగ్గర క్లోజయ్యాయి. రియల్టీ, ఐటి కంపెనీల షేర్లతో పాటు టెక్నాలజీ, ఎఫ్‌ఎంసిజి, హెల్త్ కేర్, ఆటోమొబైల్ కంపెనీల షేర్లు లాభాల బాట పట్టాయి. కన్జుమర్ డ్యూరబుల్స్, ఆయిల్ అండ్ గ్యాస్, క్యాపిటల్ గూడ్స్, ఇన్‌ఫ్రా, పిఎస్‌యు కంపెనీల షేర్లు మాత్రం నీరసించాయి. గ్లోబల్ మార్కెట్లు అంతంత మాత్రంగానే ట్రేడైనా, ఇన్వెస్టర్లు పెద్దగా పట్టించుకోలేదు. శుక్రవారం వెలువడే రిటైల్ ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిసినా, బ్లూచిప్ కంపెనీల క్యూ3 ఆర్థిక ఫలితాలు బాగుంటాయనే అంచనాతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లు కొనసాగించారు. దీంతో ఉదయం ప్రారంభంలో అంతంత మాత్రంగానే ట్రేడైన సూచీలు మధ్యాహ్నం ఒక దశలో మరో జీవితకాల గరిష్ఠ స్థాయిని నమోదు చేశాయి. శుక్రవారం ఇన్ఫోసిస్ ప్రకటించే క్యూ3 ఆర్థిక ఫలితాలు బాగుంటాయనే అంచనాతో ఆ కంపెనీ షేర్లు ఒక దశలో బిఎస్ఇలో రూ.1,085 స్థాయిని తాకి 52 వారాల గరిష్ఠ స్థాయిని నమోదు చేశాయి.

నష్టాల్లో ఇండస్‌ఇండ్ బ్యాంకు షేర్లు

క్యూ3 నికర లాభం 24.72 శాతం పెరిగినా ఇండస్‌ఇండ్ బ్యాంకుకు కలిసి రాలేదు. దీంతో బిఎస్ఇలో ఈ బ్యాంకు షేరు 2.08 శాతం నష్టపోయి రూ.1,698.60 వద్ద క్లోజైంది.

16న న్యూజెన్ సాఫ్ట్‌వేర్ ఐపిఒ

ఈ నెల 16న న్యూజెన్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ కంపెనీ ఐపిఒ ప్రారంభమవుతోంది. రూ.400 కోట్ల సమీకరణ కోసం ఒక్కో షేరును రూ.240-245 ధరల శ్రేణిలో ఈ కంపెనీ జారీ చేస్తోంది. ఇందులో రూ.325 కోట్ల విలువైన షేర్లను ప్రస్తుత వాటాదారులు, కంపెనీలో ఇప్పటికే ఇన్వెస్ట్ చేసిన పిఇ ఇన్వెస్టర్లు విక్రయిస్తున్నారు.

జై కార్పొరేషన్ షేర్లకు గిరాకీ

జై కార్పొరేషన్ షేరు బిఎస్ఇలో గురువారం చురుగ్గా ట్రేడయింది. నవీ ముంబైలోని ప్రత్యేక ఆర్థిక మండలం (ఎన్ఎంఎస్ఇజడ్) ఈక్విటీలో ఈ కంపెనీకి ఉన్న 24 శాతం వాటా కొనుగోలు చేసేందుకు ముకేశ్ అంబానీ చర్చలు జరుపుతున్నట్టు వార్తలు వచ్చాయి. దీంతో ఇంట్రాడేలో ఒక దశలో ఈ కంపెనీ షేరు 10 శాతం లాభంతో రూ.223కు చేరి ఎనిమిదేళ్ల గరిష్ఠ స్థాయిని నమోదు చేశాయి. చివరికి 5.49 శాతం లాభంతో రూ.214.15 వద్ద ముగిసింది.

వాటాలివ్వం.. నిధులివ్వండి

» వెంచర్ ఫండ్లతో పతంజలి చర్చలు

న్యూఢిల్లీ : ప్రతిపాదిత ఫుడ్ ప్రాసెసింగ్, తయారీ యూనిట్లకు అవసరమైన పెట్టుబడుల కోసం విదేశీ వెంచర్ ఫండ్లతో చర్చలు జరుపుతున్నట్టు బాబా రామ్‌దేవ్ సారథ్యంలోని పతంజలి ఆయుర్వేద్ ప్రకటించింది. కంపెనీ ప్రతినిధి ఎస్‌కె తిజారావాలా మాట్లాడుతూ.. ఆర్థిక సర్వీసుల రంగంలోని యుబిఎస్, ఐడిఎఫ్‌సి మధ్యవర్తిత్వంలో ప్రముఖ ఫండ్ కంపెనీల ప్రతినిధులతో ముంబైలో గత రెండు నెలలుగా తాము చర్చలు జరుపుతున్నట్టు చెప్పారు. పతంజలి ఎండి ఆచార్య బాలకృష్ణ కూడా ఈ సమావేశాల్లో పాల్గొన్నట్టు తెలిపారు. ఎలాంటి వాటాలు కేటాయించని, కంపెనీలో ఎలాంటి భాగస్వామ్యం లేని విధానంలో తమ సొంత నియమనిబంధనలకు అనుగుణంగానే నిధులేవైనా సరే సమకూర్చుకోవాలన్నది కంపెనీ విధానమని ఆయన అన్నారు. రూపాయి మారకంలో తక్కువ వడ్డీ రేటుకు కేవలం రుణం మాత్రమే అందించే ప్రాతిపదికపైనే తాము చర్చలు జరుపుతున్నట్టు ఆయన చెప్పారు. ఫ్రాన్స్‌కు చెందిన ఎల్‌విఎంహెచ్ 5,000 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేసేందుకు ఆసక్తిగా ఉన్నదన్నారు.

తదుపరి నిరోధం 10700

టెక్ వ్యూ

నిఫ్టీ మైనర్ రియాక్షన్‌లో ప్రారంభమైనా ఇంట్రాడే మద్దతు స్థాయి 10580కన్నా పైన రికవరీతో నిలకడగా పురోగమించి డే గరిష్ఠ స్థాయిలో 10650 వద్ద క్లోజ్ కావడం సానుకూలత సంకేతం. కొద్ది రోజులుగా ఈ స్థాయిలో నిరోధం ఎదుర్కొంటున్నప్పటికీ ఎట్టకేలకు అంతకన్నా పైన ముగియడం కూడా సానుకూలతను సూచిస్తోంది.

శుక్రవారం స్థాయిలివే...

నిరోధం : 10700 **మద్దతు :** 10580

- ప్రధాన నిరోధం 10700. అంతకన్నా పైన బలంగా క్లోజయితే తదుపరి టార్గెట్ 10800 దిశగా కదులుతుంది.
- 10650 వద్ద విఫలమైతే మైనర్ అప్రమత్తతను సూచిస్తుంది. ఇంట్రాడే మద్దతు స్థాయి 10580 దిగువన మైనర్ బలహీనతగా భావించాలి. ప్రధాన మద్దతు స్థాయి 10500. ఇక్కడ కూడా విఫలమైతే స్వల్పకాలిక కరెక్షన్ ముప్పు ఉంటుంది.
- బ్యాంక్ నిఫ్టీకి బలమైన నిరోధ స్థాయి 25800. ఆ పైన మాత్రమే మరింత అప్‌ట్రెండ్ ఉంటుంది.

సూచన : గరిష్ఠ స్థాయిల్లో స్వల్పకాలిక ట్రేడర్లు/ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలి.

■ వి.సుందర్ రాజా

ద్వితీయార్ధం నిస్తేజం

ఆస్ట్రో వ్యూ

తిథి : పుష్య బహుళ ఏకాదశి **నక్షత్రం :** అనూరాధ

భరణి, పుబ్బ, పూర్వాషాఢ నక్షత్ర జాతకులు, ధనుస్సు, మేష రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 10651.20 (+19.00)

ట్రెండ్ మార్పు వేళలు : 12.32, 205

ధోరణి: గ్రహగతులను బట్టి మెరుగ్గా ప్రారంభమై 9.50 నుంచి 10.40 వరకు మెరుగ్గా ట్రేడవుతూ ఆ తర్వాత ముగింపు వరకు నిస్తేజంగానే ఉండవచ్చు.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 11.30 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 12 గంటల తర్వాత ఎటిపి దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు : 10690, 10725

మద్దతు స్థాయిలు: 10610, 10575

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి www.thefinancialastrologer.blogspot.in

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM 9.18(10)490000
ADITYA SPIN. 9.89(9.42)790
AGRO TECH FO 739.8(739.55)1155
AISHWARYA TE 11.08(10.43)149199
ALPHAGEO (I) 1007.25(1007.8)11733
ALU FLUORIDE 137.95(137.4)6822
AMAR RAJA BA 860.7(853.75)36777
ANDHRA BANK 57.65(57.45)120371
ANDHRA CEMEN 15.13(14.99)102544
ANDHRA PETRO 65.95(65.2)77365
ANJANI PORTL 254(256.3)1955
ASTRA MICRO 118.35(118.2)114482
AUROB.PHARMA 674.95(672.6)149791
AVANTEL LTD 527.15(530.6)9018
AVANTI FEEDS 2567.1(2578.3)4691
B.N.RATHI SE 51.25(50.85)4301
BALAJI AMINE 730.95(709)75441
BAMBINO AGRO 333.35(336.55)2354
BARTRONICSIN 16.13(15.37)40567
BHAGIRA.CHEM 338.45(348.8)2839
BHAGYA INL 49.3(49.85)14744
BHARATFIN 1033.2(1055.15)48765
BNR UDYOG 30.25(29)4328
CAMBRIDGE 93.3(91.5)2160
CAT TECHN. 1.32(1.3)101295
CCHHL 19.25(18.35)97194
CCL PRODUCTS 302.85(304.8)13298
CELESTIAL 21.4(21.7)14094
CIL SECURITS 38.9(37.4)1650
COROM INTER 571.15(570.65)11965
CUBEX TUBING 29.75(28.55)9912
CYBERMATE 4.05(3.86)323910
CYIENT 582.95(580.35)4146
DANLAW TECH. 88.9(93.45)13162
DECAN CEMENT 621.95(625.25)1171
DHAN ROTO SP 38.2(38.75)6448
DIAMONPOWER 22.45(22.75)111804
DIVI'S LAB. 1098.7(1080.6)117323
DIVYA.GRANIT 119.35(122.6)4320
DQ ENT 18.8(18.9)4675
DR.REDDY'S 2429.75(2422.8)12598
EMPEE SUGARS 5.49(5.39)16944
EVEREST ORG. 169.7(174.95)11956
FACOR ALLOYS 4.16(4.28)463013
FIRSTOBJ 15.75(15.7)596
FOURTH GEN. 1.71(1.71)320
GATI LTD. 137.15(137.1)137056
GAYATRI PROJ 209.5(217.7)538915
GENNEX LAB 5.8(5.93)292803
GMR INFRASTR 21.75(22.25)4036700
GODAVARI DRU 40.3(40.85)3725
GOLDST INFRA 227.25(227.7)42127
GOLDSTONE EN 17.05(16.25)70792
GRANULES (I) 146.8(140.6)855937
GVK POWERINF 24.4(23.25)2348562
HBL P SYS 72.35(72.45)197098
HERITGFOOD 837.35(836.1)1948
HINDUSTN BIO .46(.44)2500
I.C.S.A. IND 5.97(5.69)149906
INCAP LTD. 112.3(113.95)3075
IPAPPM 406.75(384.45)180807
IVRCL LTD 6.15(5.86)575071
KAKATIYA CEM 412.95(408.05)10439
KAKATIYA TEX 2.9(3)286
KALLAM SPG. 25.1(25.1)54674
KARAN WOO-SN 1.2(1.15)100
KAVERI SEED 527.15(526.85)46976
KCP LTD 154.55(154.2)48663
KERNEX MICRO 52.05(49.6)34053
KNR CONST 312.3(315.5)5997
KREBS BIOCHM 158.95(158.4)1075
LANCO INFRA 2.04(1.95)32896099
LOKESH MACH 77.15(77.35)43102
LOTUS CHOC 24.1(24.1)926
MADHUCON PRJ 38.35(39.05)109423
MOLD-TEK TEC 75.1(74.55)3030
MOSCHIP SEMI 44.5(43.4)219170
MSR INDIA 36.35(37.1)313211
N C L IND. 274.15(275.7)11710
NACLIND 62.8(61.5)87403
NATCO PHARM 1022.05(990.9)31470
NCC 136.75(138.1)193086
NEHA INTER. 9.86(9.93)47295
NETTLINX LTD 94.45(89.75)58641
NEULAND LAB. 830.7(836)6811
NIHAR INFO 14.9(14.26)954
NILE LTD. 966.3(991.5)10146
NTL 5.3(5.48)16316
OIL COUNTRY 63.7(62.4)86720
PADMALAYA TE 5.71(5.76)32205
PALRED 93(92.5)2390
PANYAM CEMEN 66.6(66.75)9545
PENNAR STEEL 71.4(71.7)127770
PFL INFOTECH 11.22(10.69)5565
PHYTOCHEM I. 76.45(77.7)6535
PITTI LAMIN. 101.05(100.25)41768
POKARNA LTD 264.8(262.55)11922
PRAJAY ENGS. 18.72(19.7)72473
PREMIER EXPL 484.1(489.35)4301
PRISM CEMENT 135.7(136.35)1874976
RAIN 448.5(449.85)370769
RAJ PACKAGIN 40.75(39.15)16304
REG.CERAMIC 8.8(8.98)1558
RESTILE CER. 9.58(9.45)8040
SAGAR CEM. 1092.9(1094.05)2347
SAMKRG PIST. 363.65(359.35)9064
SAMPRE NUTRI 82.55(85.05)6599
SANGHI IND. 136.15(137.9)55125
SATVAH.ISPAT 35.2(36.2)67709
SAVEN TECHNO 24.05(24.05)2680
SIBAR AUTO 11.02(11.6)4050
SMPL 1.82(1.76)105900
SMS PHARMACE 103.4(103.7)10596
SREE RAYALA 220.7(223.6)6192
STEEL EXCH 41.1(41.7)67591
SUJANA INDUS 1.11(1.06)36251
SURANATP 6.48(6.7)19693
SURYACHAKRA 1.7(1.7)344286
SURYAMBA SP 74.7(73)121
SURYAVA SPIN 8.48(8.41)698
SURYLAK.COTT 105.45(104.65)12703
SUVEN LIFE S 213.15(212.2)79671
TAJ GVK HOTL 184.1(182.65)40239
TANLA 44.25(43.95)454991
TCI INDUS. 980.05(1008.8)150
TRANSCORP IN 46.45(48.85)26623
TRANSGENE BI 2.4(2.38)40162
TRANSPORT CO 289.9(291.9)2679
USHER AGRO 8.2(8.36)19322
VICEROY HOTE 20.25(20.4)90367
VIJAY TEXTIL 52.9(48.1)193238
VIMTA LABS 171.6(170.1)11355
VIRAT CRANE 45.25(45.6)5670
VIRINCHI 141(141.8)46620
VISAKA IND. 754.5(753.9)23180
VISTA PHARMA 47.6(48.5)48286
VIVIMED LABS 107.5(106.05)137432
VST INDUS. 3167.1(3170.15)99
WATERBASE 358(359.1)153881
XLENERGY 4.35(4.16)28898
YBRANTDIGI 9.28(8.44)4554232
ZEN TECH 147.3(150.1)33572
ZENOTECH 51.35(49)43325

ఎన్ఎస్ఇ-500 NSE

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 762.85(763.95)20612
AARTIIND 1128(1121)16367
ABAN 268.1(251.45)28788250
ABB 1399.6(1415.4)32089
ABFRL 173.85(174.65)487280
ABGSHIP 13.85(13.4)53455
ACC 1802.1(1816.55)138505
ADANIENT 201.7(198.8)5579135
ADANIPORTS 425.5(423.45)4415343
ADANIPOWER 46.1(46.3)10693105
ADANITRANS 218.25(214.15)931263
AEGISCHEM 294.5(292.95)137622
AHLUCONT 385.45(386.85)20409
AIAENG 1616.35(1608.6)38700
AJANTPHARM 1511.7(1493.65)87106
AKZOINDIA 1938.05(1899.25)68127
ALBK 72.75(72.8)1053125
ALLCARGO 223.3(220.35)559938
ALOKTEXT 3.95(3.85)7476949
AMARAJABAT 862.9(854.45)582744
AMBUJACEM 271.75(276.1)2869698
AMTEKAUTO 27.85(28.4)351661
ANANTRAJ 80.8(82.25)2884477
ANDHRABANK 57.75(57.4)1466410
APARINDS 855.3(862.2)11784
APLLTD 565.45(567.1)69700
APOLLOHOSP 1172.4(1172.15)243414
APOLLOTYRE 279.05(278.05)1633890
ARVIND 472.3(464.9)4074957
ASHIANA 186.9(189.35)127708
ASHOKA 244.2(244.65)120511
ASHOKLEY 127.05(127.95)10204509
ASIANPAINT 1188.95(1177.4)475476
ASTRAL 845.35(836.9)19110
ASTRAZEN 1166.75(1186.4)6317
ATUL 2968.2(2998.45)11233
AUROPHARMA 674.55(672.7)1449478
AVANTIFEED 2571.9(2581.95)56086
AXISBANK 558.75(562.8)2825941
BAJAJ-AUTO 3193.4(3207.4)324132
BAJAJCORP 508.95(496.2)1331469
BAJAJELEC 550.25(547.05)334551
BAJAJFINSV 5146.4(5199.55)71160
BAJAJHIND 17.45(17.15)4049207
BAJAJHLDNG 2837.2(2880.35)14997
BALKRISIND 1157.85(1166.45)417210
BALLARPUR 18(17.95)3078656
BALMLAWRIE 266.05(270.25)144441
BALRAMCHIN 141.35(142.05)1020759
BANKBARODA 163.3(162.5)6879490
BANKINDIA 166.05(165)2389660
BASF 2244.7(2258.1)88976
BATAINDIA 749.7(753.95)727725
BBTC 1729.4(1776.1)223954
BEML 1556.85(1554.1)246664
BERGEPAINT 267.65(262.1)1000027
BFUTILITIE 582.35(574.25)1632554
BGRENERGY 148.75(139.5)2477940
BHARATFIN 1033.75(1056.6)976143
BHARATFORG 727.45(726.55)807052
BHARTIARTL 514.75(506.4)5322546
BHEL 103.5(103.8)5568670
BHUSANSTL 71.3(72)1746047
BIOCON 542(1150)200000
BIOCON 546.25(541.85)754266
BIRLACORPN 1211.8(1217.1)38315
BLISSGVS 203.45(206.05)678413
BLUEDART 4682.7(4594)20474
BLUESTARCO 800.8(806.5)23185
BOMDYEING 284.35(287.55)1890973
BOSCHLTD 19954.7(19811.15)12507
BPCL 492.4(494.3)2958652
BRFL 103.55(106.55)938718
BRIGADE 315.3(312.15)62800
BRITANNIA 4721.55(4674.75)111728
CADILAHC 444.9(443.7)622725
CANBK 355.5(354.65)1152985
CAPF 835.7(792.9)2487180
CARERATING 1397.15(1380.6)44009
CASTEXTECH 6.45(6.4)869125
CASTROLIND 192.35(190.9)1332381
CCL 301.5(303.1)376653
CEATLTD 1969.65(1962.8)327077
CENTRALBK 74.7(74.7)290268
CENTURYPLY 354.6(352.55)351581
CENTURYTEX 1436.3(1438.6)347963
CERA 3792.6(3730.9)4948
CESC 1177.2(1136.8)1459445
CHAMBLFERT 154.5(154.45)2141254
CHENNPETRO 440(438.3)637452
CHOLAFIN 1308.8(1300.9)152413
CIPLA 612.35(619.75)1092457
CLNINDIA 598.35(598.45)15848
COALINDIA 308.1(308.3)4703627
COLPAL 1125.05(1118.25)296202
CONCOR 1426.1(1476.3)451066
COROMANDEL 571.8(570.6)138809
CORPBANK 40.1(40.6)391029
COX&KINGS 264.85(264.7)114352
CRISIL 1930.95(1933.1)9353
CUB 174.95(175.25)209880
CUMMINSIND 936.7(925.4)342355
CYIENT 582.8(581.6)166672
DABUR 359.9(357.8)557697
DALMIABHA 3169.45(3171)66964
DBCORP 381.55(379.45)44084
DBREALTY 82.2(83.7)1231260
DCBBANK 201.8(199.85)1166393
DCMSHRIRAM 560.35(563.6)69144
DEEPAKFERT 417.5(414.95)138634
DELTACORP 317.8(300.55)4963531
DEN 111.3(106.6)1516145
DENABANK 26.5(26.35)2255750
DHANUKA 779.55(779.55)16536
DHFL 617.1(615.85)863770
DISHTV 83.75(84.7)2510364
DIVISLAB 1101.55(1079.3)459962
DLF 270.5(269.35)6530547
DREDGECORP 824.8(876.7)891855
DRREDDY 2425.35(2425.8)185159
DYNAMATECH 2131.85(2173.1)4010
ECLERX 1535.15(1526.05)38581
EDELWEISS 283.25(283.45)830083
EICHERMOT 28444.7(28097.5)60091
EIDPARRY 373.2(377.05)83912
EIHOTEL 185.4(181.1)390934
ELECTCAST 41.25(42.2)750269
ELGIEQUIP 305.9(305.65)92761
EMAMILTD 1303.75(1336.4)200937
ENGINERSIN 193.8(194.7)1703957
EROSMEDIA 253.4(237.45)3327008
ESCORTS 813.15(785.15)2240152
ESSDEE 79.35(75.6)29801
ESSELPACK 296.5(298.3)73278
EVEREADY 445.15(447.55)179886
EXIDEIND 223.8(223.4)910509
FCONSUMER 73.9(74.95)3577940
FDC 237.85(237.75)47540
FEDERALBNK 114(113.15)5646154
FINCABLES 725.1(711.75)27159
FINPIPE 664.25(668)22495
FLFL 382.05(385.1)37347
FORTIS 148.9(162.45)25500697
FSL 43.7(42.25)8284086
GAIL 495.5(496.1)1226993
GATI 137.35(137.1)664458
GDL 240.05(240.2)380766
GEPIL 879.25(856.55)370998
GESHIP 454.75(465.85)489896
GET&D 431.45(430.4)75267
GILLETTE 6719.35(6700.35)2768
GLAXO 2480.3(2470.05)13513
GLENMARK 627(617.25)1913396
GLOBOFFS 42.65(40.65)28665
GMDCLTD 169.1(169.5)334363
GMRINFRA 21.75(22.3)58798350
GODFRYPHLP 1068.85(1036.35)334640
GODREJCP 985(978.45)282344
GODREJIND 641.8(617.15)1729176
GODREJPROP 844.6(826.35)411830
GPPL 145.95(143.05)2612802
GRANULES 146.75(140.5)9563136
GREAVESCOT 144.7(145.4)1255672
GREENPLY 388.95(383.4)151392
GRINDWELL 555(555.35)75052
GRUH 501.35(500.25)122020
GSFC 158.6(150.2)6557766
GSKCONS 6416.4(6521.2)4055
GSPL 220.25(218.1)462196
GUJFLUORO 897.8(894.85)35312
GUJGASLTD 873.95(860.75)21699
GULFOILLUB 973.2(980.35)13741
GVKPIL 24.35(23.2)6381936
HATHWAY 40.3(39.1)1071819
HAVELLS 548.8(549.7)550622
HCC 42(42.05)6530263
HCL-INSYS 61.35(62.6)3589571
HCLTECH 916.9(915.85)2121723
HDFC 1741.35(1726.45)1680803
HDFCBANK 1872.55(1864.2)1014774
HDIL 64.6(64.8)21132552
HEIDELBERG 168.65(169.3)331011
HEROMOTOCO 3705.65(3736.9)366135
HEXAWARE 361(362.4)890101
HFCL 35.05(35.2)20812076
HIMATSEIDE 418.4(415)99947
HINDALCO 267.75(268.8)6502699
HINDCOPPER 94.75(94.1)2968980
HINDPETRO 420.95(424.55)2164121
HINDUNILVR 1378.65(1365.8)629248
HINDZINC 319.7(319.5)710197
HMT 41.1(41.9)4199
HMVL 266.75(263.2)207817
HONAUT 18289.5(18444.25)1059
HOTELEELA 22.55(22.75)625021
HSIL 484.4(486.85)51766
HTMEDIA 111.05(109.4)4044925
IBREALEST 255.65(247.1)18766103
IBULHSGFIN 1228.65(1204.2)2768740
ICICIBANK 309.5(312)8366718
ICRA 3982(3974.7)3770
IDBI 61.95(62)2026304
IDEA 107.15(107.35)13072303
IDFC 65.55(63.95)27979336
IFBIND 1514.85(1442.5)98607
IFCI 32.25(30.45)46849100
IGARASHI 850.45(835.9)14574
IIFL 695.5(704.15)55148
IL&FSTRANS 93.15(89.25)1889411
INDHOTEL 143.55(143.15)1146326
INDIACEM 192.05(193)4656152
INDIANB 370.9(373.45)609380
INDOCO 295.2(290.85)282001
INDUSINDBK 1700.3(1734.1)4145613
INEOSSTYRO 1099.65(1081.5)4775
INFRATEL 367.75(370.8)2373477
INFY 1075.8(1052.25)8387735
INGERRAND 872.5(879.25)22828
INOXLEISUR 289(287)54488
INOXWIND 145.05(145.8)114893
INTELLECT 180(178.5)576873
IOB 23.35(23.55)653775
IOC 388.9(389.55)1315655
IPAPPM 405.9(384.05)1327741
IPCALAB 572.35(579.6)59478
IRB 247.75(247.4)772525
ITC 269.8(269.4)11287447
J&KBANK 79.2(80.7)287672
JAGRAN 186(186.85)100715
JAICORPLTD 214.1(203)12050103
JBCHEPHARM 336.1(335.45)49294
JBFIND 230.05(234.5)75287
JCHAC 2597.2(2623.7)7678
JETAIRWAYS 838.7(843.5)2321018
JINDALPOLY 428.4(417.6)718267
JINDALSTEL 267.35(262.4)31832706
JISLJALEQS 139.4(133.65)20243873
JKCEMENT 1136.05(1144.9)25718
JKIL 355.05(339.75)363920
JKLAKSHMI 449.4(446.5)42701
JKTYRE 169.6(168.75)2182829
JMFINANCIL 166.4(163.2)1301755
JPASSOCIAT 23.5(24.05)31926971
JPINFRATEC 22.7(23.6)3347748
JPPOWER 7.75(8.05)8211071
JSWENERGY 95.3(91.7)20329053
JSWHL 1775.15(1785.4)8356
JUBILANT 809.45(776.9)1779474
JUBLFOOD 1923.4(1920.5)397754
JUSTDIAL 583.65(572.35)4900138
JYOTHYLAB 369.4(374.8)148935
KALPATPOWR 531(522.2)91284
KANSAINER 561.25(566.8)189031
KEC 377.35(380.8)209338
KESORAMIND 164.4(164.8)2170607
KIRLOSENG 379.45(380.15)12961
KITEX 321.1(322.3)62714
KOLTEPATIL 376.4(377.65)298967
KOTAKBANK 1017.65(1002.25)2077832
KPIT 208.2(206.25)4332188
KRBL 633.55(625.9)99510
KSCL 526.75(526.5)399795
KSK 19.65(18.75)4194313
KTKBANK 162.65(161.2)2849544
KWALITY 112.1(111.9)676811
L&TFH 181.7(181.3)3296323
LAKSHVILAS 143.35(143.4)419143
LAOPALA 628.35(627.9)5767
LAXMIMACH 6385.45(6380.75)1727
LICHSGFIN 568.8(575.2)2789635
LITL 1.8(1.75)7289943
LT 1323.55(1323.75)1232290
LUPIN 929.2(925.8)915764
M&M 766.65(759.85)2291617
M&MFIN 480.95(476.3)1109436
MAGMA 174.15(171.6)132409
MAHINDCIE 251.75(251)415007
MAHLIFE 487(461.05)265757
MANAPPURAM 122.35(119.85)4898470
MANPASAND 483.2(482.8)80658
MARICO 316.3(321.65)1244144
MARKSANS 48.75(46.45)23057467
MARUTI 9339.8(9375.85)369158
MAYURUNIQ 535.35(533.1)51103
MCDOWELL-N 3827.65(3830.4)336035
MCLEODRUSS 196.95(199.75)501643
MERCK 1340.95(1336.45)9899
MHRIL 379.1(380.2)90894
MINDACORP 216.75(211.15)852901
MINDTREE 621.2(623.85)1164044
MMTC 68.45(68.25)1666718
MOIL 253.35(252.9)1247694
MONSANTO 2603.3(2628.85)4576
MOTHERSUMI 385.7(378.65)1746408
MOTILALOFS 1565.25(1544.05)47753
MPHASIS 716.2(710)415257
MRF 72311.95(72481.5)4998
MRPL 133.65(133.4)1130834
MTNL 28.05(27.45)3584485
MUTHOOTFIN 451.1(455.45)1057893
NATCOPHARM 1021.95(991.45)506342
NATIONALUM 84.4(84.1)3714335
NAUKRI 1384.75(1411.4)51291
NAVKARCORP 209.1(204.75)771339
NCC 136.7(137.9)3557070
NETWORK18 60.35(59.1)1658469
NHPC 32.25(32.45)6438509
NIITTECH 717.65(719.15)1015367
NITINFIRE 8.2(8.6)1734142
NLCINDIA 109.95(110.1)945529
NMDC 155.35(155.3)17196115
NTPC 173.5(173.95)5536143
OBEROIRLTY 555.25(528)673424
OFSS 4147.4(4097.3)47840
OIL 383.15(383.85)394647
OMAXE 229.4(229.95)692230
ONGC 197.9(197.9)5701402
ORIENTBANK 122.4(123)1322056
ORIENTCEM 173(171.95)78462
ORISSAMINE 2019.55(2020.55)6169
PAGEIND 22997.25(22923.55)16238
PARSVNATH 29.15(28.95)100771
PCJEWELLER 540.1(533.4)2626892
PEL 2860.1(2857.35)97632
PERSISTENT 751.5(743.85)352401
PETRONET 249.45(251)1739263
PFC 127.85(124.8)5302788
PFIZER 2013.5(2047.3)40125
PFS 37.75(36.6)2766678
PGHH 9292.9(9297.75)4184
PHOENIXLTD 606.65(589.5)187467
PIDILITIND 899.55(911.75)434606
PIIND 995.1(1016.2)83085
PNB 172.75(170.65)8683986
POLARIS 391(389.65)103854
POWERGRID 197.85(199.85)6921938
PRAJIND 128.45(119.35)8507332
PRESTIGE 345(334.05)1120340
PRISMCEM 135.25(135.65)4981700
PTC 120.65(119.85)1047401
PUNJLLOYD 26.95(27.6)4885787
PURVA 165.3(168.1)402033
PVR 1460.75(1469)107845
RADICO 317.85(311.3)1299979
RAIN 448.5(449.05)2244863
RAJESHEXPO 818.3(827.15)397750
RALLIS 269.8(267.1)1382865
RAMCOCEM 797.45(809.5)262606
RAMCOSYS 549.8(549.85)196187
RATNAMANI 1068.3(1065.85)38863
RAYMOND 1113.9(1114)344575
RCF 106.7(104.3)5497212
RCOM 32.8(33.2)79351931
RECLTD 162.35(162.35)3743499
REDINGTON 185(181.5)1658175
RELAXO 675.2(679.9)14530
RELCAPITAL 593.5(599.1)3089073
RELIANCE 937.75(942.35)3588727
RELINFRA 564(564.3)1867830
RENUKA 16.55(16.75)2213033
REPCOHOME 695.2(707.15)210266
RIIL 641.05(620.7)3259662
RKFORGE 849.7(858.7)7935
RNAVAL 57.5(56.55)13655654
ROLTA 75.9(75.5)2430622
RPOWER 55.8(56.15)15148534
RTNPOWER 7(7.15)26351285
RUCHISOYA 19.95(19.1)5574338
SADBHAV 416.85(427.2)417839
SADBHIN 153.05(153.85)511407
SAIL 98.5(98.45)7042701
SANOFI 4681.8(4697.7)2930
SBIN 302.2(301.1)12299087
SCHAEFFLER 5792.1(5702.65)12340
SCHNEIDER 129(128.85)209718
SCI 96.4(97.55)2300042
SHARDACROP 463.95(463.45)11470
SHILPAMED 622.4(600.6)58182
SHK 288.45(287.7)223828
SHOPERSTOP 546.5(548.25)93123
SHREECEM 19536.1(19501.8)33089
SHRIRAMCIT 2138.95(2137.25)207886
SIEMENS 1294.6(1299.75)150993
SIMPLEXINF 600.1(606)25059
SINTEX 27.5(27.05)8934151
SITINET 25.25(25.2)138226
SJVN 37.5(37.25)2671277
SKFINDIA 1841.5(1839.7)1065
SMLISUZU 914(914.45)19607
SNOWMAN 64.45(63.85)3911970
SOBHA 605.35(604.4)464871
SOMANYCERA 914.55(919)29233
SONATSOFTW 293.3(280.75)1716542
SOUTHBANK 32.7(32.35)11836339
SPARC 509.65(503.05)346580
SREINFRA 108.15(105.5)3254376
SRF 1937.2(1939.8)161710
SRTRANSFIN 1504.9(1521.1)658278
STAR 827.05(823.65)147890
STCINDIA 177.05(177.45)14917
SUNDARMFIN 1941.6(1939.15)23493
SUNDRMFAST 571.55(576.4)209147
SUNPHARMA 587.95(585.1)5930449
SUNTV 1043.6(1022.15)663460
SUPREMEIND 1352.3(1363.4)16722
SUVEN 214.5(212)383104
SUZLON 16.45(16.4)39261305
SWANENERGY 211.95(210.8)1762996
SYMPHONY 2147.55(2017.1)255108
SYNDIBANK 77.4(77.65)2484272
SYNGENE 585.2(586)139823
TAKE 169.35(167.95)432449
TATACHEM 771(762.95)1727245
TATACOFFEE 169.15(168.85)1127350
TATACOMM 675.05(673.45)325500
TATAELXSI 1038.1(1041.95)808209
TATAGLOBAL 313.3(314.1)3481728
TATAMOTORS 434.75(433.3)4565005
TATAMTRDVR 254.1(254)1015748
TATAPOWER 99.55(98.25)7143254
TATASPONGE 1155.5(1200.45)596810
TATASTEEL 770.95(772.85)1934937
TBZ 137.3(134.8)962504
TCS 2790.5(2806.6)1260524
TECHM 551.7(542.1)3485390
TECHNO 407.1(409.1)581279
TEXRAIL 120.75(115.5)2161726
THERMAX 1298.05(1322.2)59683
THOMASCOOK 257.5(248.85)517444
TIDEWATER 7416.55(7527.75)5472
TIMKEN 928.85(918.1)47994
TITAN 906.9(917.6)1597329
TITAN 918(829)250000
TNPL 470.65(472.6)215041
TORNTPHARM 1381.85(1401.25)63742
TORNTPOWER 291.8(293.65)1217681
TREEHOUSE 15(15.15)81148
TRIDENT 90.25(90.45)1076119
TRITURBINE 134.55(133.5)104624
TTKPRESTIG 8016.7(8110.3)2665
TTML 6.9(6.95)679203
TV18BRDCST 61.9(62.1)3968792
TVSMOTOR 755.35(767.45)698032
TVSSRICHAK 3741.2(3737.85)5858
TVTODAY 460.85(449.9)284562
UBL 1178.1(1130.4)738631
UCOBANK 31.7(31.8)917468
UFLEX 491.25(482.95)185067
ULTRACEMCO 4406.1(4403.2)111608
UNICHEMLAB 357.7(358.95)576824
UNIONBANK 138.8(141.75)7313383
UNITECH 9.8(9.8)35100236
UPL 786.2(778.85)697993
VAIBHAVGBL 728.4(734.1)20345
VAKRANGEE 447.3(435.55)3194569
VEDL 333.9(334.8)4128265
VIDEOIND 24(25.25)3488311
VIJAYABANK 66.95(66.95)1283896
VINATIORGA 954.6(966.35)40671
VIPIND 368.95(368.7)368218
VOLTAS 625.85(629.3)1177579
VRLLOG 433.55(428)29315
VSTIND 3147.2(3192.8)2761
VTL 1390.4(1417.8)144958
WABAG 614(613.4)90958
WABCOINDIA 7355.15(7495.8)4319
WELCORP 158.25(156.8)943735
WELSPUNIND 77.75(76.5)12326513
WHIRLPOOL 1564.25(1550.1)35527
WIPRO 321.1(326.7)2116462
WOCKPHARMA 955.5(963.95)1216472
WONDERLA 397.5(399.8)53845
ZEEL 580(580.5)3333739
ZEELEARN 45.55(45.85)2163392
ZENSARTECH 912.6(900.3)16699
ZYDUSWELL 1133.1(1091.75)29811

పల్లెకు పయనమైన పట్నం



సంక్రాంతి సందర్భంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో నగరవాసులు పల్లెబాట పట్టారు. గురువారం ఉదయం నుంచి ఎంజీబీఎస్, జేబీఎస్‌లతోపాటు రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఇదే అదనుగా ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు ఇష్టానుసారంగా ధరలు పెంచి ప్రయాణికుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. తెలుగు రాష్ట్రాలకు గురువారం అర్ధరాత్రి వరకు 840 ప్రత్యేక బస్సులను కేటాయించామని రంగారెడ్డి జిల్లా ఆర్ఎం యాదగిరి తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి సాధారణ సర్వీసులతో పాటు 1265 ప్రత్యేక సర్వీసులను టీఎస్ఆర్టీసీ నడపనుంది. - హైదరాబాద్ సిటీ

మేడారానికి కేంద్ర టూరిజం మంత్రి

» ఆల్ఫోన్స్‌ను ఆహ్వానించిన దత్తాత్రేయ

న్యూఢిల్లీ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మేడారం జాతరకు వచ్చేందుకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కేజే ఆల్ఫోన్స్ అంగీకరించారు. గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ ఎంపీ బండారు దత్తాత్రేయ మేడారం జాతరకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆల్ఫోన్స్ మాట్లాడుతూ.. తాను ఈ నెల 31న జాతరకు వస్తానన్నారు. హెరిటేజ్ సర్క్యూట్, కుతుబ్‌షాహీ పార్కు, ట్రైబల్ సర్క్యూట్‌ను మంజూరు చేశామన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎకో టూరిజం సర్క్యూట్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. దత్తాత్రేయ మాట్లాడుతూ.. జాతరకు లక్షల మంది వస్తారని తెలిసి మంత్రి సంతోషించారన్నారు. రూ.104 కోట్లతో ఆదిలాబాద్‌లో ట్రైబల్ ఎకో టూరిజంకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రాజెక్టు నివేదిక పంపిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామనిహామీ ఇచ్చారన్నారు. భువనగిరి, దేవరకొండ, కాజీపేట, రాచకొండ కోటల అభివృద్ధికి కేంద్రం రూ.94 కోట్లు మంజూరు చేసిందన్నారు.

సాగర్ ఎడమ ప్రధాన కాలువకు గండి



సూర్యాపేట జిల్లా మునగాల వద్ద సాగర్ ఎడమ ప్రధాన కాలువ.. 115వ కిలోమీటర్ వద్ద గండి పడింది. కాలువలో 6,500 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. గండి పడటంతో 2 వేల క్యూసెక్కుల నీరు వృథాగా పోతోంది. దీంతో నాట్లు వేసిన పంట పొలాలు జలమయమయ్యాయి. మిషన్ భగీరథ పనుల్లో భాగంగా సూర్యాపేట నుంచి కోదాడకు పైప్‌లైన్లు వేస్తున్నారు. కాలువ అడ్డు రావడంతో అధికారులు సాగర్ కాలువ కింది భాగం నుంచి 310 అడుగుల మేర పైప్‌లైన్లు వేశారు. పైప్‌లైన్లకు, నీటికి మధ్య ఉన్న భూమి నీటి ఉధృతికి తట్టుకోలేక పోవడంతో గండిపడింది. దీంతో నీరు బరాఖత్‌గూడెం దిగువవైపు పంట పొలాలకు వృథాగా పోతోంది. విషయం తెలుసుకున్న కలెక్టర్ సురేంద్ర మోహన్ కాలువ వద్దకు చేరుకొని పరిశీలించి, నీటిని నిలిపి వేయాలని సాగర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నీటి ఉధృతి తగ్గితే గండిని పూడ్చే అవకాశం ఉంది. - మునగాల

అప్పుల బాధతో ముగ్గురు రైతుల ఆత్మహత్య



కల్యాణి (ఫైల్)

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్: అప్పుల బాధతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. జయశంకర్ జిల్లా ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన బానావత్ కల్యాణి (50) భర్త స్వామితో కలిసి ఆరు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. పత్తి దిగుబడి ఆశించిన మేర రాకపోవడంతో నష్టపోయారు. అప్పులు పేరుకుపోవడంతో మనస్తాపానికి గురైన కల్యాణి బుధవారం అర్ధరాత్రి ఇంట్లో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున మృతిచెందింది. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం రాయవరం గ్రామ పంచాయతీ పరిధిలోని పీటీ వెంకటాపూర్‌లో రైతు బాలయ్య (47) తనకున్న మూడున్నర ఎకరాల్లో పత్తి, మొక్కజొన్న సాగు చేశాడు. పంట దెబ్బతినడం, రూ. 5 లక్షల మేర అప్పులు పేరుకుపోవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మెదక్ జిల్లా మద్దూరు మండలంలోని సలాఖ్‌పూర్ గ్రామానికి చెందిన ఏడాకుల రామచంద్రం (58) తనకున్న 3 ఎకరాలతో పాటు 7 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశాడు. ఆశించిన మేరకు దిగుబడులు రాకపోవడంతో నష్టపోయాడు. అప్పులు పెరగడం, అనారోగ్యంతో మనస్తాపం చెందాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

ఐదుగురిని బలిగొన్న ప్రమాదాలు

» మద్యం మత్తులో డ్రైవింగ్.. ముగ్గురి మృతి

» ఆటో, ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరి మృతి



పాన్‌గల్ సమీపంలో బోల్తా పడిన ట్రాక్టర్

పాన్‌గల్/ జడ్చర్ల, జనవరి 11 : పూర్వ మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. నాగర్ కర్నూల్ జిల్లా వనపట్లకు చెందిన బాలస్వామి, వనపర్తి జిల్లా పాన్‌గల్ సమీపంలో ఉన్న బాలపీర్ల దర్గాలో మొక్కులు తీర్చుకోవడానికి దాదాపు 70 మంది బంధువులు, మిత్రులతో కలిసి అయిదు ట్రాక్టర్లలో గురువారం తెల్లవారుజామున చేరుకున్నారు. మొక్కులు చెల్లించుకొన్న తర్వాత దర్గా సమీపంలో మద్యం, మాంసంతో విందు చేసుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసే బాలస్వామి తోడల్లుడు తిరుపతయ్య అతిగా మద్యం సేవించి తిరుగు ప్రయాణంలో తానే డ్రైవింగ్ చేశాడు. అయితే అతివేగంగా వెళ్తున్న ట్రాక్టర్ శాఖాపూర్ ప్రధాన రహదారికి వెళ్లే మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో డ్రైవర్ తిరుపతయ్య (45), బాలస్వామి కుమార్తె మౌనిక (16) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన తిరుపతయ్య భార్య తిరుపతమ్మ (40) జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మరో అయిదుగురు గాయపడగా, 108 వాహనంలో వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని శ్రీరాఘవేంద్రస్వామి దేవాలయ సమీపంలో గురువారం ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు శివ స్వాములు నవీన్ (20), ప్రశాంత్ (15) మృతి చెందారు. సంపంగి శ్రీనివాస్, నవీన్, ప్రశాంత్‌లు ద్విచక్ర వాహనంపై నేతాజీ చౌరస్తాకు వెళ్లి పాలు సరఫరా చేశారు తిరిగి వస్తుండగా రాఘవేంద్రస్వామి దేవాలయ సమీపంలో ఎదురుగా వచ్చిన ఆటో ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ప్రశాంత్, నవీన్ తలలకు తీవ్రగాయాలయ్యాయి. వారిని 108 అంబులెన్స్‌లో జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు.

ఇటలీలో ఖిల్లావాసి మృతి



జయప్రకాశ్ (ఫైల్)

ఖిల్లాఘనపురం, జనవరి 11 : వనపర్తి జిల్లా ఖిల్లాగణపురం మండలం మానాజీపేట గ్రామానికి చెందిన జయప్రకాశ్ (42) ఇటలీలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఆయన కొన్ని సంవత్సరాలుగా ఇటలీలోని అపిరిలియా నగరంలో ఐబీఎం కంపెనీలో పని చేస్తున్నాడు. 15 రోజుల క్రితం స్వదేశానికి వచ్చాడు. హైదరాబాద్‌లో ఉంటున్న తల్లిదండ్రులు, భార్యా పిల్లలను కలిసి మళ్లీ ఇటలీకి వెళ్లిపోయాడు. అక్కడ విధుల్లో చేరిన తర్వాత ఆయన రెండు రోజులుగా కార్యాలయానికి వెళ్లడం లేదు. దీంతో సంస్థ ప్రతినిధులు ఇంటికి వెళ్లి చూశారు. అక్కడ జయప్రకాశ్ మృతి చెంది కనిపించడంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.

కులుమనాలిలో ఖని యువకుడి మృతి

» 10 రోజుల క్రితం హైదరాబాద్‌లో అదృశ్యం



ఆకుల రాము (ఫైల్)

జ్యోతినగర్ (గోదావరిఖని), జనవరి 11 : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఎన్టీపీసీకి చెందిన ఆకుల రాము (32) హిమాచల్ ప్రదేశ్‌లోని కులు మనాలిలో మృతి చెందాడు. షేర్ మార్కెట్ వ్యాపారం చేసే రాము హైదరాబాద్‌లో పది రోజుల క్రితం అదృశ్యమయ్యాడు. ఈమేరకు హైదరాబాద్‌లో కేసు నమోదైంది. మంగళవారం రాత్రి కులు మనాలిలో రాము మృతదేహం లభించింది. అతని వద్ద ఉన్న ఆధారాలను సేకరించిన అక్కడి పోలీసులు, తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. కొండ చరియల పై నుంచి కిందపడి రాము చనిపోయినట్లు తెలిసింది. రాము ఎవరికీ చెప్పకుండా కులుమనాలి ఎందుకు వెళ్లాడు, ఎలా మరణించాడనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రి మందలించాడని బాలిక ఆత్మహత్య

నేరడిగొండ, జనవరి 11: ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం దంసా తండాకు చెందిన బర్దావల్ జోసిల(14) తండ్రి మందలించాడని బుధవారం ఆత్మహత్య చేసుకుంది. తండ్రి బర్దావల్ బాలు సింగ్ తన భార్య సుందరీ బాయి ఆరోగ్యం బాగా లేదని ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లాడు. కూతురు బర్దావల్ జోసిని పశువులను మేపడానికి వెళ్లాలని చెప్పాడు. అయితే కూతురు పశువులను మేపడానికి వెళ్లబోనని చెప్పడంతో తండ్రి మందలించాడు. దీంతో పశువులను మేపడానికి అడవికి వెళ్లి, మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది.

కేసీఆర్ నాటిన మొక్కను ధ్వంసం చేసిన కేసులో.. ఇద్దరు నిందితుల అరెస్టు

కరీంనగర్ క్రైం, జనవరి 11: సీఎం కేసీఆర్ నాటిన మొక్కను ధ్వంసం చేసిన కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. హరితహారం మూడో విడతలో భాగంగా కరీంనగర్ మానేరు జలాశయం కట్ట వద్ద ముఖ్యమంత్రి మొక్కను నాటారు. అయితే దీనిని గతంలో దుండగులు ధ్వంసం చేశారు. ఇందుకు కారకులైన కొండపల్లి రాజు ఆనంద్, మేడి రవీందర్‌లను అరెస్టు చేశామని కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ శివారులో ప్రేమజంటలను బెదిరించి డబ్బులు, బంగారం దోచుకుంటున్న కేసుల్లో పోలీసులు వీరిని అరెస్టు చేశారు. లోతుగా విచారించగా మద్యం మత్తులో సీఎం కేసీఆర్ నాటిన మొక్కను ధ్వంసం చేశామని ఒప్పుకున్నారు.

జీఎస్టీ కడితేనే 'చీరల' బకాయిలు

3.50 కోట్లు నిలిపివేత.. » సిరిసిల్ల వస్త్రోత్పత్తి దారుల ఆందోళన » అప్పులు పేరుకుపోతున్నాయని ఆవేదన » సర్కారు బట్ట ఉత్పత్తి ఆర్డర్లపై అనాసక్తి



గుట్టలుగా పేరుకుపోయిన బతుకమ్మ చీరలు

సిరిసిల్ల, జనవరి 11(ఆంధ్రజ్యోతి): సర్కారు అప్పగించిన బతుకమ్మ చీరల ఉత్పత్తి పనితో కొన్నాళ్లు చక్కగా ఉపాధి దొరికిందని ఊరట చెందిన సిరిసిల్ల వస్త్రోత్పత్తి దారులకు జీఎస్టీ రూపంలో అనుకోని సమస్య ఎదురవుతోంది. ప్రభుత్వానికి సరఫరా చేసిన బతుకమ్మ చీరలకు సంబంధించి రూ.3.50 కోట్ల బకాయిలు వారికి రావాల్సి ఉంది. ఇప్పటికే వస్త్రోత్పత్తి దారులకు చెల్లించాల్సి ఉన్న ఈ మొత్తాన్ని చేనేత జౌళిశాఖ నిలిపివేసింది. కారణం.. జీఎస్టీనే! ప్రభుత్వానికి 5శాతం జీఎస్టీ చెల్లించినట్టుగా పత్రాలు సమర్పిస్తేనే.. బకాయిలు చెల్లిస్తామని ఆ శాఖ మెలిక పెట్టింది. దీనిపై సిరిసిల్ల వస్త్రోత్పత్తిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. చీరల ఉత్పత్తి ఖర్చులు తడిసి మోపెడయ్యాయని, బకాయిలు రాకపోవడంతో కుప్పలుగా అప్పులు పేరుకుపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి బతుకమ్మ పండుగ కోసం మార్చి నుంచే చీరల తయారీకి సర్కారు నుంచి ఆర్డర్లు రానున్నా.. వారిలో ఆ తాలూకు ఉత్సాహం కనిపించడం లేదు. ప్రభుత్వం గత జూన్‌లో సిరిసిల్ల వస్త్రోత్పత్తి దారులకు బతుకమ్మ చీరల ఉత్పత్తి ఆర్డరును ఇచ్చింది. జూలైలో జీఎస్టీ అమల్లోకి వచ్చింది. అయినా సిరిసిల్ల వస్త్రోత్పత్తి దారులు జీఎస్టీ భారాన్ని భరించి నూలు కొనుగోలు చేసి బట్టను తయారుచేసి ప్రభుత్వానికి అందించారు. సెప్టెంబరులోనే బతుకమ్మ చీరలు అందించినా అందుకు సంబంధించిన బకాయిలు మాత్రం ఇంకా పూర్తి స్థాయిలో చెల్లింపులు కాకపోవడంతో అప్పుల్లో కూరుకు పోతున్నారు. కాగా ఇప్పటికే బతుకమ్మ చీరల ఉత్పత్తి కోసం నూలును జీఎస్టీ చెల్లించి కొనగోలు చేశామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీరలు కొనుగోలు చేస్తున్న ప్రభుత్వమే దీన్ని భరించాల్సి ఉండగా.. బతుకమ్మ చీరలపై జీఎస్టీ చెల్లించాలడం భావ్యం కాదని వారు అంటున్నారు. సూరత్ నుంచి కొనుగోలు చేసిన చీరలకు జీఎస్టీని ప్రభుత్వమే భరించిందని అంటున్నారు. దీంతో సర్కారు ఉత్పత్తులను తయారు చేయడానికి పారిశ్రామికులు ఆసక్తి ప్రదర్శించడం లేదు. సర్వశిక్షా అభియాన్ ద్వారా పాఠశాల విద్యార్థులకు రూ 44 కోట్ల విలువైన 10 కోట్ల మీటర్ల బట్ట ఉత్పత్తికి అవకాశం కల్పించినా 40 శాతం మంది వస్త్రోత్పత్తి దారులు ముందుకు రాకపోవడం గమనార్హం. ఐసీడీఎస్, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నుంచి ఆర్డర్లు వస్తున్నా జీఎస్టీ భారానికి భయపడి వెనుకంజ వేస్తున్నారు. అటు అప్పట్లో గడువునాటికి మగ్గాలపై దాదాపు 60 లక్షల మీటర్ల బతుకమ్మ చీర వస్త్రం మిగిలిపోయింది. ఉత్పత్తిదారుల ఆందోళన నేపథ్యంలో ఈ వస్త్రాన్ని తామే కొనుగోలు చేస్తామని సర్కారు ప్రకటించింది. అయితే ఇందులో 20లక్షల మీటర్లదాకా కొనుగోలు చేసింది. మిగతా 40 లక్షల మీటర్ల వస్త్రాన్ని నాలుగు నెలలు గడిచిపోయినా కొనుగోలు చేయకపోవడంతో మళ్లీ పరిశ్రమలో ఆందోళనకరమైన పరిస్థితులు నెలకొన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకున్న చేనేత జౌళిశాఖ చీరలను కొనుగోలు చేసినా ఆరునెలల తర్వాత చెల్లింపులు చేస్తామని ప్రకటించింది. బతుకమ్మ చీరలు బయట అమ్ముకునే పరిస్థితి లేకపోవడంతో నష్టాలను భరించైనా జౌళిశాఖకే ఇవ్వడానికి వారుముందుకు వస్తున్నారు. కాగా ఆరు నెలల వరకు డబ్బులు అడుగవద్దని రాయించుకుంటున్న పత్రాల వల్ల చీరలపై 5శాతం జీఎస్టీ, పెట్టుబడిపై వడ్డీ కలిపి దాదాపు రూ 3 కోట్ల వరకు నష్టపోతున్నామని ఆందోళన చెందుతున్నారు. తమకు జీఎస్టీ ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

తట్ట, చెమ్మస్‌కు కాలం చెల్లు

» 32 భూగర్భ గనులకుగాను మూడింటిలోనే కొనసాగుతున్న ఫిల్లింగ్

» 2019 నాటికి పూర్తిస్థాయిలో యాంత్రీకరణకు అవకాశం

» 'శ్రీరాంపూర్'లోనూ త్వరలో ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీ యంత్రాలు



భూగర్భ గనిలో తట్టా, చెమ్మస్‌తో పని చేస్తున్న కార్మికులు

మంచిర్యాల, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించి 128 సంవత్సరాలు పూర్తి అయి 129 సంవత్సరంలోకి అడుగుపెట్టింది. మొదట్లో కార్మికులు తట్ట, చెమ్మస్‌తో బొగ్గును వెలికి తీసేవారు. కోల్ ఫిల్లింగ్ ద్వారానే ఎక్కువ శాతం బొగ్గు ఉత్పత్తి ఆధారపడి ఉండేది. 1978 నుంచి యాంత్రీకరణ మొదలైంది. 1979లో ఎస్‌డీఎల్‌లు(సైడ్ డంప్ లోడర్), 1981లో ఎల్‌హెచ్‌డీ(లోడ్ హాల్ డంపర్)లు భూగర్భ గనుల్లోకి వచ్చాయి. అప్పటి నుంచి కార్మికుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. లక్ష మంది కార్మికులు ఉంటే అందులో 45 శాతం కోల్ ఫిల్లర్లే ఉండేవారు. ఇప్పుడు కోల్ ఫిల్లర్ల సంఖ్య 54 వేలకు కుదించబడింది. ఇదంతా యాంత్రీకరణ ఫలితం. ప్రస్తుతం సింగరేణిలోని 32 భూగర్భ గనుల్లో 4 నుంచి 5 వేల మంది కోల్ ఫిల్లర్లు పనిచేస్తున్నారు. చాలా మంది ఫిల్లర్లను జనరల్ మజ్దూర్లుగా హోదా పెంచి ఇతర పనులు చేయిస్తున్నారు. ప్రస్తుతం ఆరు జిల్లాల్లోని 11 ఏరియాల్లో కేవలం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ - 3, ఎస్ఆర్‌పీ - 1, ఐకే - 1ఏ గనుల్లోనే కోల్ ఫిల్లింగ్ కొనసాగుతోంది. దీనిని కూడా 2018 -19 ఆర్థిక సంవత్సరం నాటికి బంద్ చేసే అవకాశం ఉంది. ఒక్కో కార్మికుడు రెండు లేదా రెండున్నర టన్నులు ఉత్పత్తి చేస్తే ఎస్‌డీఎల్ ఒక్కటి 103 టన్నుల ఉత్పత్తి చేస్తుంది. అదే ఎల్‌హెచ్‌డీ 151 టన్నులు ఉత్పత్తి చేస్తుంది. 1989 తరువాత 2017 డిసెంబర్ నాటికి 26 భూగర్భ గనుల్లో మొత్తం 163 ఎస్‌డీఎల్‌లను తెచ్చారు. 12 గనుల్లో 36 ఎల్‌హెచ్‌డీలు ఉన్నాయి. ప్రస్తుతం హ్యాండ్ సెక్షన్ మైన్స్ ఉన్నకాడికి కూడా యాంత్రీకరణ చేసే ఆలోచనలో యాజమాన్యం ఉంది. 2019 జనవరి నాటికి తట్టా, చెమ్మస్‌కు మొత్తానికి కాలం చెల్లే పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం 70 శాతం ఉపరితలం ఓపెన్‌కాస్టు బొగ్గు బావులు ఉత్పత్తి చేస్తుండగా 30 శాతం ఉత్పత్తి భూగర్భ గనుల నుంచి ఉత్పత్తి జరుగుతోంది. రోజూ 2,10,000 టన్నుల ఉత్పత్తి జరుగుతుండగా ఇందులో కేవలం రోజుకు 574 టన్నులు హ్యాండ్ సెక్షన్‌ద్వారా ఉత్పత్తి అవుతోంది.

> బొగ్గు గనుల్లో కోల్ ఫిల్లర్లు లేనిదే పనులు జరిగేవి కావు. వారు సమ్మె చేస్తే.. సింగరేణి సైరన్ ఆగిపోయేది. ఇదంతా గతం. ఉత్పత్తి, ఉత్పాదకతలో భాగంగా ప్రభుత్వం యాంత్రీకరణను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా 2019 నాటికల్లా.. అన్ని బొగ్గు గనుల్లో కోల్ ఫిల్లర్స్ లేకుండా మొత్తం లోడ్ హాల్ డంపర్, సైడ్ డంప్ లోడర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. మొత్తం 32 భూగర్భ గనులకు గాను మూడింటిలో మాత్రమే కోల్ ఫిల్లింగ్ ద్వారానే బొగ్గు ఉత్పత్తి జరుగుతోంది. ఇందులో కూడా మరో ఏడాది లోపు యాంత్రీకరణ చేపట్టనున్నారు.

టీఆర్ఎస్ ఆస్ట్రియా నూతన కమిటీ

» అధ్యక్షుడిగా వివేక్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): టీఆర్ఎస్ ఆస్ట్రియా నూతన కమిటీ నియామకం అయింది. టీఆర్ఎస్-ఎన్నారై కో-ఆర్డినేటర్ మహేశ్ బిగా గురువారం ఈ కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా మేడిపల్లి వివేక్ రెడ్డి, గౌరవ చైర్మన్‌గా ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కంది వంశీ, యలగం సతీష్, కమ్యూనిటీ ఎఫైర్స్ చైర్మన్‌గా కురకాల రాజు, ప్రధాన కార్యదర్శులుగా అమరమం శ్రీకాంత్ రెడ్డి, దైవాల రవితేజ, నరేశ్, రాజిరెడ్డిలను నియమించారు.

పరీక్ష తేదీలను మార్చలేం: సీబీఎస్ఈ

» పాస్ మార్కులను తగ్గించిన సీఐఎస్‌సీఈ

న్యూఢిల్లీ, జనవరి 11: పన్నెండో తరగతి పరీక్ష తేదీల్లో మార్పు చేయలేమని సీబీఎస్ఈ ప్రకటించింది. బుధవారం సీబీఎస్ఈ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. కొన్ని పరీక్షలను గ్యాప్ లేకుండా నిర్వహించనున్నారు. దీంతో ప్రిపరేషన్ సమయం దొరకదని ఆందోళన చెందిన విద్యార్థులు పరీక్ష తేదీల్లో మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీబీఎస్ఈ.. నిర్ణయించిన తేదీల్లో పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేసింది. కాగా, పది, పన్నెండో తరగతి పాస్ మార్కులను తగ్గిస్తూ కౌన్సిల్ ఫర్ ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్స్ నిర్ణయం తీసుకుంది. 2018 నుంచి పాస్ మార్కులను 35శాతం నుంచి 33శాతానికి తగ్గిస్తూ ఐసీఎస్ఈ, 40శాతం నుంచి 35శాతానికి తగ్గిస్తున్నట్లు సీఐఎస్‌సీఈ సెక్రటరీ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జెర్రీ ఆర్థూన్ తెలిపారు.

ఓయూలో ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు సన్మానం



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న విద్యార్థి జేఏసీ నేతలు

ఉస్మానియా యూనివర్సిటీ/హైదరాబాద్, జనవరి 11: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్, సభ్యులుగా నియమితులైన బి.వి ద్యాసాగర్, సుంకపాక దేవయ్యలను ఓయూ విద్యార్థులు గురువారం ఆర్ట్స్ కాలేజీలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన విద్యార్థుల త్యాగాలు వృథా పోవన్నారు. తనకు అవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీలకు హెల్త్ కార్డులివ్వాలి

» స్త్రీ, శిశు సంక్షేమ, బీసీ సంక్షేమ కమిటీల సూచన

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): తమకు కూడా హెల్త్ కార్డులు ఇవ్వాలని అంగన్‌వాడీ సిబ్బంది కోరుతున్నారని, వాటిని అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు అసెంబ్లీ స్త్రీ, శిశు సంక్షేమ కమిటీ సూచించింది. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే బియ్యం, పప్పు, కోడిగుడ్లు, పాలతో పాటు ఇతరత్రా సరుకుల పంపిణీలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. డిగ్రీ ప్రాతిపదికన కాకుండా పదో తరగతితోనే పదోన్నతులు కల్పించే అంశాన్ని పరిశీలించాలని, అంగన్‌వాడీలకు సెలవులు ఇచ్చే విషయమై కాస్త వెసులుబాటు కల్పించాలని సూచించింది. కమిటీ చైర్‌పర్సన్ రేఖానాయక్ అధ్యక్షతన కమిటీ గురువారం అసెంబ్లీ కమిటీ హాలులో సమావేశమైంది. కమిటీ సభ్యులు, సంబంధిత శాఖాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కాగా, మేర, దర్జీ కులస్తుల వృత్తిని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు అసెంబ్లీ బీసీ సంక్షేమ కమిటీ సూచించింది. గురుకులాలు, కల్యాణ లక్ష్మి, ఓవర్సీస్ విద్యానిధి పథకాల అమలుపై కమిటీ గురువారం సమీక్ష నిర్వహించింది.

రైల్వే ఉద్యోగాల పేరిట టోకరా

» నిరుద్యోగుల నుంచి లక్షల్లో వసూలు

» మహారాష్ట్రలో ముఠా మూలాలు

» కుమ్రం భీం జిల్లాలో మధ్యవర్తులు

ఆసిఫాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగం పేరుతో నిరుద్యోగుల నుంచి ఓ ఘరానా ముఠా లక్షల్లో డబ్బులు గుంజి టోకరా వేసింది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈ ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. ఐదేళ్ల క్రితం మోసం చేసిన ముఠా ఇటీవల ప్రత్యక్షం కావడంతో మరోసారి ఈ విషయం చర్చనీయాంశమైంది. ముఠా నాయకుడు మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా బల్లార్షాకు చెందిన వ్యక్తి కాగా, వీరికి మధ్యవర్తిగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ డివిజన్‌లోని కౌటాలకు చెందిన ఓ వ్యక్తి కీలక పాత్ర పోషించినట్లు 'ఆంధ్రజ్యోతి' పరిశోధనలో తేలింది. 2010లో భోపాల్ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు టికెట్ కలెక్టర్ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ జారీ చేసి పరీక్ష నిర్వహించింది. అయితే ఫలితాలను చాలాకాలం పాటు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించలేదు. దాంతో రంగంలోకి దిగిన దళారులు నియామక బోర్డు సభ్యుల సహాయంతో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అమాయకులకు గాలం వేసింది. ఈ క్రమంలోనే 2012లో ఆ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఇద్దరు అభ్యర్థులతో పాటు మరో పది మందికి గాలం వేశారు. ఈ వ్యవహారంలో బల్లార్షాకు చెందిన విజయ్ అనే వ్యక్తి కీలకపాత్ర పోషించాడు. సదరు వ్యక్తి కౌటాలలో ఉంటున్న సమీప బంధువు ద్వారా ఒక్కో బాధితుడి నుంచి రూ. 3 లక్షల వరకు బేరం కుదుర్చుకున్నారు. ఉద్యోగాలకు ఎంపికైనట్లుగా నకిలీ పత్రాలను సృష్టించి త్వరలోనే నియామక పత్రాలు అందుతాయంటూ జిరాక్స్ ప్రతులను చూపి పక్కాగా నమ్మించారు. దీంతో బాధితులు నాలుగు దఫాలుగా సదరు దళారీ చెప్పిన బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. చామన్‌పల్లి స్వామి అనే నిరుద్యోగి కూడా రూ. 3 లక్షలు చెల్లించారు. ముఠా సభ్యులు డబ్బులు పంచుకొని ముఖం చాటేయడంతో ఆందోళన చెందిన అభ్యర్థులు ఐదేళ్లుగా దళారుల ఆచూకీ కోసం తిరుగుతున్నారు. ఇటీవల సదరు దళారీ బంధువు కౌటాలలో ఉన్నట్లు సమాచారం తెలియడంతో బాధితులు అక్కడి స్థానిక ప్రజా ప్రతినిధులను సంప్రదించి మధ్యవర్తిని పట్టుకున్నారు. అతడు ఆరు నెలలుగా తప్పించుకు తిరుగుతున్నాడు. బాధితుల మాటలను బట్టి మంచిర్యాల, కుమరం భీం జిల్లాలోనే పదుల సంఖ్యలో బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది.

పర్వతారోహణల్లో వైమానిక దళ ఘనత

ఏడు ఖండాల్లోని ప్రఖ్యాత శిఖరాల అధిరోహణ

న్యూఢిల్లీ, జనవరి 11: భారత వైమానిక దళానికి చెందిన ఓ బృందం అరుదైన ఘనత సాధించింది. 7 ఖండాల్లోని 7 ప్రధాన పర్వత శిఖరాలను అధిరోహించి, ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన ఏకైక రక్షణ విభాగంగా గుర్తింపుపొందింది. వైమానిక దళానికి చెందిన కెప్టెన్ ఆర్‌సీ త్రిపాఠీ నేతృత్వంలో నలుగురు అధికారుల బృందం తాజాగా డిసెంబరు నెలాఖరులో అంటార్కిటికా ఖండంలోని విన్సన్ పర్వతాన్ని అధిరోహించింది. ఈ బృందం గత రెండు దశాబ్దాల్లో ఎవరెస్టు(ఆసియా), కార్‌స్టెంజ్ పిరమిడ్(ఇండోనేషియా-ఆస్ట్రేలియా), ఎల్‌బ్రూస్(రష్యా-ఐరోపా), కిలిమంజారో(ఆఫ్రికా), అకాంకగువ(అర్జెంటీనా-దక్షిణ అమెరికా), మెక్‌కిన్లే/డేనియల్(అలస్కా-ఉత్తర అమెరికా) పర్వతాలను అధిరోహించింది. 'వేర్వేరు వాతావరణాలు.. సవాళ్లు.. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రత.. ఇలా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. వైమానిక దళంలోని అమరులకు అంకితమిస్తున్నాం' అని త్రిపాఠీ అన్నారు. ఈ బృందంలో ఎస్ఎస్ మాలిక్, రాజేశ్ మూఖీ, ఆర్డీ ఖాలే, పవన్ కుమార్ ఉన్నారు.



పర్వతారోహకులతో ఎయిర్ చీఫ్ బీఎస్ ధనోవ

నౌకాదళంలో 'సాహసాల' నారీశక్తి




తుఫానులోనూ కొనసాగుతున్న యాత్ర

న్యూఢిల్లీ, జనవరి 11: భారత నౌకాదళంలో తొలిసారి పూర్తి మహిళా సిబ్బందితో ప్రయాణిస్తున్న ఐఎన్ఎస్‌వీ తరిణి నౌకలో ధైర్యసాహసాలు ప్రదర్శితమవుతున్నాయి. మహాసముద్రాల్లో నౌకాయాన శిక్షణ పొందిన ఆరుగురు మహిళా అధికారులు ఈనౌకను ఫల్క్‌లాండ్ దీవులవైపు నడుపుతున్నారు. ఈ నెల 8న పసిఫిక్ మహాసముద్రంలో తుఫానులో ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ధైర్యంగా వీళ్ల నౌకను నడపుతున్న వీడియోను భారత నౌకాదళం విడుదల చేసింది. లెఫ్టినెంట్ కమాండర్ వర్టిక జోషి నేతృత్వంలో వీరి చారిత్రక యాత్ర గతేడాది సెప్టెంబరు 10న గోవా వద్ద ప్రారంభమైంది. ఇప్పటికి 7,800 నాటికల్ మైళ్లు దాటి న్యూజిలాండ్ వరకు నౌక చేరింది. ఏప్రిల్‌లో వెనక్కి వస్తారు.

అఫ్జల్ గురు కొడుకు చదువులో సూపర్!

గాలిబ్ గురుకి 12వ తరగతిలో 88% మార్కులు





శ్రీనగర్, జనవరి 11: పార్లమెంటుపై దాడి కేసులో నేరస్థుడైన అఫ్జల్ గురు తనయుడు గాలిబ్ గురు చదువులో అసాధారణ ప్రతిభ చూపాడు. కశ్మీర్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ నిర్వహించిన 12వ తరగతి పరీక్షల్లో 88% మార్కులు తెచ్చుకొని సత్తా చాటాడు. గురువారం విడుదల చేసిన ఫలితాల్లో గాలిబ్ గురుకి 441 మార్కులొచ్చాయి. 2001లో పార్లమెంటుపై దాడి కేసులో నేరం నిరూపితం కావడంతో అఫ్జల్ గురుకి 2013లో మరణశిక్ష పడింది. తండ్రి నేర చరితుడైనా చదువులో రాణిస్తున్న 17 ఏళ్ల గాలిబ్ గురుపై సామాజిక మాధ్యమాల్లో ప్రశంసల జల్లు కురుస్తోంది.

సుప్రీం కోర్టురూంలో బాధితుల ఆందోళన

బెంచ్ నుంచి వైదొలగిన జస్టిస్ చలమేశ్వర్

న్యూఢిల్లీ, జనవరి 11: సుప్రీంకోర్టులో గురువారం నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. కేసు విచారణ సమయంలో కోర్టురూంలోకి ప్రవేశించిన బాధిత మహిళలు ఆందోళన చేయడంతో కోర్టు కార్యకలాపాలను అరగంట నిలిపివేశారు. అనంతరం ఈ కేసు విచారిస్తున్న బెంచ్ నుంచి తప్పుకుంటున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్ ప్రకటించారు. ఢిల్లీలోని రోహిణి సెక్టార్‌కు చెందిన మోడ్రన్ కో-ఆపరేటివ్ గ్రూప్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ చలమేశ్వర్, జస్టిస్ సంజయ్ కిషన్ కాల్ ధర్మాసనం సొసైటీ వాళ్లను వారం రోజుల్లో ఖాళీ చేయించాలని ఆదేశించింది. ఇంతలో బాధిత మహిళలు పెద్దగా ఏడ్చుకుంటూ కోర్టురూంలోకి వచ్చారు. ఉన్నపళంగా ఖాళీ చేయిస్తే ఎక్కడికి వెళ్లాలని అరుస్తూ ఆందోళన చేశారు.

ఉగ్రవాదంపై చర్చలు సాగాల్సిందే: కేంద్రం

పాక్ ఎన్ఎస్ఏతో దోవల్ భేటీ ధ్రువీకరణ

న్యూఢిల్లీ, జనవరి 11: జాతీయ భద్రతా సలహాదారు(ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్... పాక్ జాతీయ భద్రతా సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ నసీర్ ఖాన్ జాంగ్వా(రిటైర్డ్)తో సమావేశమయ్యారు. దాదాపు 3వారాల క్రితం థాయ్‌లాండ్‌లో వీరు భేటీ అయినట్లు విదేశాంగ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ గురువారం ధ్రువీకరించారు. ఇరుదేశాల ఎన్ఎస్ఏలు రహస్యంగా సమావేశమైనట్లు గతంలో వార్తలొచ్చిన నేపథ్యంలో రవీశ్ ఈ సమావేశాన్ని నిర్ధారించారు. ఇరు దేశాల మధ్య 'ఆపరేషన్స్' స్థాయిలో చర్చలకు యంత్రాంగం ఉంది. సరిహద్దు భద్రతా దళం(బీఎస్ఎఫ్) లేదా డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేషన్స్(డీజీఎంవో), జాతీయ భద్రతా సలహాదారుల చర్చలు ఇందులో భాగం. ఈ నేపథ్యంలోనే ఎన్ఎస్ఏల సమావేశం జరిగిందని విదేశాంగ శాఖ తెలిపింది.

ఎన్ఎస్‌జీ డీజీగా సుదీప్ లక్టాకియా?

హైదరాబాద్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): నేషనల్ సెక్యూరిటీ గార్డ్(ఎన్ఎస్‌జీ) డీజీగా తెలంగాణ రాష్ట్ర కేడర్ ఐపీఎస్ అధికారి సుదీప్ లక్టాకియా బాధ్యతలు చేపట్టనున్నారు. 1984 బ్యాచ్‌కు చెందిన ఆయన సీఆర్‌పీఎఫ్ డీజీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎన్ఎస్‌జీ డీజీ సుధీర్ ప్రతాప్ సింగ్ పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో సుదీప్ లక్టాకియాను ఎంపిక చేసినట్టు తెలిసింది. గతంలో ఎన్ఎస్‌జీ ఐజీగా బాధ్యతలు నిర్వహించిన సుదీప్ లక్టాకియా తెలంగాణ పోలీస్ శాఖలో అదనపు డీజీపీ(శాంతి, భద్రతలు)గా పనిచేశారు.

ఫడణవీస్‌కు మరోసారి తప్పిన ముప్పు!

ముంబై, జనవరి 11: మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు మరోసారి భారీ హెలికాప్టర్ ప్రమాదం నుంచి బయటపడ్డారు! పైలట్ సమయస్ఫూర్తితో పెనుముప్పు తప్పింది. గురువారం ముంబైలోని మీరా రోడ్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఫడణవీస్‌లు హెలికాప్టర్‌లో బయల్దేరారు. పాఠశాలఆవరణలో హెలికాప్టర్ కిందకు దిగుతుండగా అక్కడో తీగ కట్టి ఉండటాన్ని పైలట్ గుర్తించాడు. వెంటనే హెలికాప్టర్‌ను పక్కనే ఉన్న సురక్షిత ప్రాంతంలో దించాడు. ఒక్క ఏడాదిలో ఫడణవీస్ హెలికాప్టర్ ప్రమాదాల నుంచి తప్పించుకోవడం ఇది మూడోసారి.

తక్షణ తలాక్‌పై ఆర్డినెన్స్.. ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, జనవరి 11: తక్షణతలాక్‌ను నేరంగా పేర్కొంటూ రూపొందించిన బిల్లుకు రాజ్యసభ ఆమోదం పొందడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ రూపంలోనైనా చట్టం చేయాలని భావిస్తోంది. ఆర్డినెన్స్ ద్వారా అయితే పార్లమెంటు ఉభయసభల్లో చర్చలేకుండానే చట్టం చేసేయొచ్చు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఈబిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. రాజ్యసభలో ప్రతిపక్షాలతోపాటు, ఎన్డీయే మిత్రపక్షమైన టీడీపీ కూడా వ్యతిరేకించింది. బిల్లును పార్లమెంటరీ కమిటీ సమీక్షకు పంపాలన్న విపక్షాల డిమాండ్‌ను ప్రభుత్వం తిరస్కరించింది.

మృతదేహాన్ని బస్సునుంచి తోసేసిన కండక్టర్

చెన్నై, జనవరి 11: ఆ బస్ కండక్టర్‌ది ఎంత దాష్టీకం? కదులుతున్న బస్సులో ఓ వ్యక్తి హఠాత్తుగా ప్రాణాలు విడిచాడు. విషయం తెలిసిన కండక్టర్ బస్సును ఆపించి మృతదేహాన్ని బస్సులోంచి కిందకుతోసేశాడు. తోడుగా ఉన్న వ్యక్తిపై కేకలేస్తూ అతడినీ గెంటేశాడు!మృతదేహంతో మధ్యలో దింపేస్తే తానెక్కడికి వెళ్లేదని రాధాకృష్ణన్ ప్రాధేయపడ్డా కండక్టర్ కనికరించలేదు. తమిళనాడులో చోటుచేసుకుందీ దారుణం. కూలీలైన రాధాకృష్ణన్(43), వీరన్(54) స్నేహితులు. బెంగళూరులో నుంచి తిరుకోవిలూర్‌కు వెళ్లేందుకు బస్సెక్కారు. కొద్దిదూరం వెళ్లేసరికి వీరన్ సీట్లో కూర్చున్న చోటే ప్రాణాలు విడిచాడు.

ఐఆర్‌సీటీసీ సర్వీసు చార్జీ తగ్గింపు


న్యూఢిల్లీ, జనవరి 11:ఐఆర్‌సీటీసీ ద్వారా టూర్ ప్యాకేజీలు బుక్ చేసుకునే ప్రయాణికులకు శుభవార్త. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునేవారికి సర్వీసు చార్జీ 10% తగ్గించాలని రైల్వే బోర్డు ఛైర్‌పర్సన్ అశ్వని లోహానీ ఐఆర్‌సీటీసీని ఆదేశించారు. దేశవ్యాప్తంగా టూర్‌ప్యాకేజీలను ఐఆర్‌సీటీసీ ఆఫర్ చేస్తోంది. ప్యాకేజీలో రైలు టికెట్లు, క్షేత్ర సందర్శన చార్జీలుంటాయి.

లాలూతో పొత్తు పెట్టుకోం: ఏచూరి

ధన్‌బాద్, జనవరి 11: అవినీతికి పాల్పడి జైలు శిక్ష అనుభవిస్తున్న లాలూ ప్రసాద్ పార్టీ ఆర్జేడీతో పొత్తు పెట్టుకొనే ప్రసక్తే లేదని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో తాము మతతత్వ, అవినీతి పార్టీలతో పొత్తు పెట్టుకోబోమన్నారు. దేశంలో బీజేపీయేతర ప్రభుత్వాల ఏర్పాటుకు అవసరమైతే బయటి నుంచి మద్దతిస్తామన్నారు.

కణజాల వృద్ధికి 'మెడికల్ రోబో'

బోస్టన్, జనవరి 11: అవయవాలు కణజాలాన్ని వృద్ధి చేసుకునేలా ఉత్తేజపరిచే ఇంప్లాంటబుల్ మెడికల్ రోబోను అమెరికాలోని బోస్టన్ చిల్డ్రన్స్ హాస్పిటల్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఎలాంటి దుష్ఫలితాలు లేని ఈ రోబోటిక్ టెక్నాలజీతో కణజాల వృద్ధి ఆగిపోయిన ఓ జంతువు అన్నవాహికను పరిశీలించి, దాని కణాలు 75 శాతం వృద్ధి చెందేలా చేశారు. 8-9 రోజుల మధ్య రోజుకు 2.5 మిల్లీమీటర్ల మేర కణాలు పెరిగేలా ఈ రోబో అవయవాన్ని ఉత్తేజపరిచిందని పరిశోధకులు వెల్లడించారు.



ప్రతిభ ఆధారంగా వీసా

ట్రంప్ సర్కార్ కొత్త బిల్లు.. 45% పెరగనున్న గ్రీన్‌కార్డులు

లక్షల మంది భారతీయులకు లబ్ధి

వాషింగ్టన్, జనవరి 11: హెచ్1బీ వీసాలపై కొనసాగుతూ గ్రీన్‌కార్డు కోసం ఏళ్ళ తరబడి ఎదురుచూస్తున్న భారతీయ టెకీలకు, ఇతర ఇండియన్ ఉద్యోగులకూ డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఓ తీపి కబురు అందించనుంది. ప్రతిభ ఆధారిత వలస విధానానికి సంబంధించిన ఓ కీలక బిల్లును ట్రంప్ సర్కార్ అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టింది. 'సెక్యూరింగ్ అమెరికాస్ ఫ్యూచర్ యాక్ట్' పేరుతో ఉన్న ఈ బిల్లు కాంగ్రెస్ ఆమోదం పొంది, చట్టరూపం దాలిస్తే అమెరికాలో ఉంటున్న లక్షలాది మంది భారత ఐటీ నిపుణులకు లబ్ధి చేకూరనుంది. హెచ్1బీ వీసాలపై అమెరికాకు వచ్చిన సుమారు 10లక్షల మంది భారతీయులు గ్రీన్‌కార్డు కోసం వేచి చూస్తున్నారు. కొత్త చట్టం అమల్లోకి వస్తే వీరందరికీ దశలవారీగా గ్రీన్‌కార్డులు లభించే అవకాశం ఉంది. అయితే కొత్తగా ఇష్టానుసారం ఐటీ సంస్థలు -భారత్ నుంచి ఉద్యోగులను అమెరికా పంపేయడం కుదరదు.. ప్రతిభ ఆధారంగా ప్రవేశం కాబట్టి- పంపే ఉద్యోగి మంచి నిపుణుడని సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుంది.. అందుకు తగిన డాక్యుమెంట్లు సమర్పించాలి. కొత్త చట్టం అమల్లోకి వస్తే ప్రస్తుతం అమల్లో ఉన్న బహుళ వీసా విధానాలు రద్దవుతాయి. ఏటా జారీ చేసే గ్రీన్‌కార్డులు 45 శాతం పెరుగుతాయి. అదే సమయంలో అమెరికాకు వచ్చే వారి సంఖ్యను గణనీయంగా కట్టడి చేయవచ్చు. ప్రస్తుతం ఏడాదికి సగటున 10,50,000 మంది వలసదారులు అమెరికాకు వస్తున్నారు. భవిష్యత్తులో ఈ సంఖ్య 2,60,000కు తగ్గిపోతుంది. అదే సమయంలో ప్రస్తుతం ఏడాదికి 1,20,000 గ్రీన్‌కార్డులు జారీ చేస్తుండగా బిల్లు చట్టరూపం దాలిస్తే ఈ సంఖ్య 1,75,000కి చేరనుంది.



కొంచెం ఇష్టం.. కొంచెం కష్టం!

ప్రతిభ ఆధారిత వలస విధానం బిల్లు భారతీయుల అమెరికా కలను సాకారం చేయనున్నప్పటికీ -అదే సమయంలో కొత్త చట్టంతో చైన్ మైగ్రేషన్ విధానం రద్దు కానుంది. దీంతో ప్రస్తుతం అమెరికాలో ఉంటూ తమ ఇతర కుటుంబ సభ్యులను అమెరికాకు తెచ్చుకోవాలన్న ఆలోచనలో ఉన్న భారతీయులకు ఇది చేదు వార్తే. కొత్త చట్టం అమలైతే.. భార్య, మైనర్ పిల్లలు మినహా మిగిలిన వారిని అమెరికాకు తీసుకువెళ్లడం కష్టమే. తల్లిదండ్రులను మాత్రం- పునరుద్ధరణకు వీలైన తాత్కాలిక వీసాను మంజూరు చేస్తారు. కొత్త చట్టంతో ప్రతిభావంతులైన భారతీయులు, చైనీయులు ఎక్కువ లబ్ధి పొందుతారని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్‌లో అమెరికా రాయబారి కెనెత్ జెస్టర్ కూడా ఇమిగ్రేషన్ అంశాలపై భారతీయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. "ప్రపంచంలో ప్రతి ఏడాది ఎక్కువ మంది ఇమిగ్రేంట్స్‌ను చట్టపరంగా అంగీకరించే దేశం అమెరికా. మా దేశంలో నివసించే విదేశీయులే మా బలం. వారే మా ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తులు. ప్రస్తుత టెక్నాలజీ కంపెనీల్లో మూడోవంతు భారతీయులే నిర్వహిస్తున్నారు. ప్రతిభ ఉన్నవారికి చోటు ఉంటుంది. ఈ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాదు.." అని ఆయన -రాయబారిగా నియమితులయ్యాక- న్యూఢిల్లీలో తొలిసారిగా చేసిన విధాన ప్రసంగంలో భరోసా ఇచ్చారు.



చైనా మార్కెట్ భారత్‌కు షిఫ్ట్ కావాలి

అమెరికా రాయబారి కీలక సూచన

న్యూఢిల్లీ, జనవరి 11: చైనా నష్టం భారత్‌కు లాభం కాగలదు... భారత్‌లో అమెరికా రాయబారి కెనెత్ జస్టర్ పదవి చేపట్టాక తొలిసారిగా చేసిన విధానపరమైన ప్రసంగంలో కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. "చైనాలో అమెరికన్ కంపెనీలు కొన్ని ఇబ్బందులనెదుర్కొంటున్నాయి. తమ వ్యాపార కార్యకలాపాలను కుదించుకొని మళ్ళిపోతున్నాయి. ఇది భారత్‌కు లాభదాయకంగా మారాలి. భారత్ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి. ఆ కంపెనీలను తమ దేశంలోకి రప్పించుకొంటే అమెరికాకు భారత్ ఓ పెద్ద బిజినెస్ హబ్ కాగలదు" అన్నారాయన. అమెరికా ఫస్ట్ - మేకిన్ ఇండియా- ఈ రెండు విధానాలు ఒక దానితో ఒకటి విభేదించవని.. వీటి వల్ల రెండు దేశాల మధ్య వాణిజ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో చేయాల్సినంత చేయకపోవడం వల్ల, ఉగ్ర శిబిరాలను నాశనం చేయకపోవడం వల్ల తాము పాకిస్థాన్‌కు 2 బిలియన్ డాలర్ల సాయం నిలిపేశామని ఆయన వివరించారు. వచ్చే ఏడాది భారత్, అమెరికాలు రక్షణ రంగంలో కీలక ఒప్పందాలు కుదుర్చుకుంటాయని వెల్లడించారు జస్టర్. అణు సరఫరాదారుల బృందంలోకి భారత్‌ను సభ్యురాలిగా చేర్చుకోవటానికి తాము ప్రయత్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఫిబ్రవరి 23న రఘుకు మరణశిక్ష!

(మొదటిపేజీ తరువాయి)

అనుభవిస్తున్న రఘునందన్‌కు ఫిబ్రవరి 23న మరణ శిక్ష అమలు చేయాలని స్థానిక అధికారులు నిర్ణయించారు. మరణశిక్ష అమలైతే అమెరికాలో మరణశిక్షకు గురైన తొలి ఇండో అమెరికన్‌గా రఘునంద్ రికార్డులకు ఎక్కుతారు. అయితే రఘునందన్ మరణశిక్ష వాయిదా పడే అవకాశం ఉంది. 2015 నుంచి పెన్సిల్వేనియాలో మరణశిక్షపై నిషేధం అమలవుతోంది. గత 20 ఏళ్లుగా ఇక్కడ ఒక్క మరణ శిక్ష కూడా అమలు కాలేదు. పెన్సిల్వేనియా గవర్నర్ మరణశిక్షపై ఉన్న నిషేధాన్ని సడలిస్తే తప్ప రఘునందన్‌కు శిక్షను అమలు చేయలేరు. శాన్వి తల్లిదండ్రులది గుంటూరు కాగా రఘునందన్ విశాఖపట్నంవాసి.

జూదానికి బానిసై..

విశాఖకు చెందిన రఘునందన్ అమెరికాలోని పెన్సిల్వేనియాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేసేవాడు. శాన్వి తల్లిదండ్రులు వెన్నా వెంకట్, చెంచులత ఉండే అపార్ట్‌మెంటులోనే నివాసం ఉండే ఇతను ఆ కుటుంబంతో సన్నిహితంగా మెలిగేవాడు. గాంబ్లింగ్‌కు బానిస అయిన రఘునందన్ అందులో పెద్ద ఎత్తున నగదు పోగొట్టుకుని అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చేందుకు తప్పుదారి పట్టాడు. శాన్వి తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగస్తులు కావడంతో వారి వద్ద పెద్ద మొత్తంలో డబ్బు ఉంటుందని భావించిన రఘునందన్ శాన్విని కిడ్నాప్ చేసి డబ్బులు సంపాదించాలని భావించాడు. 2012 అక్టోబరులో శాన్విని కిడ్నాప్ చేశాడు. ఈ క్రమంలో శాన్వి అమ్మమ్మ వెన్నా సత్యవతిని హత్య చేశాడు. శాన్వి ఇంటి వద్ద ఓ లేఖను వదిలి వెళ్లాడు. అందులో తనకు 50వేల డాలర్లు ఇవ్వకుంటే శాన్విని చంపేస్తానని పేర్కొన్నాడు. చిన్నారిని కిడ్నాప్ చేసిన రఘు ఏమీ తెలియనట్లు శాన్వి తల్లిదండ్రులతో కలిసి పాపను వెతికాడు. రఘు వదిలి వెళ్లిన లేఖలో శాన్విని ముద్దు పేరుతోను, శాన్వి తల్లిని లత అని, తండ్రిని శివ అని సంబోధించడంతో చిన్నారి తల్లిదండ్రులు తమ కుటుంబానికి సన్నిహితులే పాపను కిడ్నాప్ చేశారన్న నిర్ధారణకు వచ్చారు. పోలీసులకూ ఇదే విషయాన్ని తెలిపారు. శాన్వి కుటుంబానికి సన్నిహితంగా ఉండే వారిని విచారించిన పోలీసులు చివరికి రఘునందనే పాపను కిడ్నాప్ చేశాడని తేల్చారు. అతని అపార్ట్‌మెంటులో ఓ సూట్‌కేసులో చిన్నారి శాన్వి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రఘుపై కిడ్నాప్, హత్య, దొంగతనం వంటి 13 నేరాలను పోలీసులు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన అమెరికన్ కోర్టు రఘునందన్‌కు 2014లో మరణశిక్ష విధించింది.

రఘునందన్ విశాఖపట్నం వాసి. అతని తండ్రి పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేసేవారు. మావోయిస్టుల దాడిలో ఆయన మృతి చెందారు. చదువులో మంచి ప్రతిభ కనబరిచే రఘు ఇంజనీరింగ్ పూర్తి చేసిన

విశాఖ నుంచి అమెరికాకు

అనంతరం తల్లిని విశాఖలో వదిలి 2007లో అమెరికా వెళ్లాడు. శాన్విని హత్య చేయడానికి కొన్ని నెలల ముందే రఘుకి కోమలితో వివాహమైంది. రఘు హంతకుడిగా జైలుకు వెళ్లే నాటికి కోమలి గర్భవతి. శాన్విని హత్య చేయడానికి కొన్ని గంట ముందు అమెరికాలో ఉంటున్న తన చిన్ననాటి స్నేహితుడైన చందు తుమ్మలకు రఘు ఫోన్ చేశా డు. తన భార్య గర్భవతి అని, ఆమెకు సాయంగా ఉండేందుకు తన అత్తమామలను అమెరికా తీసుకురావాలనుకుంటున్నానని, వెయ్యి డాలర్లు అప్పుగా ఇవ్వాలని కోరాడు. ఆ మొత్తాన్ని చందు రఘుకు ఆన్‌లైన్‌లో బదిలీ చేశారు. ఇది జరిగిన మరుసటి రోజే రఘు.. శాన్విని కిడ్నాప్ చేశాడు. గాంబ్లింగ్‌కు బానిసైన రఘు అమెరికాలోని పలు కేసినోల్లో సుమారు 70వేల డాలర్లు పోగొట్టుకున్నాడు. ఇదంతా క్రెడిట్ కార్డుల ద్వారాను.. స్నేహితుల నుంచి అప్పుగా తీసుకున్నదే. అప్పుల ఒత్తిడి ఎక్కువై రఘు కిడ్నాప్ డ్రామాకు తెరదీసి హంతకుడిగా మారాడు.



శాన్వితో సత్యవతి, రఘునందన్

ఎప్పుడు ఏం జరిగింది..

- 2012 అక్టోబరు 22.. పెన్సిల్వేనియాలోని అప్పర్ మెరియన్ టౌన్‌షిప్‌లోని అపార్ట్‌మెంట్ నుంచి శాన్విని రఘు కిడ్నాప్ చేశాడు. ఈ క్రమంలో శాన్వి అమ్మమ్మ సత్యవతిని హత్య చేశాడు.
- 2012 అక్టోబరు 28.. పోలీసుల విచారణలో రఘునందనే శాన్విని కిడ్నాప్ చేసినట్లు తేలింది. రఘు అపార్ట్‌మెంటులోని ఓ సూట్‌కేసులో శాన్వి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
- 2014 నవంబరు 20.. మాంట్‌గోమరీ కౌంటీ కోర్టు రఘుకు మరణ శిక్ష విధించింది.
- 2018 జనవరి 11.. రఘునందన్ మరణశిక్ష తేదీని పెన్సిల్వేనియా జైలు అధికారులు ఖరారు చేశారు.

దేవుడా! గెలిపించు

2019లో విజయానికై బీజేపీ మహాయజ్ఞం ?

మోదీ ఓకే అంటే మార్చి 18 నుంచి వారం పాటు...

న్యూఢిల్లీ, జనవరి 11: వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలలో మళ్ళీ జయభేరి మోగించాలని బీజేపీ తహతహలాడుతోంది.. ఇందుకు పకడ్బందీ ప్రణాళికలు ఇప్పటి నుంచే రచిస్తోంది. కేవలం కేడర్ మీద, సొంత వ్యూహాల మీదే ఆధారపడకుండా భగవత్కృప కోసం కూడా పరితపిస్తోంది. ఇందుకోసం ఓ మహాయజ్ఞాన్ని తలపెట్టింది. ప్రధాని మోదీ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడమే తరువాయి. ఢిల్లీలోని ఎర్రకోట మైదానంలో మార్చి 18 నుంచి 25 దాకా వారం పాటు జరిపే ఈ యజ్ఞానికి పేరు మాత్రం "రాష్ట్ర రక్షాయజ్ఞం". ఎక్కడా రాజకీయ రంగు రాకుండా దేశరక్షణే ధ్యేయంగా భగవంతుణ్ణి ప్రార్థిస్తామని బీజేపీ నేతలు చెబుతున్నా ఇందులోని రాజకీయ రెపరెపలు అర్థంకాక పోవు. బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా, అన్ని బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, మంత్రులు, కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు దీనికి హాజరై ప్రార్థనలు జరుపుతారు. రాష్ట్రపతి కోవింద్‌ను, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని దీనికి ఆహ్వానించే అవకాశం ఉంది. తొలిరోజున తొలి ఆహుతి మోదీయే ఇస్తారు. యజ్ఞానికి ఎర్రకోటనే ఎంచుకోడానికీ ఓ వ్యూహం ఉంది. భారత్‌లో గెలిచే పార్టీ నేతే ఎర్రకోట బురుజుల నుంచి స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ పతాకాన్ని ఎగరేస్తాడు. అంటే ఇది విజయానికి ప్రతీక. ప్రధాని మోదీ ఇక్కణ్నుంచి పతాకాన్ని ఆవిష్కరించడం ఐదోసారి అవుతుంది. మళ్ళీ విజయం తమదేనని సంకేతప్రాయంగా చెప్పడానికి ఈ వేదికను ఎంచుకున్నారు. రోజూ 50వేల మంది యజ్ఞానికి హాజరవుతారని, 20వేల మంది కూర్చునేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి.



బీజేపీ నేతలకు మోదీ విందు

బీజేపీ నేతలకు ప్రధాని మోదీ ఢిల్లీలోని తన నివాసంలో గురువారం రాత్రి విందు ఇచ్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాతో పాటు పలు రాష్ట్రాల సీనియర్ బీజేపీ నాయకులు ఈ విందులో పాల్గొన్నారు. 2019 సాధారణ ఎన్నికలతో పాటు ఈ లోపు జరిగే పలు రాష్ట్రాల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న చివరి పూర్తిస్థాయి బడ్జెట్‌కు ముందు ఇలా బీజేపీ నేత లు సమావేశం అవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

సంక్రాంతికి

దహీ-చురా పంపిస్తాలెండి

లాలూ విజ్ఞప్తిపై సీబీఐ న్యాయమూర్తి

రాంచీ, జనవరి 11: దాణా కుంభకోణం కేసులో శిక్ష అనుభవిస్తున్న లాలూ ప్రసాద్ యాదవ్‌కు మరోసారి చుక్కెదురైంది. వారంలో ముగ్గురు కంటే ఎక్కువమంది సందర్శకులను అనుమతించాలని బుధవారం ఆయన చేసిన విజ్ఞప్తిని సీబీఐ కోర్టు తిరస్కరించింది. బిర్సా ముందా జైల్లో తనను కలిసేందుకు వారానికి ముగ్గురిని మాత్రమే అనుమతిస్తున్నారని, ఎక్కువ మంది సందర్శకులను అనుమతించాలని సీబీఐ న్యాయమూర్తి జస్టిస్ శివ్‌పాల్ సింగ్‌ని లాలూ కోరారు. ప్రతి మకర సంక్రాంతికి దహీ-చురాతో పండుగను ఆనందంగా జరుపుకుంటామని, జైల్లో ఉంటే అది సాధ్యం కాదని విన్నవించారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి.. వారానికి ముగ్గుర్ని మించి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. కాకపోతే జైల్లోనే లాలూకి దహీ-చురా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అందుకు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా, లాలూ కోసం ఆయన సహాయకులు మదన్, లక్ష్మణ్‌లు తప్పుడు కేసులతో బిర్సా ముందా జైలుకు వెళ్లారని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, వారిని విడుదల చేశామని జైలు సూపరింటెండెంట్ అశోక్ చౌదరి స్పష్టం చేశారు. కానీ జైలు నుంచి వెళ్లిన వారు ఇప్పుడు ఆచూకీ లేకుండా వెళ్లారు.



ఆదాబ్.. వార్తలు చదువుతున్నది అమ్మ

అత్యాచార ఘటనపై పాక్ టీవీ యాంకర్ సంచలనం

న్యూఢిల్లీ, జనవరి 11: సమయం రాత్రి 9 గంటలు. ఎప్పటిలాగే పాకిస్థాన్ ప్రేక్షకులు టీవీల ముందు కూర్చున్నారు. ప్రైమ్‌టైమ్ న్యూస్ బులిటెన్ మొదలవుతోంది. హెడ్‌లైన్స్ పడ్డాయి. కెమెరా యాంకర్‌వైపు జూమ్ అయింది. కానీ తెరపై వార్తలు చదువుతూ తల్లీ బిడ్డా ప్రత్యక్షమయ్యారు. వార్తలకు బదులు యాంకర్ మనసులోంచి వచ్చిన మాటల తూటాలు ప్రతిఒక్కరినీ కదిలించాయి. పాక్‌లో ఇటీవల ఏడేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనను ప్రస్తావిస్తూ ఆమె మాట్లాడిన తీరు అందరినీ ఆలోచింపజేసింది. ఆమే పాక్‌లోని సమా ఛానెల్‌లో పనిచేస్తున్న ప్రముఖ యాంకర్ కిరణ్ నాజ్. 'ఈరోజు నేను కిరణ్ నాజ్‌ని కాదు. నేను ఓ తల్లిని. అందుకే నా కుమార్తెతో నేను ఇక్కడ ఉన్నాను' అంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఈ రోజు కసూర్ పట్టణంలో ఉన్న చిన్నారి శవపేటిక కింద పాకిస్థాన్ మొత్తం నలిగిపోతోంది. ఈరోజు చిన్నారి అంత్యక్రియలు కాదు. మానవత్వానికే అంత్యక్రియలు అంటూ గద్గదస్వరంతో ఆమె పలికిన మాటలు ప్రతిఒక్కరి హృదయాన్ని కదిలించాయి.



పీఎస్ఎల్‌వీ సీ-40 ప్రయోగం నేడే

శ్రీహరికోట (సూళ్లూరుపేట), తిరుమల, జనవరి 11 : దేశీయ ధ్రువ ఉపగ్రహ వాహక నౌక (పీఎస్ఎల్‌వీ-సీ40) మరో రోదసి యానానికి సమయం ఆసన్నమైంది. ఈసారి 31 ఉపగ్రహాలతో శుక్రవారం అంతరిక్షంలోకి దూసుకెళ్లేందుకు శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రంలోని ప్రథమ ప్రయోగ వేదికపై సిద్ధమైంది. ఈ ప్రయోగం ద్వారా స్వదేశీ వందో ఉపగ్రహాన్ని ఇస్రో అధికారులు కక్ష్యలోకి ప్రవేశపెడుతున్నారు. పీఎస్ఎల్‌వీ-సీ40 రాకెట్ పరుగుకు గురువారం ఉదయం 5.29 నిమిషాలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ 28 గంటలపాటు కొనసాగనుంది. ఇందులో భాగంగా రాకెట్‌లోని నాల్గో దశ మోటారులో 2.5 టన్నుల ద్రవ ఇంధనం నింపే కార్యక్రమాన్ని పూర్తి చేశారు. రెండోదశ మోటారులో 42 టన్నుల ద్రవ ఇంధనం నింపే ప్రక్రియ సాయంత్రం చేపట్టారు. ప్రయోగానికి గంటముందు రాకెట్‌ను సూపర్ కంప్యూటర్ ఆధీనంలోకి తీసుకెళ్తారు. దీంతో కౌంట్‌డౌన్ జీరోకు చేరుకున్న వెంటనే పీఎస్ఎల్‌వీ-సీ40 మూడు స్వదేశీ, 28 విదేశీ నానో ఉపగ్రహాలతో రోదసిలోకి దూసుకెళ్తుంది. ఇస్రో ఛైర్మన్ ఏఎస్ కిరణ్‌కుమార్ గురువారం షార్‌కు చేరుకున్నారు. కాగా, పీఎస్ఎల్‌వీ-సీ40 ప్రయోగం విజయవంతం కావాలని గురువారం ఇస్రో అధికారులు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని కోరుకున్నారు. రాకెట్ నమూనాను శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్
హైదరాబాద్ X ఢిల్లీ
తొలి సెమీఫైనల్
రా. 7.00 నుంచి

ప్రొ రెజ్లింగ్ లీగ్
హర్యానా X ఢిల్లీ
(రా. 7 నుంచి)

సయ్యద్ ముస్తాక్ అలీ టీ-20 ట్రోఫీ
కేరళ X గోవా
(ఉదయం 9 నుంచి)
ఆంధ్రప్రదేశ్ X హైదరాబాద్
(మధ్యాహ్నం 1 నుంచి)

చేనేత దుస్తుల్లో మారిన్



హైదరాబాద్, (ఆంధ్రజ్యోతి): తెలంగాణ చేనేత కార్మికుల ప్రతిభకు ఒలింపిక్ చాంపియన్ కరోలినా మారిన్ ఫిదా అయింది. చేనేత దుస్తులు ధరించి దిగిన ఫొటోను కరోలినా గురువారం తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది. అద్భుతమైన చేనేత దుస్తులు అందించినందుకు డిజైనర్ దివ్యారెడ్డిని ఆమె అభినందించింది. దీనికి మంత్రి కేటీఆర్ స్పందించారు.. తెలంగాణ చేనేత అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటోందని, కరోలినాకు ట్విట్టర్‌లో ధన్యవాదాలు తెలిపారు.

అర్జున్ టెండూల్కర్ ఆల్‌రౌండ్ షో

న్యూఢిల్లీ: సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టాడు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో హాంకాంగ్ క్రికెట్ క్లబ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తరఫున 18 ఏళ్ల టెండూల్కర్.. 27 బంతుల్లో 48 పరుగులతో దుమ్మురేపడమే కాకుండా 4 వికెట్లు కూల్చాడు. అర్జున్ ప్రతిభ ఆస్ట్రేలియా మీడియా దృష్టిని ఆకర్షించింది.

టాప్ లేపిన హంటర్స్

- ఆఖరి లీగ్‌లో 6- (-1)తో బ్లాస్టర్స్‌పై విక్టరీ
- 20 పాయింట్లతో అగ్రస్థానం
- నేడు ఢిల్లీతో సెమీస్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): సొంతగడ్డపై తిరుగులేని ప్రదర్శనతో హైదరాబాద్ హంటర్స్ చెలరేగిపోయింది. ఇప్పటికే సెమీస్ బెర్తు ఖాయమైనా.. ఏ మాత్రం ఏమరపాటుకు తావివ్వని హంటర్స్ ఆఖరి లీగ్‌లో టాప్ క్లాస్ ఆటతో ఆకట్టుకుంది. గురువారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 6-(-1)తో బెంగళూరు బ్లాస్టర్స్‌ను చిత్తుగా ఓడించింది. దాంతో, 20 పాయింట్లతో అగ్రస్థానం సాధించి సెమీస్‌కు ముందు ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేసుకుంది. సొంత అభిమానుల ముందు రెచ్చిపోయిన హంటర్స్‌కు బ్లాస్టర్స్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. స్టార్ ప్లేయర్ విక్టర్ ఆక్సెల్సన్ లేకుండా బరిలోకి దిగిన ఆ జట్టు అన్ని మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయింది. మొదటిదైన మిక్స్‌డ్ డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-జెబాదియా బెర్నాడెత్ జోడీ 15-6, 14-15, 15-9తో మనుఅత్రి-సిక్కి రెడ్డి జంటపై నెగ్గి హంటర్స్‌కు శుభారంభం అందించింది. పురుషుల తొలి సింగిల్స్‌లో సాయి ప్రణీత్ 10-15, 15-7, 15-14తో చాంగ్ వీ ఫెంగ్‌పై ఉత్కంఠ విజయం సాధించాడు. ఇక, ఏకపక్షంగా సాగిన మహిళల సింగిల్స్‌లో స్టార్ ప్లేయర్ కరోలినా మారిన్ 15-9, 15-7తో క్రిస్టి గిల్‌మోర్‌ను ఓడించడంతో హంటర్స్ 3-0తో తిరుగులేని ఆధిక్యంలో వెళ్లింది. ఇక, ట్రంప్‌గా ఎంచుకున్న పురుషుల రెండో సింగిల్స్‌లో లీ హ్యూన్ 15-11, 11-15, 15-11తో శుభాంకర్ డేపై నెగ్గడంతో హైదరాబాద్ 5-0తో విజయం ఖాయం చేసుకుంది. బ్లాస్టర్స్ ట్రంప్ మ్యాచ్ అయిన డబుల్స్‌లోనూ మార్కిస్ కిడో-యూ యియాన్ 15-10, 11-15, 15-7తోమథియాస్-కిమ్ సా రంగ్ జంటను ఓడించింది. దాంతో, బెంగళూరు మైనస్ పాయింట్‌తో చిత్తయింది. కాగా, శుక్రవారం జరిగే తొలి సెమీస్‌లో.. ఢిల్లీ డాషర్స్‌తో హైదరాబాద్, శనివారం జరిగే రెండో సెమీస్‌లో బెంగళూరుతో అహ్మదాబాద్ తలపడతాయి.



సాయి ప్రణీత్

టీమిండియాకు సైనిక వందనం

- 21 గన్ సెల్యూట్
- క్రికెట్ చరిత్రలో తొలిసారి

సెంచూరియన్: సఫారీ గడ్డపై టీమిండియాకు అరుదైన 'వందనం' అందనుంది. ఫ్రీడమ్ సిరీస్‌లో భాగంగా శనివారం భారత్-దక్షిణాఫ్రికా మధ్య రెండో టెస్టు మొదలుకానుంది. అయితే, ఆరంభంలో మాత్రం ఎవరూ ఊహించని రీతిలో ఇరు జట్లకూ సైనిక వందనం అందనుంది. దక్షిణాఫ్రికాలో రగ్బీ, ఫుట్‌బాల్‌కు ఉన్న ఆదరణ క్రికెట్‌కు లేదు. అయితే క్రికెట్ క్రేజీ భారత్ పర్యటన సందర్భంగా జెంటిల్మెన్ గేమ్‌కు మరింత ప్రాచుర్యం తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తొలిసారి క్రికెట్ మ్యాచ్ కోసం సూపర్ స్పోర్ట్ పార్క్‌లో సౌతాఫ్రికా భద్రతాదళాలు తమ విన్యాసాలతో అభిమానులను ఆకట్టుకోనున్నాయి. దక్షిణాఫ్రికా ఆర్మీ, నేవీలకు చెందిన 50 మంది శనివారం టెస్ట్ మ్యాచ్‌కు ముందు మ్యూజిక్ బ్యాండ్‌తో కవాతు చేసుకుంటూ మైదానంలోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. పారాట్రూపర్లు ఆకాశంలో విన్యాసాలతో గ్రౌండ్‌లోకి దిగిన తర్వాత ఇరు దేశాలకు చెందిన జాతీయ గీతాలాపన జరగనుంది. ఆ తర్వాత 21 తుపాకులతో సైనిక వందనం.. బ్యాండ్‌తో బయటకు వెళ్లనుంది.

ఏం చేద్దాం?

- తుది జట్టుపై భారత్ మల్లగుల్లాలు
- రహానె, ఇషాంత్ చేరిక పక్కా!
- స్పిన్నర్‌ను పక్కనపెడతారా?

తొలి టెస్టు ఇక గతం.. అందివచ్చిన అవకాశాన్ని బ్యాట్స్‌మెన్ చేజార్చుకున్నప్పటికీ మూడు టెస్టుల సిరీస్‌లో సజీవంగా ఉండాలంటే ఇప్పుడేం చేయాలి? సెంచూరియన్ టెస్టుకు ఎలా సిద్ధం కావాలి? కేప్‌టౌన్ టెస్టులో ఆడిన తుది జట్టుపై ఇప్పటికే ఇంటా బయటా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మార్పులపై ఇప్పుడు టీమ్ మేనేజ్‌మెంట్ దృష్టి సారిస్తోంది. ఈనేపథ్యంలో ఏఏ విభాగాల్లో టీమిండియా లోపాలను సరిదిద్దుకోవాల్సిందో ఓసారి పరిశీలిద్దాం...



(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)

దక్షిణాఫ్రికాతో తాజా పోరుకు ముందు భారత్ ఖాతాలో వరుసగా తొమ్మిది టెస్టు సిరీస్ విజయాలున్నాయి. అప్రతిహతంగా దూసుకెళ్తూ జోష్‌లో ఉన్న కోహ్లీ సేన ఈ సిరీస్ కోసం కొన్ని దూకుడు నిర్ణయాలు తీసుకుంది. అక్కడి పరిస్థితులను అర్థం చేసుకునేందుకు అవసరమయ్యే కీలక ప్రాక్టీస్ మ్యాచ్‌ను వద్దనుకుంది. అంతేకాకుండా తొలి టెస్టులో ఆడిన తుది జట్టు విషయంలో కొన్ని సాహస నిర్ణయాలు తీసుకుంది. ఇలాంటి పిచ్‌లపై మంచి రికార్డు ఉన్న రహానెను తప్పించడం ఇందులో ముఖ్యమైనది. భీకర ఫామ్‌లో ఉన్నందుకే రోహిత్‌తో ముందుకెళ్లామని మ్యాచ్ అనంతరం కోహ్లీ చెప్పడం మరింత ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే అదే ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటే స్వదేశానికి ఆవల రహానె 53.44 సగటుతో వెల్లింగ్టన్, మెల్‌బోర్న్, లండన్, జమైకా, కొలంబో (2సార్లు)లలో శతకాలు సాధించిన అనుభవం ఉంది. అదే స్వదేశంలో కేవలం 33.63 సగటుతో ఉన్నాడు. ఎందుకంటే భారత్‌లో స్పిన్ పిచ్‌లు ఎక్కువ. రహానె స్పిన్నర్లను ఎదుర్కోవడంలో ఇబ్బంది పడుతుంటాడు. టెస్టు క్రికెట్‌లో అతడు 64 సార్లు అవుట్ కాగా ఇందులో 35 సార్లు స్పిన్నర్ల చేతిలోనే వెనుదిరిగాడు. రోహిత్‌కు విదేశాల్లో 4 హాఫ్ సెంచరీలతో 25.11 సగటు మాత్రమే ఉంది. అయితే శ్రీలంకతో ఇటీవల జరిగిన వన్డే సిరీస్‌లో డబుల్ సెంచరీ, టీ20ల్లో వేగవంతమైన సెంచరీ సాధించడంతో కోహ్లీ మరో ఆలోచన లేకుండా రహానెకన్నా రోహిత్ మిన్న అనుకున్నాడు. కానీ రోహిత్ తొలి టెస్టులో 21 పరుగులే చేయగలిగాడు. ఇప్పుడు సిరీస్‌లో సజీవంగా ఉండాలంటే విదేశాల్లో మెరుగైన రికార్డు ఉన్న ఆటగాడివైపే మొగ్గు చూపించాల్సిన అవసరం ఉంది.

స్పిన్నర్ అవసరమేనా?

రోహిత్‌కు కెప్టెన్ కోహ్లీ మద్దతు ఉండడంతో రహానెను ఆడించాలంటే మరో మార్గం.. స్పిన్నర్ అశ్విన్‌ను పక్కనపెట్టడం. ఎందుకంటే తొలి టెస్ట్‌లో సీమర్లే ఆధిపత్యం చెలాయించారు. ఇప్పుడిక సెంచూరియన్ కూడా సీమర్లకే అనుకూలించనుంది. దీంతో స్పిన్నర్ అవసరమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తొలి ఇన్నింగ్స్‌లో అశ్విన్ 7.1 ఓవర్లు వేసి రెండు వికెట్లు తీశాడు. రెండో ఇన్నింగ్స్‌లో పది వికెట్లు నేలకూలినా అతడు వేసింది కేవలం ఒక్క ఓవర్ మాత్రమే. నిజానికి తను స్పిన్నర్‌గా కన్నా బ్యాట్స్‌మన్‌గా ఎక్కువ సేవలందించాడు. సెంచూరియన్ పిచ్ మరింత ఎక్కువగా పేస్, బౌన్స్ కానుండడంతో స్పిన్నర్ స్థానంలో స్పెషలిస్ట్ బ్యాట్స్‌మన్‌ను తీసుకుంటే మేలనే ఆలోచనలో టీమ్ మేనేజ్‌మెంట్ ఉంది. నిర్ణయం కఠినమైనదే అయినా రహానెతో బ్యాటింగ్ విభాగాన్ని పటిష్టం చేయాలంటే తప్పదు. కేప్‌టౌన్‌లో నలుగురు పేసర్లతోనే ప్రత్యర్థిపై ఆశించిన రీతిలో ఒత్తిడి పెంచిన విషయం గుర్తుంచుకోవాలి.

కుడి-ఎడమ ఓపెనింగ్..

ధవన్ విఫలం కావడంతో మళ్లీ కుడి-ఎడమ ఓపెనింగ్ జోడీతో బరిలోకి దిగాలనుకుంటే మురళీ విజయ్‌తో కలిసి పార్థివ్ పటేల్‌ను ఆడించే సౌలభ్యం జట్టుకుంది. ఇలా జరిగితే రాహుల్‌కు చోటు దక్కదు. 2016లో జట్టు ఇంగ్లండ్ పర్యటనలో రాహుల్ గాయంతో తప్పుకోవడంలో పార్థివ్‌ను పిలిపించారు. ఓపెనర్‌గా తన పాత్రకు న్యాయం చేస్తూ 42, 67నాటౌట్, 15, 71 స్కోర్లతో ఆకట్టుకున్నాడు.

ఇషాంత్‌ను ఆడించడంపై...

జ్వరం కారణంగా తొలి టెస్టుకు దూరమైన పేసర్ ఇషాంత్ స్థానంలో భువనేశ్వర్‌ను తీసుకున్నారు. అలాగే బుమ్రాకు కూడా అరంగేట్రం చాన్స్ దక్కింది. తను 4 వికెట్లు తీసి ఫర్వాలేదనిపించాడు. కానీ సెంచూరియన్ పిచ్‌పై ఇషాంత్‌ను ఆడిస్తే మంచి ఫలితమే ఉంటుంది. తను జట్టులో అత్యంత అనుభవజ్ఞుడు. ఆజానుబాహుడైన మోర్కెల్‌కు దీటుగా ఇషాంత్‌ను బరిలోకి దించితే అతడి ఎత్తు బౌన్స్‌ను మరింతగా రాబట్టేందుకు ఉపయోగపడుతుంది. ఇదే జరిగితే బుమ్రాను పక్కనపెట్టాల్సి ఉంటుంది. ఈ పిచ్‌పై డేల్ స్టెయిన్ ఆడిన 9 టెస్టుల్లో అత్యధికంగా 56 వికెట్లు తీశాడు.

బ్యాట్స్‌మెన్‌కూ అనుకూలమే..

పేసర్లు ఎంతగా పండగ చేసుకున్నా సెంచూరియన్ పిచ్ బ్యాట్స్‌మెన్‌కు కూడా అనుకూలంగానే ఉండనుంది. గతంలో ఇక్కడ కలిస్, ఆమ్లా డబుల్ సెంచరీలు, గిబ్స్ 198 పరుగులు సాధించాడు.

రహానె, రాహుల్ ఫుల్ ప్రాక్టీస్

రెండో టెస్టు కోసం భారత జట్టు తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తోంది. ఉదయం 9.30 గంటలకే మైదానానికి చేరుకున్న జట్టు ఎండ తీవ్రంగా ఉన్నా మూడు గంటల సేపు నెట్స్‌లో గడిపింది. కోచ్ రవిశాస్త్రి ఆటగాళ్లను పర్యవేక్షిస్తూ కనిపించాడు. ఆరంభంలో వామప్, ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడిన ఆటగాళ్లు ఆ తర్వాత సీరియస్‌గా ఫీల్డింగ్ డ్రిల్స్ చేశారు. అనంతరం నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ కొనసాగించారు. కోహ్లీ, విజయ్‌లతో కలిసి రాహుల్ ప్రాక్టీస్ చేయడంతో అతడి స్థానంపై అంచనాలు ఏర్పడుతున్నాయి. ఈ ముగ్గురి తర్వాత పుజారా, రోహిత్‌లతో పాటు రహానె బ్యాటింగ్ చేశారు. రాహుల్, రహానె ఇద్దరూ నెట్ బౌలర్లతో పాటు త్రోడౌన్స్‌తో ప్రాక్టీస్ చేయడాన్ని కెప్టెన్ కోహ్లీతో పాటు కోచ్ శాస్త్రి కూడా పరిశీలించారు. దీంతో తుది జట్టులో ఎవరికి చోటు దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది.

నిఖత్‌కు కాంస్యమే

- జాతీయ మహిళా బాక్సింగ్

రోహ్‌తక్: జాతీయ మహిళా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో తెలుగమ్మాయిలు నిఖత్ జరీన్ (48 కి.గ్రా.), సోనియా కాంస్యాలు సాధించారు. గురువారం జరిగిన సెమీస్‌లో నిఖత్ హరియాణాకు చెందిన రితు చేతిలో ఓటమిపాలైంది. ఈ విభాగంలో ప్రపంచ రజత పతక విజేత సర్జుబాలదేవి ఫైనల్స్‌కు చేరుకుంది. కాగా 60 కిలోల విభాగంలో మాజీ ప్రపంచ చాంపియన్ సరితా దేవి, 57 కిలోల విభాగంలో ప్రపంచ చాంపియన్‌షిప్ రజత పతక విజేత సోనియా లాతర్‌లు ఫైనల్‌కు చేరుకున్నారు. ఇక ఫెదర్ వెయిట్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సోనియా కూడా సెమీస్‌లో పరాజయం పాలై కాంస్యంతో సరిపెట్టుకుంది. ఆమె శశి చోప్రా చేతిలో ఓడింది.

యూసుఫ్ 75 లక్షలకు..

గంభీర్, భజ్జీ ప్రారంభ ధర 2 కోట్లు



ముంబై: డోప్ పరీక్షలో పట్టుబడి ఐదు నెలల నిషేధం ఎదుర్కొంటున్న భారత ఆల్‌రౌండర్ యూసుఫ్ పఠాన్ ఈ ఐపీఎల్ వేలంలో 75 లక్షల రూపాయల ప్రారంభ ధరకు అందుబాటులో ఉండనున్నట్టు తెలుస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ వద్దనుకున్న గౌతమ్ గంభీర్, మరో వెటరన్ క్రికెటర్ హర్భజన్ సింగ్ ప్రారంభ ధర రెండు కోట్లుగా నిర్దేశించారు. 2008లో ప్రారంభ సీజన్‌లో ముంబైకి ఎంపికైన తర్వాత హర్భజన్ తొలిసారి వేలంలో పాల్గొననున్నాడు. ఇక, 2008 నుంచి 2010 వరకు రాజస్థాన్‌కు ప్రాతినిధ్యం వహించి 2011 నుంచి కోల్‌కతాకు ఆడుతున్న యూసుఫ్‌పై బీసీసీఐ నిషేధం వేటు ఈ నెల 14తో ముగియనుంది. ఐపీఎల్ కోసమే పఠాన్‌పై నిషేధాన్ని వెనక్కి జరిపి లెక్కగట్టారని విమర్శలు వస్తున్న నేపథ్యంలో వేలంలో అతనిపై అందరి దృష్టి నెలకొనే అవకాశం కనిపిస్తోంది.

యూపీ దంగల్‌దే విజయం



న్యూఢిల్లీ: స్టార్ రెజ్లర్ గీత ఫోగట్ నిరాశపరిచినా ప్రొ రెజ్లింగ్ లీగ్‌లో యూపీ దంగల్ తమ తొలి మ్యాచ్‌లో విజయం సాధించింది. గురువారం జరిగిన పోరులో దంగల్ 4-3 తేడాతో ఎన్‌సీఆర్ పంజాబ్ రాయల్‌పై నెగ్గింది. 62కేజీ విభాగంలో గీత 2-14 తేడాతో గ్రిగోర్జెవా అనస్తేసిజా చేతిలో చిత్తయింది. అయితే వినేశ్ ఫోగట్ (50 కేజీ) 16-0తో సరితా దేవిని ఓడించి దంగల్‌కు ఆధిక్యం అందించింది. మొత్తంగా యూపీ నాలుగు బౌట్లు, పంజాబ్ మూడు బౌట్లు నెగ్గాయి. అంతకుముందు టాస్ నెగ్గిన దంగల్ జట్టు రెండు విభాగాలను బ్లాక్ చేసింది.



గురువారం తన పుట్టిన రోజు సందర్భంగా అండర్-19 ఆటగాళ్లతో కోచ్ రాహుల్ ద్రావిడ్. పక్కన కెప్టెన్ పృథ్వీ షా.

రెండు పరుగులపై వివాదం

- కర్ణాటక స్కోరుకు కలపడంపై...
- సూపర్ ఓవర్ కోసం హైదరాబాద్ పట్టు
- గంటసేపు మైదానంలోనే రాయుడు సేన
- ముస్తాక్ అలీ టీ20



విశాఖపట్నం స్పోర్ట్స్: సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో భాగంగా హైదరాబాద్-కర్ణాటక మ్యాచ్ వివాదాస్పదమైంది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ రెండు పరుగుల తేడాతో ఓటమి పాలైంది. అయితే ఇవే రెండు పరుగులపై వివాదం తలెత్తడంతో హైదరాబాద్ జట్టు మైదానంలో నిరసనకు దిగింది. అంతకు ముందు కర్ణాటక ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో సిరాజ్ బౌలింగ్‌లో కరుణ్ నాయర్ మిడ్ వికెట్ వైపు ఆడి రెండు పరుగులు చేశాడు. అయితే బంతిని ఆపే క్రమంలో మెహ్దీ హసన్ కాలు బౌండరీ లైన్ రోప్‌ను తాకినట్టు స్పష్టమైంది. కానీ అంపైర్లు అది గమనించలేదు. మూడో అంపైర్‌ను కూడా సంప్రదించలేదు. రెండు పరుగులు మాత్రమే ఇచ్చి ఆటను కొనసాగించారు. కానీ ఆ తర్వాత వారి ఇన్నింగ్స్ ముగిశాక ఆఖర్లో రెండు పరుగులను జత చేసి స్కోరును 205/5గా మార్చారు. అయితే హైదరాబాద్ తొమ్మిది వికెట్లకు 203 పరుగులు చేసింది. అంటే.. కర్ణాటకకు రెండు పరుగులు అదనంగా కలపక పోయుంటే మ్యాచ్ టై అయ్యేది. ఆ రెండు పరుగులు కర్ణాటకకు అదనంగా కలిపిన తీరుపై అభ్యంతరం వ్యక్తం జేస్తూ.. మ్యాచ్‌లో సూపర్ ఓవర్ ఆడించాలని ఆటగాళ్లు గంటసేపు పట్టుబట్టారు. ఓ దశలో అంపైర్లు, నిర్వాహకులు హైదరాబాద్ ఆటగాళ్లను గ్రౌండ్ నుంచి బలవంతంగా పంపించేందుకూ యత్నించారు. మొత్తంగా.. ఈ ఉదంతంతో ఆంధ్ర-కేరళ జట్ల తదుపరి మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడింది. దాంతో ఆ మ్యాచ్‌ను 13 ఓవర్లకు కుదించాల్సి వచ్చింది.

స్కోరు ఎలా మారుస్తారు : రాయుడు

తమ ఇన్నింగ్స్ ప్రారంభంలో అంపైర్లు తీసుకున్న నిర్ణయంపై రాయుడు అసంతృప్తి వ్యక్తంచేశాడు. ఎవరైనా బ్యాట్స్‌మన్ అవుటైనట్టు ప్రకటించిన అంపైర్.. మ్యాచ్ అయ్యాక లోపలకు వెళ్లి అతడు అవుట్ కాలేదని తెలుసుకొని వెనక్కు పిలిపించలేడు కదా. మొత్తంగా ఏం జరిగిందో తెలియదు. మేమైతే 204 పరుగులు లక్ష్యంగానే బరిలోకి దిగాం. ఇదే విషయాన్ని చెప్పి సూపర్ ఓవర్‌కోసం మేం వేచిచూశాం. కానీ వారు ఆ ఓవర్‌ను ఆడించలేదు' అని రాయుడు వివరించాడు.

సంక్షిప్తస్కోర్లు : కర్ణాటక 20 ఓవర్లలో 205/5 (కరుణ్ నాయర్ 77, గౌతమ్ 57, రవికిరణ్ 2/33).

హైదరాబాద్ 20 ఓవర్లలో 203/9 (అగర్వాల్ 38, అక్షత్‌రెడ్డి 70, బీఎస్ సందీప్ 34, బిన్నీ 3/29).

కేరళపై ఆంధ్ర గెలుపు

హైదరాబాద్-కర్ణాటక వివాదం తర్వాత 13 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు ఆరు వికెట్ల తేడాతో కేరళపై విజయం సాధించింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కేరళ ఓపెనర్లు సంజు సామన్ (32), విష్ణు వినోద్ (45) రాణించడంతో 12 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌట్ అయింది. ఆంధ్ర మీడియం పేసర్లు హరిశంకర్‌రెడ్డి (4/12), అయ్యప్ప (3/32) అద్భుతమైన బౌలింగ్‌తో కేరళను కట్టడి చేశారు. అనంతరం అశ్విన్ హెబ్బర్ (64), కెప్టెన్ హనుమ విహారి (25) సత్తా చాటడంతో ఆంధ్ర 4 వికెట్లు కోల్పోయి చివరి బంతికి లక్ష్యాన్ని చేరుకుంది.

నడాల్, హాలెప్‌లకు టాప్‌సీడింగ్



నడాల్

మెల్‌బోర్న్: ప్రతిష్ఠాత్మక ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల విభాగంలో రఫెల్ నడాల్, మహిళల విభాగంలో సిమోన్ హాలెప్‌లకు టాప్‌సీడింగ్ లభించింది. సోమవారం నుంచి ఈ గ్రాండ్‌శ్లామ్ టోర్నీ జరగనుంది. డిఫెండింగ్ చాంప్ ఫెడరర్‌కు రెండో సీడ్, బల్గేరియాకు చెందిన గ్రిగెర్ దిమిత్రోవ్‌కు మూడో సీడ్ లభించాయి. గాయం కారణంగా చాలాకాలం టెన్నిస్‌కు దూరంగా ఉండడంతో జొకోవిచ్‌కు 14వ సీడ్ దక్కింది. ఇక మహిళల విభాగంలో ప్రపంచ టాప్ ర్యాంకర్ హాలెప్‌కు టాప్ సీడ్ దక్కింది. ఆ తర్వాత వోజ్నియాకి, ముగురుజ, ఎలినా స్వితోలినా ఉన్నారు. ఫెడరర్ తొలి రౌండ్‌లో అనామక ఆటగాడు అల్జాజ్ బెడెనె (స్లొవేకియా)తో తలపడనున్నాడు. నడాల్.. డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన విక్టర్ ఎస్ట్రెలాను ఎదుర్కొంటాడు. దిమిత్రోవ్ క్వాలిఫయర్‌తో తలపడనుండగా, ఆరు సార్లు టైటిల్ గెలిచిన జొకోవిచ్.. డొనాల్డ్ యంగ్ (అమెరికా)తో ఆడతాడు. నడాల్‌కు సులువైన డ్రా లభించగా, ఫెదరర్‌కు మిలోస్ రోనిక్, డెల్ పొట్రో, గఫిన్, థామస్ బెర్డిచ్ వంటి యువ ఆటగాళ్లు ఎదురుకానున్నారు. మహిళల్లో హాలెప్ వైల్డ్‌కార్డ్ ఎంట్రీ ఐవాతో, వోజ్నియాకి రుమేనియాకు చెందిన మిహేల బిజార్నెస్క్యూతో తలపడనున్నది. మరియా షరపోవా అన్‌సీడెడ్‌గా బరిలోకి దిగనున్నది.

టాప్ 10 సీడింగ్స్ : 1. రఫెల్ నడాల్, 2. రోజర్ ఫెడరర్, 3. గ్రిగోర్ దిమిత్రోవ్, 4. అలెగ్జాండర్ జ్వెరెవ్, 5. డొమినిక్ థీమ్, 6. మారిన్ సిలిక్, 7. డేవిడ్ గఫిన్, 8. జాక్ సాక్, 9. స్టాన్ వావ్రింకా, 10. పాబ్లో కారెనో బుస్టా.

మహిళలు : 1. సిమోన హాలెప్, 2. కరోలిన్ వోజ్నియాకి, 3. గార్బిన్ ముగురుజ, 4. ఎలినా స్వితోలినా, 5. వీనస్ విలియమ్స్, 6. కరోలినా ప్లిస్కోవ, 7. జెలెన వోస్టపెంకొ, 8. కరోలిన్ గార్సియా, 9. జొహాన్నా కాంట, 10. కొకొ వాండవెగ్.



సింధుతో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

ఫ్లోరైడ్ బాధితురాలికి నల్లగొండ ఎస్పీ చేయూత

ఆపరేషన్ ఖర్చులకు రూ.7 లక్షలు అందజేత

మర్రిగూడ, జనవరి 11: ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న ఓ చిన్నారికి ఆపరేషన్ నిమిత్తం నల్లగొండ ఎస్పీ శ్రీనివాసరావు రూ. 7 లక్షల ఆర్థిక సాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. జిల్లాలోని మర్రిగూడ మండలం కుదాబక్షుపల్లి గ్రామానికి చెందిన 15 ఏళ్ల నారబోయిన సింధు ఫ్లోరోసిస్‌కు గురై కాళ్లు వంకర్లు తిగిరి నడవలేని స్థితి. అమ్మాయి గురించి ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్, ఫ్లోరోసిస్ నాలెడ్జ్ నెట్‌వర్క్ కోఆర్డినేటర్ సద్గురు ప్రసాద్ ద్వారా ఎస్పీకి సమాచారం అందింది. దీంతో ఆయన గురువారం గ్రామానికి చేరుకుని బాధితురాలు, ఆమె తల్లిదండ్రులతో మాట్లాడి సాయాన్ని అందించారు.



డాక్టర్ అజీజ్ అహ్మద్ జమాలుద్దీన్‌ను సత్కరిస్తున్న ఓయూ స్టూడెంట్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ రాములు

ఓయూ ఆర్ట్స్ కాలేజీకి 50 కంప్యూటర్లు విరాళం

▸▸ దాతృత్వం చాటుకున్న పూర్వ విద్యార్థి డాక్టర్ అజీజ్

ఉస్మానియా యూనివర్సిటీ/హైదరాబాద్, జనవరి 11: ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీకి 50 కంప్యూటర్లు విరాళంగా ఇచ్చేందుకు ఓయూ పూర్వ విద్యార్థి డాక్టర్ అజీజ్ అహ్మద్ జమాలుద్దీన్ ముందుకొచ్చారు. 2009లో ఓయూ ఆర్ట్స్ కాలేజీలో అధికారులు ఆయన పేరు మీదే కంప్యూటర్ సెంటర్‌ను ప్రారంభించారు. అమెరికాలో పారిశ్రామికవేత్తగా స్థిరపడ్డ ఆయన గురువారం ఆ కంప్యూటర్ సెంటర్‌ను తన కుటుంబ సభ్యులతో వచ్చి పరిశీలించారు. ఈ సెంటర్ ఏర్పాటుకు రూ.60లక్షలు విరాళాన్ని అజీజ్ అందించారు. కాగా, ఇక్కడ కంప్యూటర్లను ఉపయోగించుకుంటున్న విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. 100 కంప్యూటర్ల సర్వీస్ అయిపోయినట్లు గుర్తించి వాటి స్థానంలో కొత్తగా 50 కంప్యూటర్లు ఏర్పాటు చేయడానికి విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఓయూ స్టూడెంట్ అఫైర్స్ డీన్ లక్ష్మీనారాయణ, ఓయూ పబ్లిక్ రిలేషన్స్ అడ్వైజర్ స్టీవెన్‌సన్, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ రాములు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, ఓయూ వీసీతో భేటీ అయిన అజీజ్..ఆర్ట్స్ కళాశాల మరమ్మతులకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఎండోమెంట్ ఫండ్‌ను ఉపయోగించుకోవాలని కోరారు.

ఆంధ్రజ్యోతి-టాటా జెమినీ టీ ముగ్గుల పోటీ ఫైనల్స్ నేడే

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు (టేస్ట్ పార్ట్‌నర్ : గోల్డ్ డ్రాప్, ఫ్యానర్ పార్ట్‌నర్ : డిగ్ సెల్, హెల్త్ పార్ట్‌నర్ : అమృతబిందు) చివరి దశకు చేరుకున్నాయి. తుది విజేతలు ఎవరో తేల్చే ఫైనల్స్ శుక్రవారం హైదరాబాద్‌లో జరగనున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 50 కేంద్రాల్లో ప్రాథమికస్థాయి ముగ్గుల పోటీలు ఈనెల 5, 6, 7 తేదీల్లో జరిగాయి. ఆరు వేల మంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతి కేంద్రంలో ప్రథమ స్థానం సాధించిన వారి నుంచి 31 మంది జిల్లా స్థాయి విజేతలుగా ఎంపికయ్యారు. వీరంతా హైదరాబాద్‌లో ఫైనల్స్‌లో పోటీ పడనున్నారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ. 30 వేలు, ద్వితీయ రూ. 10 వేలు, రెండు తృతీయ బహుమతులు రూ. 5 వేలు చొప్పున అందజేస్తారు. మరో 27 మందికి రూ. 2 వేలు చొప్పున కన్సొలేషన్ బహుమతులు ఉంటాయి. పోటీల్లో పాల్గొనే అందరికీ స్పాన్సర్ల నుంచి గిఫ్ట్ హ్యాంపర్లు కూడా లభిస్తాయి. కొందరు సినీ, రాజకీయ, అధికార ప్రముఖులు ఈ ఫైనల్స్‌కు హాజరై విజేతలకు బహుమతి ప్రదానం చేస్తారు.



అమెజాన్ సైట్‌లో పిడకల విక్రయం కోసం ఉంచిన ఫొటోలు ధరలు

అమెజాన్‌లో పిడకల వేట

▸▸ భోగి పండుగ కోసం ఆర్డర్ చేస్తున్న జనం

నార్సింగ్/హైదరాబాద్, జనవరి 11 : ఆవు పేడతో చేసిన పిడకలతో భోగి మంటలు వేయడం సంప్రదాయం. అయితే నేడు అవి దొరకక, కర్రలు, ఇంట్లో పాత సామగ్రి బయట పడేసిన టైర్లు వేసి భోగిమంటలు వేస్తున్నారు. అయితే ఈసారి భోగి మంటల కోసం తాము పిడకలను అందిస్తామని ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ సంస్థ అమెజాన్ ప్రకటించింది. 'ప్యూర్ కౌ డంగ్ కేక్' పేరుతో విక్రయాలు సాగిస్తోంది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్‌గూడ ప్రాంతంలో ఉంటున్న పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పలువురు భోగి పండుగ కోసం ఈ పిడకలను అమెజాన్‌లో ఆర్డర్ చేశారు. అమెజాన్‌లో పిడకలు విక్రయిస్తున్నట్లు అంతటా చర్చ జరుగుతుండడంతో తాము తెలుసుకుని ఆర్డర్ చేశామని, ధర కూడా అందుబాటులోనే ఉందని ఎస్ వెంకటనాగరంగారావు తెలిపారు.

టీఆర్‌టీ దరఖాస్తుల సవరణకు గడువు పెంపు

హైదరాబాద్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): టీఆర్‌టీ దరఖాస్తుల్లో తప్పుల సవరణకు టీఎస్‌పీఎస్సీ ఈ నెల 15 వరకు గడువు పొడిగించింది. షెడ్యూలు ప్రకారం తప్పుల సవరణకు గురువారం గడువు ముగిసింది. అయితే, వెబ్‌సైట్‌లో సాంకేతిక కారణాల వల్ల దరఖాస్తుల సవరణకు ఎడిట్ ఆప్షన్ పనిచేయడం లేదని టీఎస్‌పీఎస్సీకి ఫిర్యాదులు వచ్చాయి. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ఈ నెల 15వరకు పొడిగిస్తున్నట్లు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణీప్రసాద్ తెలిపారు.

ఉమ్మడి హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా రాధాకృష్ణన్

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ కళ్యాణ్‌సేన్ గుప్తా 2013 మే నుంచి మే 2015 వరకు పని చేశారు. తర్వాత ఆయన స్థానంలో జస్టిస్ దిలీప్ భోసాలే నియమితులయ్యారు. 2016 జూలై ఆఖరు వరకు ఆయన పని చేశారు. ఆయనను అలహాబాదు హైకోర్టుకు బదిలీ చేయడంతో ఆ పదవి ఖాళీ అయింది. సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ రమేశ్ రంగనాథన్ అప్పటి నుంచి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాధాకృష్ణన్‌ను పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ కొలీజియం నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ హైకోర్టుతో పాటు మరో నాలుగు హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులను కొలీజియం ఖరారు చేసింది. కలకత్తా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ జ్యోతిర్మయ్ భట్టాచార్యను ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేశారు. గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అభిలాషా కుమారిని మణిపూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేశారు. పంజాబ్, హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సూర్యకాంత్‌ను హిమాచల్‌ప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేశారు. కేరళ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న ఆంటోనీ డామినిక్‌ను అదే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. ఉత్తరాఖండ్ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ జోసెఫ్‌కు సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి లభించింది. మహిళా న్యాయవాది ఇందూ మల్హోత్రా కూడా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఒక మహిళా న్యాయవాదిని నేరుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించడం ఇదే మొదటిసారి.

ఉత్తరాఖండ్ ప్రధాన న్యాయమూర్తి పదవి నుంచి సుప్రీం కోర్టు న్యాయమూర్తి పదవికి ఎదిగిన జస్టిస్ జోసెఫ్ నిజానికి గతంలోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రావల్సి ఉన్నది. ఉత్తరాఖండ్‌లో 2016లో ఆయన రాష్ట్రపతి పాలనను రద్దు చేసి, కాంగ్రెస్ నేత హరీశ్ రావత్ మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి అవకాశం కల్పించారు. ఆ తర్వాత నెల రోజులకు ఆయనను తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ సుప్రీం కోర్టు కొలీజియం తీసుకున్న నిర్ణయాన్ని మోదీ సర్కార్ అంగీకరించలేదు. దీంతో ఉమ్మడి హైకోర్టుకు పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తి లేకుండాపోయారు. ఇప్పుడు జస్టిస్ జోసెఫ్‌ను సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా, జస్టిస్ రాధాకృష్ణన్‌ను ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు.

నేరుగా సుప్రీం జడ్జిగా.. ఎంపికైన తొలి మహిళా న్యాయవాది!

▸▸ రికార్డు సృష్టించిన ఇందూ మల్హోత్రా

ఇందు మల్హోత్రా.. నేరుగా సుప్రీంకోర్టు జడ్జిగా ఎంపికైన తొలి మహిళా న్యాయవాదిగా రికార్డు సృష్టించారు. 30 ఏళ్లుగా సుప్రీంకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఆమెకు 2007లో సీనియర్ న్యాయవాదిగా గుర్తింపు లభించింది. 30 ఏళ్ల తర్వాత ఈ గుర్తింపు దక్కిన రెండో మహిళా న్యాయవాది ఈమే కావడం గమనార్హం. హైకోర్టు న్యాయమూర్తిగా పని చేయకుండానే నేరుగా సుప్రీంకోర్టు జడ్జిగా ఎంపికైన తొలి మహిళా న్యాయవాది కూడా ఇందూ మల్హోత్రానే. సుప్రీంకోర్టు జడ్జిగా ఎంపికైన వారిలో ఏడో మహిళ. ఇందు.. న్యాయవిద్యలో మధ్యవర్తిత్వానికి సంబంధించి ప్రత్యేక కోర్సు చేశారు. అనేక జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య కేసుల్లో మధ్యవర్తిగా వ్యవహరించారు. 'దేశంలో మధ్యవర్తిత్వ వ్యవస్థపై సమీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం 2016 డిసెంబరులో ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీలో సభ్యురాలిగా ఎంపికయ్యారు. ఇందు 1956లో బెంగళూరులో జన్మించారు. తండ్రి ఓంప్రకాశ్ మల్హోత్రా సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదిగా పనిచేశారు. ఆమె విద్యాభ్యాసమంతా ఢిల్లీలోనే జరిగింది. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి 1982లో బీఎల్ పూర్తి చేశారు. 1983లో న్యాయవాద వృత్తిలో ప్రవేశించారు. ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నారు. 1988లో ఆమె సుప్రీంకోర్టులో అడ్వొకేట్ ఆన్ రికార్డుగా అర్హత సాధించారు. 1991 నుంచి 96 వరకు సుప్రీంకోర్టులో హరియాణా ప్రభుత్వానికి స్టాండింగ్ కౌన్సిల్‌గా వ్యవహరించారు. సెబీ, డీడీఏ, సీఎస్ఐఆర్, ఐసీఏఆర్ వంటి సంస్థల తరఫున సుప్రీంకోర్టులో వాదించారు. పలు ధర్మాసనాలకు కోర్టు సహాయకురాలిగానూ పని చేశారు. పలు జర్నళ్లు, మ్యాగజైన్లకు వ్యాసాలు కూడా రాశారు.

కొల్లాం నుంచి ప్రస్థానం

కేరళకు చెందిన జస్టిస్ తోటత్తిల్ బి.నాయర్ రాధాకృష్ణన్ 1959 ఏప్రిల్ 29న కేరళలోని కొల్లాంలో జన్మించారు. తల్లిదండ్రులు దివంగతులు ఎన్.భాస్కరన్, కె.పరుకుట్టి అమ్మ కూడా న్యాయవాదులే. వారు కొల్లాంలో ప్రాక్టీసు చేసేవారు. కొల్లాం, తిరువనంతపురంలో పాఠశాల, కళాశాల విద్యనభ్యసించారు. కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లా కాలేజీలో న్యాయశాస్త్రం చదివారు. 1983లో తిరువనంతపురంలో న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించారు. తర్వాత కాలంలో ఎర్నాకులంలోని హైకోర్టులో ప్రాక్టీసు కొనసాగించారు. 2004 అక్టోబరు 14న ఆయన కేరళ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2017 మార్చి నుంచి ఆయన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఖననం చేస్తుండగా కళ్లు తెరిచిన శిశువు

గ్వాలియర్, జనవరి 11: బిడ్డకు రెండు నెలలకే నూరేళ్లు నిండడంతో ఆ తల్లిదండ్రుల ఆవేదన అంతా ఇంతా కాదు. పూర్తి ఆరోగ్యంతో పుట్టి.. బోసినవ్వులతో ఆనందాన్ని నింపిన పాపను విగతజీవిగా చూసి గుండెలవిసేలా రోదించారు. బాధాతప్త హృదయాలతో అంత్యక్రియల కోసం శ్మశానానికి తీసుకెళ్లారు. అక్కడ ఖననం చేస్తుండగా.. ఆ శిశువు ఒక్కసారిగా కళ్లు తెరిచింది. ఈ అద్భుతం మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో చోటుచేసుకుంది. శిశువును హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లగా వైద్యులు ఐసీయూలో ఉంచి చికిత్స చేస్తున్నారు. తల్లిదండ్రులు శివన్ ద్వివేది, స్వాతి దంపతులు తమ బిడ్డ త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నారు. స్వాతి గత నవంబరు 13న ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. జనవరి 1న శిశువు అస్వస్థతకు గురవడంతో ఆస్పత్రికి తరలించారు. శిశువు పరిస్థితి విషమంగా ఉందని, శరీరంలో పలు అవయవాలు పనిచేయడం మానేశాయని వైద్యులు ప్రకటించారు. ఈ ఘటనపై వైద్యులు స్పందిస్తూ.. తమ సూచనను కాదని శిశువును తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లారని వైద్యులు చెప్పారు.

గవర్నర్‌తో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ భేటీ

హైదరాబాద్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ పాపిరెడ్డి గవర్నర్ నరసింహన్‌తో గురువారం రాజ్‌భవన్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యలో మండలి చేస్తున్న సంస్కరణలను గవర్నర్‌కు వివరించారు. ముఖ్యంగా ప్రవేశ పరీక్షలను(సెట్స్)ను ఆన్‌లైన్ ద్వారా నిర్వహించడం గురించి వివరించారు. ఈ సందర్భంగా మండలి చేస్తున్న సంస్కరణలను గవర్నర్ ప్రశంసించారు. ఇదే విధంగా కొనసాగించాలని, ముఖ్యంగా విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరుపై ఎక్కువ దృష్టి సారించాలని సూచించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో వైస్ ఛైర్మన్లు లింబాద్రి, వెంకటరమణ, సెక్రటరీ శ్రీనివాస్ ఉన్నారు.

భార్యా హంతకుడికి జీవితఖైదు సరైందే: హైకోర్టు

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): అనుమానంతో భార్యను వేధించి, దారుణంగా హత్య చేసిన కేసులో ఓ భర్తకు కింది కోర్టు విధించిన యావజ్జీవ కారాగార శిక్షను ఉమ్మడి హైకోర్టు సమర్థించింది. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన శ్రీనివాస్.. 2010 అక్టోబరులో తన భార్యను దారుణంగా హత్య చేశాడు. ఈ కేసును విచారించిన కరీంనగర్ జిల్లా కోర్టు 2012లో నిందితుడికి జీవితఖైదు విధించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ అతడు హైకోర్టును ఆశ్రయించాడు. అయితే, అతడి పిటిషన్‌ను కొట్టివేస్తూ కింది కోర్టు విధించిన శిక్షనే ఖరారు చేసింది. ఈ మేరకు జస్టిస్ రామలింగేశ్వర్ రావు, జస్టిస్ యు.దుర్గాప్రసాద్‌రావులతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పునిచ్చింది. మృతురాలి 9 ఏళ్ల కూతురు సాక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకోరాదన్న దోషి తరఫు న్యాయవాది వాదనను ధర్మాసనం తోసిపుచ్చింది. పిల్లలు ఇచ్చిన సాక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకోవచ్చని, సాక్ష్యాల నమోదులో కింది కోర్టు సక్రమంగానే వ్యవహరించిందని స్పష్టం చేసింది.

రాష్ట్రంలో గుట్కాలపై నిషేధం

హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్యం దృష్ట్యా రాష్ట్రంలో గుట్కా/పాన్ మసాలపై నిషేధం విధిస్తున్నట్లు రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. గుట్కాలు, పాన్‌మసాల వినియోగం, తయారీ, నిల్వ, అమ్మకాలు, రవాణాలపై నిషేధం ఉంటుందన్నారు. ఈ నిషేధం జనవరి 10 నుంచి ఏడాది పాటు అమలులో ఉంటుందని తెలిపారు. పౌచ్‌లు, సాచెట్లు, కంటెయినర్లలో ఉండే ఎలాంటి చాప్ టుబాకో, ప్యూర్ టుబాకో, ఖైనీ, ఖర్రా, సెంటెడ్ టుబాకో, ఫ్లేవర్డ్ టుబాకో అయినా నిషేధితమేనని తెలిపారు.

తహసీల్దార్‌పై వరకట్న వేధింపుల కేసు

వరంగల్ అర్బన్ క్రైం(వరంగల్‌అర్బన్), జనవరి 11 : స్టేషన్‌ఘన్‌పూర్ తహసీల్దార్ పనిచేస్తూ ప్రస్తుతం దీర్ఘకాలిక సెలవులో ఉన్న సదానందంపై వరంగల్ రూరల్ మహిళా పోలీస్ స్టేషన్‌లో వరకట్నం కేసు నమోదైంది. స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన వాణిదేవిని కరీంనగర్ జిల్లాకు చెందిన సదానందంతో 2010లో వివాహం చేశారు. అయితే ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేసేవాడు. దీంతో బాధితురాలు ఇటీవల వరంగల్ సీపీ సుధీర్‌బాబును కలిసి జరిగిన విషయాన్ని వెల్లడించింది. ఆయన సూచన మేరకు డిసెంబర్ 25న సుబేదారి మహిళా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి 9 మందిని అరెస్టు చేశారు. మరో 15 రోజుల తర్వాత చార్జ్‌షీట్ దాఖలుచేసి, అదుపులోకి తీసుకుంటామని వెల్లడించారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.



సంక్రాంతి ట్రెడిషన్ & మోడరన్

ఈ సంక్రాంతికి ట్రెడిషన్‌గా ఉండాలి. అవును... దానికి కాస్త మోడరన్ టచ్ ఇస్తే.. భలేబాగుంటుంది! అందుకే... నేటితరం ఆలోచనలకు తగ్గట్టుగా, ట్రెండ్‌ను ట్రాక్ తప్పనీయకుండా సంప్రదాయ లంగా వోణీకి ఆధునికతను జోడించారు. డిజైనర్ వేర్ తయారు చేశారు. అవే ఈ సంక్రాంతికి మీ కోసం స్పెషల్...



పూ్యర్ ఇక్కత్ పోచంపల్లి ఫ్యాబ్రిక్ ఇది. పట్టు లంగా కోసమే తయారుచేసిన మెటీరియల్ కావడం వల్ల పైనా కిందా రెండువైపులా మస్టర్డ్ కలర్ అంచులు వచ్చాయి. ఇలాంటి సెట్ పదిహేను నుంచి పాతికేళ్ల వయసు వాళ్లకు లభిస్తుంది. లెహంగాలో చెక్స్ వచ్చాయి కాబట్టి బ్లౌజ్‌కి కూడా మగ్గం వర్క్‌లో చెక్స్ వేయించారు. మిర్రర్స్ కూడా కుట్టారు. మస్టర్డ్ కలర్ బ్లౌజ్ చేతులకు వచ్చిన బోర్డర్‌ను అలానే ఉంచారు. కానీ బ్లౌజ్ వెనకాల, నెక్ మొత్తం డిజైన్ చేశారు. బ్లౌజ్ ముందు భాగంలో కుడిచేతి వైపు డిజైన్ చేశారు. ఎడమ చేతి మీదుగా వోణీ వస్తుంది కాబట్టి అటువైపు డిజైన్ చేయలేదు. ఈ సెట్ మీదకు సందర్భాన్ని బట్టి వోణీ వేసుకోవచ్చు. పండగ స్పెషల్ కాబట్టి మిర్రర్ వర్క్ ఉన్న ఆర్గంజా ఫ్యాబ్రిక్ వోణీ వేశారు. అదే పెళ్లిళ్ల వంటి వాటికయితే వోణీకి కూడా డిజైన్ చేయించుకుంటే రిచ్‌గా కనిపిస్తుంది.

సెట్ ధర: 14,000 రూపాయలు





నీలం, ఎరుపు రంగులతో ఉన్న పట్టు చీర నుంచి లెహంగా, బ్లౌజ్‌లను కుట్టారు. చీర కొంగులో ఉన్న ఊదా రంగును బ్లౌజ్ మీద హైలైట్ చేశారు. అందుకోసం ఊదా రంగు రాసిల్క్ మెటీరియల్‌ను చేతులకు పట్టీల్లా ఇచ్చారు. ఈ ఫ్యాబ్రిక్ మీద సెల్ఫ్ మిర్రర్ వర్క్ ఉంది. ఎరుపు రంగు నెట్ ఫ్యాబ్రిక్ వోణీకి పట్టు చీరలోని పల్లుని తీసి బోర్డర్‌లా కుట్టారు. అమ్మ దగ్గరున్న పట్టుచీరల్లో మీకు నచ్చిన దాన్ని ఇలా స్టయిలిష్‌గా కుట్టించుకోవచ్చు.

సెట్ ధర : 12,000 రూపాయలు





డార్క్ నేవీ బ్లూ బెనారస్ ఫ్యాబ్రిక్‌లో లెహంగాకు వాడారు. దీనికి సెల్ఫ్ బోర్డర్ వచ్చింది. బ్లౌజ్‌కు చిలకాకుపచ్చ రంగు ప్యూర్ బెనారస్ ఫ్యాబ్రిక్ వాడారు. దీని మీద ఇన్‌స్ట్రుమెంట్స్ డిజైన్ వచ్చింది. బ్లౌజ్‌కు బెంగాలీ నెక్ వచ్చి మెడ, చేతుల వద్ద ఫ్రిల్స్ వచ్చాయి. నేవీ బ్లూ లెహంగా మీద ఆరెంజ్ కలర్ బెనారస్ దుపట్టాను వోణీగా వేశారు.

సెట్ ధర: 9,000 రూపాయలు

పసుపు రంగు బెనారస్ ఫ్యాబ్రిక్‌తో లెహంగా కుట్టారు. జుమ్కీ ప్యాటర్న్ ఎంబ్రాయిడరీ వచ్చిన జ్యూట్ సిల్క్ మెటీరియల్ తీసుకుని బెంగాలీ నెక్‌తో కుట్టిన బ్లౌజ్ ఇది. సాధారణంగా అయితే బెంగాలీ నెక్‌లో నెక్‌కి మాత్రమే ఫ్రిల్ వస్తుంది. కానీ మేము చేతులకు కూడా ఫ్రిల్ ఇచ్చాం. వోణీగా బెనారస్ దుపట్టా తీసుకున్నారు. ఈ దుపట్టాలను అనార్కలీ డ్రస్‌లకు, లాంగ్ కుర్తీలకు వాడుతుంటారు. కానీ ఇలా వోణీలా కూడా వాడొచ్చు.

సెట్ ధర: 9,000 రూపాయలు

డిజైనర్: సమతా రెడ్డి, సైనిక్‌పురి, సికింద్రాబాద్
మోడల్: అదితీ మైకేల్ (‘అమీ తుమీ’ ఫేమ్)

సేకరణ: కిరణ్మయి

పేరెంటింగ్

చిన్నారుల్లో చర్మం మెరుపునకు...



శీతాకాలంలో చిన్నారుల చర్మ రక్షణ విషయంలో ఎక్కువ శ్రద్ధగా ఉండాలి. ఎందుకంటే చలి వల్ల చిన్నారులకు రకరకాల జబ్బులు రావడంతోపాటు వాళ్ల చర్మం కూడా తొందరగా దెబ్బతింటుంది. ముఖ్యంగా డయపర్ ర్యాష్, బుగ్గలు గరుగ్గా తయారవడం వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. అందుకే ఈ సీజన్‌లో చిన్నారుల విషయంలో ఈ జాగ్రత్తలు తీసుకోవాలి...

- చిన్నారులకు తొడిగే డయపర్లు వారికి సరిపడే సైజులో ఉండాలి. లేకపోతే డయపర్ గీసుకుపోయి చిన్నారులకు ర్యాష్ వస్తుంది.
- చర్మం గరుకుగా ఉండడం వల్ల కొన్ని దుస్తులు వాళ్లకు ఎంతో అసౌకర్యంగా ఉంటాయి. అందుకే చర్మం మృదువుగా ఉండేలా క్రీములు రాయాలి.
- శీతాకాలంలో చిన్నారులకు స్నానం చేయించే ముందు నూనెతో శరీరమంతా మసాజ్ చేయాలి. ఇలా రోజూ చేయడం వల్ల చిన్నారుల చర్మం మృదువుగా తయారవుతుంది.
- ఈ సీజన్‌లో పిల్లలకు తరచూ తల స్నానం చేయించడం మంచిది కాదు.
- రోజూ గోరువెచ్చటి నీళ్లతో సాధారణ స్నానం చేయించాలి. బాగా వేడిగా ఉండే నీళ్లతో స్నానం చేయిస్తే సున్నితమైన చర్మం దెబ్బతింటుంది.
- బాదం నూనె ఉండే క్రీమును రాస్తే డయపర్ వల్ల వచ్చే దద్దుర్లు రావు.
- చిన్నారులకు ఉపయోగించే మాయిశ్చరైజర్లలో ఆలివ్, బాదం నూనెలు ఉండేలా చూసుకోవాలి. అలాంటి క్రీమును రాయడం వల్ల చిన్నారి చర్మం కాంతివంతంగా మెరవడమే కాదు ఎంతో మృదువుగా తయారవుతుంది.
- మూలికలు ఉండే మైల్డ్ షాంపులు, సబ్బులు మాత్రమే చిన్నారులకు వాడాలి.
- ఇంట్లో తయారుచేసే సున్నిపిండితో బేబీకి స్నానం చేయిస్తే మంచిది.


తెలుసా?

కన్నీళ్లు పెట్టించని ఉల్లి!



ఉల్లిపాయ కోసేటప్పుడు ఇకపై కన్నీళ్లుండవంటున్నారు అమెరికా వ్యవసాయ శాస్త్రవేత్తలు. తాజాగా వారు కొత్తరకం... ‘సునియన్’ జాతి ఉల్లిపాయను అభివృద్ధి చేశారు. ముప్పై ఏళ్ల పరిశోధనలు జరిపి... సహజసిద్ధమైన పద్ధతుల్లో... ప్రయోగశాలల్లో కాకుండా వ్యవసాయ క్షేత్రంలో పునరుత్పత్తి ద్వారా ఈ వంగడాన్ని సృష్టించారు. సంప్రదాయ ఉల్లికి భిన్నం ఇది. సైజులో చిన్నవిగా ఉంటాయి. రుచిలో పెద్దగా తేడా లేకపోయినా... వాటిని కోసే సమయంలో కంట్లో నీళ్లు గిర్రున తిరగవు. చల్లగా ఉండే చీకటి ప్రదేశంలో నిల్వ చేస్తే ఆరు నెలల వరకూ తాజాగా ఉండటం ‘సునియన్’ మరో ప్రత్యేకత. అమెరికాలో ఇప్పటికే ఇవి మార్కెట్‌లోకి వచ్చేశాయి. బ్రిటన్‌లో కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సాధారణ ఉల్లిపాయలు కోసేటప్పుడు అందులో ఉండే ‘సింథేజ్’ వాయువులు కళ్లను తాకినప్పుడు మంటను తట్టుకోలేక కన్నీళ్లు వస్తాయి. ‘సునియన్’లో దాని తీవ్రత అత్యల్పం. పైగా ఇవి అంత ఘాటుగా కూడా ఉండవు. ఆ స్థాయిలో మంట పుట్టించే వాయువులు విడుదల చేయదు. అమెరికాలోని నెవడా, వాషింగ్టన్‌లలోని రైతులు ప్రస్తుతం ‘సునియన్’లను మాత్రమే పండిస్తున్నారు. వేసవి చివర్లో ఈ జాతి ఉల్లి సాగు మొదలుపెడతారు.

ముత్యాల ముగ్గులు



గిఫ్ట్ హ్యాంపర్ విజేత



బి.సింధూర
సుల్తానాబాద్
పెద్దపల్లి జిల్లా

17 చుక్కలు
17 వరసలు



ప్రతిరోజూ విజేతలకు **టాటా-జెమినీ టీ** వారి నుంచి గిఫ్ట్ హ్యాంపర్ అందుతుంది.


మా చిరునామా: నవ్య, ముత్యాలముగ్గు, ఆంధ్రజ్యోతి కార్యాలయం, రోడ్ నెంబర్ 70, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033.
navya@andhrajyothy.com





సి.సౌజన్య
నందలూర్
కడప

15 చుక్కలు
15 వరుసలు
5 వచ్చే వరకు





తోట వరలక్ష్మీ దేవి
తణుకు, పశ్చిమ గోదావరి

మెట్లకు కొత్త మెరుగులు



గతంలో పదునెట్టాంబడి ఎక్కే భక్తులూ, దిగే భక్తులూ మెట్టు మెట్టుకూ కొబ్బరికాయలు కొట్టే ఆనవాయితీ ఉండేది. దీనివల్ల మెట్లు పూర్తిగా శిథిలమయ్యాయి. దీంతో 1985 నవంబర్ 30న పంచలోహాలతో చేసిన తొడుగును మెట్లకు అమర్చారు. అప్పటి నుంచీ దీనికి 'పొన్ను పదునెట్టాంబడి'గా పేరు వచ్చింది. కొబ్బరికాయలు మెట్ల మీద కొట్టకుండా పడి పక్కనే కింద భాగంలో కొట్టే ఏర్పాటు కూడా చేశారు.

1998లో, బెంగళూరుకు చెందిన వ్యాపారవేత్త విజయ్ మాల్య ఇచ్చిన మూడున్నర కోట్ల రూపాయల విరాళంతో ఆలయానికి బంగారు తాపడం చేశారు. అప్పుడే ఆలయానికి ఉత్తర, దక్షిణ గోడల మీద సుమారు పదహారు చదరపుటడుగుల్లో శ్రీ అయ్యప్ప స్వామి జీవిత చరిత్రను చెక్కించారు. గర్భగుడి ప్రధాన ద్వారానికీ, తలుపులకూ, హుండీకీ కూడా బంగారు పూత పూయించారు.

అరిగిపోయిన పద్దెనిమిది మెట్లకు కొత్తగా పంచలోహపు మెట్ల తొడుగు ఈ మధ్యే చేయించారు. వానలు వస్తే ఇబ్బంది లేకుండా పైభాగంలో కప్పులా రేకులు అమర్చారు. ఈ మెట్లు అయిదడుగుల పొడవు, తొమ్మిది అంగుళాల వెడల్పు, ఒకటిన్నర అడుగుల మందం కలిగి ఉంటాయి. భక్తులు ఎక్కినప్పుడు సహకరించడానికి పడికి రెండువైపులా పోలీసులుంటారు. వికలాంగులు, వృద్ధులు, చిన్నపిల్లలు ఎక్కుతున్నప్పుడు మిగిలినవారిని ఆపేసి వారిని మాత్రమే అనుమతిస్తారు.

అయ్యప్ప వాహనం పులి కాదా?

అయ్యప్ప ఆలయంలోని ధ్వజస్తంభం మీద 'వాజి' వాహనం అంటే 'గుర్రం' వాహనం ఉంటుంది. ఎందుకంటే అయ్యప్ప స్వామి వాహనం గుర్రం. అంతేకాని పులి కాదు. పులి పాలు తేవాలన్న తల్లి కోరిక మేరకు అడవుల్లోకి అయ్యప్ప వెళ్ళినప్పుడు ఇంద్రాది దేవతలు పులి రూపంలో వస్తారు. పులి మీద ఆయన ఎక్కి పందళ రాజ్యం చేరుకుంటారు. కేవలం ఆ సందర్భంలోనే అయ్యప్ప స్వామి పులిని వాహనంగా చేసుకున్నాడు.



18 అయ్యప్ప మెట్ల కథ

శబరిమల అయ్యప్పస్వామి దీక్షలో 'పదునెట్టాంబడి' (పద్దెనిమిది మెట్ల)కి ఎనలేని ప్రాధాన్యం ఉంది. ఈ మెట్లను ఎక్కి, స్వామిని దర్శించుకుంటేనే దీక్ష ముగిసినట్టు! పవిత్రమైన ఆ మెట్ల వెనుక ఎంతో కథ ఉంది..

శబరిగిరి శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి యోగాలయం ముందు భాగంలో ఉన్న పద్దెనిమిది మెట్లను 'పదునెట్టాంబడి' లేదా 'పదునెట్టు త్రిపాడికల్' అంటారు. ఈ సోపానాలు అధిరోహించడానికే ప్రతి భక్తుడూ విధిగా మండల దీక్ష (41 రోజులు) తీసుకుంటారు. ఈ మెట్లు అఖండ సాలగ్రామ శిలతో, పరశురాముని ద్వారా నిర్మితమయ్యాయని ప్రతీతి. అందుకే ఈ క్షేత్రాన్ని 'పరశురామ క్షేత్రం' అని కూడా అంటారు. ఈ మెట్లు మానవుని స్థూల, సూక్ష్మ శరీరాలకు ప్రతీక.



ఆ 18 మెట్లు ఎందుకంటే...

అసలు ఈ పద్దెనిమిది మెట్లు ఎందుకున్నాయి? వాటి ప్రాముఖ్యత ఏమిటి? అనే ప్రశ్న సహజమైనదే. హరిహరసుతుడైన అయ్యప్పస్వామి మణికంఠునిగా 12 సంవత్సరాలు పందలరాజు దగ్గర పెరిగాడు. మహిషిని వధించిన తరువాత అవతార పరిసమాప్తి చేశాడు. ఆయన శబరిగిరిలో చాలా ఉన్నతమైన స్థానంలో ఆశీనుడు కావడానికి వీలుగా నాలుగు వేదాలు, రెండు శాస్త్రాలు, అష్టదిక్పాలకులు, విద్య, అవిద్య, జ్ఞానం, అజ్ఞానం- దేవతా రూపాలు దాల్చి పద్దెనిమిది మెట్లుగా అమరాయనీ, అయ్యప్ప వాటిమీద పాదాలు మోపుతూ ఉన్నత స్థానాన్ని అధిష్ఠించారనీ చెబుతారు. పట్టబంధాసనంలో ఆయన కూర్చొని, చిన్ముద్ర, అభయహస్తాలతో దర్శనమిచ్చారనీ, యోగసమాధిలోకి వెళ్ళి, జ్యోతి రూపంగా అంతర్ధానమయ్యారనీ పేర్కొంటారు. ఈ ఆలయ ప్రాంగణాన్ని 'సన్నిధానం' అని వ్యవహరిస్తారు.

మెట్టుకో దేవత!

అయ్యప్ప భక్తులు ప్రతి ఒక్కరూ 41 రోజులపాటు నియమ నిష్ఠలతో దీక్ష పాటించాలి. ఇరుముడి కట్టుకొని (స్వామివారి నెయ్యాభిషేకానికి అవసరమైన నెయ్యిని నింపిన కొబ్బరికాయలు, ఇతర పూజా సామగ్రి) మాత్రమే 'పడి'ని ఎక్కాలి. 'పదునెట్టాంబడి' గురించి పెద్దలు చెప్పిన కొన్ని విషయాలు ఇలా ఉన్నాయి...

పదునెట్టాంబడిపై అష్టాదశ దేవతలు: 1.మహాంకాళి 2. కళింకాళి 3.భైరవ 4.సుబ్రహ్మణ్య 5.గంధర్వరాజ 6.కార్తవీర్య 7. కృష్ణ పింగళ 8. హిడింబ 9.బేతాళ 10. నాగరాజ 11. కర్ణ వైశాఖ 12. పుళిందిని 13. రేణుకా పరమేశ్వరి 14. స్వప్న వారాహి 15.ప్రత్యంగిణి 16.నాగ యక్షిణి 17. మహిషాసుర మర్దని 18. అన్నపూర్ణేశ్వరి

వదిలేయాల్సింది వీటినే!

ఒక్కో సంవత్సరం ఒక్కో మెట్టుమీద... ఒక్కో మాయాపాయాన్ని వదిలేయాలని గురుస్వాములు చెబుతారు. ఎవరైనా సాధన ద్వారానే దీన్ని సాధించగలరు. అందుకే భక్తులు సాధన కోసం పలుసార్లు శబరిగిరి యాత్ర చేస్తారు.

ఆ మాయోపాయాలు ఏమిటంటే: 1.అష్ట రాగాలు- కామం, క్రోధం, లోభం, మోహం, మదం, మాత్సర్యం, దర్పం, అహంకారం 2. పంచేంద్రియాలు- కన్ను, ముక్కు, చెవి, నాలుక, చర్మం 3. త్రిగుణాలు సత్వ గుణం, రజో గుణం, తమో గుణం 4.సంస్కార రాహిత్యం... అంటే మంచి నడవడిక లేకపోవడం 5.చివరిది అజ్ఞానం అంటే తనను తాను తెలుసుకోలేకపోవడం.

18 మెట్ల పేర్లేమిటంటే...

ఈ 18 మెట్లకు ప్రత్యేకమైన పేర్లు కూడా ఉన్నాయి. అవి: 1. అణిమ 2. లఘిమ 3. మహిమ 4. ఈశ్వత 5. వశ్యత 6. ప్రాకామ్య 7. బుద్ధి 8. ఇచ్ఛ 9. ప్రాప్తి 10. సర్వకామ 11. సర్వ సంపత్కర 12. సర్వ ప్రియకర 13. సర్వమంగళాకార 14.సర్వ దుఃఖ విమోచన 15.సర్వ మృత్యుప్రశమన 16. సర్వ విఘ్ననివారణ 17.సర్వాంగ సుందర 18.సర్వ సౌభాగ్యదాయక

అయ్యప్ప విడిచిన అస్త్రాలు

అయ్యప్పస్వామి 18 మెట్లు ఎక్కుతూ తన వద్ద ఉన్న అస్త్రాలు ఒక్కొక్కటీ ఒక్కో మెట్టు దగ్గర జారవిడిచినట్టు చెబుతారు. **ఆ అస్త్రాలు:** 1. శరం 2. క్షురిక 3. డమరుకం 4. కౌమోదకం 5. పాంచజన్యం 6. నాగాస్త్రం 7. హలాయుధం 8. వజ్రాయుధం 9. సుదర్శనం 10. దంతాయుధం 11. నఖాయుధం 12. వరుణాయుధం 13. వాయువ్యాస్త్రం 14. శార్ఙాయుధం 15. బ్రహ్మాస్త్రం 16. పాశుపతాస్త్రం 17. శూలాయుధం 18. త్రిశూలం

పద్దెనిమిది కొండలు

శబరిగిరి చుట్టూ ఉన్న 18 కొండలకు ఈ మెట్లు ప్రతీకలంటారు. అవి: 1.పొన్నాంబళమేడు 2. గౌదవమల 3. నాగమల 4. సుందరమల 5. చిట్టమ్బలమల 6. ఖలిగిమల 7. మాతంగమల 8. దైలాదుమల 9. శ్రీపాదమల 10. దేవరమల 11. నీల్కల్‌మల 12. దాలప్పార్‌మల 13. నీలిమల 14. కరిమల 15. పుత్తుశేరిమల 16. కాళైకట్టి మల 17. ఇంజప్పార మల 18. శబరిమల

పవిత్ర ఆహుతి

'పడి'కి ముందు భాగంలోని పవిత్ర 'ఆహుతి' సుమారు 70 రోజుల పాటు (ఏటా నవంబరు 16 నుంచి జనవరి 20 వరకూ) అఖండంగా మండుతూనే ఉంటుంది.

ముద్ర టెంకాయలు (స్వామివారి అభిషేకం కోసం నెయ్యి నింపిన టెంకాయలు) పగులగొట్టి, నెయ్యిని స్వామివారికీ, కొబ్బరి చిప్పలను ఈ ఆహుతికి సమర్పిస్తారు. ఇటువంటి పవిత్ర ఆహుతి మరే ఇతర దేవాలయాల్లోనూ లేదు. అలాగే ఇన్ని నియమాలను పాటించి దైవదర్శనం చేసుకొనే ఆలయం కూడా మరొకటి లేదు.

ఇరుముడి లేకుండా ఎక్కొచ్చా?

కేవలం ఇరుముడితో మాత్రమే 'పడి'ని ఎక్కడానికి దీక్షాపరులకు అర్హత ఉంటుంది. మళ్లీ స్వామి దర్శనం చేసుకోవాలంటే ఉత్తరాన ఉన్న మెట్ల మీదుగా వెళ్ళాల్సి ఉంటుంది. గర్భగుడిలో అయ్యప్పస్వామిని ఒకే విడతలో ముప్పై మంది నుంచి నలభై మంది వరకూ దర్శనం చేసుకొనే అవకాశం ఉంది. 'పడి పూజ' కేవలం దేవాలయ తంత్రీవర్యులు (అర్చకులు) మాత్రమే చేస్తారు. ఇరుముడి లేకుండా, పూజా సమయంలో 'పడి'ని ఎక్కే అర్హత వారికి ఉంది. వారు సుమారు సంవత్సరం పాటు 'పందళం'లో దీక్షా వ్రత నియమావళి పాటిస్తారు.

విగ్రహ పునఃప్రతిష్ఠ

శబరిమలలో పరశురాముడు, పందళరాజు ప్రతిష్ఠించిన విగ్రహాలు రెండూ రాతివే. 1910 మార్చి 27న ప్రభాకరన్ తంత్రివర్యులు అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠ చేశారు. తరువాత దేవాలయం అగ్నికి ఆహుతైన కారణంగా పంచలోహ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. 1952లో మరోసారి అగ్నిప్రమాదంలో విగ్రహం ఆహుతైంది. 1953లో తిరిగి ఒకటిన్నర అడుగుల పంచలోహ విగ్రహాన్ని కంఠరుర్ శంకర్ మేల్ తంత్రి చేతులమీదుగా ప్రతిష్ఠించారు. ఈ విగ్రహం శిల్పులు చెంగనూరుకు చెందిన అయ్యప్పన్, నీలకంఠన్. హైదరాబాద్‌లోని బొల్లారంలో ఉన్న అయ్యప్ప స్వామి విగ్రహానికి కూడా వీరే శిల్పకారులని తెలుస్తోంది. కొన్ని వందల సంవత్సరాలుగా ఉన్న ధ్వజస్తంభం జీర్ణావస్థకు చేరుకోవడంతో, కొత్త ధ్వజస్తంభాన్ని గత ఏడాది జూన్‌లో ప్రతిష్ఠాపన చేశారు.


● దుర్గమహంతి మోహనరావు





శ్రీరమణ కథామృతం

స్వామి చిన్మయానంద




(గత సంచికతరువాయి)

శ్రీభగవాన్‌ని దర్శించుకున్న అసంఖ్యాకులలో జగత్ప్రసిద్ధులైన స్వామి చిన్మయానంద ఒకరు. స్వామీజీ అసలు పేరు బాలకృష్ణ మీనన్. ఆయన తన అనుభవం గురించి ఇలా చెప్పుకున్నారు.. హైస్కూలు పరీక్షలు ముగిసిన తరువాత ఒకరోజు రైలులో వెళుతున్నాను. తోటి ప్రయాణికులలో చాలా మంది కిటికీల్లో నుంచి బయటకు చూస్తూ దూరంగా గుడి గోపురాలకు నమస్కారం చేస్తున్నారు. ఆ తరువాత సంభాషణ శ్రీరమణమహర్షి వైపు మళ్లింది. 'మహర్షి' అనగానే పూర్వకాలపు రుషులు, తాపసులు నా మనస్సులో మెదిలారు. ఆ రోజుల్లో నేను నాస్తికుణ్ణి. అయినా మహర్షిని చూద్దామనిపించింది. తిరువణ్ణామలైకి బయలుదేరా. ఆశ్రమానికి వెళ్లగానే వారు హాలులో ఉన్నారనీ, ఎవరైనా వెళ్లి దర్శించుకోవచ్చనీ తెలిసింది. హాలులోకి వెళ్లాను. కౌపీనధారులై సోఫా మీద మహర్షి కూర్చుని ఉన్నారు. వారు అకస్మాత్తుగా కళ్లు తెరిచి నా వైపు సూటిగా చూశారు. నేనూ వారి కళ్లల్లోకి చూశాను. ఆ ఒక్క క్షణంలో మహర్షి నా అంతరంగంలోకి చూశారనిపించింది. వారు నా అల్పత్వాన్ని, గందరగోళాన్నీ, అవిశ్వాసాన్నీ, భయాలనన్నింటినీ చూశారనిపించింది. నేను విప్పారాను. స్వస్థత చెందాను. శూన్యమయ్యాను. నా నాస్తికత్వం రాలిపోయింది. ఆశ్చర్యం కలిగింది. అన్వేషణ ఆరంభమయింది. నా తార్కిక బుద్ధి నాకు బలమిచ్చింది. "ఇదంతా గారడీ, నా అవివేకమే" అని నన్ను నేను నమ్మించుకుని లేచి వెళ్లిపోయాను. అలా బయటకు వెళ్లిపోయిన పిల్లవాడు అంతకు పది నిమిషాల ముందు లోపలకి వెళ్లిన వాడు కాదు. కొన్ని ఏళ్లు గడిచిపోయాయి. నా గురువు తపోవనం పాదాల చెంత ఉత్తరకాశీలో గంగ ఒడ్డున నేను సంపాదించిన దానినే ఎన్నో ఏళ్ల క్రితం తిరువణ్ణామలై రుషి ఒక్క క్షణంలో నాకిచ్చారని గ్రహించాను". శ్రీభగవాన్ మహాసమాధి తరువాత స్వామిజీ ఒక ప్రసంగంలో "శ్రీరమణులు ఒక చర్చనీయాంశం కాదు. వారు ఒక అనుభూతి. ఒక చైతన్యస్థితి. నిత్యస్వరూపులు. ప్రపంచంలోని అన్ని పుణ్యగ్రంథాల సారమూ శ్రీరమణులే. పరిపూర్ణమైన వైర్యాగంతో గురువు ఎట్లా ఉండగలరో తెలియజేసే ప్రత్యక్ష నిదర్శనం వారు. అనంతమైనది పవిత్రమూ, సుందరమూ దానికి మానవరూపం శ్రీరమణమహర్షి. (సశేషం)

● పింగళి సూర్యసుందరం

నవజీవనవేదం

సాయం తీసుకుందాం!



యతో యతో నిశ్చరతి మనశ్చంచల మస్థిరమ్!
తతస్తతో నియమ్యైతత్ ఆత్మన్యేవ వశం నయేత్!!

చాలా క్లిష్టమైనదిగా మనందరం భావిస్తాం కాబట్టే శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీత 'ధ్యానయోగం'లో (6:26) మనస్సులోని ఆలోచనలను అదుపులో పెట్టుకోవడం గురించే ఎక్కువసార్లు చెప్పాడు. ఎక్కువ ఉదాహరణలతో చెప్పాడు. మెట్టు మీద మెట్టు ఎలా ప్రయత్నం చేయవచ్చో కూడా చెప్పాడు. ఆలోచనలను తగ్గించే విధానం, లేదా ఆపే విధానం, ప్రశాంతంగా ఉండే విధానం, ఒక్క తరంగం కూడా లేని చెరువు ఎంత నిర్మలంగా ఉంటుందో అంత నిర్మలంగా మనస్సును ఉంచుకునే విధానాన్ని ఇందులో చెబుతున్నాడు.

మనస్సు లక్షణం చంచలం, అస్థిరం. వైద్యుడు రోగి లక్షణం, రోగ లక్షణం తెలుసుకుని మందు ఇచ్చినట్టుగా, ముందు మనస్సు లక్షణం తెలుసుకోవాలి. మనస్సును నిగ్రహించడమనేది పెద్ద మాయ! అది జరిగే పని కాదు! నిగ్రహింపబడిన దశలో అది బుద్ధి గానీ, చిత్తం గానీ, అహంకారం గానీ అవుతుందే తప్ప మనస్సు కాదు. చంచలమైన మనస్సును, అస్థిరమైన మనస్సును మనం నిగ్రహించగలమా? అది అర్థం చేసుకోవాలి. ఎక్కడెక్కడికి నీ మనస్సు వెళుతోందో గమనించి దాంతో కూడా నువ్వు వెళ్లి, అక్కడి నుంచి దాన్ని నెమ్మది, నెమ్మదిగా వెనక్కి లాక్కొచ్చి ఆత్మలో పెట్టి మూసేయాలి! ఇదీ ఉపాయం! కష్టమే... కానీ సాధ్యమే! ఎంతో మంది గృహస్థులు కూడా సాధించారు.

ఈ ఆలోచన ఏ రకం? దీనివల్ల ఉపయోగమేంటి? అని ఒక్కసారి మనం ఆలోచనలకు ప్రత్యాలోచనలు చేస్తే ఆ ఆలోచన వెనక్కి వెళ్లిపోతుంది. ఇది మనంతట మనకు సాధ్యం కాకపోతే ఒక గ్రంథం సహాయమో, గురువు సహాయమో తీసుకోవచ్చు. దానికి మొహమాట పడక్కర్లేదు. దీన్నే భాస్కరశతకంలో చెబుతున్నాడు.

తెలియని కార్యమెల్ల గడతేర్చుటకొక్కవివేకి జేకొనన్
వలయునట్లైన దిద్దుకొనవచ్చు బ్రయోజన మాంద్యమేమియుం
గలగదు ఫాలమందు దిలకం బిడునప్పుడు చేత నద్దమున్
గలిగిన జక్క జేసికొను గాదె నరుండది చూచి భాస్కరా!

'మనకు తెలియని పనులు, కష్టమైన పనులు చేస్తున్నప్పుడు మొహమాట పడకుండా మన కంటే పెద్దవాళ్ల దగ్గరకు వెళ్లి సలహా అడగాలి. ఒక్కోసారి చిన్నవాళ్లను అడగాల్సి వచ్చినా అడగాలి. రోజూ పెట్టుకునే బొట్టే అయినా అద్దంలో చూచి పెట్టుకుంటే కాస్త దిద్దుకోవచ్చు' అలాగే ఆధ్యాత్మిక మార్గంలో గురువు సహాయం గానీ, గ్రంథం సహాయం గానీ తీసుకుంటే మరింత ఉపయోగకరంగా ఉంటుంది. అద్దంలో చూసుకుని ముఖానికి బొట్టు పెట్టుకోవాలే తప్ప అద్దంలో బింబానికి బొట్టు పెట్టం కదా! కానీ ఈ రోజులో అందరూ చేస్తున్నది అదే. రాముని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొమ్మంటే రామునికి దండలేసి, అగరొత్తులు వెలిగించి, అరటిపండ్లు పెట్టి మొక్కుతున్నాం. పుణ్యమొస్తుంది అంటున్నాం. ఆధ్యాత్మికత అంటే పుణ్యం కాదు జ్ఞానం. గురువు చెప్పిన విషయాలు ఆచరించడమే ముఖ్యం. జాతి ఎందుకు వెనకబడి పోతోంది అంటే గురువులను గౌరవిస్తాం కానీ గురువుల మాటలను ఆచరించం. భగవద్గీత, రామాయణంలో చెప్పిన మాటలను మన జీవితంలోకి అన్వయించుకుందాం అనే ఆలోచన లేకపోతే ఎలా?



డా. గరికిపాటి నరసింహారావు

సందేశం

ప్రళయం వస్తే...!

ప్రళయం సంభవించిన రోజున ఈ ప్రపంచం అంతమైపోతుందని అంతిమ దివ్య ఖుర్ఆన్ చెబుతుంది. దీని తరువాత మరో కొత్త ప్రపంచం ఉనికిలోనికి వస్తుంది. మానవులందరూ అక్కడ అల్లాహ్ ముందు హాజరవుతారు. ప్రపంచంలో మంచి పనులు చేసిన వారికి బహుమానం, చెడు కార్యాలకు పాల్పడినవారికి కఠిన దండన విధిస్తాడు అల్లాహ్.

ప్రళయ దినం గురించి ఖుర్ఆన్ చెప్పిన విశేషాలు: దైవంపై విశ్వాసం ఉన్నప్పుడే ప్రళయంపై విశ్వాసం పరిపూర్ణం అవుతుంది. ప్రళయదినం పట్ల విశ్వాసం మనిషి మస్తిష్కంలో నాటుకుపోతే మానవ జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటాయి. ప్రళయం పట్ల విశ్వాసం మానవుల నడవడికకూ, జీవన గమనానికి పవిత్రమైన దశ, దిశలను నిర్దేశిస్తుంది.

కర్మల పత్రం: ప్రళయ దినాన ప్రతి మనిషి చేతిలో అతడి కర్మల పత్రం ఉంటుంది. అతడు చేసిన చిన్నా-పెద్దా పనులు, మంచి- చెడ్డ పనులు, పాపపుణ్యాలు ఆ పత్రంలో రికార్డు అయి ఉంటాయి. దైవభీతితో జీవితం గడిపిన పుణ్యాత్ములకు ఆ రోజు వారి కర్మలపత్రం కుడి చేతికి అందిస్తారు. పాపాత్ములకు ఎడమ చేతికి ఇస్తారు. లెక్కలపత్రం కుడి చేతికి అందినవారు ఆ రోజు అమితంగా ఆనందిస్తారు. ఎడమ చేతికి లెక్కల పత్రం అందినవారు దౌర్భాగ్యులు.

పవిత్ర దివ్య ఖుర్ఆన్ ఇలా చెబుతోంది: "మీరు హాజరుపరచబడే ప్రళయదినాన మీ రహస్యాలేవీ దాగి ఉండవు. అప్పుడు కర్మల పత్రం కుడిచేతిలో అందుకున్న వ్యక్తిని చూడండి, "నా కర్మల పత్రాన్ని చదవండి. నా లెక్క నాకు తప్పక లభిస్తుందని నేను అనుకుంటూ ఉండేవాడిని" అంటాడు. అతడు తనకు ఇష్టమైన భోగభాగ్యాలలో ఓలలాడుతూ ఉంటాడు. అత్యున్నత స్వర్గ వనాల్లో విహరిస్తాడు. ప్రపంచంలో మీరు చేసుకున్న కర్మలకు ప్రతిఫలంగా ఎడమ చేతిలో లెక్కల పత్రం అందుకున్న వ్యక్తి "అయ్యో! ఈ కర్మల పత్రం నాకు ఇవ్వకుండా ఉంటే, నా లెక్క నాకు తెలియకుండా ఉంటే ఎంత బాగుండును. నాకు ప్రాపంచిక మరణమే అంతిమం అయివుంటే ఎంత బాగుండేది. నా ఆస్తిపాస్తులు నాకు పనికిరాకుండా పోయాయే! నా అధికారమూ నన్ను రక్షించలేదే!" అని వాపోతాడు. అప్పుడు ఇలాంటి ఆజ్ఞ వస్తుంది- "అతడ్ని పట్టుకొని, మెడకు కంఠపాశం బిగించి, నరకంలో పడవేయండి. సర్వోన్నతుడు, మహోన్నతుడు అయిన దైవాన్ని ఇతడు విశ్వసించలేదు. నిరుపేదలకు అన్నం పెట్టడం కానీ, పెట్టమని ప్రోత్సహించడం కానీ చేసేవాడు కాదు. కాబట్టి ఇక్కడ అతని దుఃఖాల్లో పాలు పంచుకొనే స్నేహితుడు ఎవరూ లేరు. అతడికి అక్కడ గాయాల కడుగు తప్ప తినడానికి, తాగడానికి మరేమీ లేదు. దాన్ని పాపాత్ములు తప్ప మరెవ్వరూ తినరు. (దివ్య ఖుర్ఆన్ అల్‌హాఖ్ఖా 18-38). మానవుల్లో ప్రళయం పట్ల విశ్వాసం దృఢంగా నాటుకుపోతే ఇప్పుడు మనం ప్రపంచ వ్యాప్తంగా చూస్తున్న అన్ని చెడులూ క్రమంగా అంతరించిపోతాయి.



మహమ్మద్ వహీదుద్దీన్

ప్రేమమార్గం

వెలిగే దీపం విశ్వాసి జీవితం

'అయితే నోవాహు యెహోవా దృష్టిలో కృప పొందాడు' అంటుంది బైబిల్. క్రైస్తవానికి పునాదిగా పేర్కొనదగిన 'కృప' అనే మాట మొదటిసారిగా బైబిల్‌లో ఈ సందర్భంలో వాడారు. 'నోవాహు' అంటే విశ్రాంతి అని అర్థం. వాస్తవానికి శారీరకంగా నోవాహు అవిశ్రాంతంగా జీవించాడు. తొలి మానవులైన ఆదాము, అవ్వల తర్వాత కొన్ని తరాలకే స్వతంత్రంగా, విచ్చలవిడిగా, అనైతికంగా జీవిస్తూ లోకాన్ని పాపమయం చేసిన మానవాళి నిండా భూమిపైనున్న ఇతర జీవులన్నింటితో సహా సమూలంగా నాశనం చేసి, ప్రక్షాళన చేసి అంతా సరికొత్తగా ఆరంభించాలనుకున్న దేవునికి కొత్త మానవాళి కోసం 'విత్తనం'గా నోవాహు కుటుంబమొక్కటే సరైనదిగా కనిపించింది. అందువల్ల భూమినంతా తుడిచిపెట్టేందుకు 40 పగళ్లు, రాత్రుళ్లు తాను పంపబోయే 'జలప్రళయం' నుంచి ప్రాణాలతో బతికేందుకుగాను నోవాహు, కుటుంబంతో పాటు జీవచరాలన్నీ తలదాచుకునేందుకు ఒక పెద్ద ఓడను నిర్మించాలని దేవుడు ఆదేశించాడు. ఓడ పూర్తయిన తర్వాత దేవుడు జీవచరాలన్నిటినీ ఓడలోకి పంపగా, వాటితో పాటు నోవాహు కుటుంబం కూడా అందులోకి వెళ్లగానే, ఓడ తలుపుల్ని మూసేసి జల ప్రళయాన్ని పంపగా లోకమంతా ప్రక్షాళనయింది. శారీరకంగా అలసిపోయినా మానసికంగా విశ్రాంతి కలిగి ఉండటమే నిజమైన విశ్రాంతి. శరీరం ఒక అద్భుతమైన యంత్రం. అది ఎంత పనిచేస్తే అంత ఆరోగ్యంగా, సమస్యారహితంగా నడుస్తుంది. కానీ ఒత్తిళ్లు, ప్రతికూలతలు, సవాళ్లు లేని జీవితాన్ని మనసు కోరుకుంటుంది. అది నిరంతరమైన ధ్యానంతోనే సాధ్యమవుతుంది.

● సుశీల్ సందేశ్

డైలీ సుడోకు - 76

9				5	1	2	7	3
1		7		3			9	
3	6		4	9	7			
		8		4			3	
6			3		2			8
	4			8		9		
			8	1	4		5	9
	3			6		4		2
4	9	1	5	2				7


ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.


ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 75 సమాధానం




సి.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ (ప్రై.) లిమిటెడ్
నేడే విడుదల
సంక్రాంతి కి సందడి
జై సింహా
సి.కళ్యాణ్ కె.యస్.రవికుమార్
సి. వెంకటేశ్వరరావు - పత్స నాగరాజా చిరంతన్ భట్
యం.రత్నం సి.రాంప్రసాద్ రామ్-లక్ష్మణ్ ప్రవీణ్ ఆంథోని అన్‌బరివు వెంకట్ నారాయణరెడ్డి వంశీ శేఖర్
U/A
పొగ త్రాగడం ఆరోగ్యానికి హానికరం.
ADITYA MUSIC

సంక్రాంతి శుభాకాంక్షలతో... నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి
70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
సత్యం - అమీర్‌పేట 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN	10.10,1.15,1.25,4.20,7.25,7.30,10.25	PVR	10.15,1.10,7.35,10.50	TIVOLI	11.00,2.00,7.45,10.50
ASIAN CINEPRIDE	10.40,2.15,5.45,9.30	PVR	10.15,1.35,5.00,7.25,10.50	Cine Planet	10.05,1.15,4.20,4.30,7.25,10.30
ASIAN CINEPRIDE	చంద్రకళ - 10.40,2.15,5.45,9.30	PVR	10.00,11.00,1.00,4.00,7.05,7.25		10.40,1.20,7.30,10.20
ASIAN	10.00,1.05,4.10,7.15,7.30,10.20	INOX	11.15,1.00,4.15,7.30,10.20	T	11.15,2.15,6.15,9.15
ASIAN	10.10,1.15,4.20,7.25,10.30	INOX	10.00,12.55,4.05,6.40,10.00	Cinetown	10.45,2.00,5.45,9.00
ASIAN RADHIKA	10.10,1.15,4.20,7.35,10.20	Cinemas AMEERPET	11.00,1.40,7.40,10.40	MULTIPLEX BVK	10.30,1.35,4.40,7.45,10.50
ASIAN	దిల్‌సుఖ్‌నగర్ - 10.45,6.00,9.15	Cinemas SHAMEERPET	10.30,4.30,7.30,10.30	ASIAN	10.10,1.15,4.20,7.25,10.30
ASIAN	చింతల్ - 11.30,6.30,9.45	Cinépolis	10.30,1.05,4.35,7.20,10.50	GEETHA ASIAN	10.15,1.20,4.25,7.30,10.35
PRASADS	8.45,8.45,8.45,12.15,3.30,6.45,10.10	Cinépolis	10.20,1.05,4.35,7.25,10.50	SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
PVR	10.15,12.35,4.00,7.25,10.50	Cinépolis	10.20,1.05,4.35,7.20,10.50	S2	ఎస్2 సినిమాస్ - వరంగల్

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
రంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.30,2.30,6.30,9.30
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.00,2.15,5.45,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
కుమార్ - కాచిగూడ 11.15,2.15,6.15,9.15
సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
లక్ష్మీ కళా మందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.30,2.30,6.30,9.30

వరంగల్
జెమిని స్క్రీన్ -2 - వరంగల్
విజయ - హన్మకొండ
శాంభవి - కాజిపేట
అరవింద్ కెపిం - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
ఆనంద్ - భూపాలపల్లి
కాకతీయ - పరకాల
స్వర్ణ కెపిం - జనగాం
వెంకటేశ్వర - మరిపెడ
అశ్విని కెపిం - తొర్రూర్

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
ఆదిత్యా - ఖమ్మం
పరమేశ్వరి - కొత్తగూడెం
శాంతి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వారావుపేట
లక్ష్మీశ్రీనివాస - మధిర

సత్యభాస్కర్ - మణుగూరు
నరసింహ - ఎన్కూర్
బాలాజి - దమ్మాపేట
శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల

కరీంనగర్
వెంకటేశ్వర - కరీంనగర్
శ్రీనివాస - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
శ్రీనివాస - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర 70 - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్
మహేశ్వరి - రాయ్‌కల్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్
శ్రీనివాస - భీంగల్
వెంకటేశ్వర - బాన్సువాడ

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
శ్రీదేవి - కొత్తకోట
రాఘవేంద్ర - జడ్చర్ల
వెంకటేశ్వర - ఆమన్‌గల్
రాఘవేంద్ర - మక్తల్
సత్యసాయి - కొల్లాపూర్
పార్థసారథి - కల్వకుర్తి
భువనేశ్వరి - ఐజ

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
సాయికృష్ణ - కోదాడ
కృష్ణప్రియ - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
నవ్య - సూర్యాపేట
మనోజ్ - దేవరకొండ
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - తిరుమలగిరి

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
లక్ష్మి - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్
కమల 70 -భైంసా
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి శ్రీరాంపూర్


మెదక్
సాగర్ డీలక్స్ - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సితార - సంగారెడ్డి
శ్రీనివాస - నర్సాపూర్
జ్యోతి - సదాశివపేట
యాదగిరి - గజ్వేల్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
సంతోష్ - రామాయంపేట

రంగారెడ్డి
లక్ష్మి 70 - తాండూర్
శైలజ - వికారాబాద్
సాయికృష్ణ - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ల

రాయచూర్
ఎస్ఎన్‌టి - రాయచూర్
సందీప్ - గంగావతి
అమర్ - గంగావతి
మంజునాథ - సింథనూర్
మల్లిఖార్జున - మాన్వి
లక్ష్మి 70 - కొప్పల్
మారుతి - కుస్తిగి
పదావృతి - కర్తగి
హిమాలయ - కుకునూర్
నంది - కనకగిరి
శరణబసవేశ్వర - మస్కి
సంగం - తవర్గేరా

GLOBAL CINEMAS

సంక్రాంతి శుభాకాంక్షలు... నేడే చూడండి SUPER HIT...



సంధ్య
70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00

శాంతి
- నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

PRASADS	10.30,1.45,4.45,5.00,8.00,8.15,10.15 బిగ్ స్క్రీన్: 12.30,3.45,7.00,10.15	Cine Planet	9.55,1.05,1.20,4.10,4.25,7.15,7.30,10.20
PVR	10.00,11.05,1.15,2.05,4.30,7.15,7.45,10.30,11.00		దిల్‌సుఖ్‌నగర్ - 10.35,1.45,4.55,8.05,11.00
PVR	బంజారాహిల్స్ - 10.00,1.15,4.30,7.45,11.00	T	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.00,2.00,6.00,9.00
PVR	పంజాగుట్ట - 10.00,11.00,1.15,4.30,7.15,7.45,11.00	ASIAN	10.30,9.55,1.30,1.00,4.30,4.05,7.35,7.10,10.35,10.10
PVR	కూకట్‌పల్లి - 10.00,10.40,11.00,1.15,1.45,3.50, 4.05,4.30,7.05,7.25,7.45,10.00,10.20,10.40,11.00	ASIAN CINEPRIDE	మూసాపేట్ - 11.15,2.30,6.15,9.45
INOX	10.00,11.35,1.15,3.40,4.30,6.55,7.45,10.10,11.00	ASIAN MULTIPLEX	కూకట్‌పల్లి - 10.20,1.25,4.30,7.40,10.40
INOX	9.10,10.10,12.15,3.25,4.00,6.30,7.15,9.40,10.20	ASIAN	10.00,1.05,1.30,4.10,7.15,7.40,10.20
Cinemas AMEERPET	10.00,1.00,4.00,4.40,7.00,10.00,10.40	ASIAN RADHIKA	కాప్రా - 10.00,1.05,4.10,4.30,7.15,10.20
Cinemas SHAMEERPET	శామీర్‌పేట - 10.00,1.00,4.00,7.00,10.00	ASIAN	దిల్‌సుఖ్‌నగర్ - 11.00,2.00,5.45,9.00
Cinépolis	కూకట్‌పల్లి - 9.0012.15,3.30,4.45,6.45,10.30	Cinetown	మియాపూర్ - 11.00,2.15,6.00,9.15
Cinépolis	మల్కాజ్‌గిరి - 9.30,12.45,1.25,4.00,7.15,10.30	MULTIPLEX BVK	ఎల్.బినగర్ - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis	అత్తాపూర్ - 9.00,12.15,3.30,4.45,6.45,10.30	ASIAN	ఎ/సి - చింతల్ 11.15,2.15,6.00,9.15
TIVOLI	సికింద్రాబాద్ - 11.15,1.20,4.30,7.40,10.45	ASIAN	10.00,1.05,1.30,4.10,7.15,7.25,10.20
		GEETHA ASIAN	10.00,1.05,1.30,4.10,7.15,7.25,10.20

తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70 - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అలంకార్ ప్రతాప్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
సత్యం - అమీర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
ప్రియ - మల్లేపల్లి 1130,2.30,6.30,9.30
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్ 11.00,2.15,5.45,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎబొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వహ్వా... క్యా బాత్ హై!



ప్రియాంక

మరో మూడు నెలలు ఆగితే రెండేళ్లు... ప్రియాంకా చోప్రా హిందీ తెరపై కనిపించి! అమెరికన్ టీవీ సిరీస్ 'క్వాంటికో', హాలీవుడ్ ఫిల్మ్ 'బేవాచ్'లతో ఇంగ్లీష్ తెరకు మాత్రమే పరిమితమైంది. ఆ రెండిటి షూటింగుల నిమిత్తం ఎక్కువగా విదేశాల్లోనే ఉంటోంది. మధ్యమధ్యలో ఇండియా వస్తున్నా... ఇక్కడి సినిమాలేవీ చేయడం లేదు. ఇటువంటి సమయంలో ఇటీవల ఒక హిందీ ఛానల్ నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో ప్రియాంకా చోప్రా డ్యాన్స్ పర్ఫార్మెన్స్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తర్వాత ఆమె చేతుల మీదుగా అవార్డు అందుకున్న హీరో వరుణ్ ధావన్ "పీసీ (ప్రియాంకా చోప్రా పేరుకి షార్ట్‌కట్)... నీ డ్యాన్స్ పర్ఫార్మెన్స్ సూపర్. ఇరగదీసేశావ్! అందరూ ఒకసారి గట్టిగా చప్పట్లు కొట్టండి... మళ్లీ ఎప్పుడొస్తుందో? ఏంటో? మన అమ్మాయిని హాలీవుడ్ వాళ్లు తీసుకు వెళ్లారు" అన్నట్టు మాట్లాడాడు. వెంటనే మైక్ అందుకున్న పీసీ "ఇండియా నుంచి అమ్మాయిని బయటకు తీసుకెళ్లగలరు. కానీ, ఆ అమ్మాయిలోని ఇండియాను ఎవరూ తీసుకెళ్లలేరు" అని పేర్కొన్నారు. ఇక చూసుకోండి... 'వహ్వా... క్యా బాత్ హై! ప్రియాంకా చోప్రా ఏం చెప్పింది బాసూ!' అని ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు.